తాంగచ్ఛేత్పశ్చాద్దృఢేన మర్దయేత్। ఫేనయిత్వా ద్రవీభూతే తతః పాత్రే ఘృతం న్యసేత్। సశబ్దే ను ఘృతే తప్తే తస్య ధారాము పాసృజేత్। యావచ్ఛాన్యప్లుత త్వాత్రం ప్రసరేద్ఘృతపూరకః। యుక్తి-శ్చిత్తాము కాంయా తే ఖండపక్వే-నిమజ్జయేత్। సవృష్యో గురుహృద్యశ్చ బలకృద్ధాతువర్ధనః। కఫాసృక్ మాంసలకరో వాతపిత్తక్షయం హరేత్॥ మెత్తని గోధుమపిండియందు నేతిని కుద్దముకు నటుల చేర్చి పిమ్మట పాలతో కలిపి నురుగువలె, మృదువుగ రుబ్బి పలచగజేసి కాగుచున్న నేతియందు జిలేబిని చేయునటుల ధారగపోసి కొంచెము ఎరగ్రగ కాలినపిమ్మట చక్కెరపాగునందు వేసిన నయ్యది ఘృతపూరము అనబడును. ఇయ్యది వీర్యవృద్ధికరముగను, గురుగుణము గలదిగను, హృదయమునకు బలము నొసంగునదిగను, బలకరముగను, కఫము, రక్తము, మాంసము వీనిని వృద్ధిచేయునదిగను, వాతపిత్తములను హరింపునదిగను ఉండును.

సమితా(తః):-"గోధూమాధవలా ధౌతాఃకుట్టితాశ్శోషితాస్తతః। ప్రోక్షితా యన్త్రనిష్పిష్టా శ్చాలితా సమితాః స్మృతాః" ఇతి హేమచన్ద్రః॥ గోధుమలను తడిపిదంచి ఆరబోసి తిరుగలి మొదలగు మార్గ యంత్రమునందు బోసి విసరి స్వచ్ఛమైన పిండిని చేసిన నయ్యది సమిత యని చెప్పబడును.

## శంఖక చికిత్సా

మూ. దార్వీ హరిద్రా మంజిష్ఠా సనిమ్బోశీరపద్మకమ్
ఏతత్ప్రలేపనం కుర్యా చ్ఛఙ్ఖకస్య ప్రశాన్తయే. ౬౫

తా:—మానిపసుపు, పసుపు, మంజిష్ఠ, వేపపట్ట, వట్టివేరు, పద్మకాష్ఠము వీనిని సమభాగము లుగగ్రహించి నూరి పట్టువేసినయెడల శంఖకమను శిరోరోగము నశించును,

మూ. శీతతోయనిషేకశ్చ శీతలక్షీరసేవనమ్
కల్కైశ్చక్షీరవృక్షాణాం శఙ్ఖకే లేపనం హితమ్. ౬౬

తా:—శంఖకమను శిరోరోగమునందు చల్లనినీటిచే సేకను చేయుచుండుట, కాచిచల్లార్చిన పాలను త్రాగుట, క్షీరవృక్షముల (మఱ్ఱి, రావి, అత్తి, జువ్వి, బ్రహ్మమేడి లేక గంగరావి) పట్టలను నూరి పట్టువేయుట ఇవియును హితకరములుగనుండును.

## బలాది లేపము

మూ. బలా నీలోత్పలం దూర్వా తిలాః కృష్ణాః పునర్నవా
శఙ్ఖకేఽనన్తవాతేచ లేపస్సర్వశిరోర్తినుత్. ౬౭

మూ. ఏరణ్డమూలం తగరం శతాహ్వా జీవన్తి రాస్నా సహసైన్ధవేన
భృఙ్గం విడఙ్గం మధు యష్టికాచ విశ్వౌషధం కృష్ణతిలస్యతైలమ్. ౧౯
అజాపయ స్తైలవిమిశ్రితంతు చతుర్గుణే భృఙ్గరసే విపక్వమ్
షడ్బిన్దవో నాసికయోఃప్రదేయా స్సర్వాన్నిహన్త్య శ్శిరసోవికారాన్.
చ్యుతాంశ్చ కేశాంశ్చలితాంశ్చదన్తాన్నిబద్ధమూలా న్సుదృఢీకరోతి
సుపర్ణదృష్టిప్రతిమఞ్చచక్షుః కుర్వన్తి బాహ్వోరధికంబలఞ్చ. ౨౦

తా:—ఆముదపువేరు, గ్రంథితగరము, సదాపాకు, జీవంతి, రాస్న, సైంధవలవణము, లవంగపట్ట, వాయువిడంగములు, అతిమధురము, శుంఠి వీనిని సమభాగములుగగ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు నల్లనువ్వులనూనె, తైలమునకు సమముగ మేకపాలు, తైలమునకు నాలుగింతలు గుంటగలగరాకురసము వీని నన్నిటినొకటిగచేర్చి తైలపక్వముగకాచి వడియగట్టి నాసాపుటములయందు ఆరుబిందువులను వైచినయెడల సమస్తశిరోరోగములునశించును. మఱియు వెంట్రుకలూడుట, దంతములు కదలుట అనువ్యాధులును నశించును. గరుత్మంతునివంటి దృష్టియు, బాహుబలమునుకలుగును.

## శర్కరాకుఙ్కుమయోగః

మూ. సశర్కరం కుఙ్కుమమాజ్యభృష్టం నస్యంవిధేయంపవనాసృగుత్థే
భ్రూశఙ్ఖకర్ణాక్షిశిరోఽర్ధశూలే దినాభివృద్ధిప్రభవేచ రోగే. ౨౧

తా:—చక్కెర, నేతిలోవేయించిన కుంకుమపువ్వు వీనినినూరి నస్యముచేసినయెడల వాతరక్తముల ప్రకోపమువలన కనుబొమలు, కణతలు, చెవులు, నేత్రములు, శిరస్సు వీనియొక్క అర్ధభాగమున జనించు శూల, సూర్యావర్తము ఇవినశించును.

## పథ్యాదికషాయః

మూ. పథ్యాక్షధాత్రీ రజనీ గుడూచీభూనిమ్బనిమ్బై స్సగుడఃకషాయః
భ్రూశఙ్ఖకర్ణాక్షి శిరోఽర్ధశూలం నిహన్తినాసానిహితఃక్షణేన. ౨౨

తా:—కరకవలుపు, తానికాయవలుపు, ఉసిరికవరుగు, పసుపు, తిప్పతీగ, నేలవేము, వేప

మూ. కిన్తుమస్తకశూలేషు సర్వేష్వేత ద్ధితం మతమ్
గుడనాగరకల్కస్య నస్యం మస్తకశూలనుత్. ౭౩

తా:—బెల్లము, శుంఠి వీనికల్కమును నస్యమునందుపయోగింపుట శిరశ్శూలలయందు హితకరముగనుండును.

క్షీరనాగరనస్యమ్

మూ. నాగరకల్కవిమిశ్రంక్షీరం నస్యేన యోజితంన్మాణామ్
నా నాదోషోద్భూతాం శిరోరుజం హన్తి తీవ్రతరామ్. ౭౪

తా:—శుంఠిని పాలలోనాది ముక్కులో వైచినయెడల నానాదోషములవలన జనించిన శిరశ్శూల నశించును.

శతాహ్వాదితైలమ్

మూ. శతాహ్వైరణ్డమూలాగ్రి చక్రివ్యాఘ్రీఫలైశ్శృతమ్
తైలంనస్యాన్మరుచ్ఛ్లేష్మ తిమిరోర్ధ్వగదాపహమ్. ౭౫

తా.—సదాపాకు, ఆముదపువేరు, వస, గ్రంథితగరము లేక తగిరసగింజలు, వాకుడుకాయలు వీనికల్కముచే పరిభాషానుసారముగ సిద్ధము చేయబడిన తైలమును నస్యమునందుపయోగించిన యెడల వాతశ్లేష్మములు, తిమిరములు, ఊర్ధ్వజత్రురోగములు ఇవినశించును.

మయూరాద్యంఘృతమ్

మూ. మయూరం పక్షపాదాన్త్రశకృత్పిత్తాస్యవర్జితమ్
జలేపక్త్వాఘృతప్రస్థం తస్మిన్ రసమంపచేత్. ౭౬
దశమూల బలా రాస్నా మధుకై స్త్రిఫలైస్సహ
మధు రైఃకార్షి కైః కల్కై శ్శిరోరోగార్దితాపహమ్. ౭౭
కర్ణనాసాస్యజిహ్వాక్షి గలరోగవినాశనమ్
మయూరాద్యమితిఖ్యాత మూర్ధ్వజత్రుగదాపహమ్. ౭౮

తా:—నెమలిమాంసమును రెక్కలు, కాళ్ళు, పేగులు, మలము, పిత్తము, ముఖము వీనిని

టిగకలిపి ఘృతదక్యముగకాచి సేవించినయెడల శిరోరోగములు, అర్దితవాతము, కర్ణరోగములు, నాసారోగములు, ముఖరోగములు, జిహ్వారోగములు, కంఠరోగములు మొదలగు ఊర్ధ్వజత్రురోగములన్నియు నశించును.

## కలికానవసాగరనస్యమ్

మూ. నస్యేనకలికాచూర్ణం నవసాగరజంరజః
వాతశ్లేష్మభవాంపీడాం శిరసోహన్తి సర్వదా. ౭౯

తా:—సున్నము, నవాసారము వీనినినూరి నస్యముచేసినయెడల వాతశ్లేష్మములవలన జనించిన శిరశ్శూల నశించును.

మూ, కరఞ్జశిగ్రుబీజాని పత్రకంసర్షపత్వచా
సర్వేషాంశీర్షరోగాణా మేతచ్ఛీర్షవిరేచనమ్. ౮౦
త్రికటుక పుష్కర రజనీ రాస్నా సురదారు సోగన్ధినామ్
క్వాథశ్శిరో రోత్రిజాలం నాసాపీతో నివారయతి. ౮౧

తా:—కానుగగింజలు, మునగవిత్తనములు, ఆకుపత్రి, ఆవాలు, లవంగపట్ట వీనికల్కమును నస్యముచేసినను, త్రికటుకములు, పుష్కరమూలము, పసుపు, రాస్న, దేవదారు, వస వీనికషాయమును నస్యముచేసినను శిరోరోగములన్నియు నశించును.

## అమృతామలకతైలమ్

మూ. అమృతామలకశైలేయం భృంగాహ్వాచైవకేతకీ
కుమారీస్వరసశ్చైవ తైలప్రస్థం విపాచయేత్. ౮౨
క్షీరప్రస్థసమాయుక్తం మధుయష్టిత్రిజాతకమ్
కుష్ఠం జాతీఫలం ద్రాక్షా శతాహ్వా చన్దనద్వయమ్. ౮౩
మాతలీముకుళోశీర వాలుకఙ్కాకుబీజకమ్
ఏభిర్నిష్కప్రమాణైశ్చ శనైర్మృద్వగ్నినా పచేత్. ౮౪
అనేనాభ్యఞ్జనం శ్రేష్ఠం శిరోభ్రమణకమ్పనే

తా:—అప్పుతగ, ఉశిరిక పండ్లు, నాగుకోసాకు, గుంటకలగరాకు, మొగలిపాడు, కలబంద రసము ప్రత్యేక మొక్కొక ప్రస్థము, నూనె ఒక ప్రస్థము, పాలు నాలుగుప్రస్థములు వీనినన్నిటినొకటిగ చేర్చి అందు అతిమధురము, యాలకులు, లవంగాలు, ఆకుపత్రి, చెంగల్వకోష్టు, జాజికాయ, ద్రాక్ష, సరా పాకు, తెల్లచందనము, రక్తచందనము, జాజిమొగ్గలు, వట్టివేళ్ళు, కురువేరు, తానికాయలలోనిగింజలు వీనిని ప్రత్యేకము ఒక నిష్కముచొప్పున గ్రహించి మాడ్చి కల్కముచేసి వైచి తైలపక్వముగకాచి ఆతైల ముచే అభ్యంగము చేసికొనినయెడల శిరోభ్రమణము, శిరఃకంపము, శిరశ్శూల, నేత్రశూల, అర్ధావభే దము ఈ రోగములు నశించును. మరియు ఈ తైలము శిరోవస్తియందును ముఖ్యముగ నేత్రరోగముల యందును హితకరముగ నుండును.

## కుమారీతైలమ్

మూ. కుమార్యాస్వరస ప్రస్థే ధత్తూరస్యరసే తథా
భృఙ్గరాజస్యచరసే ప్రస్థద్వయసమాయుతే
చతుఃప్రస్థమితేక్షీరే తైలప్రస్థం విపాచయేత్. ౮౬
కల్కైర్మధుకహ్రీబేర మఞ్జిష్ఠా భద్రముస్తకైః
నఖకర్పూరభృఙ్గైలా జీవన్తీ పద్మకుష్ఠకైః. ౮౭
మార్కవానకతాలీస సర్జనిర్యాసపత్రికైః
విడఙ్గశతపుష్పాశ్వగన్ధాగన్ధర్వహస్తకైః ౮౮
తైలేవటనారికేలాభ్యాం కర్షమానైర్విపాచితే
ఉత్తార్యవస్త్రపూతంతు శుభే భాణ్డే సుధూపితే. ౮౯
త్రిరాత్రమథగుప్తఇచ్ఛ ధారయే ద్విధివద్భిషక్
తతస్తుతైలమభ్యఙ్గే మూర్ధ్నిన్యస్తే పేయోజయేత్. ౯౦
శమయేదర్దితంగాఢ మన్యాస్తమ్భశిరోగదాన్
తాలునాసాక్షిపాతంతు శోషమూర్ఛాహలీమకమ్
హనుగ్రహాగదార్తింవా బాధిర్యం కర్ణవేదనమ్. ౯౧

తా:—కలబందరసము ఒకప్రస్థము, ఉమ్మెత్తాకురసము ఒకప్రస్థము, గుంటగలగరాకురసము రెండుప్రస్థములు, ఆవుపాలు నాలుగుప్రస్థములు, నువ్వులనూనె ఒకప్రస్థము వీనినన్నిటి నొకటిగ చేర్చి అందు అతిమధురము, కురువేరు, మంజిష్ఠ, భద్రముస్తలు, నఖముచిప్పలు, పచ్చకర్పూరము, లవంగములు, ఏలకులు, జీవంతి, తామరపూలు, చెంగల్వకోష్టు, గుంటగలగర, అడ్డసరము, తాలిసపత్రి, అందుగబంక,

ములు ధాన్యరాశియందుగాని గాలిలేనిచోటగాని భద్రపరచి పిమ్మట దీనితో అభ్యంగము చేసికొనిన యెడల అర్దితవాతము, మన్యాస్తంభము, శిరోరోగములు, దౌడలు, ముక్కు, కండ్లు వీనియందలినొప్పి, శోష, మూర్ఛ, హలీమకము, హనుగ్రహము, చెవుడు, కర్ణశూల ఈరోగములు నశించును.

## శిరోరోగేపథ్యమ్

మూ. స్వేదో నస్యం ధూమపానం విరేకో లేపస్సేకో లఙ్ఘనం శీర్షవస్తిః
రక్తోన్ముక్తి ర్వహ్నికర్మోపనాహో జీర్ణం సర్పిశ్శాలయష్షష్టికాశ్చ. ౯౧
యూషో దుగ్ధం ధన్వమాంసం పటోలం శిగ్రు ర్ద్రాక్షా వాస్తుకం కారవేల్లం
ఆమ్రం ధాత్రీ దాడిమం మాతులుఙ్గం తైలం తక్రం కాఞ్జికం నారికేలమ్.
పథ్యా కుష్ఠం భృఙ్గరాజః కుమారీ ముస్తోశీరం చన్ద్రికాగన్ధసారః
కర్పూరశ్చ ఖ్యాతిమానేష వర్గస్సేవ్యో మర్త్యైః శ్శిరోరోగేయథాస్వమ్.

తా:—స్వేదము, నస్యము, ధూమపానము, విరేచనౌషధములు, లేపము, సేకము, లంఘనము, శిరోవస్తి, రక్తమోక్షణము, అగ్నికర్మ [రక్షవేయుట]. ఉపనాహము, పురాణఘృతము, షష్టికధాన్యము, శాలిధాన్యము, పెసలు మొదలగువాని యూషములు, పాలు, జాంగలమాంసరసము, పొట్లకాయ, మునగకాయ, ద్రాక్ష, వాస్తుకము, కారవేల్లము, మామిడిపండు, ఉసిరికపండు, దానిమ్మపండు, మాదీఫలము, నువ్వులనూనె, మజ్జిగ, కాంజికము, టెంకాయనీళ్ళు, కరక్కాయ, చెంగల్వకోష్టు, గుంటగలగర, కలబంద, తుంగగడ్డలు. వట్టివేళ్ళు, వెన్నెలలో విహరించుట, చందనము, పచ్చకర్పూరము ఇయ్యవి శిరోరోగులకు హితకరములుగనుండును. గనుక దోషానుగుణముగ నుపయోగించవలెను.

## శిరోరోగేఽపథ్యమ్

మూ. క్షవజృమ్భామూత్ర బాష్పనిద్రావిడ్వేగభఞ్జనమ్
దుష్టనీరం విరుద్ధాన్నం విరుద్ధజలమజ్జనమ్
దన్తకాష్ఠం దివానిద్రాం శిరోరోగీ పరిత్యజేత్. ౯౨

తా:—తుమ్ములు, ఆవలింత, మూత్రము, కన్నీరు, నిద్ర, మలము వీనివేగములను నిరోధించుట, చెడునీటిని త్రాగుట, పరస్పరవిరుద్ధములగు అన్నపానములను సేవించుట, దేహప్రకృతికి విరుద్ధమైన జలమునందు స్నానము చేయుట, పుల్లలతో పండ్లుతోముకొనుట, పగటినిద్ర వీనిని శిరోరోగులు వర్జించవలయును.

మూ. విరుద్ధమద్యాధ్యశనా దజీర్ణా ద్గర్భప్రపాతా దతిమైథునాచ్చ
యానాధ్వశోకా దతికర్షణాచ్చభారాభిఘాతా చ్ఛయనాద్దివాచ. ౧
తం శ్లేష్మపిత్తానిలసన్నిపా తైశ్చతుఃప్రకారం ప్రదరంవదన్తి
అసృగ్దరంభ వేత్సర్వంసాఙ్గమర్దంసవేదనమ్. ౨

తా:—విరుద్ధాహారములను భుజించుట, మద్యపానము, భుజించినఆహారము జీర్ణముకాకమునుపే మరలభుజించుట, అజీర్ణపదార్థములను భుజించుట, గర్భపాతముగలుగుట, అతిసంభోగము, గుఱ్ఱములు మొదలగువానిపై స్వారిచేయుట, అధికముగ త్రోవనడచుట, దుఃఖించుట, ఉపవాసాదులచే కృశించుట, బరువునుమోయుట, దెబ్బతగులుట, పగటినిద్ర ఈకారణములవలన వాతాదిదోషములు ప్రకోపించి స్త్రీలయొక్క గర్భాశయమునందుచేరి శ్లేష్మజ, పిత్తజ, వాతజ, సన్నిపాతజములను నాలుగుప్రదరవ్యాధులను గలిగించుచున్నవి. ఈప్రదరవ్యాధులన్నిటియందును ఒడలునొప్పులు, శూలయు నియతముగ నుండును.

మూ. ఆమం సపిచ్ఛప్రతిమం సపాణ్డు పులాకతోయప్రతిమం కఫాత్తు
సపీతనీలాసిత రక్తముష్ణంపిత్తార్తియుక్తం భృశవేగి పిత్తాత్. 3
రూక్షారుణం ఫేనిలమల్పంమల్ప వాతాత్సతోదం పిశితోదకాభమ్
సక్షౌద్రసర్పి ర్హారితాలవర్ణంమజ్జప్రకాశం కుణపం త్రిదోషమ్
తంచాప్యసాధ్యం ప్రవదన్తి తజ్జ్ఞానత్రకుర్వీత భిషక్చికిత్సామ్. ౪

తా:—అపక్వరసధాతువువలెను, జిగటగను, తెల్లగను, మాంసముకడిగిననీటివలెను శేక మెరిబియ్యముకడిగిననీటివలెను స్రవించుచున్నయెడల కఫముచేగలిగిన ప్రదరవ్యాధియని యెరుంగ వలయును.

పచ్చగను, నీలవర్ణముగను, నల్లగను, ఎఱ్ఱగను, ఉష్ణముగను అధికమైన వేగముతోడను స్రవించుచున్నయెడల పిత్తమువలనగలిగిన ప్రదరవ్యాధియని యెరుంగవలయును.

రూక్షముగను, ఎఱ్ఱగను, నురుగుతోడను, అల్పముగను, మాంసమునుకడిగిననీటివలెను సూదులతోపొడిచినటుల బాధతోడను స్రవించుచుండినయెడల వాతజప్రదరమని యెరుంగవలయును.

తేనె, నెయ్యి, తాళకము వీని మార్ణములవంటి వర్ణముగను, మజ్జాధాతువువలెను, శవగం ధమువంటిగంధముకలిగియు స్రవించుచుండినయెడల త్రిదోషప్రకోపమువలనగలిగిన ప్రదరవ్యాధియని

## ప్రదరే అతిప్రవృత్తావుపద్రవానాహ

మూ. తస్యాతివృత్తౌ దౌర్బల్యం భ్రమో మూర్ఛా మద స్తృషా
దాహః ప్రలాపః పాణ్డుత్వం తన్ద్రా రోగాశ్చవాతజాః ౫

తా:—ప్రదరవ్యాధియందు రక్తము అధికముగ వెడలినయెడల దౌర్బల్యము, భ్రమ, మూర్ఛ, మదము, దప్పి, తాపము, ప్రలాపము, పాండువు, కునికిపాటు, ఆక్షేపకాదివాతవ్యాధులు అను ఉపద్రవములు కలుగును.

## ప్రదరవ్యాధ్యసాధ్యలక్షణమ్

మూ. శశ్వత్స్రవన్తీ మాస్రావం తృషా దాహ జ్వరాన్వితామ్
దుర్బలాం క్షీణరక్తాంచ తమసాధ్యాం వివర్జయేత్. ౬

తా:—మఱియు ఎడతెగని స్రావము, దప్పి, మంట, జ్వరము వీనితోకూడియుండినను, కేవలము దుర్బలముగానుండినను, రక్తము క్షీణించియుండినను అట్టి ప్రదరవ్యాధి అసాధ్యమైనదని యెఱింగి చికిత్సించక విడువవలయును.

## శుద్ధార్తవలక్షణమ్

మూ. మాసాన్నిష్పిచ్ఛదాహార్తి పఞ్చరాత్రానుబన్ధిచ
నైవాతిబహులాత్యల్పమార్తవం శుద్ధమాదిశేత్ ౭
శశాసృక్ప్రతిమం యచ్చయద్వాలాక్షారసోపమమ్
తదార్తవం ప్రశంసన్తి యచ్చాప్సునవిరజ్యతే. ౮

తా:—జిగట, మంట, నొప్పి ఇవిలేక నెలకొకపర్యాయము అధికమును అల్పమునుగాక ఐదుదినములు అనుసరించి స్రవించురక్తమును శుద్ధార్తవమని వచించెదరు. మఱియు కుందేటిరక్తమువలెగాని, లాక్షారసమువలెగాని ఎఱ్ఱగనుండి వస్త్రమునకు అంటినపుడు నీటితో కడిగినయెడల వస్త్రమునందు ఎఱ్ఱని మరకలేకుండ నుండినయెడల దానిని శుద్ధార్తవమని యెఱుంగవలెను.

## కఫప్రదరచికిత్సా

మూ. మద్యై ర్నిమ్బగుడూచ్యోశ్చ రోహితస్యాథవారసమ్
కఫప్రదరనాశాయ పిబేద్వా మలయూరసమ్. ౯

సలోధ్రచూర్ణమాపీయ కఫప్రదరకంజయేత్. ౧౦

తా:—వెలమసంధివేరు స్వరసమునందు లొద్దుగపట్టచూర్ణము తేనె వీనిని కలిపి సేవించిన యెడల కఫప్రదరము నశించును.

## రక్తప్రదరచికిత్సా

మూ. పిత్తాసృగ్దరశాన్త్యర్థం సక్షౌద్రం లలనాపిబేత్
వాసకస్య గుడూచ్యావా రసం కింవా వరీభవమ్. ౧౧

తా:—అడ్డసరము, తిప్పతీగ, పిల్లిగడ్డలు వీనిలో దేనిస్వరసమునందైనను తేనెనుకలిపి పానము చేసినయెడల పిత్తప్రదరము నశించును.

మూ. మధుకంకర్షమేకన్తు చతుష్కర్షాంసితాంతథా
తణ్డులోదకసమ్పిష్టం లోహితేప్రదరేపిబేత్ ౧౨

తా:—ఒకకర్షము అతిమధురమును తండులోదకముచేనూరి కల్కముచేసి అందు నాలుగు కర్షముల చక్కెరనుకలిపిసేవించినయెడల రక్తప్రదరము నశించును.

మూ. ప్రదరంహన్తిబలాయామూలందుగ్ధేనసంయుతంపీతమ్
కుశవాట్యాలకమూలం తణ్డులసలిలేనరక్తాఖ్యమ్. ౧౩
బలాకఙ్కతికాఖ్యా యా తస్యామూలం సుచూర్ణితమ్
లోహితప్రదరేఖాదే చ్ఛర్కరా మధుసంయుతమ్. ౧౪

తా:—బలామూలమును ఆవుపాలతోనూరి కల్కముచేసి సేవించినను; కుశవేరు, బలామూలము వీనిని సమభాగములుగగ్రహించి బియ్యపు కడుగునీటితోనూరి కల్కముచేసి సేవించినను; తుత్తురుబెండ మూలమునుఎండించి చూర్ణముచేసి అందుచక్కెరను తేనెనుకలిపి సేవించినను రక్తప్రదరము నశించును.

## వాతప్రదరచికిత్సా

మూ. దధ్నాసౌవర్చలాజాజీ మధుకం నీలముత్పలమ్
పిబేత్క్షౌద్రయుతంనారీ వాతాసృగ్దరశాన్తయే- ౧౫

తా:—సౌవర్చలవణము, జీలకర, అతిమధురము, నల్లకలువగడ్డ వీనిని సమభాగములుగ

మూ. నాగరం మధుకం తైలం సితాదధిచతత్సమమ్
ఖజేనోన్మథితంపీతం వాతప్రదరనాశనమ్. ౧౬

తా:—శుంఠిమూర్ణము; అతిమధురచూర్ణము; చక్కెర; పెరుగు; నువ్వులనూనె వీనిని సమభాగములుగగ్రహించి మద్దకవ్వముతో కలియూనటులదిలికి సేవించినయెడల వాతజప్రదరము నశించును.

మూ. ఏలామంశుమతీంద్రాక్షా ముశీరం తిక్తరోహిణీం
చన్దనం కృష్ణలవణం సారిబాలోధ్రసంయుతమ్
వాతాసృగ్దరశాన్త్యర్థం పిబేద్దధ్నాసహాఙ్గనా. ౧౭

తా:—ఏలకాయలు, శాలిపర్ణి; ద్రాక్ష; వట్టివేరు; కటుకరోహిణి; రక్తచందనము; సౌవర్చలవణము; సుగంధిపాల, లొద్దుగపట్ట వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణముచేసి బలానుసారముగ పెరుగుతో సేవించినయెడల వాతజప్రదరము నశించును.

సన్నిపాతప్రదరచికిత్సా

మూ. పథ్యామలకవిభీతక విశ్వౌషధదారురజనీనామ్
సక్షౌద్రలోధ్రచూర్ణక్వాథో హన్త్యేష సర్వజంప్రదరమ్. ౧౮

తా:—కరక్కవలుపు; ఉశిరికవరుగు; తానికాయవలుపు; శుంఠి; మానిపసుపు వీనికాషాయము నందు కొంచెము లొద్దుగపట్టచూర్ణమును తేనెనుకలిపి సేవించినయెడల సన్నిపాతజప్రదరము నశించును.

మూ. రసాఞ్జనం తణ్డులకస్యమూలంక్షౌద్రాన్వితం తణ్డులతోయపీతమ్
అసృగ్దరం సర్వభవంనిహన్తి శ్వాసంసుభార్ఙీ సహనాగరేణ. ౧౯

అశోకవల్కలక్వాథం శృతందుగ్ధంసుశీతలమ్
యథాబలంపిబేత్ప్రాత స్తీవ్రాసృగ్దరనాశనమ్. ౨౦

తా:—రసాంజనము, ఎర్రవరివేరు లేక చిర్రివేరు వీని చూర్ణమును తేనెతో కలిపి తండులోదకానుపానముతో సేవించినయెడల గంటుభారంగి శుంఠి వీనిచే శ్వాసరోగము నశించునటుల సన్నిపాతజ ప్రదరము నశించును,

అశోకపుపట్టను కషాయముకాచి చల్లార్చి అందుకాగిచల్లారినపాలనుకలిపి బలానుసారముగ ప్రాతఃకాలమందనే పానముచేసినయెడల తీవ్రమైన ప్రదరవ్యాధి నశించును.

మూ. కుశమూలంసముద్ధృత్య పేషయే త్తణ్డులామ్బునా
ఏతత్పీత్వాత్ర్యహంనారీ ప్రదరాత్పరిముచ్యతే. ౨౧

మూ. క్షౌద్రియుక్తం ఫలరసం కాష్ఠోదుమ్బరజం పిబేత్
అసృగ్దరవినాశాయ సశర్కరపయోన్నభుక్. ౧౨

తా:—బ్రహ్మమేడిపండునుదంచి రసముతీసి అందుకొంచెము తేనెనుకలిపి సేవించి చక్కెర పాలు వీనితోకలసిన అన్నమును భుజించుచుండినయెడల ప్రదరవ్యాధి నశించును.

మూ. మలయూఫలచూర్ణస్య శర్కరాసహితస్యచ
మధునామోదకంకృత్వా ఖాదేత్ప్రదరనాశనమ్. ౧౩

తా:—బ్రహ్మమేడిపండ్లను ఎండించి చూర్ణముచేసి అందు చక్కెరను తేనెనుచేర్చి మర్దించి మోదకములనుచేసి సేవించినయెడల ప్రదరవ్యాధి నశించును.

దార్వ్యాదికషాయః

మూ. దార్వీరసాఞ్జనవృషాబ్దకిరాతబిల్వభల్లాతకైరవకృతోమధునాకషాయః
పీతోజయత్యతిబలంప్రదరంసశూలంపీతాసితారుణవిలోహితనీలశుక్లమ్.

తా:—మానిపసుపు. రసాంజనము. అడ్డసరపువేరు, తుంగముస్తలు, నేలవేము, మారేడుగుజ్జు, జీడిగింజలు వీనికషాయమును చల్లార్చి కొంచెముతేనెనుచేర్చి పానముచేసినయెడల శూలతోగూడి పసుపు నలుపు, ఎరుపు, మిక్కిలిఎఱుపు, నీలవర్ణము, తెలుపు ఈవర్ణములుగలిగి అధికముగవెడలు ప్రదరవ్యాధి నశించును. భల్లాతకము గిట్టనివారికి ఈక్రింది దార్వ్యాదిక్వాథమును యిప్పించుట హితకరముగనుండును

దార్వ్యాదిక్వాథఃఅన్యః

మూ. దార్వీరసాంజనకిరాతవృషాబ్ద బిల్వసక్షౌద్రిచందనదినేశభఃపప్రిసూనైః
క్వాథఃకృతోమధుయుతోవిధినానిపీతో రక్తంసితంచసరుజం
ప్రదరంనిహన్తి.

తా.—మానిపసుపు, సూర్మారాళ్ళు, నేలవేము, అడ్డసరపువేరు, తుంగముస్తలు, మారేడు గుజ్జు, సంపంగిమొగ్గలు, రక్తచందనము, జిల్లేడుపూలు వీనికషాయమునందు తేనెనుచేర్చి త్రాగినను ఎరుపు, తెలుపు, నొప్పి వీనితోకూడిన ప్రదరము నశించును.

మూ. భూమ్యామలకమూలంతు పీతంతణ్డులవారిణా
ద్విత్రిరేవది నైర్నార్యాః ప్రదరం దుస్తరంజయేత్. ౧౫

మూ. శుణ్ఠీలోధ్రయోశ్చూర్ణం భుక్త్వా సఘృతశర్కరమ్
ప్రబలం ప్రదరం హన్తి నార్యా వా కుటజాష్టకమ్. ౨౬

తా:—శుంఠి, లొద్దుగపట్ట, వీనిచూర్ణమును నెయ్యి, చక్కెర వీనితో కలిపి సేవించినయెడల ప్రబలమైన ప్రదర వ్యాధినశించును. కుటజాష్టకషాయమును సేవించినను ప్రదర వ్యాధి నశించును.

మూ: ధాతక్యాశ్చ తథా పూగీ కుసుమానాం పిబేచ్ఛృతమ్
నాశయేత్ప్రదరం సద్య స్త్రిదినాద్యోషితో ధ్రువమ్. ౨౭

తా:—ధాతకీకుసుమకషాయమును గాని, పోకపుష్పముల కషాయమును గాని పానము చేయు చుండినయెడల మూడుదినములలో, ప్రదర వ్యాధినిశ్చయముగ నశించును.

మూ. ఆఖోః పురీషం పయసా సపీయ వహ్నేర్బలాదేకమహర్ద్వ్యహం వా
త్ర్యహం వా ప్రదరం స్త్రియస్త్యజన్త్యః ప్రసహ్య పారం పరమాప్నువన్తి.

తా:—ఎలుక పెంటికలను పాలతో నూరి అగ్నిబలానుసారముగ నొకదినముగాని, రెండుదినము లుగాని, మూడు దినములుగాని పానము చేసినయెడల ప్రదర వ్యాధినశించును.

మూ. అశోకవల్కలం పిష్ట్వా సతార్క్ష్యం తణ్డులామ్బునా
సక్షౌద్రం తద్రసం పీత్వా ప్రదరాన్ముచ్యతేఽఙ్గనా. ౨౮

తా:— అశోకపుపట్ట, రసాంజనము వీనిని సమభాగములుగ గ్రహించి బియ్యపుకడుగునీటితో నూరి కల్కము చేసి అందుండు రసమును పిండుకొని కొంచెము తేనెను చేర్చి పానము చేసినయెడల ప్రదర వ్యాధినశించును.

వ్యాఘ్రనఖీమూలయోగః

మూ. శుచిస్థానే వ్యాఘ్రనఖ్యా మూలముత్తరదిగ్భవమ్
సీతముత్తరఫల్గున్యాం కటిబద్ధం హరేదసృక్ ౩౦

తా:—పవిత్రమైన ప్రదేశమునందు జనించిన పులిగోరుచెట్టు [వ్యాఘ్రనఖము] అను దాని యొక్క ఉత్తరపు ప్రక్కకు ప్రాకియుండు వేరును ఉత్తరఫల్గునీనక్షత్రమునందు గ్రహించి నడుమునకు కట్టిన యెడల ప్రదర వ్యాధినశించును.

పుష్యానుగంచూర్ణమ్

బిల్వం మోచరసం లోధ్రం కేశరం గైరికంతథా
విశ్వౌషధం కట్ఫలఞ్చ మరిచం రక్తచందనమ్. ౩౨
కట్వఙ్గం ధాతకీ ద్రాక్షాఽనన్తా మధుకమర్జునమ్
వత్సకాతివిషాచేతి పుష్యేణోద్ధృత్యబుద్ధిమాన్ ౩౩
తుల్యభాగానిసర్వాణి సూక్ష్మాణిచవిచూర్ణయేత్
తచ్చూర్ణంమాక్షికోపేతం పీతంతణ్డులవారిణా. ౩౪
జయేదర్శాంస్యతీసారం తథారక్తప్రవాహికామ్
బాలానాంకృమిరోగాంశ్చ యోనిదోషాంశ్చయోషితామ్ ౩౫
రజోదోషాంస్తథాసర్వాన్త్రస్పదరానసృతానపి
పీతనీలారుణశ్వేతా న్సర్వానేవవినాశయేత్
చూర్ణంపుష్యానుగంనామ పూర్వమాత్రేయభాషితమ్. ౩౬

తా :—విషబొద్ది, రసాంజనము, తుంగముస్తలు, నేరేడుగింజలలోనిపప్పు, మామిడిముట్టెలలోని జీడి, లక్ష్మణామూలము, కొండపిండివేళ్లు, మంజిష్ఠ, తామరకేసరములు, మారేడుగుజ్జు, బూరుగబంక, లొద్దుగపట్ట, కుంకుమపువ్వు, కావిరాయి, శుంఠి, కాయఫలము, మిరియాలు, రక్తచందనము, దుండిలపువేరు, ధాతకీకుసుమము, ద్రాక్ష, పెద్దసుగంధిపాల, అతిమధురము. మద్దిపట్ట, కొడిశపాలగింజలు, అతివస వీనిని సమభాగములుగగ్రహించి పుష్యమీనక్షత్రమునందు చూర్ణముచేసి తేనెతోకలిపి బలానుసారముగసేవించి బియ్యపు కడుగునీటిని అనుపానముగ త్రాగినయెడల అర్శస్సులు. అతిసారము, రక్తముతోకలసివెడలు ప్రవాహికారోగము, బాలురకుజనించు క్రిమిరోగములు, స్త్రీలకుగలుగు యోనిదోషములు, రజోదోషము, నానావర్ణములతోవెడలు దుస్తరమగు ప్రదరవ్యాధులు యివి నశించును. దీనికి పుష్యానుగచూర్ణమని పేరు. ఇది ఆత్రేయమహర్షిచే నుడువబడినది.

జీరకావలేహః

మూ. జీరకం ప్రస్థమేకంతు క్షీరంహ్యాఢకమేవచ
ప్రస్థార్ధంలోధ్రఘృతయోః పచే న్మన్దేనవహ్నినా. ౩౭
లేహీభూతేఽథశీతేఽత్ర సితాప్రస్థంవినిక్షిపేత్
చాతుర్జాతకణావిశ్వ మజాజీముస్తవాలకమ్. ౩౮
దాడిమం రసజం ధాన్యాం రజనీపడవాసకమ్
వంశజఞ్చ తవక్షీరీ ప్రత్యేకం శుక్తిసమ్మితమ్. ౩౯
జీరకావలేహోఽయం ప్రమేహాప్రదరాపహః

తా:—ఒకప్రస్థము జిలకగచూర్ణము, రెండుఆఢకముల ఆవుపాలు, ఎనిమిదిపలముల బొద్దుగ చట్టచూర్ణము, ఎనిమిదిపలములఘృతము వీనినన్నిటిని ఒకటిగ చేర్చి మందాగ్నిచే చిక్కనగువరకు పాకము చేసిచల్లారినపిమ్మట పదునారుపలములకలకండచూర్ణమును, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరములు, పిప్పళ్ళు, శుంఠి,నల్లజిలకర, తుంగముస్తలు, కురువేరు, దానిమ్మపట్ట, రసాంజనము, ధనియాలు, పసుపు, బదనిక లేక పత్తిచెట్టువేరు, వెదురుబియ్యము, వెదురుప్వ వీనిచూర్ణములను ప్రత్యేకముఅర్ధపలము వంతునను చేర్చి బాగుగకలియునటుల చేసి బలానుసారముగ సేవించినయెడల ప్రమేహము, ప్రదరము, జ్వరము,దౌర్బల్యము, అరుచి, శ్వాస, దప్పి, తాపము, క్షయ ఇవి నశించును.

## ఇన్ద్రియవాదియోగః

మూ. నిష్కమైన్ద్రియవంచూర్ణం సితాద్విగుణితంభవేత్
ఉషితేన జలేనైవ పీతం ప్రదరనాశనమ్. ౪౧

తా:—ఒకనిష్కప్రమాణము కొడిశపాలగింజలచూర్ణమును రెండునిష్కముల చక్కెరతో కలిపి పర్యుషితజలము(రాత్రితెచ్చియుంచిననీరు) అనుపానముతో సేవించినయెడల ప్రదరవ్యాధినశించును.

## ముద్గాద్యంఘృతమ్

మూ. ముద్గమాషస్యనిర్యూహే రాస్నా చిత్రక ముస్తకైః
సిద్ధంసపిప్పలీబిల్వై స్సర్పి శ్శ్లేష్మసృగ్దరే. ౪౨

తా:—పెసలు, మినుములు వీనికషాయమునందు రాస్న, చిత్రమూలము, తుంగముస్తలు, పిప్పళ్ళు, మారేడుగుజ్జు వీనికల్కమును, ఘృతమును పరిభాషానుసారముగజేర్చి ఘృతమును సిద్ధముచేసి పానముచేసినయెడల ప్రదరవ్యాధి నశించును.

## శాల్మలీఘృతమ్

మూ. శాల్మలీపుష్పనిర్యాసః పృశ్నిపర్ణీతథైవచ
కాశ్మరీచన్దనంచైషాం కల్కేన స్వరసేనవా. ౪౩
గవ్యంపచేద్ఘృతప్రస్థం తత్సిద్ధం తరుణీ పిబేత్
సర్వప్రదరనాశాయ బలవర్ణాగ్నివర్ధనమ్. ౪౪

తా:—బూరుగపుష్పములు, బూరుగబంక, ముయ్యాకుపొన్న, పెద్దగుమ్ముడువేరు, రక్తచందనము వీని కల్కకషాయములచేత ఒకప్రస్థము ఆవునేతిని పరిభాషానుసారముగ కాచి బలానుగుణముగ

మూ. కుముదం పద్మకోశీరం గోధూమా రక్తశాలయః
ముద్గపర్ణీ పయస్యాచ కాశ్మరీ మధుయష్టికా. ౪౫
బలాతిబలయోర్మూల ముత్పలం తాలమస్తకమ్
విదారీ 1 శతపుత్రీచ శాలిపర్ణీ సజీవికా. ౪౬
త్రిఫలా త్రాపుసంబీజం ప్రత్యగ్రం కదలీఫలమ్
ఏషామర్ధపలాన్భాగా న్గవ్యక్షీరంచతుర్గుణమ్. ౪౭
పానీయంద్విగుణందత్త్వా ఘృతప్రస్థం విపాచయేత్
ప్రదరే రక్తగుల్మేచ రక్తపిత్తే హలీమకే
బహురూపఞ్చయత్పిత్తం కామలాయాంసశోణితే. ౪౮
అరోచకే జ్వరేఽజీర్ణే పాణ్డురోగే మదే భ్రమే
తరుణీత్వల్పపుష్పావా యావాగర్భంనవిన్దతి. ౪౯
అహన్యహనిచస్త్రీణాం భవతిప్రీతివర్ధనమ్
శీతకల్యాణకంనామ పరముక్తంరసాయనమ్. ౫౦
"రక్తపిత్తాధికారోక్తం కూష్మాణ్డఖణ్డఞ్చప్రదరేదేయమ్"

తా:—తెల్లకలువ, పద్మకాష్ఠము, వట్టివేరు, గోధుమలు, యెఱ్ఱబియ్యము, అడవిపెసర, క్షీరకాకోలి, పెద్దగుమ్మడు, అతిమధురము, బల, అతిబల, నల్లకలువ, తాటిచెట్టుగుంజు, నేలగుమ్మడు, పిల్లిగడ్డలు, కాలిపర్ణి, జీవకము, త్రిఫలములు, దోసగింజలు, లేతఅరటికాయ వీనిని ప్రత్యేకము అర్ధపలము చొప్పునగ్రహించి కల్కముచేసి ఒకప్రస్థము ఆవునెయ్యి నాలుగుప్రస్థములు ఆవుపాలు, రెండుప్రస్థములు నీరు వీనినన్నిటి నొకటిగచేర్చి ఘృతపక్వముగకాచి బలానుసారముగ సేవించినయెడల ప్రదరము, రక్తగుల్మము, రక్తపిత్తము, హలీమకము, సమస్తవిధములైన పైత్తికవ్యాధులు, కామల, అరోచకము, జ్వరము అజీర్ణము, పాండురోగము, మదము, భ్రమ, ఋతురక్తము స్వల్పముగ వెడలుట, వంధ్యాదోషము ఇవి నశించును. ఇయ్యది రసాయనగుణముకలిగి స్త్రీలకు ప్రీతివర్ధకమగునుండును. రక్తపిత్తాధికారమున చెప్పబడిన కూష్మాండఖండమునుకూడ ప్రదరవ్యాధియందుపయోగించవలయును.

ప్రదరారిరసః

మూ. రసం గన్ధం సీసం మృతమితిసమం త్రైస్సురసజమ్
సమానం సరే శ్లేష్మ తులితమపిలోధ్రం వ్యుపర సే:

దినంపిష్టంనామ్నా ప్రదరరిపురేషోఽపహరతి
ద్వివల్లఃషౌ దేహ్రిణ ప్రదరమపిదుస్సాధ్యమపిచ. ౫౨

తా:—రసము, గంధకము, సీసభస్మముఃఇవి ఒక్కొక్కభాగము, రసాంజనము మూడుభాగము లు, అన్నిటికి సమము లొద్దుగపట్టచూర్ణము ఇటులవీనినిగ్రహించి మొదట రసగంధకములను కజ్జలిచేసి పిమ్మట సీసభస్మమును, రసాంజనమును, లొద్దుగపట్టచూర్ణమునుకలిపి అడ్డసరపువేరు స్వరసముచే ఒక్క దినమంతయు బాగుగమర్దించి రెండు వల్లములయెత్తు మాత్రలుచేసి తేనెతోకలిపి సేవించినయెడల కష్ట సాధ్యమైనదైనను ప్రదరవ్యాధి నశించును.

బోలపర్పటీరసః

మూ. నూతగన్ధకసుకజ్జలికాయాః పర్పటీసమయుతాసమభాగమ్
బోలచూర్ణవిహితం ప్రతివాప్యంస్యాదసోఽయమసృగామయహారీ.
వల్లయుగ్మయుగలంప్రతిదేయం శర్కరామధుయుతః కిలదత్తః
రక్తపిత్తగుదజాసృతియోనిస్రావమాశువినివారయతీశః. ౫౩

తా:—పాదరసము, గంధకము వీనిని సమభాగములుగగ్రహించి కజ్జలిచేసి దానిని ఇనుపగరిటెలోబోసి పక్వముచేయుము పర్పటాకృతిగపోసి పర్పటికి సమముగ బాలింతబోలు చూర్ణమును ప్రతీవాపముగ అందువైచి చల్లారినపిమ్మట చూర్ణముచేసి నాలుగువల్లములయెత్తు ఔషధమును చక్కెర తేనె వీని అనుపానముతో నొసంగినయెడల ప్రదరవ్యాధి, రక్తపిత్తము, రక్తార్శస్సు,ఇతరము లగు యోనిస్రావములు ఇవి నశించును.

మూ. యత్పథ్యం యదపథ్యఞ్చ రక్తపిత్తేషుకీర్తితమ్
ప్రదరేఽపియథాదోషం తత్తు నారీషు యోజయేత్. ౫౪

తా:—రక్తపిత్తమునందుజెప్పబడిన పథ్యాపథ్యములనే ప్రదరరోగములందును దోషానుగుణముగ నాచరించవలయును.

సోమరోగస్యనిదానపూర్వికాసమ్ప్రాప్తిః

మూ. స్త్రీణామతిప్రసఙ్గాద్వా శోకాచ్చాపి శ్రమాదపి
అతిసారకయోగాద్వా గరదోషాత్తథైవచ ౧
ఆపస్సర్వశరీరస్థాః క్షుభ్యన్తి ప్రస్రవన్తిచ
తస్యాస్తాఃప్రచ్యుతాస్థానా న్మూత్రమార్గంవ్రజన్తిహి. ౨

తా:—స్త్రీలకు అతిసంభోగమువలనను, దుఃఖమువలనను, అధికపరిశ్రమవలనను, అతిసారవ్యాధివలనను, పెట్టుమందువలనను సర్వశరీరమునవ్యాపించియుండు ద్రవధాతువు క్షోభమునొంది స్వస్థానమునుండిజారి మూత్రమార్గమునుండి వెడలుచుండినయెడల సోమరోగమనబడును.

సోమరోగలక్షణమాహ

మూ. ప్రసన్నా విమలా శ్శీతా నిర్గన్ధా నీరుజ స్సితాః
స్రవన్తిచాతిమాత్రంతా స్సా నశక్నోతిదుర్బలా. ౩
వేగంధారయితుంతాసాం నవిన్దతి సుఖంక్వచిత్
శిరశ్శిథిలతా తస్యా ముఖం తాలుచ శుష్యతి. ౪
మూర్ఛా జృమ్భా ప్రలాపశ్చ త్వగ్రూక్షా చాతిమాత్రతః
భక్ష్యైర్భోజ్యైశ్చపేయైశ్చ నతృప్తింలభతేసదా. ౫

తా:—స్వచ్ఛముగను, నిర్మలముగను, చల్లగను, గంధరహితముగను, నొప్పిలేకుండునటులను, తెల్లగను ఉండుస్రావము అధికముగవెడలుచుండుట, అట్లువెడలుటచే బలముక్షీణించి అట్టివేగమును ధరించుటకు శక్తిలేక ఒకప్పుడును సుఖమునెరుగక బాధపడుచుండుట, శిరస్సుయందు శైథిల్యముగలుగుట ముఖము. దౌడలు ఇవి ఎండుట, మూర్ఛ ఆవలింతలు, ప్రలాపము, చర్మమునందు అధికముగ రౌక్ష్యము గలుగుట, భక్ష్యభోజ్యపేయాద్యాహారములను భుజించినను తృప్తిగలుగకుండుట ఈ లక్షణములు సోమరోగమునందు కలుగును.

సన్ధారణాచ్ఛరీరస్య తా ఆప స్సోమసంజ్ఞితాః
తతస్సోమక్షయాత్స్త్రీణాం సోమరోగఇతిస్మృతః

సోమరోగమని చెప్పబడును. ఈ వ్యాధియందు సోమముక్షీణించుటవలన దేహము చేష్టారహితముగ నగును.

## మూత్రాతిసారలక్షణమ్

మూ. సోమలక్షణసంస్పృష్టః కాలాతిక్రాన్తయోగతః
సోమక్రాన్తిక్రిమేణైవ స్రివేన్మూత్రమభీక్ష్ణశః. ౭
సఏవసరుజస్సోమో మూత్రేణస్రవతేముహుః
మూత్రాతిసారఇత్యేవ తమాహుర్బలనాశనమ్. ౮

తా:—పైచెప్పిన సోమరోగమును చికిత్సించక ఉపేక్షించినయెడల సోమరోగలక్షణములు కలిగి నొప్పితోకూడి మూత్రము అధికముగ వెడలుచుండినయెడల బలమును నశింపజేయు మూత్రాతిసారమనియెదరు.

## సోమరోగస్యచికిత్సా

మూ. కదలీనాంఫలంపక్వం ధాత్రీఫలరసం మధు
శర్కరాసహితంఖాదే త్సోమధారణముత్తమమ్. ౯

తా:—బాగుగపండిన అరటిపండు, ఉశిరికపండ్లరసము, తేనె, చక్కెర వీనినన్నిటిని సమభాగములుగ కలిపి సేవించినయెడల సోమరోగమునశించును.

మూ. మాషచూర్ణం సమధుకం విదారీ మధుశర్కరమ్
పయసాపాయయేత్ప్రాత స్సోమధాణముత్తమమ్. ౧౦

తా:—వేయించిన మినుముల చూర్ణము, అతిమధురచూర్ణము, నేలగుమ్మడుగడ్డచూర్ణము, తేనె, చక్కెర వీనిని సమగములుగ గ్రహించి పాలలోకలిపి ప్రాతఃకాలమునసేవించినయెడల సోమరోగము నశించును.

## శ్వేతప్రదరచికిత్సా

మూ. జలేనామలకీబీజకల్కంసమధుశర్కరమ్
పిబేద్దినత్రయేణైవ శ్వేతప్రదరనాశనమ్. ౧౧

త్ర్యహాంతక్రేణసమ్పిష్టం శ్వేతప్రదరనాశనమ్. ౧౨

తా:—నాగకేసరములను మజ్జిగతో నూరి కల్కము చేసి మూడుదినములు ప్రాతస్సాయంకాలములందు. సేవించుచు మజ్జిగఅన్నమును భుజించుచుండినయెడల శ్వేతప్రదరను నశించును.

మూ. చూర్ణన్తుపడవాసస్య తిలతైలేనలేహయేత్
సప్తరాత్రేణయోషాణాం శ్వేతప్రదరనాశనమ్. ౧౩

తా:—బదనికను లేక పత్తిచెట్టువేరును చూర్ణముచేసి నువ్వులనూనెతో కలిపిసేవించుచుండినయెడల యేడుదినములలోపల శ్వేతప్రదరను నశించును.

మూత్రాతీసారచికిత్సా

మూ. త్రైలాపత్రచూర్ణేన పాయయే త్తరుణీంసురామ్
తాలకన్దఇక్షుఖర్జూరం మధుకఇక్షువిదారికామ్
సితామధుయుతాంఖాదే న్మూత్రాతీసారనాశనమ్. ౧౪

తా:—ఏలకులు, ఆకుపత్రి వీనిచూర్ణమును మద్యమునందుకలిపి పానముచేయించినను, తాటిచెట్టువేరు లేక నేలతాడిగడ్డలు, ఖర్జూరపుపండు, అతిమధురము, నేలగుమ్మడుగడ్డ వీనిచూర్ణమును చక్కెర తేనె వీనియనుపానముతో సేవించినను మూత్రాతీసారము నశించును.

మూ. చక్రమర్దకమూలంతు సమ్పిష్టంతణ్డులామ్బునా
ప్రభాతసమయే పీతం జలప్రదరనాశనమ్ ౧౫

తా:—తగిరిసచెట్టువేరును బియ్యపుకడుగునీటితో నూరి కల్కముచేసి రసముపిండుకొని ప్రాతఃకాలముననే పానముచేసినయెడల మూత్రాతీసారమునశించును.

కదలీఘృతమ్

మూ. కదలీకన్దనిర్యాస ద్రోణే శతపలాన్వితమ్
కదలీకుసుమం పక్వం క్వాథం పాదావశేషితమ్, ౧౬

న్యగ్రోధాదిగణైస్సార్ధం సర్వాన్వారిసముద్భవాన్
సర్వాంసమంకర్షమాత్రాం కల్కీకృత్వాపచేచ్ఛనైః. ౧౯
ఘృతం క్వాథఇచ్ఛ కల్కఇచ్ఛ పక్త్వాచైవావతారయేత్
ప్రాతఃకాలేపిబేన్నిత్యం సేవయేత్కర్షమాత్రకమ్. ౧౯
సోమరోగంహరేద్దాహం మూత్రకృచ్ఛ్రాశ్మరీంతథా
ప్రమేహాన్వింశతింహన్యాత్ప్రమేహగజకేసరీ. ౨౦
మూత్రాతీసారమప్యన్యాం వ్యాధిం విధ్వంసయేద్ధ్రువమ్
కదలీకన్దనామేదం ఘృతంసర్వరుజాపహమ్. ౨౧

తా:—ఒకద్రోణము అరటిగడ్డరసమునందు నూరుపలముల అరటిపువ్వులనువైచి నాలవభాగము మిగులునటులకాచి వడియగట్టి అందు ఒకప్రస్థము ఆవునేతిని, ఒకప్రస్థముఆవుపాలను, పిప్పళ్ళు, ఏలకులు, లవంగములు, వెలగపండులోనిగుజ్జు, జటామాంసి, అరటిగడ్డ, చందనము, న్యగ్రోధాదిగణ ద్రవ్యములు, అన్నివిధములైన కమలములు వీనినన్నిటిని ప్రత్యేకము ఒకకర్షముచొప్పున గ్రహించి చేయబడిన కల్కమును చేర్చి మందాగ్నిచే ఘృతపక్వముగ కాచి వడియగట్టి ప్రాతఃకాలమున నేయుక్తానుపానముతో కర్షప్రమాణము ఘృతమును సేవించినయెడల సోమరోగము, తాపము, మూత్రకృచ్ఛ్రము, అశ్మరి, వింశతి ప్రమేహములు మూత్రాతీసారము మొదలగు సమస్తవ్యాధులను నశింపును.

మూ. కూష్మాండపత్రస్వరసైః పక్వంపారదనిష్కకమ్
ద్వినిష్కంగన్ధకంకృత్వా జ్వలనే కజ్జలీకృతః
అసౌ సమరిచస్సోమరోగాతిసృతినాశనః. ౨౨

తా:—బూడిదగుమ్మడిఆకురసముచే పక్వముచేయబడిన పాదరసము ఒకనిష్కము, శోధితగంధకము రెండునిష్కములను గ్రహించి ఈరెంటిని కజ్జలిచేసి ఒకగరిటెలోవేసి కరగించి చల్లారినపిమ్మట కజ్జలికి సమముగ మిరియాలచూర్ణమును చేర్చి యుక్తానుపానముతో బలానుగుణముగ సేవించినయెడల సోమరోగము, మూత్రాతీసారము ఇవి నశించును.

యోనివ్యాపద్రోగాణాంనిదానాని

మూ. వింశతిర్వ్యాపదోయోనే ర్నిర్దిష్టారోగసఙ్గ్రహే
మిథ్యాచారేణ తా స్త్రీణాం ప్రదుష్టేనాఽఽర్తవేనచ
జాయన్తేబీజదోషాచ్చ దైవాద్వాశృణుతాఃపృథక్. ౧

ఉదావర్తా తథావన్ధ్యా విప్లుతాచ పరిప్లుతా
వాతలాయోనిరుగ్జ్ఞేయా వాతదోషేణపఞ్చధా. ౨

పఞ్చధాపిత్తదోషేణ తత్రాదా లోహితక్షరా (యా)
ప్రస్రంసినీ వామినీచ పుత్రఘ్నీ పిత్తలాతథా. ౩

అత్యానన్దా కర్ణినీచ చరణానన్దపూర్వికా
అతిపూర్వాఽపిసాజ్ఞేయా శ్లేష్మలాచకఫాదిమాః. ౪

షణ్డ్యణ్డినీచ మహతీ సూచీవక్త్రా త్రిదోషిణీ
పఞ్చైతా యోనయఃప్రోక్తా స్సర్వదోషప్రకోపతః. ౫

తా:—స్త్రీలకు మిథ్యాహారవిహారములవలనను, ఆర్తవదోషమువలనను, బీజదోషమువలనను, పూర్వజన్మకృతపాపమువలనను ఇరువదివిధములగు యోనిరోగములు జనించును. అందు ఉదావర్త, వంధ్య, విప్లుత, పరిప్లుత, వాతల అనుఅయిదును వాతదోషమువలనను లోహితక్షర (య) ప్రస్రంసిని, వామిని, పుత్రఘ్ని, పిత్తలా అను అయిదును పిత్తదోషమువలనను, అత్యానంద, కర్ణిని, ఆనందచరణ, అతిచరణ, శ్లేష్మల అను అయిదును శ్లేష్మదోషమువలనను, షండీ, అండినీ, మహతీ, సూచీవక్త్రి, త్రిదోషిణీ అనుఅయిదును సన్నిపాతమువలననుకలుగును.

వాతజాయోనిరోగాః

మూ. యాఫేనిలముదావర్తా రజఃకృచ్ఛ్రేణముఞ్చతి
సాతుయోనిఃకఫేనైవ మార్తవఞ్చవిముఞ్చతి. ౬

వన్ధ్యానష్టార్తవాజ్ఞేయా విప్లుతానిత్యవేదనా

చతసృష్వపిచాఽఽద్యాసు భవన్త్యనిలవేదనాః. ౮

తా:—ఉదావర్తమను యోనివ్యాధియందు కఫముతోకూడి ఆర్తవము నురుగుగను జిగటగను యోనిలోపలనుడిలిరిగినటులను అతికష్టముగ వెడలుచుండును, వంధ్యా యోనిరోగమునందు ఆర్తవముకలుగకుండును. విప్లుతా యోనిరోగమునందు ఎల్లప్పుడు యోనియందు బాధకలుగుచుండును. పరిప్లుతయోనిరోగమునందు మైథునముచే విశేషము బాధకలుగుచుండును. వాతలాయోనిరోగమునందు యోని కర్కశముగను, స్తబ్ధముగను (బిగిసినటులను), నొప్పిగను, గుచ్చినటులబాధయుకలిగియుండును. ఈ అయిదును వాతప్రకోపమువలనజనించినను ఉదావర్త, వంధ్య, విప్లుత, పరిప్లుత అను నాలుగు యోనిరోగములయందు వాతజన్యములగు బాధలు సామాన్యముగను వాతలయను యోనిరోగమునందుమాత్రము వాతజన్యములగు బాధలధికముగనుఉండును.

పిత్తజాయోనిరోగాః

మూ. సదాహంక్షీయతేరక్తం యస్యాంసా లోహితక్షరా
ప్రస్రంసినీస్రంసతేచ క్షోభితా దుష్ప్రజాయినీ. ౯
సవాతముద్గిరేద్బీజం వామినీరజసాయుతమ్
స్థితంస్థితంహన్తిగర్భం పుత్రఘ్నీరక్తసంక్షయాత్. ౧౦
అత్యర్థంపిత్తలాయోని ర్దాహపాకజ్వరాన్వితా
చతసృష్వపిచాద్యాసు పిత్తలిఙ్గోచ్ఛ్రయోభవేత్. ౧౧

తా:—లోహితక్షర (య) అను యోనివ్యాధియందు రక్తము అధికముగస్రవించుటవలన యోనియందు మిక్కిలిమంట రక్తముక్షీణించుట అను లక్షణములుకలుగును.

ప్రస్రంసిని అను యోనివ్యాధియందు కొంచెముగ సంక్షోభముకలిగినను యోని స్వస్థానమునుండి జారుచుండును. ఆట్టివ్యాధిగలస్త్రీకి వికృతమైన సంతానముకలుగును. వామినియను యోనిరోగమునందు వీర్యము రజస్సుతోడను వాతముతోడను బయటవెడలుచుండును. పుత్రఘ్నియను యోనిరోగమునందు గర్భము నిలువక రక్తముతోడ స్రావముకలుగుచుండును. పిత్తలా అను యోనిరోగమునందు యోనిభాగమున మంట, పుండగుట, జ్వరము ఈ లక్షణములుకలుగును.

పై జెప్పబడిన పిత్తజన్యములగు లోహితక్షర, ప్రస్రంసినీ, వామినీ, పుత్రఘ్ని అను

మూ. అత్యానన్దా నసంతోషం గామ్యధర్మేణ గచ్ఛతి
కర్ణిన్యాం కర్ణికా యోనౌ శ్లేష్మాసృగ్భ్యాం ప్రజాయతే. ౧౨
మైథునేఽచరణాపూర్వం పురుషాదతిరిచ్యతే
బహుశశ్చాతిచరణా తయోర్బీజం నవిన్దతి. ౧౩
శ్లేష్మలా పిచ్ఛిలాయోనిః కణ్డూగ్రస్తాఽతిశీతలా
చతసృష్వపిచాఽఽద్యాసు శ్లేష్మలిఙ్గోచ్ఛ్రయోభవేత్. ౧౪

తా:—అత్యానంద అను యోనిరోగమునందు సంభోగముచే సంతోషముకలుగకుండును. కర్ణినీ అను యోనిరోగమునందు శ్లేష్మరక్తములవలన యోనిభాగమున పద్మకర్ణికవంటి కర్ణికజనించును. ఆనందచరణ అను యోనిరోగమునందు సంభోగమునందు పురుషునికంటె ముందుగతానే రజస్సును విడచుచుండును. అతిచరణ అను యోనిరోగమునందు సంభోగమున ముందుగనే రజస్సును పలుమారువిడచుచుండును. ఈ రెండు యోనిరోగములందును వీర్యములోపల నిలువక బయటవెడలుచుండును. శ్లేష్మలా అను యోనిరోగమునందు యోనిభాగమున దురద, చల్లనిస్పర్శము, జిగురు ఈ లక్షణములుకలిగియుండును. పై జెప్పబడిన శ్లేష్మజన్యములగు అత్యానంద, కర్ణినీ, ఆనందచరణ, అతిచరణ అను నాలుగు యోనిరోగములందును కఫలక్షణములు సామాన్యముగను శ్లేష్మలఅను యోనిరోగమునందు మాత్రము అధికముగనుఉండును.

## సర్వదోషజా యోనిరోగాః

మూ. అనార్తవాఽస్తనీషణ్ఢీ ఖరస్పర్శాచ మైథునే
అతికాయగృహీతాయా స్తరుణ్యాఅణ్డినీభవేత్. ౧౫
వివృతాతుమహాయోని స్సూచీవక్త్రాఽతిసంవృతా
సర్వలిఙ్గసముత్థానా సర్వదోషప్రకోపజా. ౧౬
చతసృష్వపిచాఽఽద్యాసు సర్వలిఙ్గనిదర్శనమ్
పఞ్చాసాధ్యాభవన్తీహ యోనయస్సర్వదోషజాః. ౧౭

తా:—షండి అను యోనిరోగమునందు ఆర్తవముజనించకను స్తనములు మిక్కిలి స్వల్పముగనుండి మైథునమునందు కఠినస్పర్శముగలదియైయుండును. అండినీ అను యోనిరోగమునందు గొప్పదియగు

వాతాది త్రిదోషలక్షణములు అన్నియు కలిగియుండును. త్రిదోషములవలనజనించిన షండీ, అండినీ, మహతీ, సూచీవక్త్రి అను నాలుగు యోనిరోగములందును త్రిదోష ప్రకోపముకలిగియుండినను త్రిదోషిణి అనుయోనిరోగమునందుమాత్రము త్రిదోషప్రకోపము అధికముగకలిగియుండును. సాన్నిపాతికములగు నీయైదువ్యాధులును అసాధ్యములుగనుండును.

## యోనికన్దస్యనిదానమ్

మూ. దివాస్వప్నా దతిక్రోధా ద్వ్యాయామా దతిమైథునాత్
క్షతాచ్చ నఖదన్తా ద్యైర్వాతాద్యాఃకుపితామలాః. ౧౮
పూయశోణితసఙ్కాశం లకుచాకృతిసన్నిభమ్
జనయన్తి యదా యోనౌ నామ్నాకన్దంతు యోనిజమ్. ౧౯
రూక్షం వివర్ణం స్ఫుటితం వాతికం తంవినిర్దిశేత్
దాహరాగజ్వరయుతం విద్యాత్పిత్తాత్మకంతు తమ్. ౨౦
తిలపుష్పప్రతీకాశం కణ్డూమన్తం కఫాత్మకమ్
సర్వలిఙ్గసమాయుక్తం సన్నిపాతాత్మకంవదేత్. ౨౧

తా:—పగటినిద్ర, కోపము, అతివ్యాయామము, అతిమైథునము, నఖదంతాదిక్షతములు యోనియందుకలుగుట మొదలగు కారణములచేతను దోషప్రకోపకరములగు ఆహారవిహారములచేతను వాతాది దోషములు ప్రకోపించి చీము రక్తము వీనితోకూడిన గానిపలె నిమ్మపండువంటి ఆకారముకలిగిన యోనికందమనువ్యాధిని యోనిభాగమున గలిగించును. అందు వాతముచే జనించిన యోనికందము రూక్షముగను, వివర్ణముగను, పగిలినటులను ఉండును. పిత్తముచే జనించినయోనికందము మంట, యెరుపు, జ్వరము ఈ లక్షణములు కలిగియుండును. కఫముచే జనించిన యోనికందము నువ్వుపువ్వులవంటి (తెల్లని) రంగుకలిగి దురదతోకూడియుండును. త్రిదోషములచే జనించిన యోనికందము పై జెప్పిన త్రిదోషలక్షణముల నన్నిటిని కలిగియుండును.

## యోనివ్యాపద్రోగాణాంచికిత్సా

మూ. తాసు యోనీషుచాఽద్యాసు స్నేహాదిక్రమఇష్యతే
వర్త్యభ్యఙ్గ పరీషేక ప్రలేపాః పిచుధారణమ్. ౨౨

తా:—వాతముచే జనించినయోని వ్యాపత్తులైదింటియందును స్నేహపానము, ఉత్తరవస్తి,
అభ్యంగము, పరిషేకము, ...

మూ. ఆర్తవాదర్శనేనారీ మత్స్యాన్సేవేతనిత్యశః
కాఞ్జికఞ్చ తిలాన్మాషా నుదశ్విచ్చతథాదధి. ౧౩

పీతంజ్యోతిష్మతీపత్రి రాజికోగ్రాసనంత్ర్యహమ్
శీతేనపయసాపిష్టం కుసుమంజనయేద్ధ్రువమ్. ౧౪

సగుడం శ్యామతిలానాంక్వాథః పాతస్సుశీలితోనార్యా
జనయతికుసుమం సహసా గతమపి సుచిరంనిరాతఙ్కమ్. ౧౫

తిల శేలు కారవీణాం క్వాథంపీత్వా నష్టరజామహిళా
సగుడం శిశిరంత్రిదినాజ్జనయతి కుసుమం ననన్దేహః. ౧౬

ఇక్ష్వాకుబీజదన్తీచపలాగుడమదనకిణ్వయావశూకైః
నస్నుక్క్షీరైర్వర్తిర్యోనిగతా కుసుమసఞ్జననీ. ౧౭

తా:—ఆర్తవమునశించినస్త్రీ ప్రతిదినమును మత్స్యములను భుజించవలయును. మఱియు కాంజికము, నువ్వులు, మినుములు, సగమునీరుకలిపి చిలికినమజ్జిగ పెరుగు అను వీనిని కూడ సేవించుచుండవలయును. ఈ చికిత్సలచే ఆర్తవముజనించును.

మాల్కంగినీఆకులు, ఆవాలు, ఓమము వేగిసపట్ట వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణముచేసి చల్లనీటితో ప్రాతస్సాయంకాలములందు మూడుదినములు సేవించినయెడల ఆర్తవముజనించును. నల్లనువ్వులకషాయమునందు బెల్లమునుకలిపి ప్రాతఃకాలముననే సేవించుచుండినయెడల చిరకాలముక్రింద ఆర్తవమునశించియుండినను ఆర్తవము వెంటనే నిరాటంకముగ మరలజనించును. నల్లనువ్వులు, ఇరికిచెట్టువేరు, నల్లజిలకర వీనియొక్క కషాయమును చల్లారినపిమ్మట బెల్లముకలిపి మూడుదినములు త్రాగినయెడల నిస్సందేహముగ ఆర్తవముజనించును. చేదుసొరగింజలు, దంతీమూలము, పిప్పళ్ళు, బెల్లము, మంగకాయ, సురాబీజము (సారాయిమడ్డి), యవక్షారము, జెముడుపాలు వీనిని సమభాగములుగ్రహించి మర్దించి వర్తినిచేసి యోనియందు సూక్తిగధరింపజేసినయెడల ఆర్తవముజనించును.

## వన్ధ్యాయాగర్భప్రదభేషజమాహ

మూ. బలాసితాసాతిబలామధూకం వటస్యశృఙ్గంగజకేసరఞ్చ
ఏతన్మధుక్షీరఘృతైర్నిపీయవన్ధ్యాసుపుత్రంనియతంప్రసూతే. ౧౮

తా:—బలామూలము, చక్కెర, అతిబలామూలము, ఇప్పపూలు, మఱ్ఱిఇగుళ్ళు, నాగకేసర

మూ. అశ్వగన్ధాకషాయేణ సిద్ధందుగ్ధం ఘృతాన్వితమ
ఋతుస్నాతాఙ్గనాప్రాతః పీత్వాగర్భందధాతిహి. ౨౯

తా:—ఋతుస్నానము చేసినదినమున ప్రాతఃకాలముననే పెన్నేరుగడ్డల కషాయముచే సిద్ధము చేయబడిన ఆవుపాలయందు కొంచెము ఆవునేతినికలిపి పానముచేసినయెడల గర్భమునుధరించును.

మూ. పుష్యోద్ధృతం లక్ష్మణాయామూలం దుగ్ధేనకన్యయా
పిష్టంపీత్వా ఋతుస్నాతా గర్భంధత్తే నసంశయః. ౩౦

తా:—పుష్యమీనక్షత్రమునందు లక్ష్మణామూలమును గ్రహించి ఆవుపాలనువైచి కన్యచే నూరించి ఆకల్కమును పైవిధముగనే ఋతుస్నాతయగుస్త్రీ ప్రాతఃకాలముననే పానముచేసినయెడల గర్భమును నిస్సంశయముగ ధరించును.

మూ. కురణ్టమూలం ధాతక్యాఃకుసుమాని వటాఙ్కురాః
నీలోత్పలం పయోయుక్తమేతద్గర్భప్రదంధ్రువమ్

తా:—పచ్చపువ్వుల గోరింటవేరు. ధాతకీకుసుమములు, మఱ్ఱిఇగుళ్ళు, నల్లకలువ వీనిని ఆవు పాలతోనూరి కల్కము చేసి పైవిధముగనే పానముచేసినయెడల గర్భమును ధరించును.

మూ. యాఒబలాపిబతిపార్శ్వపిప్పలం జీరకేణసహితం హితాశనా
శ్వేతయా విశిఖపుఙ్ఖయాయుతం సాసుతంజనయతీహనాన్యథా. ౩౧

తా—గంగరావిచెట్టువేరు, జీలకర, తెల్లవెంపలివేరు వీనిని కల్కముచేసి పైవిధముగనే ఋతుస్నాతయగుస్త్రీ పానముచేసి హితాహారమును భుజించుచుండినయెడల గర్భమునుధరించి పుత్రుని గనును.

మూ. పత్రమేకంపలాశస్య పిష్ట్వాదుగ్ధేనగర్భిణీ
పీత్వాపుత్రమవాప్నోతి వీర్యవన్తం నసంశయః. ౩౩

తా:—ఒక్క మోదుగఆకును పాలతోనూరి గర్భవతియగుస్త్రీ పానముచేసినయెడల వీర్యవంతుడగు పుత్రునిగనును.

మూ. శూకరశిమ్బీమూలం మధ్యంవా దధిఫలస్యసపయస్కమ్
పీత్వాఒథోభవలిఙ్గీబీజం కన్యాంనసూతేస్త్రీ. ౩౪

పుత్రార్థం దక్షిణా నాసా వామయా కన్యకార్థినీ ౩౫

తా:—ఋతుస్నాతయగు స్త్రీకి తెల్లమూలకవేరును ఆవుపాలతో నూరి కుడిముక్కులో పిండిన యెడల పుత్రునిగనును. వైవిధముగనే ఎడమముక్కులో పిండినయెడల కన్యనుగనును.

మూ. లక్ష్మణాక్షీరసంయుక్తా నస్యపానే ప్రదాప్యతామ్
తేన సాఽపిలభేద్గర్భం పుత్రో విద్యాధరో భవేత్
వామనాడ్యాభవేత్కన్యా పుత్రో దక్షిణయాభవేత్. ౩౬

తా:—ఋతుస్నాతయగు స్త్రీకి లక్ష్మణామూలమును పాలతో నూరి నస్యమునందును పానమునందును ఉపయోగించినయెడల గర్భధారణముకలిగి విద్యాధరునివంటి పుత్రుడు జనించును. గర్భధారణమునకును, పుంసవనమునకును చెప్పబడియుండు ప్రయోగములను పుత్రసంతానమువలయునేని స్త్రీ యొక్క కుడిముక్కునందును, స్త్రీ సంతానమువలయునేని యెడమ ముక్కునందును నస్యముచేయవలయును.

మూ. ఏరణ్డస్యతుబీజాని మాతులుఙ్గస్య చైవహి
సర్పిషాపరిపిష్టాని పిబేద్గర్భప్రదానిచ. 'ఇతిచక్రదత్తాత్.' ౩౭

తా:—ఆముదపుపప్పును, మాదీఫలపుగింజలలోనిపప్పును సమానభాగములుగగ్రహించి నేతితో నూరి త్రాగినయెడల గర్భధారణముకలుగును అని చక్రదత్తమందు చెప్పబడియున్నది.

లక్ష్మణామూలయోగః

మూ. లజ్జాకారం లక్ష్మణాయాశ్చమూలం కణ్ఠేబద్ధం సర్పిషా నస్యయోగాత్
పీత్వాసూతే పుత్రమత్యన్తవీర్యం పశ్చాదన్యాన్యప్యమన్దాజయష్టిః. ౩౮

తా:—లంకాకృతిగనుండు లక్ష్మణామూలమును కంఠమునందుధరింపజేసి లక్ష్మణామూలమునే నేతితో నూరి నస్యముచేసినయెడల మిక్కిలి పరాక్రమవంతుడగు పుత్రునిగనుటయేగాక దృఢమైన శరీరముగలదియై పిమ్మటగూడ అట్టి పుత్రునే కనును.

మూ. తిలతైలదుగ్ధఫాణితదధిఘృతమేకత్రపాణినామథితమ్

కలిపి చేతితో చిలికి అందు పిప్పలి చూర్ణమును కొంచెముగ చేర్చి పానము చేసినయెడల ఉత్తమమైన పుత్రునిగనును.

మూ. ఏకస్యమాతులుజ్గస్య బీజానిసకలాన్యపి
బుత్వన్తే దుగ్ధపిష్టాని పీత్వాఽఽపోత్యబలాసుతమ్. ౪౦

తా:—ఒక మాదీఫలమునందుండు గింజలనన్నింటిని గ్రహించి పప్పుతీసి పాలతోనూరి ఋతుస్నాతయగు స్త్రీ పండ్రెండవదినమున పానము చేసినయెడల పుత్రసంతానమునుగనును.

మూ. రక్తేఽధికే భవేత్కన్యా పుత్ర శ్శుక్రేఽధికే భవేత్
శుక్రశోణితమిశ్రేణ భవేద్యోఽనపుంసకః. ౪౧

తా:—శోణితబాహుళ్యమువలన స్త్రీ సంతతియు, శుక్రబాహుళ్యమువలన పుత్రసంతతియు రెంటియొక్క సామ్యమువలన నపుంసకసంతతియుకలుగును.

పై ప్రయోగములను స్త్రీలకు ఋతుదినములలో సరిదినములయందు ఆర్తవబలమల్పముగను బేసిదినములయందు ఆర్తవమునకు బలమధికముగనుండును కాబట్టి పుత్రసంతతినికలిగించు ప్రయోగములను నాలుగు, ఆరు,యెనిమిది.పది,పండ్రెండుదినములయందు పుత్రోత్పాదనమునకును,ఐదు,యేడు,తొమ్మిది పదునొకండు యీ దినములయందు స్త్రీ సంతతికొరకును పై ప్రయోగములనుజేసినయెడల ఓషధీ ప్రభావమును,ప్రకృతియు సాధర్మ్యముగలవియై ఆయుష్మంతము, ఆరోగ్యము, సౌందర్యము మొదలగుగుణములుగల సంతానముకలుగును.

## ఫలఘృతమ్

మూ. మఞ్జిష్ఠా మధుకం కుష్ఠం త్రిఫలా శర్కరా బలా
మేదే పయస్యా కాకోలీమూలం చైవాశ్వగన్ధజమ్. ౪౨
అజమోదా హరిద్రే ద్వే ప్రియఙ్గుః కటురోహిణీ
ఉత్పలం కుముదం లాక్షా కాకోల్యౌ చన్దనద్వయమ్. ౪౩
ఏతేషాం కార్షికై ర్భాగై ర్ఘృతప్రస్థం విపాచయేత్
శతావరీరసం క్షీరం ఘృతాద్దేయం చతుర్గుణమ్. ౪౪
సర్పిరేతన్నరః పీత్వా స్త్రీషు నిత్యం వృషాయతే
పుత్రాఞ్జనయతే వీరాన్మేధాఢ్యాన్ప్రియదర్శనాన్. ౪౫

యోనిరోగే రజోదోషే పరిస్రావే చశస్యతే
ప్రజావర్ధన మాయుష్యం సర్వగ్రహనివారణమ్. ౪౭

నామ్నా ఫలఘృతం హ్యేతదశ్విభ్యాం పరికీర్తితమ్
అనుక్తం లక్ష్మణామూలం క్షిపన్త్యత్ర చికిత్సకాః. ౪౮

జీవద్వత్సైకవర్ణాయా ఘృతం త్వత్ర ప్రయుజ్యతే
ఆరణ్యగోమయేనేహ వహ్నిజ్వాలా చ దీయతే. ౪౯

తా:—మంజిష్ఠ, అతిమధురము, చెంగల్వకోష్ఠు, కరకవలుపు, తాడివలుపు, ఉశిరికవరుగు, చక్కెర, బలామూలము, మేద, మహామేద, కాకోలీ, క్షీరకాకోలీ, పెనేరుగడ్డ, వామ్మ, పసుపు, మానిపసుపు, పేంకణము కటుకరోహిణి, నల్లకలువ, తెల్లకలువ, లక్క, కోకాలి, క్షీరకాకోలి, చందనము, రక్తచందనము వీనిని ప్రత్యేకమొకకర్షముచొప్పునగ్రహించి కల్కముచేసి ఒక ప్రస్థము ఆవునెయ్యి, శతావరీరసము నాలుగు ప్రస్థములు, ఆవుపాలు నాలుగుప్రస్థములు వీనినన్నిటినొకటిగ చేర్చి గోమయాగ్నిచే ఘృతపక్వముగ కాచి పురుషులు సేవించినయెడల మిక్కిలి వీర్యవృద్ధిగలిగి వీరులును మేధాసంపన్నులును సౌందర్యవంతులునగు పుత్రులను జనింపజేయుదురు. స్త్రీలు సేవించినయెడల గర్భస్రావములుకలుగుట, మృతసంతానముకలుగుట, అల్పాయుస్సుగలబిడ్డలనుకనుట, కన్యలనే ప్రసవించుట అనుదోషములునశించి దీర్ఘాయుష్మంతులగు పుత్రులను ప్రసవించెదరు. యోనిరోగము, రజోదోషము, ప్రదరము అనువ్యాధులును నశించును. మఱియు నీయౌషధము ప్రజావర్ధకముగను, ఆయుర్వృద్ధికరముగను, సమస్తగ్రహబాధలను నివారించునదిగను నుండును. ఇయ్యది ఫలఘృతమను పేర అశ్వినీదేవతలచే చెప్పబడినది.

ఈ యోగమునందు మూలమున లక్ష్మణామూలమును చెప్పకపోయినను వైద్యులు లక్ష్మణామూలమును చేర్చియే సిద్ధము చేయుచున్నారు. ఈ యోగమునందు చేర్చదగిన ఘృతము బ్రతికియుండిన దూడగలదియు నొక్క వర్ణముగలదియునగు ఆవుయొక్క పాలనుండి సిద్ధము చేయబడినదిగ నుండవలయుననియు దీనిని పక్వము చేయుటకై అడవి పేడ యెరువు పిడకలను గ్రహించవలెననియు గ్రంధకర్త విశేషముగ చెప్పెను.

ఈ యోగమునందు జెప్పబడియుండు మేదా మహామేదా అనునివి లభించనియెడల పిల్లిగడ్డలను రెండింతలుగను, కాకోలీ, క్షీరకాకోలీ అను రెండును లభించనియెడల పెన్నేరుగడ్డలను రెండింతలుగను చేర్చుకొనవలయును. కాకోలీద్వయమును మూలమునందు రెండుసార్లు చెప్పుటవలన కాకోలీ, క్షీరకాకోలి అనురెంటిని ద్విగుణముగ చేర్చుకొనవలయును. కొన్నిగ్రంథములయందు ప్రియంగు అనుచోట 'హింగువచా' అను పాఠము ఉండుటవలన ఇంగువను వసను కొందరు జేర్చుచున్నారు. లక్ష్మణామూలము నకుబదులు పుంసవనమునకుపయోగించు వటశుంగములను పాలతోనూరి చేర్చుటయు సంప్రదాయము కలదు.

మూ. పిప్పలీవిడఙ్గటఙ్కణసమచూర్ణం యాపిబేత్పయసా
ఋతుసమయేనహితస్యాగర్భస్సఞ్జాయతే క్వాపి. ౫౦

ఆరనాలపరిపేషితంత్ర్యహం జపాకుసుమమత్తి పుష్పిణీ
సత్పురాణగుడముష్టిసేవినీ సా దధాతి నహి గర్భమఙ్గనా. ౫౧

తైలావిలంసైన్ధవఖణ్డమాదానిధాయరణ్డానిజయోనిమధ్యే
నరేణసార్ధం రతిమాతనోతి యా సా నగర్భం లభతేకదాచిత్. ౫౨

తణ్డులీయకమూలానిపిష్ట్వా తణ్డులవారిణా
ఋత్వన్తేతుత్ర్యహం పీత్వావన్ధ్యాః కుర్వన్తియోషితః. ౫౩

ధూపితేయోనిరన్ధ్రేతు నిమ్బకాష్ఠైశ్చయుక్తితః
ఋత్వన్తేరమతే యా స్త్రీ నసాగర్భమవాప్నుయాత్. ౫౪

తాలీసగైరికేపీతేబిడాలపదమాత్రికే
శీతామ్బునాచతుర్థేఽహ్నివన్ధ్యానారీప్రజాయతే. ౫౫

గ్రీవ్యాం కృష్ణచతుర్దశ్యాంధత్తూరస్యచమూలకమ్
కటౌబధ్వారమేత్కాన్తం నగర్భస్సమ్భవేత్క్వచిత్. ౫౬

ముక్తేన లభతేగర్భం పురా నాగార్జునోదితమ్
తన్మూలచూర్ణం యోనిస్థంనగర్భస్సమ్భవేత్క్వచిత్. ౫౭

తా:—పిప్పళ్ళు, వాయువిడంగములు, పొంగించిన వెలిగారము వీనిని సమభాగములుగ గ్రహించిచూర్ణించి ఋతుసమయమునందు పాలతోకలిపి త్రాగినయెడల యెప్పుడును గర్భధారణము కలుగకుండును. ఋతుకాలమున దాసానిపువ్వులను కాంజికముతో నూరి కల్కము చేసి త్రాగి పాతబెల్లము ను ఒక పలము భుజించవలయును. ఇటుల మూడుదినములు చేసినయెడల గర్భధారణముకలుగకుండును. గర్భమును వలదనుకొను రండయగు స్త్రీ ఋతుకాలమున నువ్వులనూనెలో ముంచిన సైంధవలవణము ముక్కను యోనిలోపల పెట్టుకొని పురుషునితో రతిసలిపినయెడల ఎప్పటికిని గర్భధారణము కలుగకుండును. ఋతుస్నాతయగు స్త్రీ చట్టిపేళ్లను బియ్యపుకడుగునీటితో నూరి కల్కము చేసి మూడుదినములు పానముచేసియెడల గర్భధారణము కలుగకుండును. ఋతుస్నాతయగు స్త్రీ వేపకట్టెలు నిప్పుమీదవైచి ఆ పొగను తన యోనిరంధ్రమునందు యుక్తిగ వ్యాపింపజేసికొని పిమ్మట పురుషునితో రమించినయెడల

పురుషునితో రమించుచుండినయెడల గర్భము కలుగకుండును. ఆ వేరును ధరించక సంభోగముచేసిన యెడల గర్భముకలుగును. మఱియు ఉమ్మెత్తవేరును సూక్ష్మచూర్ణనుచేసి యుక్తిగ యోనియందుంచు కొని పురుషునితో రమించినయెడల గర్భముకలుగకుండును.

గర్భపాతనవిధిః

మూ. గృఞ్జబీజంటఙ్కత్రితయంతాపచ్ఛదాడిమీమూలమ్
తువరీటఙ్కద్వితయం సిన్దూరం టఙ్కయుగులఞ్చ. ౫౮
సమ్మర్ద్యఖల్వమధ్యే తోయేనై తన్నిపీయగర్భవతీ
రణ్డాయోషిద్గర్భం వేశ్యావా పాతయత్యాశు. ౫౯
నిర్గుణ్డీద్రవస పిష్టం చిత్రమూలం మధుప్లుతం
కర్షంపీత్వాస్రవత్యాశు గర్భంరణ్డాకులోద్భవమ్. ౬౦
కాణ్డమేరణ్డపత్రస్యయోనావష్టాఙ్గులం క్షిపేత్
చతుర్మాసోద్భవోగర్భ స్రవత్యేవహి తత్క్షణాత్. ౬౧
దేవాలయేతు యచ్చూర్ణం కర్షైకం తోయపేషితమ్
పిబేద్గర్భవతీనారీ గర్భ స్స్రవతితత్క్షణాత్. ౬౨
ఆలోడ్యకాఞ్జికై ర్ఘోటీపురీషం వస్త్రగాలితమ్
ససిన్ధూగ్రాసురీతైలవిషమాగతగర్భనుత్. ౬౩

తా:—నెల్లుల్లిగింజలు మూడుటంకములు, దానిమ్మవేరు మూడుటంకములు, పటికి రెండుటంకములు, గంగసిందూరము రెండుటంకములు వీనిని ఖల్వమునందువైచిమర్దించి నీటితోకలపి గర్భవతులగు విధవలు, వేశ్యలు మొదలగు గర్భమువలదనుకొనువారు త్రాగినయెడల వెంటనే గర్భపాతముకలుగును. చిత్రమూలమును వావిలిఆకురసముతో మర్దించి కర్షప్రమాణము ముద్దనుజేసి తేనెతో కలపి మ్రింగినయెడల వెంటనే గర్భస్రావముకలుగును. ఎనిమిదంగుళముల పొడవుగల ఆముదపాకుకాడను యోనియందు పెట్టి యుంచినయెడల వెంటనే నాలుగుమాసముల గర్భముస్రవించును. దేవాలయముగోడల గచ్చుపై అంటియుండు మైనమువంటిదానిని గీచితీసినచూర్ణమును ఒకకర్షముగ్రహించి నీటితోనూరి గర్భవతియగు స్త్రీ త్రాగినయెడల వెంటనే గర్భస్రావముకలుగును. గుఱ్ఱపులద్దిని కాంజికముతోకలిపినూరి గుడ్డలోవడియగట్టి అందు సైంధవలవణము, ఓమము, శుద్ధిజేసిననాభి వీనిచూర్ణమును కొంచెము ఆవనూనెనుచేర్చి త్రాగించినయెడల గర్భస్రావముకలుగును

విప్లుతాచికిత్సా

మూ. నతవార్తాకినీకుష్ఠసైన్ధవామరదారుభిః
తిలతైలంపచేన్నారీ పిచుం తస్య విధారయేత్ .
విప్లుతాయాం సదా యోనౌ వ్యథా తేనప్రశామ్యతి. ౬౪

తా:—గ్రంథితగరము, మూలక, చెంగల్వకోష్టు, సైంధవలవణము, దేవదారు వీనికల్కముచే పరిభాషానుసారముగ తిలతైలమును కాచి పిచుధారణమువందుపయోగించవలయును. ఈ పిచుధారణము వలన విప్లుతఅను యోని వ్యాపత్తునందు జనించు బాధశమించును.

## పరిప్లుతాచికిత్సా

మూ. రాస్నాశ్వగన్ధావృషకై ర్యోనిశూలహరం పయః
గుడూచీత్రిఫలాదన్తీక్వాథైశ్చ పరిషేచనమ్. ౬౫

బిల్వమార్కవజం బీజకల్కం మద్యేనపాయయేత్
తేన యోనిగతం శూల మాశు శామ్యతి యోషితామ్. ౬౬

ఉపకుఞ్చీం పిప్పలీఞ్చ మదిరాం లాభతఃపిబేత్
సౌవర్చలేన సంయుక్తాం యోనిశూలనివారణమ్. ౬౭

తా:—రాస్న, పెన్నేరుగడ్డలు, అడ్డసరపువేరు వీనిని చేర్చి కాచబడినపాలను త్రాగించి తిప్పతీగ, త్రిఫలములు, దంతీమూలము వీని కషాయముచే తడుపుచుండినయెడల పరిప్లుతయను యోనివ్యాపత్తునందలి యోనిశూల వెంటనే నశించును మఱియు నల్లజీలకర, పిప్పళ్ళు వీనిచూర్ణము, సౌవర్చలవణము వీనిని మద్యమునందుకలిపి త్రాగినయెడల యోనిశూల నశించును.

## వాతలాచికిత్సా

మూ. వాతలాం కర్కశాం స్తబ్ధామల్పస్పర్శాంతథైవచ
కుమ్భీస్వేదైరుపచరేదన్తర్వేశ్మని సంవృతే
ధారయేద్వా పిచుం యోనౌ తిలతైలస్యసా సదా. ౬౮

తా:—కఠినముగను, స్తబ్ధముగనుండి, స్వల్పమైనస్పర్శమునుకూడ సహించలేని వాతలయను

అందుండి ఆవిరి బయటికివచ్చునటుల ఒక గొట్టము నమర్చి సంధిబంధమూ చేసి అందుండివెడలు ఆవిరిచే యుక్తిగ స్వేదము చేయించవలయును.

### పిత్తజయోనిచికిత్సా

మూ. పిత్తలానాఞ్చయోనీనాం సేకాభ్యఙ్గపిచుక్రియాః
శీతాః పిత్తహరాఃకార్యా స్నేహనార్థం ఘృతానిచ. ౧౯

ప్రస్రంసినీం ఘృతాభ్యక్తాం క్షీరస్విన్నాం ప్రవేశయేత్
పిధాయ వేసవారేణ తతో బన్ధం సమాచరేత్. ౨౦

శుణ్ఠీమరిచకృష్ణాభిర్ధాన్యకాజాజిదాడిమైః
పిప్పలీమూలసంయుక్తైర్వేసవార స్సశర్కరైః ౨౧

ధాత్రీరసం సితాయుక్తం యోనిదాహే పిబేత్సదా
* సూర్యకాన్తాభవంమూలం పిబేద్వాతణ్డులామ్బునా. ౨౨

పిచవశ్చఘృతాభ్యక్తాశ్చన్దనామ్బుస్సముత్థితాః
యోనౌస్థాప్యా స్త్రియాదాహకృచ్ఛపాకప్రశాన్తయే. ౨౩

తా:—పిత్తముచేజనించిన లోహితక్షయ, ప్రస్రంసినీ, వామినీ, పుత్రఘ్నీ, పిత్తలా అను యోనివ్యాపత్తులయందు శీతవీర్యమును శీతస్పర్శమునుకలిగిన పిత్తహరద్రవ్యములచేసేకము, అభ్యంగము, పిచుధారణము మొదలగు చికిత్సలను చేయవలయును. స్నేహప్రయోగములకొరకు పిత్తహరద్రవ్యములచే సిద్ధముజేయబడిన ఘృతములనే ఉపయోగించవలయును. ప్రస్రంసినియను యోని వ్యాపత్తునందు ఘృతముచే అభ్యంగమును, పాల ఆవిరిచే స్వేదముజేసి జారినయోనిని స్వస్థానమునకునెట్టి శుంఠి, మిరియాలు, పిప్పళ్ళు, ధనియాలు, జీలకర, దానిమ్మగింజలు, మోడి వీనిని సూక్ష్మచూర్ణముచేసి యీ చూర్ణమును దూదియందుపోసి యోనిలోనిలుచునటులనమర్చివస్త్రముచే బంధముచేయవలయును. ఈ చూర్ణమునకు వేసవారచూర్ణమనిపేరు.

పిత్తముచేజనించిన యోనివ్యాపత్తులయందు మంటగలిగనేని ఉశిరికపండ్లరసమునందు గాని కషాయమునందుగాని చక్కెరనుకలిపి పానముచేయించవలయును. సూర్యక్రాంతవేరును బియ్యపుకడుగుతోనూరి పానముచేయించినను మంటతగ్గును. పిత్తముచేజనించిన యోని వ్యాపత్తులయందుమంట, మూత్రము అల్పముగవెడలుట, పుండగుట ఈ బాధలుశమించుటకొరకు పిత్తహరమైన ఘృతములచే తడుపబడిన పిచువులను ధరింపజేసి చందనోదకముచే సేకముజేయుచుండవలయును.

**మూ.** యోన్యాంబలాసజుష్టాయాం సర్వాంరూక్షోష్ణమౌషధమ్
తైలంసీధుయవాన్నఞ్చ పథ్యారిష్టఞ్చయోజయేత్. ౨౪

**తా:**—కఫజన్యములగు అత్యానంద, కర్ణిని, ఆనందచరణ, అతిచరణ, శ్లేష్మల అను యోని వ్యాపత్తులయందు రూక్షగుణము ఉష్ణవీర్యమునుగల ఔషధములు, తైలములు, అభయారిష్టము, యవలచేజేయబడిన ఆహారములు వీనిచే చికిత్సించవలయును.

**మూ.** యోన్యాంతు పూయస్రావిణ్యాంశోధనద్రవ్యనిర్మితైః.
సగోమూత్రైస్సలవణైః పిణ్డైస్సంపూరణం హితమ్. ౨౫
గుడూచీత్రిఫలాదన్తీక్వథితోదకధారయా
యోనిం ప్రక్షాలయేత్తేనతతః కణ్డూఃప్రశామ్యతి. ౨౬

**తా:**—కఫముచేజనించిన యోని వ్యాపత్తులయందు పూయము స్రవించుచుండినయెడల వేప ఇగుళ్ళు మొదలగు శోధనద్రవ్యములు, సైంధవలవణము వీనిని గోమూత్రముచేనూరి ముద్దజేసి యుక్తిగ యోనియందుంచి తిప్పతీగ, త్రిఫలములు, దంతీమూలము వీనిచే సిద్ధముజేయబడినకషాయమును ధారగ యోనియందుపడునటులజేసి క్షాళనముజేయవలయును. ఇట్లుచేయుటచే పూయస్రావము నశించుటయె గాక దురదకూడ శమించును.

**మూ.** ముద్గపుష్పంసఖదిరం పథ్యాజాతీఫలంతథా
వృక్షంపూగఞ్చ సఞ్చూర్ణ్య వస్త్రపూతంక్షిపేద్భగే
యోనిర్భవతి సంకీర్ణా నస్రవేచ్చజలం తతః. ౨౭
కపికచ్ఛూభవం మూలంక్వాథయేద్విధినాఽమ్భసా
యోనిస్సంకీర్ణతాం యాతి క్వాథేనానేన ధావనాత్. ౨౮
పిప్పల్యా మరిచైర్మాషైశ్శతాహ్వా కుష్ఠసైన్ధవైః
వర్తిస్తుల్యాప్రదేశిన్యా ధార్యా యోనివిశోధినీ. ౨౯
సురామణ్డోత్థితోధార్యః పిచుర్యోనౌ కఫాత్మని
కణ్డూ పైచ్ఛిల్యసంస్రావ శైథిల్యవినివృత్తయే. ౩౦
సుగన్ధానాం పద్మాదీనాం కల్కచూర్ణైః శృతైఃకృతః

భాగములుగ గ్రహించి వీని సూక్ష్మచూర్ణమును వస్త్రగాలితముజేసి భగమునందవధూలనము చేసినయెడల యోనినుండి స్రవించుజలమునశించి యోనిసంకోచమునొందును. పెద్ద దురదగొండివేరు కషాయముచే యోనిని ధావనముచేసినయెడల యోని సంకోచమునొందును.

పిప్పళ్లు, మిరియములు, మినుములు, సదాపాకు చెంగల్వకోష్టు, సైంధవలవణము వీనిచూర్ణమును నీటిలోనూరి శుద్ధవస్త్రమునకుపూసి చూపుడువేలిలావుగను పొడవుగను వర్తినిజేసి యోనియందు ధరింపజేసినయెడల పూయాదులునశించి యోని శుద్ధమగును.

సురామండముతో తడిపినదూదిని కఫజయోని వ్యాపత్తులయందు పిచువుగనుపయోగించినయెడల దురద, జిగటగనుండుట, స్రావము, శైథిల్యము అనునివినశించును. సుగంధద్రవ్యములచే సిద్ధముచేయబడిన కల్కమును పైన కట్టుకట్టుట, సుగంధద్రవ్యముల కషాయములచే క్షాళనముజేయుట, సుగంధద్రవ్యములచే సిద్ధముచేయబడిన సూక్ష్మచూర్ణమును అవధూలనముచేయుట అనువీనివలన కఫజయోని వ్యాపత్తులయందుజనించు దౌర్గంధ్యము, చీముపచ్చుట, జిగటగనుండుట అనునివి నశించును.

## సన్నిపాతజయోనిచికిత్సా

సన్నిపాతముచేజనించిన షండి, అండిని, మహాయోని, సూచీవక్త్రి, త్రిదోషిణి అను యోని వ్యాపత్తులు అసాధ్యమైనను చికిత్సాసౌకర్యముకొరకు ఈ క్రిందిచికిత్సలు వివరింపబడుచున్నవి.

మూ. సన్నిపాతసముత్థాయాం కార్యాయోన్యాం సదా క్రియాః
సాధారణా దశాఙ్ఘ్రి శ్రీమదాఖ్యాథపిచు ర్హితః ౮౨
జీరకద్వితయం కృష్ణా సుమవీ సురభి ర్వచా
వాసకం సైన్ధవంచాపి యవక్షారో యవానికా. ౮౩
ఏషాం చూర్ణం ఘృతే కిఞ్చిద్భృష్ట్వా ఖణ్డేన మోదకమ్
కృత్వా ఖాదే ద్యథావహ్ని యోనిరోగాద్విముచ్యతే. ౮౪

తా:—సన్నిపాతముచేజనించిన యోనివ్యాపత్తులయందు సామాన్యముగ త్రిదోషహరచికిత్సలనేచేయుచు దశమూలములు, బోడతరము, వీనిచేసిద్ధముచేయుబడిన కషాయమునందు తడిపిన పిచువులను ధరింపజేయుట హితకరముగనుండును. మఱియు జీలకర, నల్లజీలకర, పిప్పళ్ళు, పొట్టికాకరవేరు, పొగడపట్ట, వస, అడ్డసరపువేరు, సైంధవలవణము, యవక్షారము, ఓమము వీనిని సమభాగములుగగ్రహించి నేతిలో కొంచెమువేయించి చూర్ణించి కలకండపాకమునందువైచి మోదకములనుజేసి అగ్నిబలానుసారముగ సేవించినయెడల యోనిరోగములు నశించును.

## మూషకతైలమ్.

ణమునందుపయోగించినయెడల యోనిరోగములు నిస్సంశయముగ నశించును.

### త్రిఫలాదిఘృతమ్.

మూ. త్రిఫలాంద్వౌసహచరౌగుడూచీం సపునర్నవాం
శుకనాసాం హరిద్రేద్వే రాస్నా మేదా శతావరీః. ౮౬

కల్కీకృత్యఘృతప్రస్థం పచేత్క్షీరే చతుర్గుణే
తత్సిద్ధం పాయయేన్నారీం యోనిరోగప్రశాన్తయే. ౮౭

తా:—కరక, తాడి, ఉసిరిక, పచ్చపూవులగోరింట, నల్లపూవులగోరింట, తిప్పతీగ, గలిజేరువేరు, స్యోనాకము (దుందిలము), పసుపు, మానిపసుపు, రాస్న; మేద, పిల్లిగడ్డలు ఇవన్నియు జేరి నాలుగుపలములుండునటులగ్రహించి కల్కముజేసి అందు ఒక ప్రస్థము గోఘృతమును, నాలుగు ప్రస్థముల గోక్షీరమునుపోసి ఘృతపక్వముగకాచి త్రాగించినయెడల యోనిరోగములు నశించును.

### యోనివ్యాపత్సుపథ్యాపథ్యమ్

మూ. వాతవ్యాధిమతాం పథ్యాపథ్యం యదీరితమ్
యోనివ్యాపత్సుసర్వాసు తద్విద్యాత్తుయథామలమ్. ౮౮

వాతవ్యాధులయందుజెప్పబడిన పథ్యాపథ్యములనే యోనివ్యాపత్తులయందును దోషానుగుణముగ నాచరించవలయును.

### యోనికన్దచికిత్సా

మూ. గైరికామ్రాస్థి జంతుఘ్న రజన్యాఞ్జనకట్ఫలాః
పూరయేద్యోనిమేతేషాం చూర్ణైః క్షౌద్రసమన్వితైః ౮౯

త్రిఫలాయాః కషాయేణ సక్షౌద్రేణచ సేచయేత్
ప్రమదా యోనికన్దేన వ్యాధినా పరిముచ్యతే. ౯౦

తా:—కావిరాయి; మామిడి...

మో. ఆఖోర్మాంసం సపది బహుధా సూక్ష్మఖణ్డీకృతం త-
త్తైలేపాచ్యం ద్రవతి నియతం యావదేతేన సమ్యక్
తత్తైలాక్తం వసన మనిశం యోనిభాగే దధానా
నత్యం వ్రీడాజనక మబలా యోనికన్దం నిహన్తి. ౫౧

తా:—ఎలుకమాంసముచే సిద్ధముచేయబడిన తైలమునందు గుడ్డనుతడిపి యోనికందమునందు ద్రవించువరకును నిలుపక వేయుచుండినయెడల యోనికందము నశించును.

---

# స్త్రీ గర్భరోగ నిదానమ్

మూ. భయాభిఘాతాత్తీక్ష్ణోష్ణపానాశన నిషేవణాత్
గర్భే పతతి రక్తస్య సశూలం దర్శనం భవేత్. ౧

తా:—భయము, అభిఘాతము, తీక్ష్ణగుణము ఉష్ణవీర్యముగల ఆహారాదులను సేవించుట మొదలగు కారణములవలన శూలతోకూడి రక్తము స్రవించి గర్భపాతముకలుగును.

సా్రవపాతయోరవధిమాహ

మూ. ఆచతుర్థాత్తతోమాసాత్ప్రస్రవేద్గర్భవిద్రవః
తతఃస్థిరశరీరస్య పాతః పఞ్చమషష్ఠయోః. ౨

తా:—గర్భధారణ అయినదిమొదలు నాలుగుమాసములలోపల గర్భమునకు విపత్తుకలిగెనేని స్రావమనియు, అయిదు ఆరుమాసములయందు గర్భమునకువిపత్తుకలిగెనేనిగర్భముగట్టిపడిన అవయవములు కలదగుటచే గర్భపాతమనియు వచించెదరు.

గర్భపాతస్యదృష్టాన్తంనిదర్శయతి

మూ. గర్భోఽభిఘాత విషమాశన పీడనాద్యైః

ఊడినపండువలె గర్భపాతము క్షణమాత్రమునకలుగును.

## గర్భపాతస్యోపద్రవానాహ భావప్రకాశాత్

మూ. ప్రస్రంసమానే గర్భే స్యాద్దాహశ్శూలశ్చపార్శ్వయోః
పృష్ఠేరుక్ప్రదరానాహౌ మూత్రసజ్గశ్చజాయతే. ౪

తా:—గర్భస్రావముగాని గర్భపాతముగాని కలిగినపుడు తాపము, ప్రక్కలయందు పొడిచినటులబాధ, నడుమునొప్పి, రక్తస్రావము, పొట్టఉబ్బరము; మూత్రము వెడలకుండుట అను ఉపద్రవములు కలుగును.

## గర్భస్యస్థానాన్తరగమనేచోపద్రవానాహ

మూ. స్థానాత్స్థానాన్తరం తస్మిన్ప్రయాత్యపిచ జాయతే
ఆమపక్వాశయాదాతుక్షోభః పూర్వేఽప్యుపద్రవాః. ౫

తా:—గర్భము స్వస్థానమునుండి స్థానాంతరమునుపొందినపుడును ఆమపక్వాశయములయందు బాధ; పైజెప్పబడిన తాపము మొదలగు ఉపద్రవములునుకలుగును.

మూ. ప్రసవోచితే కాలేయథామూఢోగర్భోభవతితదాహ. ౬

తా:—ప్రసవించదగినకాలమునందు వాతము ప్రకోపించి మూఢగర్భము నెట్లుకలిగించునదియు ఈ క్రిందవివరించుచున్నాడు-

## మూఢగర్భస్యనిదానసమ్ప్రాప్తిపూర్వకంలక్షణమ్

మూ. మూఢఃకరోతిపవనః ఖలు మూఢగర్భమ్
శూలఞ్చయోని జఠరాదిషు మూత్రసజ్గమ్
భుగ్నోఽనిలేన విగుణేన తతస్సగర్భః
సంఖ్యామతీత్యబహుధా సముపైతియోనిమ్. ౭

తా:—ప్రసవించదగినకాలమునందు గర్భాశయమున ప్రకోపించిన వాతము నిరోధింపబడిన మార్గముకలదియై యోని, జఠరము వీనియందు శూలనుకలిగించి మూత్రమును వెడలకుండజేసి మూఢగర్భమునుకలిగించును.

గర్భగతేరష్టౌ ప్రకారానాహ

మూ. ద్వారంనిరుద్ధశిరసాజఠరేణ కశ్చిత్కశ్చిచ్ఛరీరపరివర్తనకుబ్జదేహః
ఏకేనకశ్చిదపరస్తుభుజద్వయేన తిర్యగ్గతో భవతికశ్చిదవాఙ్ముఖోఽన్యః ౯
పార్శ్వాపవృత్తగతిరేతి తథైవ కశ్చిదిత్యష్టధా భవతిగర్భగతిఃప్రసూతౌ.

తా:—(1) శిరస్సుగొప్పదగుటచే యోనిద్వారము నడ్డగించుట (2) ఉదరముచే యోనిద్వారము నడ్డగించుట (3) శరీరమునంతయు మడుచుకొని పృష్ఠభాగముచే యోనిద్వారము నడ్డగించుట (4) ఒకచేతిని యోనికి బైటవెడలించి తక్కినశరీరముచే యోనిద్వారము నడ్డగించుట (5) రెండుచేతులను బైటవెడలించి తక్కినశరీరముచే యోనిద్వారమునడ్డగించుట (6) శరీరము అడ్డముగ నేర్పడి యోనిద్వారమునడ్డగించుట, (7) ముఖమునువంచి కంఠముయొక్క వెనుకభాగముచే యోనిద్వారము నడ్డగించుట (8) పార్శ్వమును వంచి యోనిద్వారము నడ్డగించుట అని యెనిమిదివిధములుగ మూఢగర్భగతిభేదములు ప్రసవకాలమున కలుగుచుండును,

గర్భస్యసుశ్రుతస్యాష్టౌ ప్రకారాన్తరాణ్యాహ

మూ. కశ్చిద్ద్వాభ్యాం సక్థిభ్యాంయోనిముఖం ప్రతిపద్యతే
కశ్చిదాభుగ్నైకసక్థి రితరేణ సక్థ్నా-
కశ్చిదాభుగ్నసక్థిశరీరః స్ఫిగ్దేశేనతిర్యగ్గతః
కశ్చిదుదరపార్శ్వపృష్ఠానామన్యతమేన యోనిద్వారం పిధాయావతిష్ఠతే,
అన్యఃపార్శ్వాపవృత్తశిరాః కశ్చిదేకేన బాహునా-
కశ్చిదాభుగ్నశిరా బాహుద్వయేన
కశ్చిదాభుగ్నమధ్యో హస్త పాద శిరోభిః
కశ్చిదేకేన సక్థ్నాయోనిద్వారం ప్రతిపద్యాపరేణపాయుమితి. ౧౦

తా:—(1) రెండుతొడలయొక్క భాగము యోనిముఖమునచేర్చి అడ్డగించుట (2) ఒకకాలును వంచియు ఒకకాలునుచాచియు యోనిముఖమునుచేరి అడ్డగించుట (3) తొడలు శరీరము వీనిని బాగుగ వంచుకొని పిఱ్ఱలను యోనిముఖమునజేర్చిఅడ్డగించుట (4) పొట్ట, ప్రక్కలు, వీపు వీనిలోయేభాగమునైనను యోనిముఖమునుచేర్చి అడ్డగించుట (5) శిరస్సును ప్రక్కలను లోపలికిముడుచుకొని ఒకచేతినిచాచి యోనిముఖమును అడ్డగించుట (6) శిరస్సునుప్రక్కకువంచుకొని రెండుచేతులునుబయటవెడలించి యోనిద్వారము నడ్డగించుట (7) నడుమువంచుకొని చేతులు, కాళ్ళు, శిరస్సు వీనిచే యోనిద్వారము నడ్డగిం

అపరాశ్చతస్రోగతీరాహ

మూ. సంకీలకః ప్రతిఖురః పరిఘోఽథబీజ
స్తేషూర్ధ్వబాహుచర ణైశ్శిరసాచయోనౌ
సజ్జీచయో భవతికీలకవత్సకీలో
దృశ్యైఃఖు రైః ప్రతిఖురస్సహికాయసజ్జీ. ౧౧

గచ్ఛేద్భుజద్వయ శిరా స్సచ బీజకాఖ్యో
యోనౌ స్థిత స్సపరిఘః పరి ఘేణతుల్యః. ౧౨

తా:—సంకీలకము, ప్రతిఖురము, పరిఘము, బీజకము అను నాలుగు గతులుమాత్రమే మూఢ గర్భమునందు కలవని కొందరాచార్యులు వచించుచున్నారు.

అందు (1) బాహువులను, పాదములను, శిరస్సును ఊర్ధ్వముఖములుగజేసి పిరుదులచే యోనిద్వారమునడ్డగించినయెడల నయ్యది చీలకొట్టినటులుండుటచే సంకీలకమనియు, (2) హస్తపాద శిరస్సులు కొంచెముగ బయలువెడలి వెలుపలికి అగుపడుచు తక్కినశరీరముచే యోనిద్వారము నడ్డగించినయెడల ప్రతిఖురమనియు (3) భుజములు, శిరస్సు ఇవి కొంచెముగవెడలి తక్కినశరీరముచే యోనిద్వారమునడ్డగించినయెడల బీజకమనియు (4) అడ్డముగగడియవలె యోనిద్వారము నడ్డగించినయెడల పరిఘమనియు నెరుంగవలయును.

పరిఘస్యలక్షణం భోజేపిపత్యేతేతద్యథా

మూ. యోనిమావృత్యయస్తిష్ఠేత్పరిఘో గోపురంయథా
తథా స్తద్గర్భమాయాన్తం విద్యాత్పరిఘసంజ్ఞితమ్. ౧౩

తా:—గోపురద్వారమును పరిఘ అడ్డగించినటుల గర్భము యోనిద్వారము నడ్డముగ నడ్డగించినయెడల పరిఘ మనబడునని భోజుడు వచించెను.

అసాధ్యమూఢగర్భ గర్భిణ్యోర్లక్షణమాహ

మూ. అపవిద్ధశిరాయాతు శీతాజ్గీ నిరపత్రపా
నీలోద్గతశిరా హన్తి సా గర్భం సచ తాం తథా. ౧౪

తా:

మృతస్యమూఢగర్భస్య లక్షణమాహ

మూ. గర్భాస్పన్దన మావీనాం ప్రణాశ శ్యావపాణ్డుతా
భవేదుచ్ఛ్వాసపూతిత్వం శూలశ్చాన్తర్మృతే శిశౌ. ౧౫

తా:—మూఢగర్భము మృతిజెందెనేని తల్లినిరక్షించుటకై మృతగర్భమును వెలుపలదీయుటకు మృతగర్భలక్షణములు వివరింపబడుచున్నవి.

గర్భము చలనములేనుండుట, నొప్పులు నిలిచిపోవుట, శరీరమునకు నలుపురంగు తెలుపు రంగు ఇవికలుగుట, శ్వాసము దుర్గంధముతో వెడలుట, ఉదరము వాపుకలిగినటుల లావుగనుండి శూల గలుగుట ఈలక్షణములుకలిగెనేని గర్భస్థమగు శిశువు మృతిజెందినటుల తెలియవలయును.

గర్భస్యమరణహేతుమాహ

మూ. మానసాగన్తుభి ర్మాతు రుపతాపైః పృథగ్విధైః
గర్భో వ్యాపద్యతే కుక్షౌ వ్యాధిభిశ్చ ప్రపీడితః. ౧౬

తా:—గర్భిణీస్త్రీకి అనేకవిధములగు మనోరోగములచేతను, ఆగంతుకమైన దుఃఖాదులచేతను ఇతరవ్యాధులచేతను గర్భము పీడింపబడి గర్భస్థమైన శిశువు మృతిజెందును.

అపరమసాధ్యం గర్భలక్షణమాహ

మూ. యోనిసంవరణం సఙ్గః కుక్షౌ మక్కల్ల ఏవచ
హన్యుస్త్రియం మూఢగర్భో యథోక్తాశ్చాప్యుపద్రవాః. ౧౭

తా:—మూఢ గర్భముగలస్త్రీకి కిరిందచెప్పబోవు యోనిసంవరణమను వ్యాధియు, కుక్షియందు గర్భము ఇరికికొనిరాకుండుట, కుక్షియందు దుష్టమైనరక్తము, వాతము వీనిచేకలుగు మక్కల్ల శూల ఆక్షేపకాది ఉపద్రవములును జనించినయెడల అట్టి స్త్రీ మృతినొందును.

యోనిసంవరణమాహ

మూ. వాతలాన్యన్నపానాని గ్రామ్యధర్మం ప్రజాగరమ్
అత్యర్థం సేవమానాయా గర్భిణ్యా యోనిమార్గగః ౧౮

నిరుద్ధవదనోచ్ఛ్వాసో గర్భశ్చాఽఽశు విపద్యతే. ౨౦
ఉచ్ఛ్వాసరుద్ధహృదయాం నాశయత్యథగర్భిణీమ్
యోనిసంవరణం నామ వ్యాధిమేనం ప్రచక్షతే
అన్తకప్రతిమం ఘోరం నారభేత చికిత్సితుమ్. ౨౧

తా:—వాతప్రకోపమును కలిగించు ఆహారములను సేవించుట, సంభోగము, నిద్రమేలుకొనుట వీనివలన గర్భిణికి వాతము ప్రకోపించి యోనిమార్గమును జెంది యోనిద్వారమును మూసికొనిపోవునటుల చేయును. అట్లు యోనిద్వారము సంకోచముగొందుటచే ప్రకోపించినవాతము బైటవెడలుటకువీలులేక గర్భాశయమునందలి గర్భమును పీడించి గర్భాశయద్వారమును అడ్డగించును. అట్లగుటచే గర్భస్థమగు శిశువుయొక్క ముఖము, శ్వాసము అడ్డగింపబడి గర్భములోపలనే మరణించును. గర్భస్థమైనశిశువుయొక్క శ్వాసము అడ్డగింపబడుటచే తల్లియొక్క హృదయస్పందనముకూడ నిలిచిపోయి తల్లియూమరణించును. భయంకరమగు నీవ్యాధిని యోనిసంవరణమని వచించెదరు. ఇట్టివ్యాధియందు కీర్తికాముడగు వైద్యుడు చికిత్సచేయంజనదు.

విక్రుతాకృతి గర్భలక్షణమాహ

మూ. ఋతుస్నాతాతు యా నారీ స్వప్నే మైథునమావహేత్
ఆర్తవం వాయురాదాయ కుక్షౌ గర్భం కరోతిహి. ౨౨
మాసిమాసి వివర్ధేత గర్భిణ్యా గర్భలక్షణమ్
కలలం జాయతే తస్యా వర్జితం పైతృకైర్గుణైః. ౨౩

తా:—ఋతుస్నానముచేసిన స్త్రీ మైథునమును ఆచరించినటుల స్వప్నమునుగాంచేని స్థలవమైన శోణితము వాతముచే గర్భాశయమునందు చేర్చబడి నెలనెలకు గర్భలక్షణములతో వృద్ధిబొందును యొముకలు మొదలగు పితృసంబంధమైన కఠినాంశములులేవియులేక కలలము (మాంసపిండము) జనించును.

మూ. సర్పవృశ్చికకూష్మాణ్డవికృతాకృతయశ్చ యే
గర్భాశ్చేతి త్రియశ్చైవ జ్ఞేయా పాపకృతో భృశమ్. ౨౪

తా:—స్త్రీయొక్క మిథ్యాహారవిహారములవలనను పాపకర్మములవలనను సర్ప, వృశ్చిక కూష్మాండములవలె మూడువిధములగు వికృతాకారములుగల గర్భములు కలుగుచుండును.

## స్త్రీ గర్భరోగచికిత్సా

శ్వేతామ్భోజశ్చ మధుక ముత్పలాది రయం గణః. ౨౬

సంశీలితో హరత్యేవ దాహం తృష్ణాం హృదామయమ్

రక్తం పిత్తశ్చ మూర్ఛాశ్చ తథా ఛర్ది మరోచకమ్. ౨౭

తా:—గర్భిణీ స్త్రీకి పలుమారు గర్భాశయమునుండి రక్తస్రావము కలుగుచుండెనేని ఉత్పలాదిగణద్రవ్యములచే పరిభాషానుసారముగ కాచబడినపాలను త్రాగించవలయును.

ఉత్పలాదిగణము:—నల్లకలువ, పచ్చగను కొంచెము ఎఱ్ఱగనుండుకలువ, ఎఱ్ఱకలువ, తెల్లకలువ, తెల్లతామర, అతిమధురము వీనిని ఉత్పలాది గణమనియెదరు. ఈ గణద్రవ్యములచే సిద్ధముచేయబడినక్షీరము ఘృతము మొదలగువానిని సేవించినయెడల తాపము, దప్పి, హృద్రోగము, రక్తదోషము, పైత్తికవ్యాధి, మూర్ఛ, వాంతి, అరుచి ఇవి నశించును.

## గర్భపాతనివారణయోగాః

సూ. లజ్జాలు ర్ధాతకీపుష్ప ముత్పలం మధు లోధ్రకమ్

జలస్థయా స్త్రియా పీతం గర్భపాతం నివారయేత్. ౨౮

పతన్తం స్తమ్భయేద్గర్భం కులాలకరమృత్తికా

మధు ఛాగీపయః పీతా కింవా శ్వేతాఽపరాజితా. ౨౯

పారావతమలః పీత స్త్ర్యహం తామ్బూలవారిణా

గర్భిణీ గర్భతో రక్తం స్తమ్భయేన్నిరుపద్రవమ్. ౩౦

శర్కరా బిస తిలం సమాంశకం మాక్షికేణసహ భక్ష్యతే యదా

నాస్తి గర్భపతనోద్భవం భయం పాపభీతిరివ తీర్థసేవయా. ౩౧

కఙ్కతీమూలమాబద్ధం కుమారీసూత్రకై స్నమైః

కటిదేశే నితమ్బిన్యా గర్భపాతం నివారయేత్. ౩౨

తా:—గర్భిణీస్త్రీకి గర్భస్రావముగాని గర్భపాతముగాని కలుగునని తోచినయెడల వెంటనే అత్తపత్తివేళ్ళు, ధాతకీపుష్పము, కలువ, లొద్దుగ వీనిమూర్ణమును తేనెతోకలిపి సేవింపజేయుచు చల్లని నీటితోనిండిన తొట్టియందు కూర్చుండబెట్టినయెడల గర్భపాతము కలుగకుండును. కుమ్మరిసారెపైన త్రిప్పు చుండు కుమ్మరిచేతి మృత్తికను గర్భాశయముపై లేపముచేసినయెడల గర్భపాతము కలుగబోవుచుండినను స్తంభించి గర్భము పతనముకాకుండును.

[illegible]
మలమును చూర్ణము చేసి తమలపాకు రసముతో మూడుదినములు సేవింపజేసినయెడల రక్తస్రావము నిలుచుటయేగాక గర్భపాతమునందు చెప్పబడిన ఉపద్రవములేవియు కలుగకుండును. చక్కెర, తామర తూండ్లు, నువ్వులు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి తేనెతో కలిపి సేవింపజేసినయెడల గర్భపాతము కలుగునను భయములేకుండును. నాగబలామూలమును గ్రహించి సరుసంఖ్యగల కలబందనార దారములను పేనిన నూత్రముతో గర్భిణికి నడుమున కట్టినయెడల గర్భపాతము కలుగకుండును.

## గర్భపాతేవిధిః

మూ. వేణుగ్రన్థికులత్థానాం హరిద్రాజనితం శృతమ్
దేయం న్యూనదినే పాతే గర్భిణీనాం భిషగ్వరైః. ౩౩

తా:—వెదురుగణుపులచూర్ణము, ఉలవలు, పసుపు వీని కషాయమును పానముచేసినయెడల గర్భపాతము కలుగకుండును.

## గర్భే ప్రచలితే విధిః

మూ. హ్రీబేరాతివిషా ముస్తా మోచ శక్రై శ్శృతం జలమ్
దద్యాద్గర్భే ప్రచలితే ప్రదరే కుక్షిరుజ్యపి. ౩౪

తా:—గర్భిణి కురువేరు, అతివస, తుంగముస్తలు, అరటిదుడ్డ, కొడిశపాలగింజలు వీని కషాయమును పానముచేసినయెడల గర్భపాతము కలుగకుండును. మఱియు ప్రదరము, కుక్షిశూల ఇవియు నశించును.

## మాసానుమాసికకషాయాః

మూ. మధుకం శాకబీజఞ్చ పయస్యా సురదారుచ
అశ్మన్తకః కృష్ణతిలా స్తామ్రవల్లీ శతావరీ. ౩౫
వృక్షాదనీ పయస్యాచ I లతా చోత్పలసారిబా
అనన్తా సారివా రాస్నా పద్మా మధుకమేవచ. ౩౬
బృహతీద్వయ కాశ్మర్య క్షీరిశృఙ్గత్వచో ఘృతమ్
పృశ్నిపర్ణీ బలా శిగ్రుశ్శ్వదంష్ట్రామధుపర్ణికా. ౩౭
[illegible]

కపిత్థ బిల్వ బృహతీ పటోలేక్షు నిదిగ్ధిజైః. ౩౯

మూలైశ్శృతం ప్రయుఞ్జీత క్షీరం మాసే తథాఽష్టమే
నవమే మధుకానన్తా పయస్యా సారివాః పిబేత్. ౪౦

క్షీరం శుణ్ఠీ పయస్యాభ్యాం సిద్ధం స్యాద్దశమే హితమ్
సక్షీరా వా హితా శుణ్ఠీ మధుకం సురదారుచ. ౪౧

క్షీరికా ముత్పలం దుగ్ధం సమజ్ఞా మూలకం శివామ్
పిబేదేకాదశే మాసి గర్భిణీ శూలశాన్తయే. ౪౨

సితా విదారీ కాకోలీ క్షీరికాశ్చ మృణాలికాః
గర్భిణీ ద్వాదశే మాసి పిబేచ్ఛూలఘ్న మౌషధమ్
ఏవమాప్యాయతే గర్భ స్తీవ్రా రుక్చోపశామ్యతి. ౪౩

తా.—గర్భమును ధరించినటుల తెలిసినవెంటనే ఈ క్రిందచెప్పబోవు మాసానుమాసిక కషాయముల నొసంగినయెడల గర్భపాతాద్యుపద్రవములు కలుగకుండును.

(1) ప్రథమమాసమున అతిమధురము, శాకబీజములు (గరుకు ఆకులుగల టేకుచెట్టుయొక్క గింజలు), క్షీరకాకోలి, దేవదారు వీని కషాయమును (2) ద్వితీయమాసమున కొండపిండివేళ్ళు నల్లనువ్వులు, మంజిష్ఠ, పిల్లిగడ్డలు వీని కషాయమును (3) తృతీయమాసమున బదనిక, క్షీరకాకోలి, మంజిష్ఠ, కలువ, సుగంధిపాల వీని కషాయమును (4) చతుర్థమాసమున పెద్దసుగంధిపాల, సుగంధిపాల, రాస్న, భారంగి, అతిమధురము వీని కషాయమును పాలతో కలిపి సేవించవలయును. (5) పంచమమాసమున వాకుడువేరు, ములకవేరు, పెద్దమ్ముడు, క్షీరవృక్షముల (మఱ్ఱి. రావి, అత్తి, జువ్వి, గంగరావి)యొక్క పల్లవములు, పట్టలు వీనిని గ్రహించి కల్కముగగాని కషాయముగగానిచేసి అందు క్షీరము నఘృతమును చేర్చి పానము చేయించవలయును. (6) షష్ఠమాసమున నుయ్యాకుపొన్న, బలామూలము, మునగవేరు, పల్లేరు, పెద్దమ్ముడు వీనికషాయమును పాలతో కలిపి త్రాగించవలయును. (7)సప్తమమాసమునందు పరికెగడ్డలు, తామరతూండ్లు, ద్రాక్ష, గిట్టిగడ్డలు, అతిమధురము వీనికషాయమునందు పాలను చక్కెరనుకలిపి త్రాగించవలయును. (8) అష్టమమాసమున వెలగ, మారేడు, ములక, చేదుపొట్ల, చెఱకు, వాకుడు అను వీని మూలములను సమభాగములుగగ్రహించి నలగగొట్టి అందు క్షీరమును జలమునుచేర్చి క్షీరపాకవిధిగ కాచి వడియగట్టి త్రాగించవలయును. (9) నవమమాసమున అతిమధురము, పెద్దసుగంధిపాల, క్షీరకాకోలి, సుగంధిపాల వీనికషాయమును పాలతో కలిపి పానముచేయించవలయును. (10)దశమమాసమునందు శుంఠి, క్షీరకాకోలి వీనినిచేర్చి కాచినపాలనుగాని, కేవలము శుంఠినిచేర్చి కాచినపాలనుగాని, అతిమధురము దేవదారు వీనినిచేర్చి కాచినపాలనుగాని త్రాగించుట హితకరముగనుండును. (11) ఏకాదశ మాసమునందు క్షీరకాకోలి, కలువ, మంజిష్ఠ, తులంగి, కరకవలుపు వీని కషాయమును పాలతో కలిపి

శాళోలి, తామరతూండ్లు వీనిని కషాయముకాచి అందులపాలను చక్కెరనుచేర్చి త్రాగించినయెడల తీవ్రమైన శూల మొదలగుబాధలుతగ్గి గర్భమునకు ఆప్యాయతకలుగును.

## మాసవిశేషే గర్భవేదనాహార మౌషధమ్

మూ. చలనం ప్రథమేమాసి గర్భస్య యదిజాయతే
ఔషధఞ్చతదాదేయం విచక్షణ భిషగ్వరైః. ౪౪

మృద్వీకా జ్యేష్ఠికాచైవ చన్దనం రక్తచన్దనమ్
గవాఞ్చపయసా పేయం స్థిరతా జాయతే ధ్రువమ్. ౪౫

నీలోత్పలం నవాలఞ్చ శృఙ్గాటఞ్చ కసేరుకమ్
శీతతోయేన పిష్ట్వా తు క్షీరేణాఽఽలోడ్యతత్పిబేత్
ఏవం నపతతే గర్భస్సచ శూలః ప్రశామ్యతి. "గ్రన్థాన్తరే" ౪౬

తా:—ప్రథమమాసమున గర్భమునకు చలనము (స్రావము) గలుగునటులతోచినయెడల పెద్ద ద్రాక్ష, అతిమధురము, చందనము, రక్తచందనము వీనిని కషాయముకాచి అందు ఆవుపాలనుకలిపి త్రాగించినయెడల గర్భస్రావముగలుగక గర్భమునకు స్థిరత్వముగలుగును. మరియు నల్లకలువ, కురువేరు, పరికెగడ్డలు, గిట్టెగడ్డలు వీనిని చల్లనినీటితో నూరి కల్కముచేసి అందు కాచిచల్లార్చిన ఆవుపాలనుకలిపి త్రాగించినయెడల గర్భస్రావముకలుగకుండును. శూలయుతగ్గును.

మూ. ద్వితీయే మాసి గర్భస్యచలనఞ్చభవేద్యది
పయసాచ తదా పేయం మృణాలం నాగకేసరమ్. ౪౭

తగరం కమలం బిల్వం కర్పూరేణ సమన్వితమ్
అజాక్షీరేణ తత్పిష్ట్వా క్షీరేణాలోడ్య పూర్వవత్. ౪౮

తా:—రెండవమాసమునందు గర్భస్రావము కలుగునను సందేహముకలిగినయెడల తామర తూండ్లు, నాగకేసరములు వీనిని పాలతోనూరి కల్కముచేసి త్రాగించినను, గ్రంథి తగరము, తామర పూలు, మారేడువేరు, పచ్చకర్పూరము వీనిని మేకపాలతోనూరి కల్కముచేసి మేకపాలలోగలిపి త్రాగించినను గర్భస్రావము కలుగకుండును.

మూ. తృతీయే మాసి చలనం జాయతే గర్భజం యది
పయసాఽఽలోడితం పేయం శరు, నాగకేసరమ్

ఏవం నపతతే గర్భ స్సచ శూలః ప్రశామ్యతి. ౫౦

తా:—మూడవమాసమునందు గర్భస్రావము కలుగునను సంశయము కలిగినయెడల చక్కెర, నాగకేసరచూర్ణము వీనిని పాలలో కలిపి త్రాగించినను, పద్మకాష్ఠము, చందనము, కురువేరు, తామర తూండ్లు వీనిని చల్లనినీటితో నూరి పాలలో కలిపి త్రాగించినను గర్భపాతము కలుగక శూలనశించును.

మూ. యది గర్భస్య చలనం చతుర్థే మాసి జాయతే
తృష్ణా శూల విదాహైశ్చ జ్వరేణచ నిపీడనమ్. ౫౧
క్షీరఇక్షుకదలీమూల ముత్పలం వాలకంతథా
ఆలోడ్యసమభాగేన పిబేద్రోగోపశాన్తయే.

తా:—నాలవమాసమున గర్భమునకు చలనముకలిగి, దప్పి, శూల, తాపము, జ్వరము వీనితో కూడియుండినయెడల అరటిగడ్డ, కలువపూలు, కురువేరు వీనినినూరి కల్కము చేసి ఆకల్కమునకుసమముగ పాలనుకలిపి త్రాగించవలయును.

మూ. పఞ్చమే మాసి గర్భస్య చలనం కుత్రిచిద్భవేత్
దధ్నాచ మధునా పేయం దాడిమీపత్రి చన్దనమ్. ౫౩
నీలోత్పలం మృణాలఞ్చ కాస్తీం క్షీరం తథైవచ
కేసరం పద్మకంచైవ తోయేనాఽఽలోడ్య తత్పిబేత్
ఏవం నపతతే గర్భ స్సచ శూలః ప్రశామ్యతి. ౫౪

తా:—పంచమమాసమునందు గర్భపాతముకలుగునను సంశయముకలిగినయెడల దానిమ్మఆకులను చందనముతో కలిపి నూరి ముద్దజేసి అందుకొంచెము పెరుగును తేనెనుకలిపి సేవింపజేసినను, నల్లకలువ, తామరతూండ్లు, రేణుకలు, క్షీరకాకోలి, నాగకేసరములు, పద్మకాష్ఠము వీనిని చల్లనీటితో నూరి కల్కము చేసి చల్లనినీటితో కలిపి త్రాగించినను గర్భపాతముకలుగక శూలనివర్తించును.

మూ. షష్ఠే మాసి తు గర్భస్య చలతా జాయతే యదా
గైరికా గోమయం భస్మ కృష్ణామృత్తాస్న తథైవచ. ౫౫
ఏతేషాం సాధితం ప్రాజ్ఞభిషజాచామృతం తదా
పేయం శీతం పరం సాకం సితయా చనసేన చ. ౫౬

కలిపి త్రాగించినయెడల హితకరముగనుండును.

మూ. సప్తమే మాసి గర్భస్య చలనం జాయతే యదా
ఉశీరం గోక్షురఘనౌ సమంగా నాగకేసరమ్
సపద్మకం సమధునా పాయయేచ్చ విచక్షణః. ౫౭

తా:—ఏడవమాసమున గర్భపాతము కలుగునటుల తోచినయెడల వట్టివేరు, పల్లేరు; తుంగముస్తలు, మంజిష్ఠ, నాగకేసరములు, పద్మకాష్ఠము వీనికల్కమునందు తేనెనుకలిపి త్రాగించవలయును.

మూ. అష్టమే మాసి చలనం గర్భజం యది జాయతే
లోధ్రి మాగధికా చూర్ణం మధునా పయసా పిబేత్
నవమేతు ప్రసూతిస్స్యాదేవం గర్భస్య పోషణమ్- ౫౮

తా:—ఎనిమిదవమాసమున గర్భపాతము కలుగునను సంశయముకలిగినయెడల లొద్దుగపట్ట పిప్పళ్ళు వీని చూర్ణమును తేనెతోకలిపిసేవించి పాలు అనుపానముగ త్రాగునటుల చేయవలయును.

పై విధముగ గర్భమును రక్షణచేయుచుండినయెడల పుష్టిజెంది నవమమాసాంతమున సుఖప్రసవముకలుగును.

గర్భపాతస్యోపద్రవాణాంచికిత్సా

మూ. స్నిగ్ధశీతాః క్రియా స్తేషు దాహాదిషు సమాచరేత్
కుశకాశోరుబూకాణాం మూలై ర్గోక్షురకస్యచ. ౫౯
శృతం దుగ్ధం సితాయుక్తం గర్భిణ్యా శ్శూలహృత్పరమ్
శ్వదంష్ట్రి మధుక ద్రాక్షామ్లానె స్సిద్ధం పయఃపిబేత్
శర్కరామధుసంయుక్తం గుర్విణీవేదనాపహామ్. ౬౦

తా:—గర్భపాతమునందు చెప్పబడిన దాహశూలాద్యుపద్రవములు కలిగినయెడల స్నేహయుక్తములును; శీతకరములును నగు ఉపచారములను చేయవలయును. మఱియు కుశవేరు; రెల్లువేరు; ఆముదపువేరు, పల్లేరువేరు వీనినిచేర్చి కాచబడినపాలయందు చక్కెరనుకలిపి గర్భిణికి పానముచేయించినయెడల పై జెప్పబడిన శూలాద్యుపద్రవములు నశించును. పల్లేరు, అతిమధురము; ద్రాక్ష; పచ్చపూవుల
గోరింట...

మూ. మృత్కోష్ఠగారికా గేహసమ్భవా నవమృత్తికా
సమంగా ధాతకీపుష్పం గైరికఞ్చ రసాఞ్జనమ్
తథా సర్జరసశ్చైతాన్యథాలాభం విచూర్ణయేత్. ౬౧

తచ్చూర్ణం మధునా లిహ్యాన్నారీ ప్రదరశాన్తయే
కసేరూత్పల శృంగాట కల్కంవా పయసా పిబేత్. ౬౨

తా:—ఇంటియందు క్రొత్తగ బెట్టిన తుమ్మెదగూటిమట్టి, మంజిష్ఠ, ధాతకీకుసుమము, కావిరాయి; రసాంజనము; తెల్లగుగ్గిలము వీనిలో యథాలాభముగ కొన్నిటినిగాని అన్నిటినిగాని చూర్ణము చేసి తేనెతో కలిపి సేవించినయెడల గర్భిణీస్త్రీకిజనించు రక్తస్రావము శమించును, మఱియూ గిట్టిగడ్డలు; కలువగడ్డ, పక్కెరగడ్డలు వీనిని కల్కముచేసి పాలతో కలిపితాగినను రక్తస్రావము నిలుచును.

## అనాహచికిత్సా గర్భిణ్యాః.

మూ. పక్వం వచారసోనాభ్యాం హిఙ్గుసౌవర్చలాన్వితమ్
అనాహేషు పిబేద్దుగ్ధం గుర్విణీ సుఖినీ భవేత్. ౬౩

తా:—వస వెల్లుల్లిపాయలు వీనిని పాలలో వైచి కాచి వడియగట్టి అందు పొంగించినఇంగువ సౌవర్చలవణము వీనిచూర్ణమును వైచి త్రాగించినయెడల గర్భిణికి గర్భపాతమునందుజనించు ఆనాహము నశించి సుఖముకలుగును.

## మూత్రసఙ్గస్యచికిత్సా గర్భిణ్యాః

మూ. తృణపఞ్చకమూలానాం కల్కేన విపచేత్పయః
తత్పయో గుర్విణీ పీత్వా మూత్రసంగాద్విముచ్యతే. ౬౪

శాలీక్షు కుశ కాశైస్స్యాచ్ఛరేణ తృణపఞ్చకమ్
ఏషాం శృతం తృషా దాహ పిత్తాసృఙ్మూత్రసఙ్గహృత్. ౬౫

తా:—గర్భపాతమునందు మూత్రము వెడలకుండె నేని తృణపంచమూలములనబడు వరివేరు, చెఱకువేరు కుశవేరు, రెల్లువేరు, కాకిరెల్లువేరు అనునీ అయిదింటిని పాలలో వైచి కాచి వడియగట్టి

...ప్రదరచికిత్సా గర్భిణ్యాః

మూ. కసేరు శృంగాటక పద్మకోత్పలం సముద్గపర్ణీ మధుకం సశర్కరమ్
సశూలగర్భసుతిపీడితా౽బలాపయోవిమిశ్రంపయసాన్నభుక్పిబేత్.

తా:—గిట్టిగడ్డలు, పక్కెరగడ్డలు, తామరపూలు, కలువపూలు, ముద్గపర్ణి, అతిమధురము వీనిని కల్కముచేసి అందు పాలను, చక్కెరనుకలిపి త్రాగుచు పాలతోగూడిన ఆహారమునే భుజించు చుండినయెడల శూలతోకూడిన గర్భస్రావము శమించును.

## గర్భిణ్యారోగాణాంచికిత్సా

మూ. మధూక చన్దనోశీర సారివా యష్టి పద్మకైః
శర్కరా మధుసంయుక్తః కషాయో గర్భిణీజ్వరే. ౬౭

చన్దనం సారిబా లోధ్ర మృద్వీకా శర్కరాన్వితమ్
క్వాథం కృత్వా ప్రదద్యాచ్చ గర్భిణీజ్వరశాన్తయే. ౬౮

పయస్యా సారివా పాఠా తోయ తోయద నాగరైః
శృతం శీతం పిబే ద్వారి గర్భిణీజ్వరవారణమ్. ౬౯

మృద్వీకా పద్మకోశీర శ్రీపర్ణీ చన్దనం తథా
మధుకఞ్చ పయస్యాచ సారివామలకం తథా, ౭౦

పిత్తజ్వరహారః క్వాథో గర్భిణీనాం ప్రశస్యతే
పీతం విశ్వ మజాక్షీరై ర్నాశయే ద్విషమజ్వరమ్, ౭౧

తా:—ఇప్పపువ్వు, చందనము, వట్టివేరు, సుగంధిపాల, అతిమధురము, పద్మకాష్ఠము వీని కషాయమునందు చక్కెరను తేనెను కలిపి త్రాగించినయెడల గర్భిణీ జ్వరము నశించును. చందనము, సుగంధిపాల, లొద్దుగపట్ట, పెద్దద్రాక్ష వీనిని సమభాగములుగ గ్రహించి కషాయముకాచి తేనె, చక్కెర వీనినిచేర్చి త్రాగించినయెడల గర్భిణీజ్వరము నశించును. క్షీరకాకోలి, సుగంధిపాల, విషబొద్ది, కురువేరు, తుంగముస్తలు, శుంఠి వీనికషాయమును కాచి చల్లార్చి త్రాగించినయెడల గర్భిణీజ్వరము నశించును. పెద్దద్రాక్ష, పద్మకాష్ఠము, వట్టివేరు, పెద్దుమ్మడు, చందనము అతిమధురము, క్షీరకాకోలి సుగంధిపాల, ఉశిరికపరుగు వీనిని కషాయముకాచి చల్లార్చి త్రాగించినయెడల గర్భిణులకు జనించు పిత్త

మూ. హ్రీబేరారలు రక్తచన్దన బలా ధాన్యాక వత్సాదనీ
ముస్తోశీర యవాస పర్పట విషా క్వాథం పిబేద్గర్భిణీ
నానావర్ణ రుజాతిసారకగదే రక్తస్రుతౌ వా జ్వరే
యోగోఽయంమునిభిఃపురానిగదితసూనాత్యామయేషూత్తమః. ౭౨

తా:—కురువేరు, దుండిలపువేరు, రక్తచందనము, బలామూలము, ధనియాలు, తిప్పతీగ, తుంగముస్తలు, వట్టివేరు, దురదగొండివేరు, పర్పాటకము, అతివస వీని కషాయమును త్రాగించినయెడల గర్భిణులకుగలుగు అనేకవర్ణములతోడను నొప్పితోడనుకూడిన అతిసారము, రక్తస్రావము, జ్వరము ఇవి నశించును. మఱియు నీ కషాయము సూతికారోగములందును ఉపయోగించదగును.

జ్వరాతిసారేగర్భిణ్యాః

మూ. జ్వరాతిసారే గర్భిణ్యా శ్శస్తం సామే సశోణితే
సమంగా మధుకం లోధ్రం ఫాణితం శర్కరాన్వితమ్. ౭౩

తా:—మంజిష్ఠ, అతిమధురము, లొద్దుగపట్ట వీని చూర్ణమును బెల్లపుపాగు, చక్కెర వీనితోచేర్చి సేవించినయెడల గర్భిణులకుగలుగు జ్వరాతిసారము, ఆమాతిసారము, రక్తాతిసారము ఇవి నశించును.

ప్రవాహికాయాం గర్భిణ్యాః

మూ. ప్రవాహికాయాం గర్భిణ్యా శ్శస్తం సామే సశోణితే
ఆమ్రజమ్బూత్వచాం క్వాథై ర్లేహయేల్లాజసక్తుకమ్
అనేన లీఢమాత్రేణ గర్భిణీగ్రహణీం జయేత్. ౭౪

తా:—మామిడిపట్ట, నేరేడుపట్ట వీని కషాయమునందుపేలపిండినికలిపి త్రాగినయెడల గర్భిణికి గలుగు గ్రహణి, ఆమము, రక్తము వీనితోగూడిన ప్రవాహికావ్యాధి యివి నశించును.

ఛర్ద్యతీసారే గర్భిణ్యాః

మూ. శుణ్ఠీ బిల్వ కషాయంతు యవసక్తుసమన్వితమ్
గర్భిణీం పాయయే ద్వైద్య శ్ఛర్ద్యతీసారనాశనమ్. ౭౫

రక్తపిత్తే గర్భిణ్యాః

**మూ.** పృశ్నిపర్ణీ బలా వాసా నిర్యూహో రక్తపిత్తజిత్
గర్భిణ్యాః కామలా శోఫ శ్వాస కాస జ్వరాపహః. ౨౧

తా:—ముయ్యాకుపొన్న, బలామూలము, అడ్డసరపువేరు వీని కషాయమును గర్భిణికి పానము చేయించినయెడల రక్తపిత్తము, కామల, శోఫ, శ్వాస, కాస, జ్వరము ఇవి నశించును.

ఛర్దిరోగే గర్భిణ్యాః

**మూ.** కుస్తుమ్బురీణాం కల్కంతు తణ్డులోదకసంయుతమ్
పిబేత్సశర్కరం హృద్యం గర్భిణీఛర్ది వారణమ్
బిల్వమజ్జాచ లాజామ్బు పిబేచ్ఛర్దిషు గర్భిణీ. ౨౨

తా:—ధనియాలను తండులోదకముచేనూరి కల్కముచేసి అందు చక్కెరనుకలిపి త్రాగించిన యెడల గర్భిణులకు గలుగువాంతులు తగ్గి హృదయమునకు బలకరముగనుండును.

మారేడుగుజ్జును, వరిపేలాలపిండినితండులోదకమునందుకలిపి త్రాగించినయెడల గర్భిణికి జనించువాంతులు నశించును.

శ్వాసకాసయోః గర్భిణ్యాః

**మూ.** భార్గీ శుణ్ఠీ కణా చూర్ణం గుడేన శ్వాసకాసనుత్. ౨౩

తా:—భారంగి, శుంఠి, పిప్పళ్ళు వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణముచేసి బెల్లముతో కలిపి సేవించినయెడల గర్భిణీస్త్రీలకుజనించు శ్వాసకాసలు నశించును.

అగ్నిమాన్ద్యే గర్భిణ్యాః

**మూ.** అజమోదా నాగరఞ్చ పిప్పలీ జీరకం సమమ్
తచ్చూర్ణం సగుడక్షౌద్రం గర్భిణ్యా వహ్నిదీపనమ్. ౨౪

తా:—ఓమము, శుంఠి, పిప్పళ్ళు, జిలకర వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణముచేసి చూర్ణమునకు సమముగ బెల్లమునుకలిపి తేనెతోడ సేవించినయెడల గర్భిణులకు అగ్నిదీపనముకలుగును.

వాతరోగే గర్భిణ్యాః

**మూ.** బిల్వాగ్నిమన్థపక్వంవా పాటలాం వాస శేణవా

శుంఠి వీనికషాయమును చల్లార్చి గాని పానముచేయించినయెడల గర్భిణులకు జనించు వాతవ్యాధులు నశించును.

చన్దనాదిశోఫహర లేపఃగర్భిణ్యాః

మూ. చన్దనం మధుకోశీరం నాగపుష్పం తిలా స్తథా
అజశృఙ్గీచ మఞ్జిష్ఠా రవిమూలం పునర్నవా
శ్రేష్ఠ శ్శోథహరో లేపో గర్భిణీనాం విశేషతః ౮౧

తా:— చందనము, అతిమధురము, వట్టివేరు, నాగకేసరములు, నువ్వులు, అజశృంగి (దుష్టపు తీగ) మంజిష్ఠ, జిల్లేడువేరువలుపు, గలిజేరువేరు వీనినన్నిటినీటితోనూరి లేపము చేసినయెడల గర్భిణులకు జనించినవాపు నశించును.

వాతశుష్కస్యగర్భస్యచికిత్సా

మూ. గర్భో వాతేన సంశుష్కో నోదరం పూరయేద్యది
సా బృంహణీయై స్సంసిద్ధం దుగ్ధం మాంసరసం పిబేత్. ౮౨
1 శుక్రార్తవమజాతాఙ్గప్రత్యఙ్గం మారుతార్దితమ్
త్యక్తం జీవేన తత్తస్మా 2 త్కవ్యథితం చావతిష్ఠతే. ౮౩
శుక్రార్తవార్దికో వాయు రుదరాధ్మానకృద్భవేత్
కదాచిచ్చేత్త దాధ్మానం స్వయమేవాపతేత్తరామ్. ౮౪
నైగమేయేన గర్భోఽయం హృతో లోకధ్వనిస్తదా
సచాపి గర్భో భవతి లోకే నాగోదరాహ్వయః
ధాన్యకుట్టనముఖ్యాస్స్యాచ్చికిత్సాతూభయోరపి. ౮౫

తా:—గర్భిణీస్త్రీకి గర్భము వాతముచే శుష్కించి ఉదరము తగినటుల పెరుగనియెడల బృంహణీయ ద్రవ్యములచే సిద్ధముచేయబడినపాలను గాని మాంసరసమును గాని పానము చేయించవలయును. స్త్రీలకు గర్భాశయమునందలి వాతము ప్రకోపించి గర్భకారణములైన శుక్రార్తవములను శుష్కింపజేసి పదును లేని క్షేత్రమున మొలక అంకురించినను పండుబారి నూరాకువేయక ఎండినటుల అంగప్రత్యంగములు జీవము లేని ఉడికిపోయిన గర్భమునుకలిగించును. అట్టివాతమే వ్యధితములగు శుక్రార్తవములచే చెమ్మగిలి ఒకప్పుడు ఉదరమును ఉబ్బునటులజేయును. ఒక్కొక్కప్పుడు స్వయముగనే శాంతించుచుండును. అట్లు తగ్గినప్పుడు ఇదివరలో గర్భముండినటులను అది నైగమేయగ్రహముచే ఇప్పుడు హరింపబడెనటులను లోకులనుకొనియెదరు. దీనినే కొందరు నాగోదరమనియు వచించెదరు. దీనియందు

యెడల ఆరోగ్యముకలుగును. గర్భము సజీవమై వాతముచే శుష్కించి వృద్ధిపొందనియెడల బృంహణీయ ద్రవ్యములచే వృద్ధియగునటులచేయుట, గర్భము నిర్జీవమై వాతముచేవ్యథితమై ఆధ్మానాదులు కలుగు చుండినయెడల రోటియందు ధాన్యమునుబోసి రోకటితో దంచుట మొదలగు శరీరపరిశ్రమచే వాతము హరించునటులను రెండువిధములగు చికిత్సలును చెప్పబడినవి.

## గర్భిణ్యాః పథ్యాపథ్యమ్

మూ. శాలయ షష్టికా ముద్గా గోధూమా లాజసక్తవః
నవనీతం ఘృతం క్షీరం రసాలా మధుశర్కరా. ౮౬
పనసం కదలం ధాత్రీ ద్రాక్షామ్లం స్వాదు శీతలమ్
కస్తూరీ చన్దనం మాలా కర్పూర మనులేపనమ్.
చన్ద్రికా స్నాన మభ్యఙ్గో మృదుశయ్యా హిమానిలః. ౮౭
సన్తర్పణం ప్రియాశ్లేషో విహారాశ్చ మనోరమాః
ప్రియంకరశ్చాన్నపానం గర్భిణీనాం హితం సదా. ౮౮
స్వేదనం వమనం క్షారం కదన్నం విషమాశనమ్
అపథ్య మిదముద్దిష్టం గుర్విణీనాం మహర్షిభిః. ౮౯

తా:—శాలిధాన్యము, షష్టికధాన్యము, పెసలు, గోధుమలు, పేలపిండి, వెన్న, నెయ్యి, పాలు, రసాలా, తేనె, చక్కెర, పనసపండు, అరటిపండ్లు, ఉశిరికపండ్లు' ద్రాక్ష; పుల్లనిపదార్థములు, మధురపదార్థములు; శీతవీర్యముగల పదార్థములు, కస్తూరి, చందనము, పుష్పమాలలు, పచ్చకర్పూరము పైపూతలు, వెన్నెల, స్నానము అభ్యంగము, మృదువైనశయ్యలు, చల్లనిగాలి, తృప్తినిగలిగించు భోజనము, ప్రియాలింగనము, మనస్సంతోషకరమైన విహారములు, ఇష్టమైనఅన్నపానములు మొదలగునవి గర్భిణీస్త్రీలకు హితకరములుగనుండును.

స్వేదకర్మ, వమనము, క్షారపదార్థములు, చెడిపోయినఅన్నపానములు, విషమాశనము మొదలగునవి గర్భిణిస్త్రీలకు అపథ్యములుగనుండును.

## ప్రసవమాసమాహ

మూ. నవమే దశమే మాసి నారీ గర్భం ప్రసూయతే
ఏకాదశే ద్వాదశేవా తతోఽన్యత్ర వికారతః. ౯౦

గనేని వ్యాధిననగాని గజగర్భాదులయందువలె ఇతరకారణములవలనగాని ఉండుననియెరుంగ వలయును.

### ప్రసవమాసమతిక్రమ్యస్థాయిని గర్భే చికిత్సా.

మూ. వాతేన గర్భసంకోచా త్ప్రసూతిసమయేఽపి యా
గర్భం నజనయే న్నారీ తస్యాశ్శృణు చికిత్సితమ్. ౯౧
కుట్టయే న్ముసలేనైషా కృత్వా ధాన్య ములూఖలే
విషమంచాసనం యానం సేవేత ప్రసవార్థినీ. ౯౨

తా:—వాతముచే గర్భాశయమార్గము సంకోచమునొంది ప్రసవించదగినమాసములలో ప్రసవించకుండినను, ప్రసవకాలమునందైనను ప్రసవముకాక ఆలస్యముగుచుండినను రోటియందు ధాన్యమునుపోసి దంచుట, విషమప్రదేశములందు కూర్చుండుట, ఎచ్చుతగ్గులుగనుండు ప్రదేశములందు బండి మొదలగువానిపైకూర్చుండి ప్రయాణముచేయుట అను ఉపాయములను చేసినయెడల ప్రసవముజరుగును,

### కాలే ప్రసవవిలమ్బే చికిత్సా

మూ. ప్రసవస్యవిలమ్బేతు ధూపయేదభితో భగమ్
కృష్ణసర్పస్య నిర్మో కే స్తథా పిణ్డీతకేన వా. ౯౩
తన్తునా లాఙ్గలీమూలం బధ్నీయా ద్ధస్తపాదయోః
సువర్చలాం విశల్యాంవా ధారయేదాశు సూతయే. ౯౪
కృష్ణా వచాచాపి జలేన పిష్టా సైరణ్డతైలా ఖలు నాభిలేపాత్
సుఖప్రసూతిం కురుతేఽఙ్గనానాం నిపీడితానాం బహుభిః ప్రమాదైః. ౯౫
మాతులుఙ్గస్యమూలంతు మధుకేన యుతం తథా
ఘృతేన సహితం పీత్వా సుఖం నారీ ప్రసూయతే. ౯౬
ఇక్షోరుత్తరమూలం నిజతనుమానేన తన్తునా బద్ధా
కటివిషయే గర్భవతీ సుఖేన సూతేఽవిలమ్బేన. ౯౭
తాలస్యచోత్తరం మూలం స్వపరిమాణేన తన్తునా
బద్ధా కట్యాన్తు నియతం సుఖం నారీ ప్రసూయతే. ౯౮

యోగే యుక్త్యా సంహృతంసాధు కుర్యాత్. 

తా:—ప్రసవించదగినకాలమందు ప్రసవముజరుగక ఆలస్యమగుచుండినయెడల నల్లత్రివు బుసమునుగాని, మంగకాయనుగాని భగమునకు ధూపము వైచినయెడల శీఘ్రముగ ప్రసవముజరుగును. మఱియు నాగేటిపణకగడ్డ, సూర్యకాంతవేరులేక పొద్దుతిరుగుడు చెట్టువేరు, కలిగొట్టువేరు వీనిలో దేనినైనను దారముతో చుట్టి చేతులయందును, పాదములయందును కట్టినయెడల శీఘ్రముగ ప్రసవము కలుగును, మఱియు పిప్పళ్ళు, వస వీనిని నీటితో నూరి అందు ఆముదమునుకలిపి నాభికిపూసినయెడల ప్రసవాటంకములగు ప్రమాదములన్నియుతప్పి సుఖ ప్రసవముకలుగును. మఱియు మాజీఫలము చెట్టువేరు అతిమధురము వీనినినూరి కల్కముచేసి నేతితో కలిపి త్రాగించినయెడల సుఖప్రసవముకలుగును. మఱియు చెఱకుయొక్క ఉత్తరపు ప్రక్క వేరును గర్భిణీస్త్రీయొక్క శరీరము పొడవుగల దారముతో చుట్టి నడుమునకుకట్టినయెడల ఆలస్యములేక సుఖముగ ప్రసవించును. మఱియు తాటిచెట్టుయొక్క ఉత్తరపు ప్రక్కనుండువేరును గర్భిణీస్త్రీ పొడవుగలదారముచేజుట్టి నడుమునకుకట్టినను సుఖముగ ప్రసవించును. పుష్యమీ నక్షత్రమునందు తీసియుంచుకొనిన ఉత్తరేణు, వేప, వెలమసంధి వీనిలో దేనిమూలమునైనను గర్భవతి నడుమునకు కట్టినయెడల సుఖప్రసవముకలుగును.

## చ్యావనమంత్రః

**మూ.** ఇహామృతఞ్చ సోమశ్చ చిత్రభానుశ్చ భామిని
ఉచ్చైశ్శ్రవాశ్చ తురగో మన్దిరే నివసన్తు తే. ౧౦౦

ఇదమమృతమపాంసముద్ధృతం వై తవలఘుగర్భమిమంవిముఞ్చతుస్త్రీ
తదనలపవనార్కవాసవాస్తే సహ లవణామ్బుధరైర్దిశన్తు శాన్తిమ్.

ముక్తాః పాశా విపాశాశ్చ ముక్తా సూర్యేణ రశ్మయః
ముక్తస్సర్వభయా ద్గర్భ ఏహి మాచిర మాచిరం స్వాహా. ౧౦౧

జలం చ్యావనమన్త్రేణ సప్తవారాభిమన్త్రితమ్
పీత్వా ప్రసూయతే నారీ దృష్ట్వాచోభయత్రింశకమ్. ౧౦౨

తా:—పై చ్యావనమంత్రముతో జలమును యేడుసార్లు మంత్రించి గర్భిణికి త్రాగించి క్రింద చెప్పబోవు ఉభయ త్రింశయంత్రమును చూపించినయెడల సుఖప్రసవముకలుగును.

## ఉభయత్రింశకయంత్రమ్

| | | |
|---|---|---|
| ౧౬ | ౬ | ౮ |

మూ. హిమవద్దక్షిణే పార్శ్వే సురసానామ యక్షిణీ
తస్యా నూపురశబ్దేన విశల్యా భవ గర్భిణి. ౧౦౫
ఇమం శ్లోకం పఠిత్వాతు క్షిపేదక్షతపఞ్చకమ్
గర్భిణ్యుపరి సద్య స్సా గర్భం ముఞ్చతి గర్భిణీ. ౧౦౬

తా:—పై శ్లోకమును పఠించుచు అయిదు అక్షతలను గర్భవతియైన స్త్రీపైవయెడల అప్పుడే ప్రసవించును.

మూఢగర్భస్యచికిత్సా

మూ. యాభి స్సంకటకాలేஉపి బహ్వో నార్యః ప్రసావితాస్సమ్యక్
లబ్ధం యశస్సమగ్రింతాపవాతః కుర్యు రిమాం క్రియామ్. ౧౦౭
గర్భే జీవతి మూఢంతు గర్భం యత్నేన నిర్హరేత్
హస్తేన సర్పిషాక్తేన యోనే ర న్తర్గతేన సా
మృతేతు గర్భే గర్భిణ్యా యోనౌ శస్త్రం ప్రవేశయేత్. ౧౦౮
శస్త్రశాస్త్రార్థవిదుషీ లఘుహస్తా భయోజ్ఝితా
సచేతనం తు శస్త్రేణ నకథంచన దారయేత్. ౧౦౯
సదార్యమాణో జననీ మాత్మానంచాపి మారయేత్
నోపేక్షేత మృతం గర్భం ముహూర్తమపి పణ్డితః
సచాశు జననీం హన్తి ప్రభూతాన్నం యథా పశుమ్. ౧౧౦

తా:—ఏస్త్రీ వైద్యురాండ్రు అనేకమంది గర్భవతులను విపత్సమయములందు సుఖముగ ప్రసవములనుచేసి కీర్తినిపొందియుండిరో అట్టిస్త్రీలే యీమూఢగర్భచికిత్సలను చేయుటకు తగియుందురు.

మూఢగర్భమునందు గర్భము జీవించియుండినయెడల ప్రసవకుశలయగు స్త్రీ చేతికి నేతిని పూసికొని యోనిలోనికి చేతినిపోనిచ్చి గర్భమునుపట్టుకొని కడుజాగరూకతతో బయటకుతీయవలెను.

మూఢగర్భమునందు శిశువు లోపలనే మృతిజెందెనేని శస్త్రచికిత్సయందు నిపుణురాలగు స్త్రీవైద్యురాలు మిక్కిలి హస్తలాఘవముగలదియై నిర్భయముగ ఛేదించి వెలిపరచవలెను.

గర్భముజీవించియుండినయెడల శస్త్రముచే ఛేదించితీయరాదు. అటుచేసినయెడల గర్భస్థమైనశిశువు, తల్లి ఇరువురును మృతిజెందుదురు.

కాని గర్భములోపలనే మృతిజెందినయెడల క్షణకాలమైనను ...

ఛేదనప్రకారః

మూ. యద్యదఙ్గం హి గర్భస్య యోనౌ సజతి తద్భిషక్
సమ్యగ్వినిర్హరే చ్ఛిత్వా రక్షేన్నారీం ప్రయత్నతః. ౧౧౧

ఏవం నిర్హృతశల్యాం తాం సిఞ్చేదుష్ణేన వారిణా
తతోఽభ్యక్తశరీరాయా యోనౌ స్నేహం నిధాపయేత్
ఏవం మృద్వీ భవేద్యోని స్తచ్ఛూలం చోపశామ్యతి, ౧౧౨

తా:—మూఢగర్భమునందు గర్భము మృతమై యేయే అవయవము యోనిభాగమునందు అడ్డగించియుండునో ఆయా అవయవములను ఛేదించి మూఢగర్భమును బయటకుతీసి తల్లిని ప్రయత్నపూర్వకముగ రక్షించవలయును. ఇటుల గర్భమును వెలిసరచినపిమ్మట వేడినీటిలో గుడ్డనుముంచి దానిచేత శరీరమును బాగుగతుడిచి శరీరమునందంతటను వాతహరమైన తైలమునుపూసి వాతహరమైన తైలముచే తడుపబడిన పిచువును యోనియందు ధరింపజేయవలయును. ఇట్లు చేయుటచే యోని మృదువుజెంది శూలాదులు శమించును.

యోనిక్షతచికిత్సా ప్రసూతాయాః

మూ. అథ ప్రసూతాయా యోనౌ క్షతాదేస్తు చికిత్సితమ్
తుమ్బీపత్రం తథా లోధ్రం సమభాగంతు పేషయేత్
తేన లేపో భగే కార్య శ్శీఘ్రం స్యా ద్యోని రక్షతా. ౧౧౩

తా:—ప్రసవమువలన యోనికిగలిగిన గాయమునకు సొరఆకు, లొద్దుగచెక్క వీనిని సమభాగములుగగ్రహించి నీటితోనూరి పూసినయెడల ఆ గాయము వెంటనే మానును.

యోనిగాఢీకరమ్ ప్రసూతాయాః

మూ. పలాశోదుమ్బరఫలం తిలతైలసమన్వితమ్
యోనౌ ప్రలిప్తం మధునా గాఢీకరణ ముత్తమమ్. ౧౧౪

మూ. పరిసూతా వనితా వృద్ధకుక్షిహారిసాయ సంపిబేత్
పారితర్మథితసమ్మిశ్రాం త్రిసప్తాహా త్కణాజటామ్. ౧౧౫

"ఇతిభావ ప్రకాశాత్"

తా:—సూతికకు పెరిగినపొట్ట తగ్గుటకై ప్రాతఃకాలముననే మోడి చూర్ణమును మజ్జిగ లోకలిపి ఇరువదియొక్కదినము త్రాగవలయును. దీనివలన పొట్ట సంకోచమునొందును.

మూ. ఆసురీ హిఙ్గు సిన్ధూత్థం కాఞ్జికేనావలోడితమ్
గర్భాశయే మృతం గర్భం పాతయే త్పానయోగతః.

"వఙ్గసేనాత్"

తా:—ఆవాలు, ఇంగువ, సైంధవలవణము వీనిచూర్ణమును కాంజికమునందుకలిపి త్రాగించిన యెడల మృతగర్భము పడిపోవును.

మూఢగర్భాపకర్షణయోగః

మూ. పరూషకశిఫాలేపస్సిరా మూలకృతోఽథవా
నాభివస్తిభగాద్యేషు మూఢగర్భాపకర్షణః. ౧౧౭

తా:—చిట్టీతవేరునుగాని, నక్కతోక పొన్నవేరునుగాని నీటితోనూరి నాభి, పొత్తిపొట్ట భగప్రదేశము మున్నగుచోట్ల పూసినయెడల మూఢగర్భము సరియైన ప్రసవముకలుగును.

ప్రసూతాయాఉదరస్థాపరోపద్రవానాహ

మూ. ప్రసూతాయా నపతితా జరరాదపరా యది
తదా సా కురుతే శూల మాధ్మానం వహ్నిమన్దతామ్. ౧౧౮

తా:—ప్రసవించిన స్త్రీలకు మావి పడనియెడల శూల, పొట్ట ఉబ్బరము, అగ్నిమాంద్యము మొదలగునవి కలుగును.

మూ. కేశవేష్టితయాఽఙ్గుల్యా తస్యాః కణ్ఠం ప్రఘర్షయేత్

చూర్ణైత్రికటుతైలాక్తై ధూపయేదభితో భగమ్
లాఙ్గలీమూలకల్కేన పాణిపాదతలాని హి
ప్రలిమ్పే త్సూతికాయోషిదపరాపాతనాయ వై. ౧౨౦
హస్తం ఛిన్ననఖం స్నిగ్ధం సూతీయోనౌ శనైఃక్షిపేత్
అపరాం తేన హస్తేన జనయిత్రీ వినిర్హరేత్. ౧౨౧

తా:—ప్రసవించినస్త్రీకి మావి పడకుండినయెడల యెడమవ్రేగికి వెంట్రుకలత్రుట్టైను చుట్టుకొని గొంతులో రాచవలెను. మఱియు పాముకుబుసము, చేగుసారఆకు, రేలఆకు, ఆవాలు వీనిచూర్ణమును ఆవనూనెతో కలిపి భగమునకు ధూపము వేయవలయును. నాగేటిపణతగడ్డను నూరి కల్కముచేసి కరపాదములయందు పూసినను మావి పడిపోవును. పై చికిత్సలచే పట్టువదలి పతనోన్ముఖమైన మావిని చేతితో తీయవలసినట్లేర్పడినయెడల మంత్రసాని గోళ్ళను కత్తిరించుకొని చేతులను శుభ్రముచేసికొని చేతికి ఘృతమును రాచుకొని సూతికయొక్క యోనియందు మెల్లగ చేతినిపోనిచ్చి మావిని తీయవలయును. మావి పట్టువదలనియెడల చేతితో తీయరాదు.

## సూతికారోగాధికారః

మూ. పృథివ్యాం పతితే వత్సే యోనౌ పిణ్డనమిష్యతే
అప్రవేశో యథా వాయో స్తథా సంరక్షణక్రియా ౧౨౨
వాయుః ప్రకుపితః కుర్యాత్సంరుధ్య రుధిరం చ్యుతమ్
సూతాయా హృచ్ఛిరోవస్తిశూలం మక్కల్లసంజ్ఞితమ్. ౧౨౩

తా:—శిశువు భూపతనముకాగానే వాతము యోనియందుప్రవేశించి ప్రకోపించకుండునటుల సూతికను రక్షించవలయును. అట్లుచేయనియెడల వాతముప్రవేశించి రక్తస్రావమునడ్డగించి రక్తమును గడ్డకట్టునటులజేయును, అప్పుడు హృదయము, శిరస్సు, వస్తి వీనియందు శూలజనించును. ఈవ్యాధిని మక్కల్లశూలయని వ్యవహరించెదరు.

## మక్కల్లస్యచికిత్సా

మూ. సంచూర్ణితం యవక్షారం పిబేత్కోష్ణేన వారిణా
సర్పిషావా పిబేన్నారీ మక్కల్లస్య నివృత్తయే. ౧౨౪

తా.—యవక్షారచూర్ణమును వేడినీటితోగాని నేతితోగానికలిపి త్రాగించినయెడల మక్కల్లవ్యాధి నశించును.

## పిప్పల్యాదిగణః మక్కల్లరోగే

మూ. పిప్పలీ పిప్పలీమూలం మరిచం గజపిప్పలీ

మహానిమ్బశ్చ మూర్వాచ విషా తిక్తా విడజ్గకమ్. ౧౨౬

పిప్పల్యాదిగణోహ్యేష కఫమారుతనాశనః

గుల్మశూలజ్వరహరో దీపనశ్చాఽఽమపాచనః. ౧౨౭

క్వాథ మేషాం పిబేన్నారీ లవణేన సమన్వితమ్

మక్కల్లశూలగుల్మఘ్నం కఫానిలహరం పరమ్. ౧౨౮

తా:—పిప్పళ్లు, మోడి, మిరియాలు, గజపిప్పళ్ళు, శుంఠి, చిత్రమూలము, చవ్యము, రేణుకలు, ఏలకులు, ఓమము, ఆవాలు, ఇంగువ, గంటుభారంగి, విషబొద్ది, కొడిశపాలగింజలు, జిలకర, తురకవేపపట్ట, చాగవేరు, అతివస, కటుకరోహిణి, వాయువిడంగములు అను వీనిని సమభాగములుగ గ్రహించి క్వాథచూర్ణముజేసి కషాయమును పెట్టించి అందుకొంచెము సైంధవలవణమును చేర్చి నూతికకు త్రాగించినయెడల మక్కల్లశూల, గుల్మము, కఫవాతములు ఇవినశించును. ఈద్రవ్యములకు పిప్పల్యాది గణమనిపేరు. ఇయ్యది దీపనపాచనములను కలిగించును.

యూ. త్రికటుక చాతుర్జాతక కుస్తుమ్బరుచూర్ణసంయుక్తం

ఖాదేద్గుడం పురాణం నిత్యం నారీ మక్కల్లదలనాయ. ౧౨౯

తా:—శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరాలు, ధనియాలు వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణముజేసి ప్రాతబెల్లముతో కలిపి సేవింపజేసినయెడల మక్కల్ల వ్యాధినశించును.

శోణబోలాదిగి మక్కల్లరోగే

మూ. శోణం బోలం సఘృతం సగుడం గుటకీకృతం గిలితమ్

మక్కల్లాభిధశూలం హన్తిసమూలం సశోణితాతఙ్కమ్. ౧౩౦

తా:—రక్తబోళాలు, బెల్లము వీనినినూరి నేతితో కలిపి మర్దించి మాత్రలుజేసి ఆ మాత్రలను బలానుగుణముగ మ్రింగించినయెడల రక్తము గడ్డకట్టి శూలతోకూడియుండు మక్కల్లవ్యాధి నశించును.

హిఙ్గుయోగః మక్కల్లరోగే

మూ. హిఙ్గుశుద్ధం ససర్పిష్కం భుక్తం మక్కల్లశూలనుత్ ౧౩౧

మూ. ప్రసూతా యుక్తమాహారం విహారంచ సమాచరేత్
వ్యాయామం మైథునం క్రోధం శీతసేవాంచ వర్జయేత్. ౧౩౨
మిథ్యాచారా త్సూతికాయా యో వ్యాధిరుపజాయతే
స కృచ్ఛ్రసాధ్యోఽసాధ్యోవా భవే త్పథ్యం సమాచరేత్.

"ఇతి భావప్రకాశాత్"

తా:—ప్రసవానంతరము సూతికలు హితాహారవిహారములనే సేవించవలయును, సూతికలు శరీర వ్యాయామము, మైథునము, క్రోధము, చల్లనీరు మొదలగువానిని ఉపయోగించుట శీతలపదార్థసేవనము వీనిని విడువవలయును. సూతికలు మిథ్యాహారవిహారములను సేవించుటవలన సూతికారోగములు జనించి అయ్యవి కష్టసాధ్యములుగగాని అసాధ్యములుగగాని మారును కావున సూతికలు హితాహారములనే సేవించుచుండవలయును.

## సూతికారోగనిదానమ్

మూ. మిథ్యోపచారాత్సంక్లేశాద్విషమాజీర్ణభోజనాత్
సూతికాయాస్తు యే రోగా జాయన్తే దారుణాశ్చతే. ౧౩౪
అఙ్గమర్దో జ్వరః కమ్పః పిపాసా గురుగాత్రతా
శోఫ శ్శూలాతిసారౌచ సూతికారోగలక్షణమ్. ౧౩౫

తా:—అకాలభోజనము, అతిభోజనము. అజీర్ణకరపదార్థములను భుజించుట, సూతికగానుండినపుడు చేయదగిన ఉపచారములు చక్కగ జరుగకపోవుట, ఈ కారణములవలన సూతికలకు భయంకరమైనసూతికావ్యాధులు కలుగుచుండును.

ఒడలునొప్పులు, జ్వరము, వణకు, దప్పి, శరీరము బరువుగనుండుట, వాపు, గర్భాశయమునందుశూల, అతిసారము అనులక్షణములు సూతికారోగమునందు ముఖ్యముగనుండును.

మూ. జ్వరాతీసారశోథాశ్చ శూలానాహబలక్షయాః
తన్ద్రారుచిప్రసేకాద్యా వాతశ్లేష్మసముద్భవాః. ౧౩౬
కృచ్ఛ్రసాధ్యాహి తే రోగాః క్షీణమాంసబలాశ్రితాః
తే సర్వే సూతికానామ్నా రోగా స్తేచాప్యుపద్రవాః. ౧౩౭

వ్యాధులలో నేదియోయొకటి ముందుగజనించి పిమ్మట ఇతరవ్యాధులు ఉపద్రవములుగ నేర్పడును. కాబట్టి వీనికి ఉపద్రవములనియు పేరుగలిగినది. సూతికలకు బలమాంసములు క్షీణించియుండగా పైవ్యాధులు జనించినయెడల కృచ్ఛ్రసాధ్యములుగనుండును.

సూతికారోగచికిత్సా

మూ. సూతికారోగశాన్త్యర్థే కుర్యాద్వాతహరీం క్రియామ్
దశమూలకృతం క్వాథం కోష్ణం దద్యాద్ఘృతాన్వితమ్. ౧౩౮
అమృతానాగరసహచర భద్రోత్కట పఞ్చమూలజలదజలమ్
శృతశీతం మధుయుక్తం శమయత్యచిరేణ సూతికాతఙ్కమ్. ౧౩౯

తా:—సూతికారోగములందు సామాన్యముగ వాతహరమైనచికిత్సలనే చేయవలయును. నలివెచ్చగనుండు దశమూలకషాయమునందు కొంచెము నేతినిచేర్చి త్రాగించవలయును- తిప్పతీగ, శుంఠి, గోరింటవేరు, భద్రముస్తలు, బృహత్పంచమూలములు (మారేడు, అగ్నిమంథ, స్యోనాకము, పెద్దమ్మ్రుడు. కలిగొట్టు) తుంగముస్తలు వీనికషాయమునుకాచి చల్లార్చి అందుకొంచెము తేనెనుకలిపి త్రాగించినయెడల సూతికారోగములు వెంటనేనశించును.

దేవదార్వాదికషాయః సూతికారోగే

మూ. దేవదారు వచా కుష్ఠం పిప్పలీ విశ్వభేషజమ్
భూనిమ్బః కట్ఫలం ముస్తం తిక్తా ధాన్యం హరీతకీ. ౧౪౦
గజకృష్ణాచ దుస్పర్శా గోక్షురోధన్వయాసకః
బృహత్యతివిషా ఛిన్నా కర్కటం కృష్ణజీరకమ్. ౧౪౧
సమభాగాన్వితై రేతై స్సిన్ధు రామఠ సంయుతమ్
క్వాథ మష్టావశేషంతు ప్రసూతాం పాయయేత్ స్త్రియమ్. ౧౪౨
శూల కాస జ్వర శ్వాస మూర్ఛా కమ్ప శిరోర్తిభిః
యుక్తం ప్రలాప తృడ్దాహ తన్ద్రాతీసారవాన్తిభిః. ౧౪౩
నిహన్తి సూతికారోగం వాతపిత్తకఫోద్భవమ్
కషాయో దేవదార్వాదిః సూతాయాః పరమౌషధమ్. ౧౪౪

అష్టావశేషముగ కషాయము సిద్ధముజేసి అందు సైంధవలవణము పొంగించినఇంగువ వీని చూర్ణమును వైచి త్రాగించినయెడల సూతికకుజనించు శూల, కాస, జ్వరము, శ్వాస, మూర్ఛ, వణకు, తలనొప్పి, ప్రలాపము, దప్పి, తాపము, కునికిపాటు, అతిసారము, వాంతి, త్రిదోషములవలనగలిగిన యితర వికారములు యివి నశించుచును. ఇయ్యది సూతికారోగములకు ఉత్తమమైన ఔషధము.

## నిర్గుణ్డ్యాదిక్వాథః

**మూ.** సంయోజితో దలితయా కణయా కవోష్ణో
నిర్గుణ్డికా లశున నాగరజః కషాయః
పీతో నిహన్తి కఫమారుతకోపజాతమ్
సూత్యామయం సకలమేవ సుదుస్తరఞ్చ. ౧౮౫

**తా:**—వావిలివేరు, వెల్లుల్లి, శుంఠి వీని కషాయమునందు పిప్పలిచూర్ణమును చేర్చి కదుష్ణముగ త్రాగించినయెడల కఫవాతములవలనజనించిన కష్టసాధ్యములగు సూతికారోగములన్నియు నశించును.

## సహచరాదిః

**మూ.** సహచర కులత్థ పుష్కర దారునిశా దారు వేతసక్వాథః
పీత స్సహిఙ్గులవణ శ్శమయతి శూలజ్వరౌ సూత్యాః. ౧౮౬

**తా:**—గోరింటవేరు, ఉలవలు, పుష్కరమూలము, దేవదారు, మానిపసుపు, ప్రబ్బలి వీని కషాయమునందు పొంగించిన ఇంగువ సైంధవలవణము వీని చూర్ణమును కలిపి త్రాగించినయెడల సూతికకు గలుగు శూల, జ్వరము ఇవి నశించును

## పఞ్చమూలాదిః

**మూ.** పఞ్చమూలస్య వా క్వాథం తప్తలోహేన సంగతమ్
సూతికారోగనాశాయ పిబేద్వా తద్యుతాం సురామ్. ౧౮౭

**తా:**—లఘుపంచమూల కషాయమునందు కాల్చిన ఇనుపముక్కను ముంచి త్రాగించినను, పై కషాయమునందు బ్రాందిని కలిపి త్రాగించినను సూతికారోగము నశించును.

## పఞ్చజీరకపాకః

♦బదరీఫలచూర్ణంతు కుష్ఠం కంపిల్లకం తథా. ౧౪౯

ఏతాని పలమాత్రాణి గుడం పలశతం మతమ్
క్షీరం ప్రస్థద్వయం దద్యాత్సర్పిషఃకుడవం తథా. ౧౫౦

పఞ్చజీరకపాకోఽయం ప్రసూతానాం ప్రశస్యతే
యుజ్యతే సూతికారోగే యోనిరోగే జ్వరే క్షయే
కాసే శ్వాసే పాణ్డురోగే కార్శ్యే వాతామయేషుచ. ౧౫౧

తా:—జిలకర, పెద్దజిలకర, సదాప, పిన్నసదాప, ఓమము, కురాసానిఓమము, ధనియాలు, మెంతులు, శుంఠి, పిప్పళ్ళు, మోడి, చిత్రమూలము, బోడతరము, రేగువిత్తనములలోని పప్పు, చెంగల్వకోష్టు; కమేలా పొడగు వీనిని ఒక్కొక్క పలముచొప్పున గ్రహించి చూర్ణించి యుంచుకొని నూరు పలముల బెల్లమును రెండు ప్రస్థముల ఆవుపాలలోవైచి పక్వముచేసి పాకమువచ్చినపిమ్మట అందు పై చూర్ణమును, నాలుగుపలముల ఆవునేతిని వైచి కలిపి లేహ్యపాకముగ చేసి బలానుసారముగ సూతికలకొసంగినయెడల సూతికారోగములు, యోనిరోగములు, జ్వరము, క్షయ, కాస, శ్వాస, పాండురోగము, కార్శ్యము, వాతవ్యాధులు మొదలగునవి నశించును. దీనిని పంచజీరకపాకమనియెదరు.

## సౌభాగ్యశుణ్ఠీ

మూ. ఆజ్యస్యాఞ్జలియుగ్మ మత్రి పయసః ప్రస్థద్వయం ఖణ్డతః
పఞ్చాశత్పలమత్రిచూర్ణితమథ ప్రక్షిప్యతే నాగరమ్
ప్రస్థార్ధం గుడవద్విపాచ్య విధినా ముష్టిత్రియం ధాన్యకాత్
మిస్యాః పఞ్చపలం పలం కృమిరిపో స్సాజాజిజీరాదపి. ౧౫౨

వ్యోషామ్భోద దలోరగేన్ద్రిసుమనస్సదాత్రివిడీనాం పలమ్
పక్వం నాగరఖణ్డసంజ్ఞక మిదం సౌభాగ్యదం యోషితామ్
తృట్ఛర్ది జ్వర దాహ శోష శమనం సశ్వాసకాసాపహమ్
ప్లీహవ్యాధివినాశనం కృమిహరంమన్దాగ్నిసన్దీపనమ్. ౧౫౩

తా:—నాలుగుపలములు నెయ్యి, రెండుప్రస్థములు పాలు, ఏబదిపలములు కలకండ వీనిన్నిటిని ఒకటిగచేర్చి పక్వముజేయుచు అందు ఏపిమిదిపలముల శుంఠీ చూర్ణమునుపోసి బెల్లపుపాగునలెపక్వముచేసి అందు ధనియాలు మూడుపలములు, సదాపాకు అయిదుపలములు, వాయువిడంగములు, జిలకర,

ముగ సేవించినయెడల దప్పి, వాంతి, జ్వరము, తాపము, శోష, శ్వాస, కాస, ప్లీహరోగము, క్రిమిరోగము, అగ్నిమాంద్యము ఇవి నశించును. దీనిని సేవించుటవలన సూతికలకు ఆరోగ్యరూపమైన సౌభాగ్యము కలుగుటవలన సౌభాగ్య శుంఠియని దీనికి పేరుకలిగినది. నాగరఖండమనియు నామాంతరముకలదు.

## సౌభాగ్యశుంఠి-అన్యా

మూ. నాగరం కణశః కృత్వా ప్రస్థమాత్రం భిషగ్వరః
అజాదుగ్ధాఢకద్వంద్వే విపచే న్మన్దవహ్నినా. ౧౫౪
ఘనీభూతేతు పయసి తస్మాచ్ఛుణ్ఠీం సముద్ధరేత్
అతిసూక్ష్మం వినిష్పిష్య శోషయేదాతపే ఖరే. ౧౫౫
ఘృతమానీం సమావాప్య తద్గుఢంతు పునఃపచేత్
యావత్పిణ్డిత్వ మాయాతి తతస్తత్ర వినిక్షిపేత్. ౧౫౬
చాతుర్జాతం తుగా వేల్లం ధాన్యకం జీరకద్వయమ్
మిశిమాకల్లకం శుణ్ఠీం లవఙ్గఞ్చ శతావరీమ్. ౧౫౭
తాలమూలీం త్రికటుకం కపికచ్ఛూంచ పట్కటు
జాతీఫలం జాతిపత్రీం శృంగాటం వృద్ధదారుకమ్. ౧౫౮
త్రివృతాం పద్మబీజఞ్చ త్రిఫలాఞ్చ బలాత్రయమ్
జలం సేవ్యం వాజిగన్ధా చన్దనాగురుకారవీః. ౧౬౯
కఙ్కోలం మజగన్ధాఞ్చ దాడిమా మక్షోట వారిజే
అజమోదఞ్చ బాదామం నారికేలగతం తథా. ౧౬౦
కర్పూరమభ్రకం లోహం వఙ్గం తామ్రం శిలాజతు
స్వర్ణమాక్షికమప్యేతత్ప్రత్యేకం కర్షమాత్రికమ్. ౧౬౧
చూర్ణీకృత్య క్షిపేత్తత్ర పాణిభ్యాం మర్దయేద్దృఢమ్
తతఃఖణ్డతులాం పక్త్వా తథా తచ్చ క్రియాం చరేత్. ౧౬౨
ఖణ్డనాగరకంనామ్నా భైషజ్యమిద ముత్తమమ్
యథాబల మిదం ఖాదే త్ప్రాతస్సాయఞ్చ భేషజమ్. ౧౬౩

దుగ్ధక్షయే మూత్రకృచ్ఛ్రే కామలాయాం గలగ్రహే. ౧౬౫

పిత్తరోగేషు సర్వేషు వాతపిత్తగదేషుచ
సూతికాపవనవ్యాధౌ శస్తమేతన్నసంశయః. ౧౬౬

అశ్విభ్యాం పూర్వముదిత స్స్నేహో యోగోఽయముత్తమః
ఏషాసౌభాగ్యదా శుణ్ఠీ స్త్రీణాం పుత్రప్రదా శుభా. ౧౬౭

తా:—పదహారుపలముల శుంఠిని చిన్నచిన్న ముక్కలుగా నలియగొట్టి రెండు ఆఢకముల మేకపాలయందువైచి మందాగ్నిచే చిక్కనగువరకు పక్వముచేయవలయును. తరువాత అందుండి శుంఠిని తీసి మెత్తగనూరి బాగుగయెండించి చూర్ణముచేసియుంచుకొనవలెను, రెండు కుడపముల నేతిని చిక్కబడియుండు పై పాలలోవైచి ముద్దయగునటుల పక్వముచేసి లవంగపట్ట, యాలక్కాయలు, ఆకుపత్రి, నాగకేసరాలు, వెదురుప్పు, వాయువిడంగాలు, ధనియాలు, జీలకర్ర, నల్లజీలకర్ర, సదాపాకు, అక్కలకర్ర, శుంఠి, లవంగాలు, పిల్లిగడ్డలు. నేలతాడిగడ్డలు, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు, పెద్దమురదగొండిగింజలు, పదూషణములు (పిప్పళ్ళు. మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి, మిరియాలు) జాజికాయ, జాపత్రి, చక్కెరగడ్డ, పరికెగడ్డ, వృద్ధదారు (సముద్రపాల), తెగడవేళ్ళు, తామరగింజలు, కరకవలుపు, తానికాయవలుపు, ఉశిరికవరుగు, బల, నాగబల, అతిబల, కురువేరు, వట్టివేరు, పెన్నేరుగడ్డలు, చందనము, అగరు, నల్లజిలకర, తక్కోలాలు, ఓమము, ద్రాక్ష, అక్రోట్‌పప్పు, తామరపూలు, కురాసానివాము, బాదముపప్పు, కొబ్బరి, పచ్చకర్పూరము, అభ్రకభస్మ, లోహభస్మ, వంగభస్మ, తామ్రభస్మ; శిలాజతు; స్వర్ణమాక్షికభస్మము వీనిని ప్రత్యేకమొకకర్షముచొప్పునగ్రహించి చూర్ణించతగిన వానిని చూర్ణించి భస్మములను మెత్తగానూరి; పైపాకమునందుఅన్నిటినికలిపి చేతులతో మర్దించియుంచుకొని నూరుపలములకలకండను పాకముపట్టి పై ముద్దను ఆ పాకమునందువైచి లేహ్యపాకముగచేసి బలానుసారముగ ప్రాతస్సాయంకాలములయందు సేవించినచో సూతికలగు స్త్రీలకు మిక్కిలి హితకరముగనుండును. ఈ ఔషధమును సేవించునపుడు పథ్యాపథ్యవిచారమక్కరలేదు. ఇయ్యది క్షయ; పాండు; జ్వరము; కాస; శ్వాస; అగ్నిమాంద్యము; సంగ్రహగ్రహణి, రక్తగుల్మము; ప్రదరము; సోమరోగము; స్తన్యక్షయము(పాలులేకుండపోవుట); మూత్రకృఛ్రము; కామల; గలగ్రహము; పైత్తికవ్యాధులు; వాతపిత్తవ్యాధులు; సూతికావాతరోగము వీనిని నిస్సంశయముగపోగొట్టును- ఇయ్యది మొదట అశ్వినీదేవతలచే అనుగ్రహించబడిన యోగరాజము- ఇయ్యది స్త్రీలకారోగ్యమును సౌభాగ్యమును కలిగించునదిగను పుత్రప్రదముగను నుండును.

## సౌభాగ్యశుంఠీ అన్యా

మూ. నాగస్యపలాన్యష్టౌ ఘృతస్య పలవింశతిమ్

కారవీ మిసి చవ్యాగ్ని ముస్తానాఞ్చ పలం పలమ్. ౧౧౯
లేహీభూత మిదం సిద్ధం ఘృతభాణ్డే నిధాపయేత్
తద్యథాగ్నిబలం ఖాదే త్సూతికాతు విశేషతః. ౧౨౦

బల్యం వర్ణ్యం తథాఽఽయుష్యం వలీపలితనాశనమ్
వయస్థాపనం హృద్యం మన్దాగ్నే ర్దీపనం పరమ్. ౧౨౧
ఆమవాతప్రశమనం సౌభాగ్యకర ముత్తమమ్
మక్కల్లశూలశమనం సూతికారోగనాశనమ్. ౧౨౨

తా:—ఎనిమిదిపలములశుంఠిని చూర్ణముచేసియుంచి ఇరువదియైదుపలములగోఘృతము; రెండాఢకముల గోక్షీరము, యేబదిపలముల కలకండ వీనినన్నిటిని ఒకటిగకలిపి మందాగ్నిచే పక్వముచేయుచు పాకసమయమున సదాపాకు, జీలకర; శుంఠి; పిప్పళ్ళు; మిరియాలు; లవంగపట్ట, ఏలకులు; ఆకుపత్రి; ఓమము; నల్లజీలకర; పిన్నసదాప; చవ్యము; చిత్రమూలము; తుంగముస్తలు వీనిని ఒక్కొకపలమువంతు సగ్రహించి చూర్ణించి పై పాకమునందువైచి లేహ్యరూపముగ సిద్ధముచేసి నేతితోమాగిన కుండయందుంచి అగ్నిబలానుసారముగ సేవించినయెడల బలము, శరీరవర్ణము; ఆయుర్వృద్ధి; వలీపలితములు లేకుండుట, వయస్థాపనము; హృదయమునకు బలము; అగ్నిదీపనము ఇవి కలుగును. ఆమవాతము; మక్కల్లశూల: సూతికారోగములు ఇవి నశించును.

## ప్రతాపలఙ్కేశ్వరోరసః

మూ. ఏకేన్దు చన్ద్రానల వార్ధి దన్తీ కలైకభాగం క్రమశో విమిశ్రమ్
సూతాభ్ర గన్ధోషణ లోహ శఙ్ఖ వన్యోత్పలాభస్మ విషఞ్చ పిష్టమ్.
ప్రసూతవాతేఽనిలదన్తబన్ధే సార్ద్రామ్బుసా వల్లమముష్య లిహ్యాత్
వాతామయే శ్లేష్మగదేఽర్శసి స్యాత్పురామృతార్ద్రాత్రిఫలాయుతోఽయమ్
సశృఙ్గబేరద్రవపష హన్తి ససన్నిపాతం జ్వర ముగ్రరూపమ్
నిజానుపానై ర్నిజపథ్యయుక్త స్సర్వాతిసారాన్ గ్రహణీవికారాన్. ౧౨౫
ప్రతాపలఙ్కేశ్వరనామధేయ స్సూతప్రయుక్తో గిరిరాజపుత్ర్యా. ౧౨౬

తా:—పాదరసము; అభ్రకభస్మము; గంధకము ఇవి ఒక్కొక్కభాగము; మిరియాలుమూడు

నొసంగవలయును. వాతవ్యాధులు, కఫవ్యాధులు; అర్శోరోగములు వీనియందు శుద్ధగుగ్గులు; తిప్పతీగ అల్లము; కరకవలుపు; తాడివలుపు; ఉసిరికవరుగు వీనిని చూర్ణముచేసిగాని కషాయముచేసిగాని అనుపానముగ నొసంగవలయును. ఈ యౌషధము అల్లపు రసానుపానముతో సేవించినయెడల తీవ్రమైన సన్నిపాతజ్వరము నశించును. యుక్తానుపానములతో నొసంగి తగినపథ్యమును ఆచరించునటులజేసినయెడల అతిసారము; గ్రహణి మొదలగు వ్యాధులను పోగొట్టును.

## ప్రసూతాయానియమసమయావధిమాహ

మూ. సర్వతః పరిశుద్ధాస్యాత్స్నిగ్ధపథ్యాఽల్పభోజనా
స్వేదాభ్యఙ్గపరా నిత్యం భవేన్మాస మతన్ద్రితా॥ ౧౨౮
ప్రసూతా సార్ధమాసాన్తే దృష్టేవా పునరార్తవే
సూతికానామ హీనా స్యాదితిధన్వన్తరే ర్మతమ్. ౧౨౯
ఉపద్రవై ర్విశుద్ధాఞ్చ విజ్ఞాయ వరవర్ణినీమ్
ఊర్ధ్వం చతుర్భ్యోమాసేభ్యః పరిహారంవిసర్జయేత్.

"ఇతిభావప్రకాశాత్"

తా:—సూతికశరీరశోధనము (గర్భాశయాద్యవయవములయందెచ్చటను మలినములేకుండ) చేసికొనుచు స్నేహయుక్తమైనట్టియు హితమైనట్టియు ఆహారములను అల్పముగ భుజించుచు స్వేదాభ్యంగములను చేసికొనుచు ఒక మాసము జాగరూకతతో గడుపవలయును. ఒకటిన్నర మాసమువరకుగాని మరల ఆర్తవము జనించువరకుగాని సూతికయని పిలువబడును అని ధాన్వంతరీయుల మతము. సూతికలకు జనించు ఉపద్రవములన్నియు శాంతించి నాలుగుమాసములు గడచువరకును సూతికయను వ్యవహారముండుననియు పిమ్మటనే పథ్యాహార నియమముల విడువవలయుననియు భావమిశ్రుని మతము.

మూ. సూతికాఖ్యేషు రోగేషు వాతశ్లేష్మోద్భవేషుచ
తత్ర రోగానుకల్పేన పథ్యాపథ్యాని నిర్దిశేత్. ౧౩౦

తా:—సూతికారోగములయందు వాతశ్లేష్మ రోగములయందు చెప్పబడిన పథ్యాపథ్యములను వ్యాధ్యనుగుణముగ నాచరించవలయును.

## స్తనరోగస్యనిదానపూర్వికాచికిత్సా

మూ. సక్షీరా వా ప్యదుష్టా వా దోషః ప్రసూ...

స్తనములను వ్యాపించి రక్తమాంసములను దూషింపజేసి స్తనరోగములను కలిగించును.

## స్తనరోగాణాం లక్షణాని

మూ. పఞ్చానామపి తేషాంహి రక్తజం విద్రధిం వినా
లక్షణాని సమానాని బాహ్యావిద్రధిలక్షణైః. ౧౮౨

తా:—స్తనరోగములు, వాతజము; పిత్తజము; కఫజము; సన్నిపాతజము; ఆగంతుజము అని ఆయిదువిధములుగనుండును. ఈ ఆయిదింటియందును బాహ్య విద్రధిలక్షణములే కలిగియుండును. కాని రక్తవిద్రధిమాత్రము స్వభావముగ స్తనములయందు జనించదు.

## స్తనరోగచికిత్సా

మూ. శోథం స్తనోత్థి మవేక్ష్య భిషగ్విదధ్యాత్
యద్విద్రధావభిహితం బహుధా విధానమ్
ఆమే విదహ్యతి తథైవ గతేచ పాకం
యస్యాస్తనౌ సతతమేవచ నిర్గ్రహితౌ (నిర్దుహీత). ౧౮౩

పిత్తఘ్నాని సుశీతాని ద్రవ్యాణ్యత్ర ప్రయోజయేత్
జలౌకాభి ర్హరేద్రక్తం తత్స్తనావుపనాహయేత్. ౧౮౪

లేపో విశాలామూలేన హన్తి పీడాం స్తనోత్థితామ్
నిశా కనక కల్కాభ్యాం లేపః ప్రోక్తః స్తనార్తిహా. ౧౮౫

లేపాన్నిహన్తి మూలం స్తనరోగం వన్ధ్యాకర్కోటకాయాః
నిర్వాప్య తప్తలోహం సలిలే తద్వా పిబేత్తత్ర. ౧౮౬

తా:—స్తనరోగములయందు శోఫగలిగినేని విద్రధి చికిత్సయందుచెప్పబడిన చికిత్సలనన్నిటి ని ఆమ విదాహ పచ్యమాన పక్వావస్థలయందు ఉచితరీతిని చికిత్సించవలయును. స్తనశోథయందు పిత్త హరములైనట్టియు శీతవీర్యముగలట్టియు ద్రవ్యములనునూరి పైన పట్టువేయవలయును. మరియు జలగల నంటించి రక్తమునుదీయుట, ఉపనాహస్వేదమును చేయుట అను చికిత్సలనుకూడ చేయవలయును. వెట్టి పుచ్చవేరునుగాని, పసుపు నల్లఉమ్మెత్తాకు ఈ రెంటినిగానినూరి పూసినయెడల స్తనరోగములయందు

మూ. రక్తప్రసాదో మధురః పక్వాహారనిమిత్తజః
కృత్స్నదేహా త్స్తనౌ ప్రాప్త స్స్తన్యమిత్యభిధీయతే "ఉక్తంసుశ్రుతే"

తా:—భుజించిన ఆహారముయొక్క పరిణామమువలన గలిగిన సారభూతమైనట్టియు మధురమైనట్టియు రసధాతువు స్తనములను జెంది స్తన్యముగ మారుచుండును. అని సుశ్రుతమునందు జెప్పబడినది.

మూ. గురుభి ర్వివిధై రన్నై ర్దుష్టై ర్దోషైః ప్రదూషితమ్
క్షీరం ధాత్ర్యాః కుమారస్య నానారోగాయ కల్పతే."మాధవేనాప్యుక్తం"

తా:—గురుత్వమునుజేయునట్టియు, దుష్టమైనట్టియు ఆహారపదార్థములను సేవించుటవలన వాతాదిదోషములు ప్రకోపించి దాదియొక్కస్తన్యమును చెరచి స్తనరోగములను కలిగించును.

## వాతాదిదుష్టక్షీరలక్షణమ్

మూ. కషాయం సలిలప్లావి స్తన్యం మారుతదూషితమ్
కట్వమ్ల లవణం పీతరాజిమత్పిత్త సంజ్ఞితమ్. ౧౮౯
కఫదుష్టం ఘనం తోయే నిమజ్జతి సుపిచ్ఛిలమ్
ద్విలిఙ్గం ద్వన్ద్వజం విద్యాత్సర్వలిఙ్గం త్రిదోషజమ్.
స్తన్యే త్రిదోషసంసృష్టే శకృదామం జలోపమమ్
నానావర్ణరుజం చార్ధవిబద్ధ ముపవేశ్యతే. ౧౯౦

తా:—స్తన్యము వాతముచే దుష్టమైనయెడల వగరుగను నీటిపైతేలిన తేలునదిగను, పిత్తముచే దుష్టమైనయెడల కట్వమ్ల లవణ రసములుగలిగి పసుపుపచ్చరేఖలుగలిగినదిగను, కఫముచే దుష్టమైనయెడల చిక్కగను జిగటగను నీటిమీదవైచిన మునిగిపోవునదిగను ఉండును. రెండేసిదోషములచే దుష్టమైనపుడు ద్విదోషలక్షణములును, వాతాదులన్నిటిచే దుష్టమైనపుడు పైజెప్పబడినత్రిదోషలక్షణములన్నియును కలిగియుండును. మఱియు త్రిదోషములచే స్తన్యముదుష్టమైనపుడు ఆట్టిస్తన్యమును పానముచేయు శిశువుయొక్కమలము ఆమముతోకలసియు నీటివలెను అనేకవర్ణములుగలిగియు బాధతో వెడలుచుండును. ఒక్కొక్కప్పుడు కొంతమలము ఉండలుగట్టియు కొంతమలము పలచగను వెడలుచుండును- అని విశేషలక్షణముల నెఱుంగవలయును-

## అవికృతస్తన్యలక్షణమ్

మూ. అదుష్టం చాప్సు నిక్షిప్త మేకీభవతి పాణ్డురమ్

తా:—స్తన్యము దుష్టముగాక ఆరోగ్యముగానుండినయెడల నీటిమీద వైచినపుడు నీటితో
కలిసి పోవునదిగను, తెల్లగను, మధురముగను, ఇతరవర్ణములేవియు లేకుండునదిగను నుండును:

## వికృతస్తన్యచికిత్సా

మూ. తత్ర వాతాత్మకే స్తన్యే దశమూలీం త్ర్యహంపిబేత్
వాతవ్యాధిహరం సర్పిః పీత్వా మృదువిరేచయేత్. ౧౯౨
పిత్తదుష్టేఽమృతాఽభీరు పటోలం నిమ్బ చన్దనమ్
ధాత్రీ కుమారశ్చ పిబే త్క్వాథయిత్వా సశర్కరమ్. ౧౯౩
కఫదుష్టే ఘృతం పేయం యష్టీసైన్ధవసంయుతమ్
రాతపుష్పైస్తనౌ లిమ్పేచ్ఛిశోశ్చ దశనచ్ఛదా
సుఖమేవం వమే ద్బాలః కఫకోపశ్చ శామ్యతి. ౧౯౪
ద్వంద్వదుష్టం ద్వియోగాభ్యాం పురోక్తాభ్యాం విశోధయేత్ ౧౯౫
పాఠా మూర్వాచ భూనిమ్బ దారు శుణ్ఠీ కలిఙ్గకాః
సారిబా ఘన తిక్తాఖ్యం తచ్చ స్తన్యవిశోధనమ్. ౧౯౬

తా:—స్తన్యము వాతముచే దుష్టమైనపుడు దశమూలకషాయమును మూడుదినములు త్రాగించవలయును. వాతహరమైన ద్రవ్యముచే సిద్ధముచేయబడిన ఘృతమును త్రాగించి మృదువిరేచనమును చేయించవలయును. పిత్తముచే స్తన్యము దుష్టమైనపుడు తిప్పతీగ పిల్లిగడ్డలు, చేదుపొట్ల, వేపపట్ట, చందనము వీని కషాయమునందు చక్కెరను కలిపి శిశువునకును తల్లికిని లేక దాదికిని త్రాగించవలయును. స్తన్యము కఫముచే దుష్టమైనపుడు, అతిమధురము, సైంధవలవణము వీనిచే సిద్ధముచేయబడిన ఘృతమును త్రాగించవలయును. మంగచెట్టుయొక్క పూలను నూరి ఆ కల్కము స్తనములకును శిశువుయొక్క పెదవులకును పూసినయెడల శిశువునకు వాంతియై కఫకోపము తగ్గును.

ద్విదోషములచే దుష్టమైనపుడు పై జెప్పబడిన ద్విదోషచికిత్సలను (రెండుయోగములను చేర్చి) చేయవలయును. విషబొద్ది, చాగవేరు, నేలవేము, దేవదారు, శుంఠి, కొడిశపాలగింజలు, సుగంధిపాల, తుంగముస్తలు, కటుకరోహిణి వీని కషాయమునుగాని చూర్ణమునుగాని వయోబలానుగుణముగ శిశువునకును తల్లికిని సేవింపజేసినయెడల త్రిదోషస్తన్యదోషము నశించును.

## స్తన్యజననయోగాః

మూ.

శతావరీ క్షీరపిష్టా పీతా స్తన్యవివర్ధనీ
కవోష్ణం కణయా పీతం క్షీరం క్షీరవివర్ధనమ్. ౧౯౮
వనకార్పాసజేక్షూణాం మూలం సౌవీరకేణవా
విదారీకన్దం సురయా పిబేద్వా స్తన్యవర్ధనమ్. ౧౯౯

తా:—నేలగుమ్మడిగడ్డను పాలతోనూరి రసముపిండి అందరించెము చక్కెరనుకలిపి పసిబిడ్డకల్లులకు త్రాగించినయెడల వలయునంత క్షీరము వృద్ధియగును. పిల్లిగడ్డలను పాలతోనూరి చక్కెరనుకలిపి త్రాగించినను క్షీరము వృద్ధియగును. పిప్పళ్ళనుజేర్చి కాచినపాలను కదుష్ణముగత్రాగించినను క్షీరవృద్ధియగును. నుతియు అడవిపత్తివేరును, చెరకువేరును కాంజికముతోనూరి కల్కముజేసి త్రాగించినను, పాలగుమ్మడుగడ్డను చూర్ణముజేసిగాని, కల్కముజేసిగాని మద్యముతో కలిపి త్రాగించినను స్తన్యము వృద్ధియగును.

## వజ్రకాఞ్జికమ్

మూ. పిప్పలీ పిప్పలీమూలం చవ్యం శుణ్ఠీ యవానికా
జీరకే ద్వే హరిద్రే ద్వే బిడం సౌవర్చలం తథా. ౨౦౦
ఏతైరేవౌషధైః పిష్టై రారనాలం విపాచయేత్
తద్యథాగ్నిబలం పీత్వా ప్రసూతా సుఖమశ్నుతే. ౨౦౧
ఆమవాతహరం వృష్యం కఫఘ్నం వాతనాశనమ్
తద్వజ్రకాఞ్జికం నామ్నా స్త్రీణా మగ్నివివర్ధనమ్
మక్కల్లశూలశమనం పరం క్షీరవివర్ధనమ్. ౨౦౨

తా:—పిప్పళ్ళు, మోడి, చవ్యము, శుంఠి, ఓమము, జిలకర, నల్ల జిలకర, పసుపు, మానిపసుపు, బిడాలవణము. సౌవర్చలవణము వీనిని నూరి కల్కముచేసి కాంజికమునందు కలిపి ఉడికించినయెడల నయ్యది వజ్రకాంజికమనబడును. అట్టికాంజికమును అగ్నిబలానుసారముగ సూతికలు త్రాగినయెడల ఆమవాతము, కఫవాతములు, మక్కల్లశూల ఇవి నశించును. మఱియు అగ్నిదీపనము ఆరోగ్యముకలిగి క్షీరము వృద్ధియగును– దీనినే పురుషులు త్రాగినయెడల వీర్యవృద్ధికలుగును.

మూ. ధాత్ర్యాస్తు గురుభి ర్భోజ్యై ర్విషమై ర్దోషలై స్తథా
దోషా దేహే ప్రకుప్యన్తి తత స్తన్యం ప్రదుష్యతి. ౧
మిథ్యాహారవిహారిణ్యా దుష్టా వాతాదయస్త్రయః
దూషయన్తి పయ స్తేన జాయన్తే వ్యాధయ శ్శిశోః. ౨

తా:—దాది గురుపదార్థములను, విషమాశనములను, దోషప్రకోపమును కలిగించు పదార్థములను సేవించుటవలన వాతాదిదోషములు ప్రకోపమునొంది స్తన్యమును దూషింపజేయును. అట్టిస్తన్యమును పానముజేయుటవలన శిశువులకు వ్యాధులు జనించుచుండును.

వాతదుష్టదుగ్ధపాయినశ్శిశోర్లక్షణాని

మూ. వాతదుష్టం శిశు స్తన్యం పిబ న్వాతగదాతురః
క్షామస్వరః కృశాఙ్గస్స్యా ద్బద్ధవిణ్మూత్రమారుతః. ౩

తా:—వాతముచే దుష్టమైన స్తన్యమును శిశువు పానముచేసినయెడల హీనస్వరము, కృశించిన అంగములు కలిగియుండుట, మలము, మూత్రము, అపానవాతము ఇవి సరిగ వెడలకుండుట అను లక్షణములుకలుగును.

పిత్తదుష్టస్తన్యపాయినశ్శిశోర్లక్షణాని

మూ. స్విన్నో భిన్నమలో బాలః కామలాపిత్తరోగవాన్
తృష్ణాలు రుష్ణసర్వాఙ్గః పిత్తదుష్టం పయః పిబన్. ౪

తా:—పిత్తముచే దుష్టమైన స్తన్యమును పానము చేసినయెడల శరీరమున నధికముగ చెమట, తునకలు తునకలుగ మలము వెడలుట, కామల, పిత్తవికారములు కలుగుట, దప్పి, శరీరమంతయు వేడిగనుండుట ఈ లక్షణములు కలిగియుండును.

కఫదుష్టస్తన్యపాయినశ్శిశోర్లక్షణాని

మూ. కఫదుష్టం పిబన్ క్షీరం లాలాలు శ్లేష్మరోగవాన్

సంబంధమైన వ్యాధులు కలుగుట, అతినిద్ర. జడత్వము, ముఖము,నోరు, నేత్రములు ఇవి ఉబ్బియుండుట, వాంతియగుట అను లక్షణములు కలిగియుండును.

శిశోర్వ్యక్తమశక్తస్యాప్యవ్యక్తవేదనాజ్ఞానోపాయః

మూ. శిశో స్తీవ్రాం మతీవ్రాంశ్చ రోదనా ల్లక్షయే ద్రుజమ్. ౭

తా:—శిశువు తన బాధను చెప్పుటకు శక్తిలేనివాడగుటవలన రోదనమువలననే శిశువునకు బాధ తీవ్రముగనుండునటుల లేక స్వల్పముగ నుండునటులను గుర్తించవలయును. అనగా రోదనము మధికముగ నుండి స్పర్శమును సహించ లేకుండినచోటుల బాధయు అధికముగ నున్నదనియు రోదనము స్వల్పముగనుండెనేని బాధ తక్కువగనున్నదనియు గుర్తించవలయును.

కుకూణకలక్షణమ్

మూ. కుకూణకః క్షీరదోషా చ్ఛిశూనామేవ వర్త్మని
జాయతే తేన తన్నేత్రం కణ్డూరఞ్చ స్రవేన్ముహుః. ౮
శిశుః కుర్యాల్లలాటాక్షి కణ్ఠ నాసావఘర్షణమ్
శక్తో నార్కప్రభాం ద్రష్టుం నవర్త్మోన్మీలనక్షమః.

తా:—శిశువులకు స్తన్యదోషమువలన రెప్పయందు కుకూణకమను వ్యాధికలుగుచుండును,దాని వలన ఆనేత్రము దురదగలిగి నీరు కారుచు రెప్పయెత్తలేక యెండపొడను చూడలేక నుండును,మఱియు లలాటము, నేత్రములు, కంఠము, ముక్కు వీనిని చేతితో రుద్దుకొనుచుండును.

పారిగర్భికలక్షణమ్

మూ. మాతుః కుమారో గర్భిణ్యాస్తన్యం ప్రాయః పిబన్నపి
శ్వాసాగ్నిసాద వమథు తన్ద్రా కాసారుచి భ్రమైః. ౯
యుజ్యతే కోష్ఠ వృద్ధ్యాచ తమాహుః పారిగర్భికమ్
రోగం పరిభవాఖ్యఞ్చ తత్ర యుఞ్జీత దీపనమ్. ౧౦

తా:—తల్లి గర్భముతో నుండునపుడు పిల్లలు పాలుత్రాగుటవలన శ్వాస, అగ్నిమాంద్యము, వాంతి, కునికిపాటు, కాస, అరుచి, భ్రమ, ఉదరము పెరుగుట ఈ లక్షణములుగల పారిగర్భికమను

**మూ.** తాలుమాంసే కఫః క్రుద్ధః కురుతే తాలుకణ్టకమ్
తేన తాలుప్రదేశస్య నిమ్నతా మూర్ధ్ని జాయతే. ౧౧

తాలుపాతస్తనద్వేషః కృచ్ఛ్రాత్పానం శకృద్ద్రవమ్
తృడక్షికణ్ఠాస్యరుజో గ్రీవాదుర్ధరతా వమిః. ౧౨

**తా:**—కఫము ప్రకోపించి తాలుమాంసమునందు తాలుకంటకమను వ్యాధిని జనింపజేయును. దీనియందు తాలుప్రదేశమున శిరస్సున పల్లము యేర్పడును. అందువలన తాలుప్రదేశమున బలము లేక పోవుటవలన స్తనము చప్పరించలేక స్తనమునందు ద్వేషము కలుగుట, ఒకప్పుడు అతికష్టముతో కొం చెముగ స్తన్యపానముజేయుట, ద్రవముగ మలము వెడలుట, దప్పి, నేత్రములు, కంఠము, నోరు అను ప్రదే శములయందు బాధ, మెడనిలుపలేకుండుట, వమనము ఈ లక్షణములు కలుగును.

## మహాపద్మలక్షణమ్

**మూ.** విసర్పస్తు శిశోః ప్రాణనాశనో వస్తిశీర్షజః
పద్మవర్ణో మహాపద్మరోగో దోషత్రయోద్భవః. ౧౩

శంఖాభ్యాం హృదయం యాతి హృదయాచ్చ గుదం వ్రజేత్
క్షుద్రరోగేచ కథితే అజగల్ల్యహిపూతనే. ౧౪

**తా:**—శిశువులకు త్రిదోషప్రకోపమువలన పొత్తికట్టు, శిరస్సు వీనియందు ఎఱ్ఱగనుండు విస ర్పము జనించును. ఇద్వ్యాధి అసాధ్యము. ఈవ్యాధి శిరస్సున అనగా ప్రాయికముగ కణతలయందే జనిం చును, కణతలనుండి హృదయమునకును. హృదయమునుండి గుదమునకును వ్యాపించును. అజగల్లిక, అహిపూతన అను రెండువ్యాధులును క్షుద్రరోగములందు చెప్పబడినవి.

## బాలనాం అన్యేఽపివికారా భవన్తీతి

**మూ.** జ్వరాద్యా వ్యాధయ స్సర్వే మహతాం యే పురేరితాః
బాలదేహేఽపి తే తద్వజ్జ్ఞేయాస్స్యుః కుశలైరిహ. ౧౫

మూ. దన్తోద్భేద శ్శిశో స్సర్వరోగాణాంకారణం స్మృతః
విశేషా జ్జ్వర విడ్భేద కాస ఛ్ఛర్దిశిరోరుజామ్
అభ్యభిన్దస్య పోథక్యా విసర్పస్యచ జాయతే. ౧౬

తా:—శిశువులకు దంతములు వచ్చుచున్నపుడు ననేక వ్యాధులు కలుగును. అందు ముఖ్యముగ జ్వరము, భేదులగుట, దగ్గు, వమనము, తలనొప్పి, కండ్లకలక, పోథకీ (రెప్పలయందు కలుగు వ్యాధి) విసర్పము ఈ వ్యాధులు కలుగును.

## గ్రహగ్రస్త బాలరోగలక్షణాని

మూ. బాలగ్రహా అనాచారా త్పీడయన్తి శిశుం యతః
తస్మా త్తదుపసర్గేభ్యో రక్షే ద్బాలం ప్రయత్నతః. ౧౭

తా:—బాలురకు అనాచారమువలన బాలగ్రహములు సోకును. కాబట్టి తత్పరిహారమును చేసి బాలురకు అనాచారములు తగులకుండ ప్రయత్నపూర్వకముగ రక్షించుచుండవలయును.

## బాలగ్రహాణాంనామాని

మూ. స్కన్దగ్రహస్తు ప్రథమస్స్కన్దాపస్మార ఏవచ
శకునీ రేవతీచైవ పూతనా గన్ధపూతనా. ౧౮
పూతనా శీతపూర్వాచ తథైవ ముఖమణ్డికా
నవమో నైగమేయశ్చ ప్రోక్తా బాలగ్రహా అమీ. ౧౯

తా:—(1) స్కందగ్రహము, (2) స్కందాపస్మారము, (3) శకుని, (4) రేవతి, (5) పూతన, (6) గంధపూతన, (7) శీతపూతన, (8) ముఖమండిక, (9) నైగమేయము అను తొమ్మిదియును బాలగ్రహములని చెప్పబడును.

## సామాన్యగ్రహజుష్టానాంబాలానాంలక్షణాని

మూ. క్షణాదుద్విజతే బాలః క్షణాత్త్రస్యతి రోదితి
నఖై ర్దన్తై ర్దారయతి ధాత్రీ మాత్మానమేవచ. ౨౦
ఊర్ధ్వం నిరీక్షతే దన్తా న్ఖాదే త్కూజతి జృమ్భతి

మాంసశోణితగన్ధిశ్చ నచాశ్నాతి యథాపురా. ౧౨
దుర్బలో మలినాఙ్గశ్చ నష్టసఞ్జ్ఞోఽపి జాయతే
సామాన్యగ్రహజుష్టానాం లక్షణం సముదాహృతమ్. ౧౩

తా:—ఒక క్షణమున ఉలికిపడుట. ఒక క్షణమున భయపడుట, ఒప్పుడు గోళ్ళచేతను, దంతములచేతను తనను, తల్లిని లేక దాదినిగిచ్చుచు కొరుకుట, ఒకప్పుడు పైచూపుచూచుచు పండ్లు పెదవులు కొరుకుచుండుట, మూలుగుచు, ఆవలించుచు, కనుబొమలు చూడుచుచు, మాటిమాటికి నురుగును వాంతిజేసికొనుట, రాత్రులయందు నిదురించకుండుట, శరీరావయవములు వాపుకలిగి అప్పుడప్పుడు కొంచెము కొంచెముగ మలమువెడలుట, స్వరముమారుట ఈ లక్షణములు గ్రహజుష్టమైన బాలురకు సామాన్యముగ కలుగుచుండును.

విశిష్టగ్రహజుష్టానాంలక్షణాని స్కన్దగ్రహస్యలక్షణమ్

మూ. ఏకనేత్రస్య గాత్రస్య స్రావస్స్యన్దన కమ్పనమ్
ఊర్ధ్వదృష్ట్యా నిరీక్షేత వక్రాస్యో రక్తగన్ధికః. ౧౪
దన్తాన్ఖాదతి విత్రస్తస్తన్యం నైవాభినన్దతి
స్కన్దగ్రహ గృహీతానాం రోదనం చాల్పమేవచ. ౧౫

తా:—స్కందగ్రహజుష్టమగుబాలురకు ఒక నేత్రమునుండి కన్నీరుకారుట; శరీరముచెమటబట్టి వణకుచుండుట; పైచూపుచూచుట; నోరు వంకరపోవుట; రక్తము వంటివాసనవచ్చుట; పండ్లుకొరుకుట; భయపడుట; పాలుత్రాగకుండుట; కొంచెముగ యేడ్చుట ఈ లక్షణములుకలుగును.

స్కన్దాపస్మారగ్రహస్యలక్షణమ్

మూ. నష్టసంజ్ఞో వమేత్ఫేనం సంజ్ఞావా నతిరోదతి
పూయశోణితగన్ధిత్వం స్కన్దాపస్మారలక్షణమ్. ౧౬

తా:—స్కందాపస్మారగ్రహ జుష్టమగుబాలురకు ఒకప్పుడు సంజ్ఞనశించుట, నురుగును వాంతిజేసికొనుట, సంజ్ఞవచ్చినప్పుడు వికృటముగనేడ్చుట, చీము, నెత్తురు వీనియొక్క వాసనవంటి వాసనవచ్చుట అనులక్షణములు కలిగియుండును.

శకునిగ్రహలక్షణమ్

పడుట, జలచరములగు పక్షులయొక్క శరీరమునందలి వాసనవంటివాసనవచ్చుట, ఒడలంతయూ మంటలతో కూడినబొబ్బలులేచి పుండై నీరుగారుచుండుట ఈలక్షణములు కలుగును.

## రేవతీగ్రహలక్షణమ్

మూ. వ్రణైః స్ఫోటైశ్చితం గాత్రం పఙ్కగన్ధం స్రవేదసృక్
భిన్నవర్చా జ్వరీ దాహీ రేవతీగ్రహలక్షణమ్. ౨౮

తా:—రేవతీగ్రహజుష్టమైన బాలురకు శరీరమునందంతటను బొబ్బలులేచి పుండై రక్తము స్రవించుచు బురదవాసన (నీచువాసన) కలిగియుండుట, కొంచెముకొంచెముగ మలము వెడలుట, జ్వరము తాపము ఈలక్షణములు కలుగును-

## పూతనాగ్రహలక్షణమ్

మూ. అతీసారో జ్వర స్తృష్ణా తిర్యక్ప్రేక్షణ రోదనమ్
నష్టనిద్ర స్తథోద్విగ్నో గ్రస్తః పూతనయాశిశుః ౨౯

తా:—పూతనాగ్రహజుష్టమగుబాలురకు అతిసారము, జ్వరము, దప్పి, దిక్కులుచూచుచు యేడ్చుట, నిద్రరాకుండుట, ఉలికిపడుట ఈలక్షణములు కలిగియుండును.

## గన్ధపూతనాగ్రహలక్షణమ్

మూ. ఛర్దిః కాసో జ్వర స్తృష్ణా వసా గన్ధోఽతిరోదనమ్
స్తన్యద్వేషోఽతిసారశ్చ గన్ధపూతనయా భవేత్. ౩౦

తా:—గంధపూతనాజుష్టమగు బాలురకు వమనము, దగ్గు, జ్వరము, దప్పి, కొవ్వువాసన వచ్చుట, అధికముగయేడ్చుట, పాలయందు ద్వేషము, అతిసారము ఈలక్షణములు కలుగును.

## శీతపూతనాగ్రహలక్షణమ్

మూ. వేపతే కాసతే క్షీణో నేత్రరోగో విగన్ధితా
ఛర్ద్యతీసారయుక్తశ్చ శీతపూతనయా శిశుః. ౩౧

మూ. ప్రసన్న వర్ణ వదన శ్శిరాభి రభిసంవృతః
మూత్రగన్ధిశ్చ బహ్వాశీ ముఖమణ్డనికా గ్రహే. ౩౨

తా:—ముఖమండనికాగ్రహజుష్టమగు బాలురకు ముఖముప్రసన్నముగను మంచివర్ణముగలిగి యుండుట; శిరలు ఉబ్బియుండుట; శరీరమునందు మూత్రమువంటివాసనవచ్చుట: అధికముగతినుట ఈ లక్షణములుకలుగును.

## నైగమేయగ్రహలక్షణమ్

మూ. ఛర్దిస్స్యన్దనకణ్ఠాస్యశోషో మూర్ఛా విగన్ధతా
ఊర్ధ్వం పశ్యే ద్దశే ద్దన్తా న్నైగమేయగ్రహం వదేత్. ౩౩

తా:—నైగమేయగ్రహజుష్టమగు బాలురకు వమనము; జొల్లుగారుట; గొంతు నోరు ఇవి రెండుచెండుట; మూర్ఛ; ఏగంధము లేకుండుట పైకిచూచుట; పండ్లుకొరుకుట ఈలక్షణములుకలుగును

## బాలరోగస్యాసాధ్యలక్షణమ్

మూ. ప్రస్తాక్షశ్చ స్తనద్వేషీ ముహ్యతే చానిశం ముహుః
తం బాల మచిరా ద్ధన్తి గ్రహ స్సంపూర్ణలక్షణః. ౩౪

తా:—గ్రుడ్లులోపలికి లాగికొనిపోవుట; చనుబాలు త్రాగకుండుట; ఎల్లప్పుడు తెలివిలేకుండుట ఈ లక్షణములు గ్రహగ్రస్తమైన బాలురకుగలిగినేని వెంటనే మృతిజెందుదురు.

## బాలరోగాణాంచికిత్సా

భైషజ్యం పూర్వముద్దిష్టం మహతాం యజ్జ్వరాదిషు
తదేవ కార్యం బాలానాం కిన్తు దాహాదికం వినా. ౩౫

దాహాదికంవినా-అగ్నిదాహక్షారవమనవిరేచనశిరావ్యధనాదికంవినా,మహాకష్టేచోత్పన్నేవమన విరేకాద్యపిదద్యాత్॥

తా:—జ్వరాదివ్యాధులయందు పెద్దవారికి యేచికిత్సలు చెప్పబడినవో ఆ చికిత్సలనే బాలురకును ఔషధపరిమాణమును మాత్రము తగ్గించుకొనుచు చికిత్సచేయుచుండవలయును. కాని అగ్ని కర్మ (రక్తములుతీయుట ...

మూ. విరేక వస్తి వమనాన్యృతే కుర్యాచ్చ నాత్యయాత్
తపన దోషా దూష్యాశ్చ జ్వరాద్యా వ్యాధయశ్చతే
అతస్తదేవ భైషజ్యం మాత్రా త్వస్య కనీయసీ.

తా:—పై విషయము నేను శ్రుతుడుగూడ వివరించును శిశువులకు ఔషధముయొక్క కనీయసీమాత్రను (అల్పప్రమాణమును) ఉపయోగించవలయునని వచించెను.

కనీయసీంమాత్రామాహవిశ్వామిత్రః

మూ. విడఙ్గఫల మాత్రన్తు జాతమాత్రస్య భేషజమ్
అనేనైవ ప్రమాణేన మాసి మాసి ప్రవర్ధయేత్ ౩౮

తా:—అప్పుడుజనించిన శిశువునకు వాయువిడంగములోని తండులముయొక్క తూకమును పరిమాణముగనుపయోగించుచు నెలనెలకు ఒకవిడంగతండులపరిమాణమును హెచ్చుచేయుచు ఉపయోగించవలయునని విశ్వామిత్రుడు వచించెను.

మూ. ప్రథమే మాసి బాలాయ దేయా భైషజ్యరక్తికా
అవలేహ్యాతు కర్తవ్యా మధుక్షీరసితాఘృతైః. ౩౯
ఏకైకం వర్ధయేత్తావ ద్యావ త్సంవత్సరో భవేత్
తదూర్ధ్వం మాషవృద్ధిస్స్యాద్యావ త్షోడశ వత్సరాః. ౪౦
తతస్థిరా భవేత్తావ ద్యావ ద్వర్షాణి సప్తతిః
తతో బాలకవన్మాత్రా హ్రాసనీయా శనైశ్శనైః ౪౧
చూర్ణకల్కావలేహానా మియం మాత్రా ప్రకీర్తితా
కషాయస్య పున స్సైవ విజ్ఞాతవ్యా చతుర్గుణా ౪౨
క్షీరపస్య శిశో ర్దేయ మౌషధం క్షీరసర్పిషా
ధాత్ర్యాస్తు కేవలం దేయం నక్షీరేణాపి సర్పిషా. ౪౩

"ఇతితన్త్రాన్తరేష్వన్యథాభిహితమ్"

తా:—ఓషధులచే సిద్ధముచేయబడిన ఔషధమును ఒకనెలశిశువునకు గురిగింజప్రమాణమును

...ప్పైన పదహారుసంవత్సరములవరకు క్రమముగ వృద్ధి చేయుచుండవలయుననియు, అటుపిమ్మట డెబ్బది సంవత్సరములవరకును పెద్దవారికి చెప్పబడిన మోతాదులను ఉపయోగించవలయుననియు డెబ్బది సంవత్సరములు గడచినపిమ్మట బాలురకు పెంచినటుల వృద్ధులకు క్రమముగ తగ్గించుచుండవలయుననియు గ్రంథాంతరమునందు చెప్పబడియున్నది. ఈ పరిమాణము చూర్ణకల్క అవలేహములకుమాత్రమేనని యెరుంగవలయును. కషాయమునొసంగుచో దీనికి నాలుగింతలుగ పెంచుకొనవలయును.

పాలుత్రాగుచుండు శిశువులకు ఔషధము నియ్యవలసినపుడు క్షీరానుపానముగగాని ఘృతానుపానముగగాని ఒసంగవలయును. దాదికిమాత్రము ఔషధమునొసంగవలయునేని క్షీరమునుగాని ఘృతమునుగాని అనుపానమునందొసంగక కేవలము వౌషధముమాత్రము సేవించునటుల చేయవలయును.

మూ. సర్వం నివార్యతే బాలే స్తన్యం నైవ నివార్యతే
మాత్రియా లఙ్ఘయే ద్ధాత్రీం శిశో రేత ద్విలంఘనమ్. ౪౩
క్షీరాదస్యౌషధం ధాత్ర్యాః క్షీరాన్నాదస్య చోభయోః
అన్నాదస్యతు బాలస్య యోజయే త్కుశలో భిషక్. ౪౪

తా: — శిశువులకు జ్వరము కలిగినపుడు స్నానపానములన్నియు నిషేధింపబడును. కాని, స్తన్యపానముమాత్రము నిషేధింపబడదు. ఆమయుక్తమైన జ్వరము శిశువునకు జనించినయెడల తగినటుల దాదికే లంఘన చికిత్సను చేసినయెడల శిశువునకు లంఘనము చేయించినట్లగును. కేవలము క్షీరపానము చేయుశిశువులకు వ్యాధిజనించినయెడల పాలనిచ్చుదాదికిగాని, తల్లికిగాని ఔషధము నొసంగవలయును. క్షీరపానమును చేయుచు అన్నమును కూడ తినుబిడ్డలకు వ్యాధి జనించినప్పుడు తల్లికిని, బిడ్డకునుగూడ ఔషధము నొసంగవలయును. పాలు మఱచి కేవలము అన్నమునే భుజించుబిడ్డలకు వ్యాధి జనించినప్పుడు తల్లికి ఔషధమునియ్యక శిశువునకే ఔషధము నొసంగవలయును.

## భద్రముస్తాదిక్వాథః

మూ. భద్రిముస్తాఽభయా నిమ్బ పటోల మధుకైఃకృత॥
క్వాథః కోష్ణ శ్శిశో రేష నిశ్శేష జ్వర నాశనః. ౪౫

తా:—భద్రిముస్తలు, కరకవలుపు, వేపపట్ట, చేదుపొట్ల, అతిమధురము వీనికషాయమును కదుష్ణముగ త్రాగించినయెడల శిశువులకు జ్వరము నిశ్శేషముగ నశించును.

## ఏలాదిచూర్ణమ్

మూ. ...

బాలానాం జ్వర కార్శ్య కాస శమనశ్చూర్ణోఽతిసారంజయేత్. ౮౩

తా:—ఏలక్కాయలు, మామిడిజీడి, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు, కరక, తాడి, ఉశీరిక వాయువిడంగములు, తుంగముస్తలు, కర్కాటకశృంగి, అతివస, లొద్దుగపట్ట, ధాతకీపుష్పము, చిత్రమూలము, ధనియాలు, బోడతరము, మారేడుగుజ్జు, ఓమము ఇవి ఒక్కొకభాగము, పెన్నేరుగడ్డలు వీనిముదవభాగము, భంగ పదహారవభాగము వీనినన్నిటిని సూక్ష్మచూర్ణముచేసి యీ చూర్ణమునకు సమముగ చక్కెరనుకలిపి శిశువులకొసంగినయెడల జ్వరము, కార్శ్యము, దగ్గు, అతిసారము వీనిని పోగొట్టును.

జిహ్వాయాం లేపః

మూ. బాలో యోఽచిరజాతః స్తన్యం గృహ్ణాతి నో తదా తస్య
సైంధవ ధాత్రీ మధు ఘృత పథ్యా కల్కేన ఘర్షయేజ్జిహ్వామ్. ౮౪

తా:—అప్పుడుజనించిన శిశువు స్తన్యమును త్రాగనియెడల సైంధవలవణము, ఉసిరికవరుగు కరకవలుపు వీనిని కల్కముచేసి అందుకొంచెము తేనె నెయ్యి వీనిని కలిపి నాలుకకు రాచినయెడల స్తన్యమును పానముజేయును.

పలంకిషాదిధూపః

మూ. పలంకషా వచా కుష్ఠం గజచర్మాహిచర్మచ
నిమ్బస్య పత్రం క్షౌద్రేణ సార్ధ ముక్తంతు ధూపనమ్
జ్వరవేగం నిహన్త్యాశు బాలకానాం విశేషతః. ౮౫

తా:—గుగ్గులు, వస, చెంగల్వకోష్టు, గజచర్మము, గొర్రెతోలు, వేపాకు వీనిని పొడిజేసి తేనెతో కలిపి పొగవైచినయెడల శిశువులకు తీవ్రమైనజ్వరము తగ్గును.

మూర్వాద్యుద్వర్తనమ్

మూ. మూర్వా నిశా సర్షప రామసేన శ్వేతా సమంగామ్బుద కారవీణామ్
భాగీపయోభి స్సహ పేషితానాముద్వర్తనంస్యాజ్జ్వరజిచ్ఛిశూనామ్.

తా:—చాగవేరు, పసుపు, ఆవాలు, నేలవేము, తెల్లవస; మంజిష్ఠ, తుంగముస్తలు, నల్లజీల

మూ. ఘన కృష్ణారుణా శృఙ్గీ చూర్ణం క్షౌద్రేణ సంయుతమ్
శిశోర్జ్వరాతిసారఘ్నం కాసం శ్వాసం వమిం హరేత్. ౫౦

తా:—తుంగముస్తలు, పిప్పళ్ళు, మంజిష్ఠ, కర్కాటకశృంగి వీనిచూర్ణమును తేనెతోకలిపి శిశువులకు ఒసంగినయెడల జ్వరాతీసారము, కాస, శ్వాస, వాంతి ఇవినశించును.

## లోధ్రాదిచూర్ణమ్

మూ. లోధ్రేణ పిప్పలీ బాలా బాలకాతిసృతౌ హితః. ౫౧

తా:—లొద్దుగపట్ట, పిప్పళ్లు, సుగంధపాలవలుపు వీనిచూర్ణమును తేనెతోకలిపి ఒసంగిన యెడల శిశువులకుజనించు అతిసారము నివర్తియగును.

మూ. శ్రీరసో మాక్షికయుతో ధాతకీకుసుమైస్సమమ్. ౫౨

తా:—శుద్ధిజేసినతెల్లగుగ్గులు, ధాతకీకుసుమము వీనిచూర్ణమును తేనెతోకలిపి ఒసంగిన అతిసారము నివర్తించును.

## అతీసారేవిశ్వాది

మూ. బిల్వంచ పుష్పాణిచ ధాతకీనాం జలం సలోధ్రం గజపిప్పలీచ
క్వాథావలేహౌమధునావిమిశ్రౌ బాలేషుయోజ్యావతిసారితేషు.

తా:—మారేడుగుజ్జు, ధాతకీకుసుమును, కురువేరు, లొద్దుగపట్ట, గజపిప్పళ్ళు వీనికషాయము గాని శల్కమును గాని తేనెతోకలిపి ఒసంగినయెడల శిశువులకుజనించు.అతిసారము నివర్తించును.

మూ. సమంగాధాతకీ లోధ్ర సారిబాభిశ్శృతం జలమ్
దుర్ధరేఽపి శిశో ర్దేయ మతీసారే సమాక్షికమ్. ౫౪

తా:—మంజిష్ఠ. ధాతకీకుసుమము, లొద్దుగపట్ట, సుగంధిపాల వీని కషాయమును తేనెతో కలిపి శిశువులకుత్రాగించినయెడల దుస్తరమైన అతిసారము నివర్తించును.

మూ. విడంగాన్యజమోదాచ పిప్పలీతణ్డులానిచ

చూర్ణము జేసి వడనీటిలో కలిపి త్రాగించినయెడల శిశువులకుజనించు అమాతీసారము నశించును.

మోచారసాదియవాగూః

మూ. మోచారసం సమంగాచ ధాతకీ పద్మకేసరమ్
పిష్టైః శ్రైతై ర్యవాగూస్స్యాద్రక్తాతీసార నాశనీ. ౫౫

తా:—బూరుగబంక, మంజిష్ఠ, ధాతకీకుసుమము, తామరపుష్పములలోని కేసరములు వీనిని కల్కముజేసి గంజివలెకాచి శిశువులకు త్రాగించినయెడల రక్తాతీసారము నశించును.

మూ. నాగరాతివిషా ముస్త బాలకేన్ద్రియవైశ్శ్యలమ్
కుమారం పాయయే త్ప్రాత స్సర్వాతీసారనాశనమ్. ౫౬

తా:—శుంఠి, అతివస, తుంగముస్తలు, కురువేరు, కొడిశపాలగింజలు వీనికషాయమును శిశువులకు ప్రాతఃకాలముననే త్రాగించినయెడల సర్వాతీసారములు నశించును.

మూ. లాజా స్సయష్టిమధుకా శ్శర్కరాక్షౌద్రమేవచ
తణ్డులోదక యోగేన క్షిప్రం హన్తి ప్రవాహికామ్. ౫౭

తా:—పరిపేలాలు, అతిమధురము, చక్కెర వీని చూర్ణమును తేనెతో కలిపి సేవింపజేసి బియ్యపుకడుగునీటిని త్రాగించినయెడల శిశువులకు వెంటనే ప్రవాహికావ్యాధి నశించును.

లోధ్రాదిచూర్ణమ్ జ్వరాతిసారే

మూ. లోధ్రేన్ద్రియవ ధాన్యాక ధాత్రీ హ్రీబేర ముస్తకమ్
మధునా లేహయే ద్బాలం జ్వరాతీసారనాశనమ్. ౫౮

తా:—లొద్దుగపట్ట, కొడిశపాలగింజలు, ధనియాలు, ఉశిరికపఱుగు, కురువేరు. తుంగముస్తలు వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణముజేసి తేనెతో కలిపి ఒసంగినయెడల శిశువులకుజనించు జ్వరాతీసారము నశించును.

రజన్యాదిచూర్ణం సంగ్రహణ్యాదౌ

మూ. రజనీ సరలో దారు బృహతీ గజపిప్పలీ

దీపన గ్రహణీం హన్తి మారుతార్తిం సకామలామ్
జ్వరాతీసార పాణ్డుత్వం బాలానాం సర్వరోగనుత్. ౬౧

తా:—పసుపు, సరళదేవదారు, ములకవేరు, గజపిప్పళ్ళు, పృశ్నిపర్ణి, సహాపాను వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణముచేసి అందు తేనెను నేతినికలిపి శిశువులకొసంగినయెడల అగ్నిదీపనమునుకలిగించును. గ్రహణి, వాతవ్యాధులు, కామల, జ్వరము, అతిసారము, పాండురోగము మొదలగు సమస్తవ్యాధులను పోగొట్టును.

## కాసచికిత్సా బాలరోగేషు

మూ. పౌష్కరాతివిషా శృఙ్గీ మాగధీ ధన్వయాసకైః
కృతం చూర్ణంతు సక్షౌద్రం శిశూనాం పఞ్చకాసజిత్. ౬౨

తా:—పుష్కరమూలము, అతివస, కర్కాటకశృంగి, పిప్పళ్ళు, దురదగొండివేరు వీని చూర్ణమును తేనెతోకలిపి ఒసంగినయెడల శిశువులకుజనించు పంచకాసలు నశించును.

## ముస్తకాదిస్వరసః

మూ. ముస్తకాతివిషా వాసా కణా శృఙ్గీరసం లిహన్
మధునా ముచ్యతే బాలః కాసైః పఞ్చభి రుచ్ఛ్రితైః. ౬౩

తా:—తుంగముస్తలు, అతివస, అడ్డసరపువేరు, పిప్పళ్ళు, కర్కాటకశృంగి వీని స్వరసమును తేనెతోకలిపి నాకించినయెడల తీవ్రములగు పంచవిధకాసలును నశించును.

## వ్యాఘ్రీకుసుమాద్యవలేహికా

మూ. వ్యాఘ్రీకుసుమసఞ్జాతకేసరై రవలేహికా
మధునా చిరసఞ్జాతా న్శిశోః కాసా న్వ్యపోహతి. ౬౪

తా:—వాకుడు పుష్పములలోని కింజల్కములనునూరి తేనెతోకలిపి నాకించినయెడల శిశువులకుజనించు కాసలన్నియు నశించును.

## కాసశ్వాసచికిత్సా

శిశువులకుజనించు కాసశ్వాసలు నశించును-

## ద్రాక్షాదిచూర్ణమ్

మూ. ద్రాక్షావాసాభయాకృష్ణాచూర్ణం క్షౌద్రేణసర్పిషా
లీఢం శ్వాసం నిహన్త్యాశుకాసఞ్చతమకం తథా. ౬౬

తా:—ద్రాక్ష, అడ్డసరపువేరు, కరకవలుపు, పిప్పళ్ళు వీని చూర్ణమునందు తేనె, నెయి వీనిని కలిపినాకించినయెడల శ్వాసకాసలు, తమకశ్వాస ఇవి నశించును.

## దురాలభాదిలేహః

మూ. దురాలభా కణా ద్రాక్షా పథ్యాః క్షౌద్రేణలేహయేత్
త్రిరాత్రం పఞ్చరాత్రంవా కాసశ్వాసహర శ్శిశోః. ౬౭

తా:—దురదగొండివేరు, పిప్పళ్ళు, ద్రాక్ష, కరకవలుపు వీనిని చూర్ణముజేసి తేనెతోకలిపి మూడు లేక అయిదుదినములు శిశువులకొసంగినయెడల కాసశ్వాసలు నశించును.

## తుగావలేహః

మూ. తుగాచ క్షౌద్రసంలీఢా కాసశ్వాసౌ శిశోర్జయేత్. ౬౮

తా:—వెదురుప్పును చూర్ణముచేసి తేనెతోకలిపి నాకించినయెడల కాసశ్వాసలునశించును-

## హిక్కాయాంఛర్ద్యాఞ్చబాలరోగే

మూ. చూర్ణం కటుకరోహిణ్యా మధునాసహ యోజయేత్
హిక్కాం ప్రశమయే త్క్షిప్రం ఛర్దించాపి చిరోత్థితామ్. ౬౯

తా:—కటుకరోహిణి చూర్ణమును తేనెతోకలిపి ఒసంగినయెడల శిశువులకుజనించు యెక్కిళ్ళు, వాంతి ఇవి నశించును-

సైంధవలవణము ... సమభాగములుగ గ్రహించి చూర్ణ
ము చేసి తేనెతో కలిపి శిశువులకొసంగినయెడల వాంతినశించును-

## ఘనాదిచూర్ణమ్

మూ. ఘన శృఙ్గీ విషాణాఞ్చ చూర్ణం హన్తి సమాక్షికమ్
వాన్తిం జ్వరం తథా యోగో మధునాతివిషారజః. ౨౧

తా:—తుంగముస్తలు, కర్కాటకశృంగి, అతివస వీని చూర్ణమును తేనెతో కలపి ఒసంగినను అతివస చూర్ణమును తేనెతో కలిపి ఒసంగినను శిశువులకుజనించు జ్వరము; వాంతి ఇవి నశించును-

## క్షీరచ్ఛర్ద్యామ్

మూ. పీతం పీతం వమే ద్యస్తుస్తన్యం తం మధుసర్పిషా
ద్విబార్తాకీఫలరసం పఞ్చకోలఞ్చ లేహయేత్
పిప్పలీ పిప్పలీమూలం చవ్య చిత్రక నాగరమ్. ౨౨

తా:—పాలను త్రాగి త్రాగి క్రక్కుచుండినయెడల శిశువులకు పంచకోలచూర్ణమునందు ములక, వాకుడు వీనిపండ్లరసమును, తేనెను, నేతినికలిపి ఒసంగవలయును-

పంచకోలములు:—పిప్పళ్ళు, మోడి; చవ్యము; చిత్రిమూలము; శుంఠి.

మూ. హ్రీబేర శర్కరా క్షౌద్రం లీఢం తృష్ణాహరం పరమ్. ౨౩

తా:—కురువేరు చూర్ణమును చక్కెర; తేనె వీనితోకలిపి సేవింపజేసినయెడల శిశువులకు జనించు దప్పి నశించును-

## అనాహేశూలేచ

మూ. ఘృతేన సిన్ధు విశ్వైలా హింగు భార్గీరజోలిహన్
అనాహం వాతికం శూలం హన్యాత్తోయేనవా శిశోః. ౨౪

తా:—సైంధవలవణము, శుంఠి, ఏలకులు, పొంగించిన ఇంగువ, గంటుభారంగి వీని చూర్ణమును నేతితో కలిపి నాకించినను, వేడినీటితో కలిపి త్రాగించినను శిశువులకుజనించు పొట్టఉబ్బరము వాతమువలనగలిగిన శూల ఇవి నశించును.

మూ. ...

నాభికిగాని గుదమునందుగాని లేపముచేసినయెడల శిశువులకు విరేచనమగును.

మృత్తికారేచనాయ యోగః

మూ. ఇన్ద్రలోచన నేత్రాణి శిఖ భాగం హి యోజయేత్
త్రుటి గన్ధక మృద్దార శతపుష్పా విచూర్ణితాః. ౭౬
మాషద్వయం గవాం దుగ్ధే స్సేవయే ద్దినపఞ్చకమ్
రేచయే న్మృత్తికాం శుద్ధాంశిశూనాంహితమౌషధమ్. 'వైద్యవిలాసాత్'

తా:—చిన్నయాలక్కాయలు ఒకభాగము; గంధకము రెండుభాగములు, మృద్దారశృంగి రెండుభాగములు; సదాపాకు మూడుభాగములు; ఇట్లుగ్రహించి చూర్ణముచేసి రెండుమాషములయెత్తు ఔషధమును ఆవుపాలలోకలిపి ప్రాతస్సాయంకాలములయందు అయిదుదినములో సంగినయెడల శిశువులు తినియుండిన మృత్తికను మలముతోడపోవునటుల చేయును- ఈఔషధము మట్టితినుపిల్లలకు కలుగువ్యాధులనుపోగొట్టి ఆరోగ్యమును కలిగించును- అని వైద్యవిలాసమునందు చెప్పబడియున్నది.

మూత్రాఘాతే

మూ. కణోషణ సితా క్షౌద్ర సూక్ష్మైలా సైన్ధవైఃకృతః
మూత్రగ్రహే ప్రయోక్తవ్య శ్శిశూనాం లేహఉత్తమః. ౭౭

తా:—పిప్పళ్ళు, మిరియాలు, చక్కెర, చిన్నఏలకులు, సైంధవలవణము వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణముచేసి తేనెతో కలిపి ఒసంగినయెడల శిశువులకు మూత్రము బాగుగ వెడలును.

కార్శ్యే బాలానాం—
విదారీకన్దాదిచూర్ణమ్

మూ. యదాతు దుర్బలో బాలః ఖాదన్నపిచ వహ్నిమాన్
విదారీకన్ద గోధూమ యవచూర్ణం ఘృత ప్లుతమ్
ఖాదయే త్తదను క్షీరం శృతం సమధుశర్కరమ్ .౭౮

తా:— శిశువులు అగ్నిదీప్తికలిగి బాగుగభుజించుచుండినను బలముక్షీణించుచుండినయెడల

మూ. సౌవర్ణం సుకృతం చూర్ణం కుష్ఠం మధు ఘృతం వచా
మత్స్యాక్షక శ్శఙ్ఖపుష్పీ మధు సర్పి స్సకాఞ్చనమ్. ౮౦
అర్కపుష్పీ ఘృతం క్షౌద్రం చూర్ణితం కనకం వచా
సహేమచూర్ణం కైడర్యం శ్వేతదూర్వా ఘృతంమధు. ౮౧
చత్వారోఽభిహితాః ప్రాశ్యా అర్ధశ్లోకసమాపనాః
కుమారాణాం వపుర్మేధాబలపుష్టికరాస్స్మృతాః. ౮౨

తా:—స్వర్ణభస్మము, చెంగల్వకోష్టు, వస వీని చూర్ణము, తేనె, నెయ్యి వీనినిగాని, వల్లారి ఆకు తెల్లగంటెన, స్వర్ణభస్మము, తేనె, నెయ్యి వీనిని గాని, పొద్దుపొడుపుచెట్టువేరు; స్వర్ణభస్మము, వస; తేనె, నెయ్యి వీనినిగాని, స్వర్ణభస్మము, కట్ఫలము, తెల్లగరికె, వేప, తేనె, నెయ్యి వీనినిగాని (ఈ నాలుగు యోగములలో దేనినైనను) బాలురకు సేవింపజేసినయెడల అవయవములకు బలము, శరీర పుష్టి, జ్ఞాపకశక్తి ఇవి కలుగును.

## లాక్షాదితైలమ్

మూ. లాక్షారస సమం తైలం మస్తున్యథ చతుర్గుణే
రాస్నా చన్దన కుష్ఠాబ్ద వాజిగన్ధా నిశాయుతైః. ౮౩
శతాహ్వా దారు యష్ట్యాహ్వా మూర్వా తిక్తా హరేణుభిః
సంసిద్ధం జ్వరరక్షోఘ్నం బలవర్ణకరం శిశోః. ౮౪

తా:—లాక్షారసము ఒకభాగము; తిలతైలము ఒకభాగము, పెరుగుతేట నాలుగు భాగములు రాస్న, చందనము, చెంగల్వకోష్టు, తుంగముస్తలు, పెన్నేరుగడ్డ, పసుపు, సదాపాకు, దేవదారు; అతిమధురము; చాగవేరు; కటుకరోహిణి; రేణుకలు వీనిని సమభాగములుగగ్రహించి తైలమునకు నాలుగవ వంతుగనుండునట్లు కల్కముచేసి పై వానినన్నిటినికలిపి తైలపక్వముగకాచి వడియగట్టి శిశువులకు బలానుగుణముగ పానాభ్యంగములయందుపయోగించినయెడల జ్వరము; రక్షోబాధ ఇవి నశించి బలము కాంతి ఇవి కలుగును.

## అశ్వగన్ధాఘృతమ్

మూ. పాదకల్కేఽశ్వగన్ధాయాః క్షీరేదశగుణితే పచేత్

శొసంగినయెడల బలవృను పుష్టిని కలిగించును.

ఉత్సాదనాభిషేకౌ బాలానామ్

మూ. సప్తచ్ఛదార్క-చ్ఛద నక్తమాల కూాత్రైస్తురంగారిజటాసమేతైః
ఉత్సాదితాఙ్గః పశుమూత్రపిష్టైః శృఙ్గిబేర ముణ్డీ సలిలాభిషిక్తః
దినేదినే యాతి శిశుః ప్రవృద్ధిం పతిః ఉుపాణామివ శుక్లపక్షే. ౮౬

“ఇతిరాజమార్తాణ్డాత్”

తా:—కృశించుచుండు బాలురకు ఏడాకులపొన్నఆకులు, జిల్లేడాకులు, చీకటికానుగవేరు, గన్నేరువేరు వీనిని గోమూత్రముతో నూరి శరీరమునకునలుగుబెట్టి కురువేరు, బోడతరము వీనిని వైచి కాచి ననీటితో స్నానముచేయించుచుండినయెడల శుక్లపక్షచంద్రునివలె దినదినాభివృద్ధినొందుదురని రాజమార్తాండమునందు చెప్పబడియున్నది.

శోథేబాలానామ్

మూ. ముస్త కూష్మాణ్డబీజాని భద్రదారు కలిఙ్గకాన్
పిష్ట్వా తోయేన సంలిమ్పే ల్లేపోఽయంశోథహృచ్ఛిశోః. ౮౭

తా:—తుంగముస్తలు, బూడిదగుమ్మడిగింజలలోనిపప్పు, దేవదారు, కొడిశపాలగింజలు వీనిని నీటితోనూరి శిశువులకు వాపుగలప్రదేశమునందు పూసినయెడల వాపునశించును.

నాభిశోథే

మూ. మృత్పిణ్డేనాగ్నితప్తేన క్షీరసిక్తేన సోష్మణా
స్వేదయే దుత్థితాం నాభిం శోథ స్తేనోపశామ్యతి. ౮౮

తా:—శిశువులకు బొడ్డువాచియుండినయెడల మట్టిపెళ్ళనుకాల్చి పాలలోముంచి ఆయావిరిచే బొడ్డునుకాచినయెడల ఉబ్బినబొడ్డుతగ్గి వాపునశించును.

నాభిపాకే

దగ్ధ భగశకృతో నాభిపాకేఽవచూర్ణనమ్
త్వక్చూర్ణైః క్షీరిణాంవాఽపి కుర్యా చ్చన్దనరేణునా. ౯౦

తా:—శిశువులకు బొడ్డుపుండుగలిగినయెడల పసుపు, లొద్దుగపట్ట, పేంకణము, అతిమధురము వీనిచే పరిభాషానుసారముగ కాచబడిన తైలమును నాభికిపూయుము పై చెప్పిన పసుపు మొదలగు ద్రవ్యముల సూక్ష్మచూర్ణమును నాభిపై చల్లుచుండినను, మేక పెంటికలనుకాల్చి భస్మముచేసి నాభిపై చల్లినను, క్షీరివృక్షముల పట్టల సూక్ష్మచూర్ణమును చల్లినను, చందనచూర్ణమును చల్లినను నాభిపాకము నశించును.

## గుదపాకే

మూ. గుదపాకేతు బాలానాం పిత్తఘ్నీం కారయేత్క్రియామ్
రసాఞ్జనం విశేషేణ పానలేపనయో ర్హితమ్
శఙ్ఖ యష్ట్యఞ్జనై శ్చూర్ణం శిశూనాం గుదపాకనుత్, ౯౧

తా:—శిశువులకు గుదపాకము కలిగినపుడు పిత్తహరమైన చికిత్సలను చేయవలయును. రసాంజనమును పాలతో కలిపి త్రాగించుట, గుదమునకుపూయుట ఈ చికిత్సలను ముఖ్యముగ చేయవలయును మఱియు శంఖముయొక్క బొడ్డు, అతిమధురము, రసాంజనము వీనిని సూక్ష్మచూర్ణముచేసి చల్లుచుండినను గుదపాకము నశించును.

## అహిపూతనే

మూ. శఙ్ఖసౌవీరయష్ట్యాహ్వైర్లేపోదేయోఽహిపూతనే ౯౨

తా:—శంఖముబొడ్డు, సౌవీరాంజనము, అతిమధురము వీనినినూరి లేపముచేసినయెడల అహిపూతనవ్యాధి నశించును.

## పారిగర్భికే

మూ. పారిగర్భికరోగేతు యుజ్యతే వహ్నిదీపనమ్.

తా:—శిశువులకుజనించు పారిగర్భికవ్యాధియందు అగ్నిదీపనము కలిగించు చికిత్సలను చేయవలయును.

## క్షతవిసర్పవిస్ఫోటజ్వరేషు బాలానామ్

మూ. పటోల త్రిఫలారిష్ట హారిద్రాభి క్వథితం పిబేత్

తా:— చమిపొల్ల, కరక తాడ ఉసిరికలు, వేపపట్ట, పసుపు వీనిని సమభాగములుగ గ్రహించి కషాయమును సిద్ధముచేసి శిశువులకొసంగినయెడల క్షతజవిసర్పము, విస్ఫోటము, జ్వరము ఇవి నశించును.

సిధ్మపామావిచర్చికాసు బాలానామ్

మూ. గృహధూమ నిశాకుష్ఠ రాజికేన్ద్రయవైశ్శిశోః
లేప స్తక్రేణ హన్త్యాశు సిధ్మపామావిచర్చికాః. ౯౫

తా:— కరిదువ్వ, పసుపు, చెంగల్వకోష్టు. ఆవాలు, కొడిశపాలగింజలు వీనిని మజ్జిగతోనూరి పైనపూసినయెడల శిశువులకుజనించు సిధ్మ (సిబ్బెము) పామ, విచర్చిక ఈ రోగములు నశించును,

ముఖస్రావే—ముఖపాకేచ

మూ. సారిబా తిల లోధ్రాణాం కషాయో మధుకస్యచ
సంస్రావిణి ముఖే శస్తో ధావనార్థం శిశో స్సదా. ౯౬

ముఖపాకేతు బాలానామామ్రసారమయోరజః
గైరికం క్షౌద్రసంయుక్తం భేషజం సరసాఞ్జనమ్. ౯౭

దార్వీ యష్ట్యభయా జాతీపత్ర క్షౌద్రైస్తు ధావనమ్
అశ్వత్థత్వగ్దలక్షౌద్రై ర్ముఖపాకే ప్రలేపనమ్. ౯౮

తా:— సుగంధపాల, నువ్వులు, లొద్దుపట్ట, అతిమధురము వీనికషాయముచే శిశువులయొక్క నోటిని కడుగుచుండినయెడల నోటిపుండు, నోటినుండి జొల్లుగారుట ఇవి తగ్గును. మఱియు మామిడి చేవగంధము, ఉక్కురాపొడి, కావిరాయి, రసాంజనము వీనిని మృదుచూర్ణముజేసి తేనెతోకలిపి పైనపూయుచుండినను. మానిపసుపు, అతిమధురము, కరకవలుపు, జాపత్రి వీని కషాయమునందు కొంచెము తేనెనుకలిపి కడుగుచుండినను, రావిపట్ట, రావి ఆకులు వీనినికాల్చి మసిజేసి తేనెతోకలిపినూరి పూయుచుండినను బాలురకు ఆస్యపాకము నశించును.

రోదనే బాలానామ్

మూ. పిప్పలీ త్రిఫలాచూర్ణం ఘృత క్షౌద్ర పరిప్లుతమ్
బాలో రోదితి య స్తస్మై లేహం దద్యాత్సుఖావహమ్. ౯౯

### తాలుకణ్టకే బాలానాం

మూ. హరీతకీ వచా కుష్ఠ కల్కం మాక్షిక సంయుతమ్
పీత్వా కుమార స్తనన్యేన ముచ్యతే తాలుకణ్టకాత్. ౧౦౦

తా:—కరకవలుపు, వస, చెంగల్వకోష్టు వీనిని కల్కము చేసి అందుకొంచెము తేనెను చేర్చి చనుబాలతో కలిపి త్రాగించినయెడల శిశువులకుజనించు తాలుకంటకవ్యాధి నశించును.

### తాలుపాకే బాలానామ్

మూ. తాలుపాకే యవక్షార మధుభ్యాం ప్రతిసారణమ్. ౧౦౧

తా:—యవక్షారమును తేనెతో కలిపి పూసినయెడల తాలుపాకము నశించును.

### కుకూణకే బాలానామ్

మూ. ఫలత్రికం లోధ్ర పునర్నవేచ సశృఙ్గబేరం బృహతీద్వయఞ్చ
ఆలేపనం శ్లేష్మహరం సుఖోష్ణం కుకూణకే కార్యముదాహరన్తి. ౧౦౨

తా:—త్రిఫలములు, లొద్దుగపట్ట, గలిజేరు. శుంఠి, ములక, వాకుడు వీనినినూరి ఉడికించి నులివెచ్చగనుండునపుడు రెప్పలపై పట్టువెచినయెడల శిశువులకుజనించు కుకూణకమనువ్యాధి నశించును.

### నయనరోగే బాలానాం

మూ. వ్యోషం సభృఙ్గంచ మనశ్శిలాలం కరఞ్జబీజఞ్చ సుపిష్ట మేతత్
కణ్డార్దితానా మథవర్త్మనాంతు శ్రేష్ఠంశిశూనాంనయనేవిదధ్యాత్.

తా:—శుంఠి, పిప్పళ్ళు. మిరియాలు, మనశ్శిల, తాళకము, కానుగగింజలు, ఈ వస్తువుల నన్నింటిని గుంటగలగరాకు రసముతో బాగుగమర్దించి రెప్పలకు పూసినయెడల శిశువులకు రెప్పలయందు కలుగు దురద మొదలైనవి నశించును:

### దన్తోద్భేదరోగేషుబాలానామ్

మూ. దన పాలీను మధునా ...

జాతే దన్తేహి శామ్యన్తి యత స్తద్ధేతుకా గదాః. ౧౦౫

తా:—ధాతకీకుసుమము, పిప్పళ్ళు వీని చూర్ణమును తేనెతోగాని ఉశిరికపండ్ల రసముతోగాని కలిపి చిగుళ్ళకు రుద్దినయెడల దంతములు పుట్టునపుడు జనించు వ్యాధులుశిశువులకు కలుగకుండును. దంతములు జనించినవెనుక దంతోద్భేదరోగములు స్వభావముగనే శాంతించిపోవును.

మూ. ప్రాచీగతం పాణ్డురసిన్ధువారమూలం శిశూనాం గలకే నిబద్ధమ్
హినోతి దన్తోద్భవవేదనాశ్చ నిశ్శేష మేకాణ్డ కురణ్డపవ. ౧౦౬

తా:—తూర్పునకు పాకియుండు తెల్లవావిలివేరును కంఠమునందు కట్టినయెడల శిశువులకు జనించు దంతోద్భేదరోగములు, ఒక బీజమునందుకలుగు కురణ్డరోగము ఇవి నశించును.

మూ. యస్తామ్రచూడవిహగోభయపార్శ్వపక్ష—
పుచ్ఛై ర్గవాజ్యసహితైః కృతధూపనాఙ్గః
ఆరభ్య జన్మదివసా ద్దిన సప్తకంహి—
బాలస్య తస్య నకుతశ్చన భీతిరస్తి. ౧౦౭ "ఇతిరాజమార్తాణ్డే"

తా:—కోడియొక్క రెండుప్రక్కల రెక్కలయొక్కయు, తోకయొక్కయు యీకెలను ఆవునేతితోకలిపి పుట్టినదినము మొదలు యేడుదినములవరకు పొగవేయుచుండినయెడల శిశువునకేవిధమైన భయమును కలుగకుండును అని రాజమార్తాండమున జెప్పబడియున్నది.

మూ. సహో ముణ్డినికోదీచ్య శ్వాథస్నానం గ్రహాపహమ్
సప్తచ్ఛదాభయ నిశా చన్దనై శ్చానులేపనమ్. ౧౦౮

తా:—అడవిమినుములు, బోడతరము, వట్టివేరు వీని కషాయముతో స్నానముచేయించినయెడల శిశువులకుగలుగు గ్రహబాధలన్నియు తొలగును. ఏడాకులపాన్న, కరకవలువు, పసుపు, చందనము వీనినినూరి శరీరమునకు పూసినను గ్రహబాధతొలగును.

మూ. సర్పత్వగ్లశునం మూర్వా సర్షపారిష్టపల్లవాః
బిడాలవిడజాలోమ మేషశృఙ్గీ వచా మధు

గ్రహబాధలు ఇవి నశించును.

## పర్పటీరసః బాలరోగే

మూ. రసం గన్ధం సమం శుద్ధం తయోః కృత్వాతు కజ్జలీమ్
లోహదర్వ్యాం ఘృతాక్తాయా మాధాయ కదలీదలైః. ౧౧౦
ఛాదయే దుపరిన్యస్త గోమయై ర్బదరీన్ధనాత్
శిఖినః కోమలా దేవ విధేయా రసపర్పటీ. ౧౧౧
పర్పట్యా ద్విగుణో జీర స్సూర్యాంశో రామఠస్స్మృతః
దీయతే మధునా తేషాం శిశో ర్గుఞ్జాచతుష్టయమ్. ౧౧౨
శ్లేష్మపిత్తానిలశ్వాస కాస పీనస పాణ్డుతాః
ప్లీహాగ్నిసాద శూలాని హన్యాదస్య జ్వరం జవాత్. ౧౧౩

తా:—శుద్ధరసము. శుద్ధగంధకము వీనిని సమభాగములుగ కలిపి కజ్జలిచేసి నెయ్యి రాచిన ఇనుపగరిటెలో బోసి రేగునిప్పలపైకరగించి ఆవు పేడకుదురుపై అరటిఆకునువేసి నెయ్యిరాచి పక్వమైన పర్పటినిబోసి దానిపై మరియొక అరటిఆకునుకప్పి ఆవు పేడను పెట్టవలెను. చల్లారినపిమ్మట పర్పటిని గ్రహించి పర్పటికి రెండింతలు జిలకర చూర్ణమును, పర్పటికి పండ్రెండవభాగము పొంగించినఇంగువను కలిపి బాగుగ కలియనూరి గురిగింజయెత్తుమొదలు నాలుగు గురిగింజలయెత్తువరకును బలానుసారముగ తేనెతో కలిపి శిశువులకొసంగినయెడల కఫము, పిత్తవికారములు, వాతవ్యాధులు, శ్వాస, కాస, పీనస, పాండు, ప్లీహవృద్ధి, అగ్నిమాంద్యము, శూల, జ్వరము వీనిని పోగొట్టును. పర్పటినిచేయువిధము— అరపలము శుద్ధరసము, అరపలము శుద్ధగంధకము వీనిని పైవిధముగ పర్పటినిచేసికొని రెండుపలముల జిలకరచూర్ణమును, పావుతులము పొంగించిన ఇంగువను, పైపర్పటినికలియనూరుకొని ఉపయోగించవలయును.

## అష్టమఙ్గలఘృతమ్

మూ. వచా కుష్ఠం తథా బ్రాహ్మీ సిద్ధార్థక మథాపి చ
సారిబా చన్దనంచైవ పిప్పలీ ఘృత మష్టకమ్ ౧౧౪
సిద్ధం ఘృత మిదం మేధ్యం పిబేత్ప్రాత ర్దినే దినే
దృఢస్మృతిః క్షిప్ర మేధాః కుమారో బుద్ధిమాన్భవేత్. ౧౧౫
నపిశాచా నరక్షాంసి నభూతా నచమాతరః
ప్రభవన్తి కుమారాణాం పిబతా మష్టమఙ్గలమ్

వీనిని కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు గోఘృతము, ఘృతమునకు నాలుగింతలు జలము వీనినన్ని టినొకటిగచేర్చి ఘృతపక్వముగ సిద్ధముచేసి ప్రతిదినమును ప్రాతఃకాలమున శిశువుల కొసంగుచుండిన యెడల జ్ఞాపకశక్తి, ధారణాశక్తి, బుద్ధిబలము, ఇవివృద్ధియగును. పిశాచములు, రాక్షసులు, భూతములు, మాతృగ్రహములు వీనివలన బాధలు కలుగకుండును. మఱియు శిశువులకు గ్రహములుసోకినప్పుడు బలి, శాంతులు; హోమాదికర్మలు వీనిని చేయించవలయును.

## విశిష్టగ్రహజుష్టానాంచికిత్సా—తత్రస్కన్దగ్రహజుష్టస్యచికిత్సా

మూ. స్కన్దగ్రహోపసృష్టస్య కుమారస్య ప్రశస్యతే
వాతఘ్నద్రుమపత్రాణాం క్వాథేన పరిషేచనమ్ ౧౧౭
దేవదారుణి రాస్నాయాం మధురేషు గణేషుచ
సిద్ధం సర్పిశ్చ సక్షీరం పాతు మస్మై ప్రదాపయేత్. ౧౧౮
సర్షపా స్సర్పనిర్మోకో వచా కాకాదనీ ఘృతమ్
ఉష్ట్రాజావిగవాఞ్చాపి రోమ్ణా మధూపనం భవేత్. ౧౧౯
సోమవల్లీ మిన్ద్రవృక్షం బృహతీ బిల్వజే శమీమ్
మృగాదన్యాశ్చ మూలాని గ్రథితాని విధారయేత్. ౧౨౦
రక్తాని మాల్యాని తథా పతాకా రక్తాంశ్చ గన్ధాన్వివిధాంశ్చభక్ష్యాన్
ఘంటాశ్చ దేవాయ బలిం నివేద్య సకుక్కుటం స్కన్దగ్రహాభిధాయ.
స్నానం త్రిరాత్రం నిశి చత్వరేషు కుర్యాత్పరం శాన్తిపదై ర్నివేద్య
గాయత్రిపూతాభి రథాద్భి రగ్నిం ప్రజ్వాలయేద్వాఽఽహుతిభిశ్చ
ధీమాన్. ౧౨౧
రక్షామతః ప్రవక్ష్యామి బాలానాం పాపనాశినీమ్
అహన్యహని కర్తవ్యా యాభి రద్భి రతన్ద్రితైః ౧౨౩

తా;—స్కందగ్రహము సోకిన శిశువునకు దేవదారు, మారేడు మొదలగు వాతహరవృక్షము లయొక్క ఆకులను నీటిలోవైచికాచి స్నానము చేయించవలయును. దేవదారు, రాస్న, మధురగణ ద్రవ్యములు, పాలు వీనిచే పరిభాషానుసారముగ సిద్ధము చేయబడిన ఘృతమును పాలతోకలిపి త్రాగించ వలయును.

ఆవాలు, పాముకుబుసము, తెల్లగురివిందచెట్టువేరు, నెయ్యి, ఒంటె మేక గొఱ్ఱె ఆవు అను వీని వెంట్రుకలు వీనితో ధూపము వేయవలయును.

బలియిచ్చి పిమ్మట స్నానము చేయించవలయును. ఇటుల మూడు రాత్రులు చేయించి శాలోద్యనమును గాయత్రీమంత్రమును పఠించుచు నభిమంత్రించిన జలముచే ప్రోక్షించి నివేదనము చేసి అగ్నిని ప్రజ్వలింప జేసి శాంతిహోమము, స్కందగ్రహదేవతాత్మక హోమము వీనిని జేయవలయును- పిమ్మట ప్రతిదినము ను ఈ క్రిందిమంత్రములచే జలను నభిమంత్రించి ఆ జలమును బాలునిపై చల్లుచుండవలయును-

“తపసాం తేజసాంచైవ యశసాం వపుషాం తథా
నిధానం యోఽవ్యయో దేవ స్స తే స్కన్దః ప్రసీదతు. ౧౨౪
గ్రహసేనాపతి ర్దేవో దేవ సేనాపతి ర్విభుః
దేవసేనారిపుహరః పాతు త్వాం భగవా న్గుహః. ౧౨౫
దేవదేవస్య మహతః పావకస్యచ య స్సుతః
గఙ్గోమాకృత్తికానాంచ స తే శర్మప్రయచ్ఛతు. ౧౨౬
రక్తమాల్యామ్బరధరో రక్తచన్దనభూషితః
రక్తదివ్యవపు ర్దేవః పాతు త్వాం క్రౌఞ్చసూదనః.” ౧౨౭

స్కన్దాపస్మారగ్రహజుష్టస్యచికిత్సా

మూ. బిల్వ శ్శిరీషో గోలోమీ సురసాదిశ్చ యో గణః
పరిషేకే ప్రయోక్తవ్య స్స్కన్దాపస్మారశాన్తయే. ౧౨౮
సురసా శ్వేతసురసా పాఠా ఫఞ్జీ ఫణిజ్జకః
సౌగన్ధికం భూస్తృణకం రాజికా శ్వేతబర్బరీ. ౧౨౯
కట్ఫలం ఖరపుష్పాచ కాసమర్దశ్చ శల్లకీ
విడఙ్గ మథ నిర్గుణ్డీ కర్ణికార ఉదుమ్బరః. ౧౩౦
బలాచ కాకమాచీచ తథాచ విషముష్టికా. ౧౩౧
కఫక్రిమిహరః ఖ్యాత స్సురసాదిరయంగణః
అష్టమూత్రే విపక్వఞ్చ తైల మభ్యఞ్జనే హితమ్. ౧౩౨
గోజావిమహిషాశ్వానాం ఖరోష్ట్రకరిణాం తథా
మూత్రాష్టకమితి ఖ్యాతం సర్వశాస్త్రేషు సమ్మతమ్. ౧౩౩

ఋద్ధి ర్వృద్ధి స్తథా మేదా మహామేదా గుడూచికా. ౧౩౫

ముద్గపర్ణీ మాషపర్ణీ పద్మకం వంశరోచనా
శృఙ్గీ ప్రపౌణ్డరీకశ్చ జీవన్తీ మధుయష్టికా. ౧౩౬

ద్రాక్షాచేతి గణో నామ్నా కాకోల్యాది రుదీరితః
స్తన్యకృ ద్బృంహణో వృష్యః పిత్తరక్తానిలాపహః. ౧౩౭

ఉత్సాదనం వచా హిఙ్గు యుక్తమత్ర ప్రకీర్తితమ్
గృధ్రోలూకపురీషాణి కేశో హస్తినఖో ఘృతమ్. ౧౩౮

వృషభస్యచ రోమాణి యోజ్యాన్యద్ధూపనేసదా
అనన్తా కుక్కుటీ బిమ్బా మర్కటాశ్చాపి ధారయేత్. ౧౩౯

పక్వాన్యన్నాని మాంసాని ప్రసన్నరుధిరం పయః
ముద్గౌదనం నివేద్యాథ స్కన్దాపస్మారిణం వటే
చతుష్పథే కారయేచ్చ స్నానం తేన తతః పఠేత్. ౧౪౦

తా:—మారేడు, దిరిశనము, తెల్లగరిక, సురసాది గణద్రవ్యములు వీనిని నీటియందువైచి కాచి ఆ నీటిచే స్కందాపస్మారగ్రహజుష్టమైన శిశువునకు స్నానము జేయించవలయును.

సురసాదిగణము:—కృష్ణతులసి, తులసి, విషబొద్ది, భారంగి, మరువము, ఎఱ్ఱకలువ, కామంచిగడ్డి, ఆవాలు, కారుతులసి, తెల్లతులసి, కట్ఫలము, అడవితులసి, కసివింద, అందుకబంక, వాయువిడంగములు, వావిలి, కొండగోగు, అత్తి, బల, కామంచి, విషముష్టి అను ద్రవ్యములను సురసాదిగణమని యెదరు. ఇయ్యది కఫము, క్రిములు వీనినిగూడ నశింపజేయును. మాంశాష్టకముచే పరిభాషానుసారముగ సిద్ధముజేయబడిన తైలముతో నభ్యంగమును జేయించవలయును. క్షీరివృక్షములయొక్క పట్టలకషాయము, కాకోల్యాది గణద్రవ్యముల యొక్క కల్కము, ఘృతము వీనినన్నిటినొకటిగజేర్చి పరిభాషానుసారముగ ఘృతమును సిద్ధముజేసి పాలలో వైచి త్రాగించుచుండవలయును.

కాకోల్యాదిగణము:—కాకోలీ, క్షీరకాకోలి, జీవకము, ఋషభకము, ఋద్ధి, వృద్ధి, మేద మహామేద, తిప్పతీగ, ముద్గపర్ణి, మాషపర్ణి, పద్మకాష్ఠము, వెదురుప్పు, కర్కాటకశృంగి, తెల్లతామర పువ్వు, జీవంతి, అతిమధురము; ద్రాక్ష ఈ ద్రవ్యములకు కాకోల్యాదిగణమని పేరు. ఇయ్యది స్తన్యమును; బలమును; శుక్రమును వృద్ధిజేయును. పిత్తము; రక్తదోషము; వాతము వీనిని హరించును. మఱియు వస; ఇంగువ వీని చూర్ణమును శరీరముపైన చల్లవలయును. గ్రద్ద; గుడ్లగూబ వీని మలము; వెం

వలయును. పక్వాన్నములు; మాంసములు; సారాయి; రక్తము; పాలు; పులగము వీనిని మఱ్ఱిచెట్టుక్రింద స్కందాపస్మారగ్రహమునకు నివేదనముచేసి నాలుగుదారులు కలియుచోట స్నానముజేయించి యీ క్రిందిశ్లోకమును పఠించవలయును.

“స్కన్దాపస్మారసంజ్ఞో యః స్కన్దస్యదయిత స్సఖా
విశాఖస్సశిశోరస్య శివాయాస్తు శుభాననః.” ౧౮౧

శకునీగ్రహజుష్టస్యచికిత్సా

మూ. శకునీగ్రహజుష్టస్య కార్యం వైద్యేన జానతా
వేతసామ్ర కపిత్థానాం క్వాథేన పరిషేచనమ్. ౧౮౨
హ్రీబేర మధుకోశీర సారిబోత్పల పద్మకైః
లోధ్ర ప్రియఙ్గు మఞ్జిష్ఠా గైరికైః ప్రదిహేచ్ఛిశుమ్. ౧౮౩
స్కన్దగ్రహోక్తధూపాశ్చ హితా అత్ర భవన్తిహి
స్కన్దాపస్మారశమనం ఘృత మత్రాపి పూజితమ్. ౧౮౪
శతావరీ మృగేర్వారు నాగదన్తీ నిదిగ్ధికాః
లక్ష్మణాం సహదేవీఞ్చ బృహతీఞ్చాపి ధారయేత్. ౧౮౫
తిలతణ్డులకం మాలా హరితాలం మనశ్శిలా
బలిరేషాం కరఞ్జేతు నివేద్యో నియతాత్మనా
నికుమ్భోక్తేన విధినా స్నాపయేత్తం తతః పఠేత్. ౧౮౬

తా:—శకునీగ్రహము సోకినబాలునకు ప్రబ్బలి, మామిడి, వెలగ వీనిఆకులనువైచి కాచినజలముచే స్నానముచేయించవలయును మఱియు కురువేరు, అతిమధురము, వట్టివేరు, సుగంధిపాల, కలువపూలు, తామరపూలు, లొద్దుగసట్ట, ప్రేంకణము, మంజిష్ఠ, కావిరాయి వీటిని నీటితోనూరి శరీరమునకు పూయవలయును. స్కందగ్రహచికిత్సయందు చెప్పబడిన ధూపమును వేయవలెను. స్కందాపస్మారమునందు చెప్పబడిన ఘృతమును పానముచేయించవలెను. పిల్లిగడ్డలు, చేదుపుచ్చ, నాగదంతి, వాకుడు లక్ష్మణామూలము, సహదేవి, ములక వీనిమూలములను దారముతోచుట్టి శిశువునకు కట్టవలయును నువ్వులు, బియ్యము కలిపివండినఅన్నమును కానుగఆకులవిస్తరిలోబెట్టి పైన పుష్పములను, తాళకము, మనశ్శిల వీనిచూర్ణములనుచల్లి కానుగచెట్టుక్రింద శకునీగ్రహమునకు బలియొసంగి నివేదనముచేసి నికుంభోక్తవిధిచే శిశువునుస్నానముచేయించి ఈక్రిందిశ్లోకములను పఠించవలయును.

ఊర్ధ్వకేశీ మహాకాయా పిఙ్గాక్షీ భైరవస్వరా
లమ్బోదరీ శఙ్కుకర్ణీ శకునీ తే ప్రసీదతు." ౧౪౮

రేవతీగ్రహజుష్టస్యచికిత్సా

అశ్వగన్ధాఽజశృఙ్గీచ సారిబాఽథ పునర్నవా
సహా విదారీ హ్యేతాసాం క్వాథేన పరిషేచనమ్. ౧౪౯

తైలమభ్యఞ్జనే కార్యం కుష్ఠే సర్జరసే తథా
పలంకషాయాం నలదే తథా గౌర కదమ్బకే. ౧౫౦

ధవాశ్వకర్ణ కకుభ శల్లకీ తిన్దుకేషుచ
కాకోల్యాదిగణేవాఽపి సిద్ధం సర్పిః పిబేచ్ఛిశుః. ౧౫౧

కులిత్థా శ్శఙ్ఖచూర్ణఞ్చ ప్రదేహస్సాశ్వగన్ధికః
గృధ్రోలూకపురీషాణి యవా యవఫలో ఘృతమ్
సన్ధ్యయో రుభయోః కార్య మేతదుద్ధూపనం శిశోః. ౧౫౨

శుక్లా స్సుమనసో లాజాఃపయ శ్శాల్యోదనం దధి
బలి ర్నివేద్యో గోష్ఠే రేవత్యై ప్రయతాత్మనా
స్నానం ధాత్రీకుమారాభ్యాం సంగమే కారయేద్భిషక్. ౧౫౩

తా:—రేవతీగ్రహము సోకినబాలునికి పెన్నేరుగడ్డలు, కర్కాటకశృంగి, సుగంధిపాల, గలిజేరు, చేమంతిపువ్వులు, పాలగుమ్మడు వీని కషాయముచే స్నానము చేయించవలయును. చెంగల్వ కోష్టు, సర్జరసము వీనిచేగాని, గుగ్గిలు, పచ్చనివట్టివేరు, తెల్లకడిమి వీనిచేగాని సిద్ధముచేయబడిన తైలమును అభ్యంగమునందు ప్రయోగించవలయును. తెల్లమద్ది, ఎఱ్ఱమద్ది, అందుగు, విషముష్టి, కాకోల్యాది గణద్రవ్యములు వీనిచే పరిభాషానుసారముగ సిద్ధముజేసిన ఘృతమును రేవతీ గ్రహజుష్ట శిశువులకు పానము చేయించుచుండవలయును. ఉలవలు, శంఖము, పెన్నేరుగడ్డ వీనినినూరి శరీరమునకు పూయవలయును. గ్రద్ద, గుడ్లగూబ వీని మలము, యవలు, వెదురుమొలకలు, నెయ్యి వీనిచే ప్రాతస్సాయంకాలములందు ధూపము వేయుచుండవలయును. తెల్లనిపువ్వులు; పేలాలు; పాలు; శాల్యన్నము; పెరుగు వీనిని గోష్ఠము (ఆవులదొడ్డి)లో రేవతీగ్రహమునకు నియమపూర్వకము బలిని ఒసంగవలయును. పిమ్మట తల్లిని శిశువును లేక దాదిని శిశువును నదీసాగర సంగమస్థలమున స్నానముచేయించి ఈ క్రింది శ్లోకములను పఠించవలయును.

[illegible] సతతం దేవ్యై వివిధభూషణాః
లమ్బా కరాలా వినతా తథైవ బహుపుత్రికా
రేవతీ శుష్కనామాచ తుభ్యం దేవిప్రసీదతు. ౧౫౫

"అనిపఠించవలెను"

పూతనాగ్రహజుష్టస్యచికిత్సా

**మూ.** కపోతవఙ్కా స్యోనకో వరుణః పారిభద్రకః
ఆస్ఫోతాచైవ యోజ్యాస్స్యు ర్బాలానాం పరిషేచనే. ౧౫౬
నవా పయస్యా గోలోమీ హరితాలం మనశ్శిలా
కుష్ఠం సర్జరసశ్చైవ తైలార్థే కల్క ఇష్యతే. ౧౫౭
హితం ఘృతం తుగాక్షీర్యా సంసిద్ధం మధునాఽపిచ
కుష్ఠ తాలీస ఖదిరా స్స్యన్దనోర్జునఏవచ. ౧౫౮
పనసః కకుభశ్చాపి మజ్జానో బదరస్యచ
కుక్కుటాస్థి ఘృతంచాపి ధూపనం సహ సర్షపైః. ౧౫౯
కాకాదనీం చిత్రఫలాం బిమ్బీం గుఞ్జాఞ్చ ధారయేత్
మత్స్యౌదనం బలిం దద్యాత్కృశరాం పలలం తథా. ౧౬౦
శరావసమ్పుటే కృత్వా తస్యై శూన్యే గృహే భిషక్
ఉత్సృష్టాన్నాభిషిక్తస్య శిశోః స్నపన మిష్యతే. ౧౬౧
కుష్ఠ తాలీస ఖదిరం చన్దనం స్యన్దనం తథా
దేవదారు వచా హిఙ్గు కుష్ఠం గిరికదమ్బకః
ఏలా హరేణవశ్చాపి యోజ్యా ఉద్ధూపనే తథా. ౧౬౨

**తా:**—పూతనాగ్రహము సోకినశిశువునకు సరస్వతీయాకు, దుందిలము, ఉలిమిరి, వేప; గంటెన వీని ఆకులను వైచి కాచినజలముచే స్నానముచేయించవలయును. అప్పుడు తీసిన పాలకుమ్మడు; తెల్లగరిక; తాళకము; మనశ్శిల; చెంగల్వకోష్టు; సర్జరసము వీని కల్కముచే సిద్ధముచేయబడిన తైలమును అభ్యంగమునందుపయోగించవలయును. వెదురుప్పు; అతిమధురము వీనికల్కముచే సిద్ధము చేయబడిన ఘృతమును శిశువునకు పానముజేయించవలయును. చెంగల్వకోష్టు, తాలిసపత్రి, చండ్రచేవ, తుమికిచెట్టు, మద్ది, పనస, ఎఱ్ఱమద్ది యీ వృక్షములయొక్క చేవలు, కోడియెముకలు, నెయ్యి; ఆవాలు వీనిచే ధూపమువేయవలయును. తెల్లగురిగింజవేరు, చేమువుచ్చవేరు; గురిగింజవేరు; దొండవేరు; వీనిని దారము

అన్నమును బాలునకుపోసి స్నానము చేయించవలయును. చెంగల్వకోష్టు; తెలసపల్లి; చండ్రచెక్క;
చందనము; తుమికిచేవ; దేవదారు; వస; ఇంగువ; చెంగల్వకోష్టు, కొండకడిమి; యాలకులు; రేణుకలు
వీనిచే ధూపమువేయుచు ఈ క్రింది శ్లోకములను పఠించవలయును—

"మలినామ్బరసంవీతా మలినా రూక్షమూర్ధజా
శూన్యాగారాశ్రయా దేవీ దారకం పాతు పూతనా." ౧౬౩

గన్ధపూతనా గ్రహజుష్టస్య చికిత్సా

మూ. తిక్తద్రుమాణాం పత్రేషు క్వాథః కార్యోఽభిషేచనే ౧౬౪
నిమ్బః పటోలః తుదాశ్చ గుడూచీ వాసకస్తథా
విసర్ప కుష్ఠనుత్ఖ్యాతో గణోఽయంపఞ్చతిక్తకః. ౧౬౫
పిప్పలీ పిప్పలీమూలం చిత్రకో మధుకో మధు
శాలిపర్ణీ బృహత్యోచ ఘృతార్థే సమ మాహరేత్. ౧౬౬
సర్వగన్ధైః ప్రదేహాశ్చ గాత్రే చాక్ష్ణోశ్చ శీతలైః
పురీషం కౌక్కుటం కేశా శ్చర్మ సర్పభవం తథా. ౧౬౭
జీర్ణశ్చ పిచ్ఛ్యాథో వాసో ధూపనా మోపకల్పయేత్
కుక్కుటీం మర్కటీం బిమ్బీ మనన్తాఞ్చాపి ధారయేత్. ౧౬౮
మాంస మన్నం తథా పక్వం శోణితఞ్చ చతుష్పథే
నివేద్య మన్త్రశ్చగృహే శిశో స్స్నపన మిష్యతే. ౧౬౯

తా:—పూతనాగ్రహము సోకినశిశువులకు వేప, చేదుపొట్ల, వాకుడు; తిప్పతీగ; అడ్డసరము అనువాని ఆకులనువేసి కాచిననీటితో స్నానముచేయించవలయును. పై అయిదింటిని తిక్తకగణమని రెుదరు. ఈ గణము విసర్ప కుష్ఠములను పోగొట్టును.

పిప్పళ్ళు, మోడి, చిత్రమూలము, అతిమధురము, తేనె, ముయ్యాకుపొన్న, ములక వాకుడు వీనిచే సిద్ధముచేయబడిన ఘృతమును శిశువునకు పానముచేయించవలయును. "కుంకుమాగరు కర్పూర కస్తూరీ చన్దనైస్సహ." అనుసర్వగంధములను కుంకుమపువ్వు, అగరు, పచ్చకర్పూరము; కస్తూరి చందనమువీనినినూరి శరీరమునకు పూయవలయును. చందనము; పచ్చకర్పూరమువీనినిమాత్రమే చల్లనినీటి లోకలిపి ఆనీటితో శిశువుయొక్క నేత్రములను తుడువవలయును. కోడిమలము; వెంట్రుకలు; పాముకు బుసము; పాతగుడ్డ వీనిచే ధూపము వేయవలయును. బూరుగవేరు; దురదగొండివేరు; గరికవేరు వీనిని

దేవీ బాల మిమం ప్రీతా రక్షతాద్గన్ధపూతనా" పఠించవలయును. ౧౭౦

శీతపూతనాగ్రహజుష్టస్యచికిత్సా

మూ. గోమూత్రం బస్తమూత్రఞ్చ ముస్తా మమరదారుచ
కుష్ఠఞ్చ సర్వగన్ధాంశ్చ తైలార్థ మవచారయేత్. ౧౭౧
రోహిణీ నిమ్బ ఖదిర పలాశ కకుభత్వచః
నిష్క్వాథ్య తస్మిన్నిష్క్వాథే సక్షీరే విపచే ద్ఘృతమ్. ౧౭౨
గృధ్రోలూకపురీషాణి బస్తగన్ధా మహిత్వచమ్
నిమ్బపత్రాణిచ తథా ధూపనార్థం సమాహరేత్, ౧౭౩
ధారయేదపి గుఞ్జాఞ్చ బలాం కాకాదనీం తథా
నద్యాం ముద్గౌదనైశ్చాపి తర్పయే చ్ఛీతపూతనామ్. ౧౭౪
దేవ్యై దేయశ్చోపహారో వారుణీ రుధిరం తథా
జలాశయాన్తే బాలస్య స్నపనం చోపదిశ్యతే. ౧౭౫

తా:—శీతపూతనాగ్రహము సోకినశిశువులకు గోమూత్రము; మేకమూత్రము; తుంగముస్తలు, దేవదారు, చెంగల్వకోష్టు, కుంకుమపువ్వు, అగరు, పచ్చకర్పూరము, కస్తూరి, చందనము వీనిచే పరిభాషానుసారముగ కాచబడిన తైలమును అభ్యంగమునందుపయోగించవలయును. కటుకరోహిణి, వేపపట్ట, చండ్రచేవ, మోదుగపట్ట, మద్దిపట్ట వీని కషాయమునందు ఘృతమును, పాలనుచేర్చి ఘృతపక్వముగకాచి పానముజేయించవలయును. గ్రద్ద; గుడ్లగూబ వీనిమలము; ఓమము; పాముకుబుసము; వేపాకు వీనిచె ధూపమువేయవలయును— గురిగింజవేరు; బలామూలము; తెల్లగురిగింజవేరు వీనిని దారముతో చుట్టి శిశువునకు కట్టవలయును— నదియందు పులగము; మద్యము, రక్తము వీనిని శీతపూతనాగ్రహమునకు ఉపాహారముగ నొసంగి తృప్తి జేయవలయును. పిమ్మట కోనేరు; చెరువు మొదలగు జలాశయములందు శిశువునకు స్నానముజేయించి యీ క్రింది శ్లోకములను—

మూ. "ముద్గౌదనాశినీ దేవీ సురాశోణితపాయినీ
జలాశయరతా నిత్యం పాతు త్వాం శీతపూతనా." పఠించవలయును ౧౭౬

ముఖమణ్డికాగ్రహజుష్టస్యచికిత్సా

స్నానే భల్లీ వృక్షాణాం తథైవ హయగన్ధయా

తైలం వచాంచ సంయోజ్య పచేదభ్యఞ్జనే శిశోః. ౧౨౮

వచా సర్జరసం కుష్ఠం సర్పి శ్చోద్ధూపనే హితమ్

తాళకం చూర్ణకం మాల్య మఞ్జనం పారదంతథా. ౧౨౯

మనశ్శిలాంచోపహరే ద్గోష్ఠమధ్యే బలింతతః

పాయసం సపురోడాశం తద్బల్యర్థ ముపాహరేత్

మన్త్రపూతాభి రద్భిశ్చ తత్రైవ స్నపనం హితమ్. ౧౩౦

తా:—ముఖమండనికాగ్రహము సోకినబాలునకు వెలగాకులు; మారేడుఆకులు; తక్కిలిఆకులు అడ్డసరపుఆకులు; ఆముదపుఆకులు; గచ్చాకులు వీనినివైచికాచిన జలముచే స్నానముచేయించవలయును_ గుంటగలగరాకుస్వరసము; పెన్నేరుగడ్డలు; వస; తైలము; వీనినిచేర్చి తైలపక్వముగకాచి అభ్యంజనము జేయించవలయును. వస; తెల్లగుగ్గులు; చెంగల్వకోష్టు; నెయ్యి వీనిచే దూపమువేయవలయును- తాళకము; సున్నము; పుష్పమాలలు; కాటుక; పాదరసము; మణిశిల; పాయసము; గోధుమరొట్టెలు వీనిని ఆవులకొట్టమునందు ముఖమణ్డనికాగ్రహమునకు బలియొసంగి; ఈక్రిందిమంత్రముచే అభిమంత్రించిన జలముచే శిశువునకు స్నానముచేయించి పిమ్మట యీ క్రింది మంత్రమును-

“ అలంకృతా కామవతి సుభగా కామరూపిణీ

గోష్ఠమధ్యాలయరతా పాతు త్వాం ముఖమణ్డికా” పఠించవలయును-

## నైగమేయగ్రహజుష్టస్యచికిత్సా

మూ. బిల్వాగ్నిమన్థ పూతీకైః కార్యం స్యాత్పరిషేచనమ్

ప్రియఙ్గు సరలానన్తా శతపుష్పా కుటంనకైః

పచేత్తైలం సగోమూత్రం దధి మస్త్వమ్లకాఞ్జికైః ౧౩౨

వచాం వయస్థాం జటిలాం గోలోమీంచాపి ధారయేత్

ఉత్సాదనం హితం చాత్ర స్కన్దాపస్మారనాశనమ్. ౧౩౩

కపోలోలూకగృధ్రాణాం పురీషాణ్యపధూపనమ్

ధూప స్సుప్తే జనే కార్యో బాలస్య హితమిచ్ఛతా ౧౩౪

తిలతణ్డులకం మాల్యం భక్ష్యాంశ్చ వివిధానపి

కాచిననీటిలో స్నానము చేయించవలయును- ప్రేంకణము; సరళదేవదారు; పెద్దమురదగొండిశేరు; సదాపాకు; తుంగముస్తలు వీనికల్కము, గోమూత్రము; పెరుగుతేట; అమ్లకాంజికము; తైలము వీనినన్ని టి నొకటిగచేర్చి తైలపక్వముగకాచిన తైలముచే అభ్యంగము చేయించవలయును- వస; కరక్కాయ; జటామాంసి; తెల్లగరికవేరు వీనిని దారముతో చుట్టి బాలునకు కట్టవలయును- స్కందాపస్మారమునందు చెప్పబడిన వస; ఇంగువ వీనినినూరి శరీరమునకుపూయవలయును- తాబేలు; గుడ్లగూడ; గ్రద్ద వీనిమల ములను అందరునిదురించు అర్ధరాత్రిసమయమున ధూపమునువేయవలయును- నువ్వులు; బియ్యము; పుష్పములు; అనేకవిధములైన భక్ష్యములు వీనిని నైగమేయగ్రహముకొరకు జువ్విచెట్టుమొదట బలిని అర్పించవలయును- క్షీరివృక్షములలో నేచెట్టుక్రిందనైనను బాలునకు స్నానము చేయించి ఈక్రింది శ్లోకములను పఠించవలయును-

"అజాననశ్చలన్విభ్రూః కామరూపీ మహాయశాః
బాలంపాలయతా ద్దేవో నైగమేయోఽభిరక్షతు, అనిపఠించవలెను.

ఉత్ఫుల్లికాచికిత్సా

మూ. ఆధ్మాన వాతసంఫుల్లో దక్షకుక్షిశ్శిశు ర్భవేత్
ఉత్ఫుల్లికా సా విఖ్యాతా శ్వాస శ్వయథు సఙ్కులా. ౧౮౬
నిస్సారయే జ్జలౌకాభీ రక్తఙ్చ జఠరాత్తదా
కర్కోటక నాగరా మేఘకజోలాతివిషాభవమ్. ౧౮౭
చూర్ణం దుగ్ధేనసమ్మిశ్రం పాయయే న్మాతరంభిషక్
ధాత్రీం వా పాయయేత్సద్యః క్షీరదోషనివారణమ్. ౧౮౮
అగ్నినా స్వేదయేద్వాపి దాహయేచ్చ శలాకయా
జఠరే బిన్దుకాకారం పృష్ఠభాగే యథాధృవమ్. ౧౮౯
బిల్వమూలకం నిగదో వృకీ త్రైఫలం తథా సింహికాద్వయమ్
గాడమిశ్రితం క్వాథితం సమం పాయయే చ్ఛిశుంఫుల్లికాపహమ్.౧౯౦
పిప్పలీ గ్రన్థికం విశ్వా త్రాయమాణాచ దార్వికా
పథ్యాభపిప్పలీ భార్గి లవఙ్గం టఙ్కణస్తథా. ౧౯౧
కుమారీ బాలపథ్యాచ సైన్ధవస్త్వాజవారిణా

ఈలక్షణములు శిశువులకు కలిగినయెడల ఉత్ఫుల్లికావ్యాధి అనియెదగు- ఉవ్యాధియందు పొట్టను జలగలను అంటించి రక్తస్రావము చేయవలెను- గొడ్డుకారరవేరు, శుంఠి; తుంగముస్తలు; తక్కోలాలు; అతివస వీనిచూర్ణమును పాలతో కలిపి తల్లికి లేక దాదికి ఒసంగినయెడల వెంటనే క్షీరదోషము నశించును- పిడకనిప్పుమీద నీళ్ళుచల్లి దానితో ఉదరము పైకాచి చెమటపట్టునటుల జేయవలయును- మరియు పొట్ట పైనగాని పృష్ఠభాగమునగాని గుండ్రముగా రక్తమువేయవలయును- మఱియు మారేడు వేరు; తుంగముస్తలు కరక తాడి ఉసిరికలు; మలక; వాకుడు వీనిని సమభాగములుగగ్రహించి కషాయమునుచేసి కొంచెము బెల్లమునుకలిపి శిశువునకుత్రాగించుచుండినయెడల ఉత్ఫుల్లికారోగము నశించును- పిప్పళ్ళు; వోడె; శుంఠి; కానుగ; మానిపసుపు; కరకనలుపు; గజపిప్పళ్ళు; గంటుభారంగి, లవంగములు; పొంగించిన వెలిగారము, కలబంద; కరకపిందెలు; సైంధవలవణము వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణించి రెండు టంకములయెత్తు ఔషధమును మేకమూత్రమునందుకలిపి శిశువునకు పానముచేయించుచుండినను ఉత్ఫుల్లికారోగము నశించును-

## బాలరోగేపథ్యాపథ్యమ్

మూ. యత్పథ్యం యదపథ్యఞ్చ నృణాముక్తం జ్వరాదిషు
తత్తద్విధేయ మౌచిత్యా ద్బాలానాం తేషు జానతా. ౧౯౩

పూర్వం పథ్యమపథ్యఞ్చ మన్దాగ్నౌ యత్ప్రకీర్తితమ్
ఔచిత్యా ద్యోజయే జ్జాతే బాలానాం పారిగర్భికే. ౧౯౪

ఆగన్తూన్మాదవాతానాం పథ్యాపథ్యం యదీరితమ్
ఔచిత్యా ద్యోజయేత్తత్ర బాలేషు గ్రహరోగిషు. ౧౯౫

తా:—జ్వరాదిరోగములయందు పెద్దవారికిచెప్పబడిన పథ్యాపథ్యములనే శిశువులకును ఔచిత్యానుగుణముగ నాచరించునటుల చేయవలయును- అగ్నిమాంద్యమునందు చెప్పబడిన పథ్యాపథ్యములనే శిశువులకుజనించు పారిగర్భిక వ్యాధియందును ఆచరించవలయును- ఆగంతుకవ్యాధులు; ఉన్మాదము; వాతవ్యాధులు వీనియందు చెప్పబడిన పథ్యాపథ్యములనే బాలగ్రహములు సోకిన శిశువులకును నిర్ణయించవలయును-

## విషస్యద్వైవిధ్యమ్

**మూ.** స్థావరం జఙ్గమశ్చైవ ద్వివిధం విష ముచ్యతే
దశాధిష్ఠాన మాద్యం తు ద్వితీయం షోడశాశ్రియమ్. ౧

**తా:**—స్థావరమనియు, జంగమమనియు విషములు రెండువిధములుగనుండును. అందు స్థావర
విషము చెట్లు మొదలగువానియొక్క పదివిధములైన స్థానములనాశ్రయించియు, జంగమవిషము జంతు
వులు మొదలగువానియొక్క పదునారువిధములైన స్థానములనాశ్రయించియు నుండును.

## స్థావరవిషస్య దశాశ్రియాః

**మూ.** మూలం పత్రం ఫలం పుష్పం త్వక్‌క్షీరం సారపవచ
నిర్యాసో ధాతవః కన్దః స్థావరస్యాశ్రియాదశ. ౨

"తద్యథా మూలవిషం కరవీరాది, పత్రవిషం విషపత్రికాది, ఫలవిషంకర్కోటాది, పుష్ప
విషంవేత్రాది, త్వక్సారనిర్యాసవిషాణి కరఘ్మాదీని, క్షీరవిషం స్నుహ్యాది, ధాతువిషం హరతాలాది,
కన్దవిషం వత్సనాభసక్తుకాది—" అనగా? స్థావరవిషము మూలము, పత్రము, ఫలము, పుష్పము, త్వక్,
క్షీరము, సారము, నిర్యాసము, ధాతువులు, కందము అను నీపదిస్థానములనాశ్రయించియుండును.

ఉదాహరణము:—మూలవిషములు:— గన్నేరు మొదలైనవి. పత్రవిషములు:— విషపత్రి (నేపా
పుగింజలలోని ఆకులవంటివి) మొదలగునవి. ఫలవిషములు:—కర్కోటఫలములు మొదలగునవి. పుష్పవిష
ములు:—పేముపువ్వు మొదలగునవి, త్వక్ (పట్ట), సార (చేవ), నిర్యాస (బంక) విషములు:—కరంభాము
— వీనిపట్ట, చేవ; బంకకూడ విషములు. క్షీరవిషములు:—జెముడు మొదలగునవి. ధాతువిషములు:—
హరితాళకము మొదలగునవి. కందవిషములు:— నాభి సక్తుకము మొదలగునవి.

మరియు సుశ్రుతమున స్థావరవిషములు 55:— క్లీతక, అశ్వమార, గుంజ, సుగంధ, గర్గరక
కరఘాట, విద్యుచ్ఛిఖా, విజయా ఈఎనిమిదిమూలవిషములు. విషపత్రిక, లంబా, వరదారుక, కరంభా,
మహాకరంభా ఈ అయిదును పత్రవిషములు. కుముద్వతి, వేణుకా, కరంభా, మహాకరంభా, కర్కోటక,
రేణుక, ఖద్యోతక, చర్మరీ, ఇభగంధ, సర్పఘాతి, నందన, సారపాక ఈపండ్రెండును ఫలవిషములు.
వేత్ర, కాదంబ, వల్లిజ, కరంభ, మహాకరంభ ఈయైదు పుష్పములు. అంత్రపాచక, కర్తరి, సౌరేయక,
కరఘాట, కరంభ, నందన, వరాట ఈయేడును త్వక్సారనిర్యాసవిషములు. కుముదఘ్ని, స్నుహీ, జాలక్షీరి,
ఈమూడును క్షీరవిషములు. ఫేనాశ్మభస్మ, హరితాళము ఈరెండును ధాతువిషములు. కాలకూట, వత్స

జంగమవిషస్య షోడశాశ్రయాః

మూ. దృష్టి నిశ్శ్వాస దంష్ట్రాశ్చ నఖ మూత్ర మలానిచ
1.2 శుక్రం లాలార్తవ స్పర్శౌ సందంశశ్చ విశర్ధితమ్. 3

తథాహి॥ "దృష్టినిశ్శ్వాసవిషా దివ్యా స్సర్పా స్తక్షకాదయః,
దంష్ట్రావిషా భౌమా స్సర్పాః, నఖవిషామార్జార మకర
వ్యాఘ్రాదయః; తేదంష్ట్రావిషా అపి,
మూత్రపురీషవిషా గృహగోధికాదయః,
శుక్రవిషా సర్పలాలనాదయో మూషికాః,
లాలావిషా వరట్యలర్కాదయః, స్పర్శవిషా లూతాదయః,
ముఖసందంశవిషా మక్షికాదయః,
విశర్ధిత గుదవాతవిషా- శ్చిత్రశీర్షాదయః.
విశర్ధితంనామ- పాయుకృత కుత్సితశబ్దః.
అస్థివిషాః సర్పాదయః, పిత్తవిషా నకుల మత్స్యాదయః,
శూకవిషా వృశ్చిక ఉచ్చిటింగ భ్రమరాదయః
ఏతేషాంచ సుశ్రుతే కల్పస్థానే విస్తారో ద్రష్టవ్యః. ౪

తా:—జంగమవిషము దృష్టి, నిశ్వాసము, కోరలు, గోళ్ళు, మూత్రము, మలము, శుక్రము, జొల్లు, ఆర్తవము, స్పర్శము, (స్పృశించుట), గాటు, అపానవాతము, గుదము, ఎముకలు, పిత్తము, శూకము (కొండి) ఈ పదునారు స్థానముల నాశ్రయించియుండును. సుశ్రుతుడు ఈ పదునారింటిలో స్పర్శవిషమును చెప్పక శవ (మృతకళేబర) విషమును చెప్పియున్నాడు. ఉదాహరణము:—దృష్టి నిశ్వాసవిషములు:—దేవతాసర్పములు (తక్షకాదులు) దంష్ట్రావిషములు:—భూమియందుండు సర్పములు. నఖవిషములు:-పిల్లి, మొసలి, పులి మొదలగునవి ఇవి దంష్ట్రావిషములును. మూత్రపురీషవిషములు:-బల్లులు మొదలగునవి, శుకార్తవవిషములు:—మూషికాదులు. లాలావిషములు:—కందిరీగలు, పిచ్చి కుక్కలు మొదలగునవి. స్పర్శవిషములు:—సాలెపురుగులు మొదలగునవి. ముఖదంశవిషములు:—తెనెటీగలు మొదలగునవి. విశర్ధిత (అపానవాత) విషములు, గుదవిషములు:—తొండ మొదలైనవి. అస్థివిషములు:—పాములు మొదలగునవి. పిత్తవిషములు:—ముంగిసలు, చేపలు, మొదలగునవి. శూకవిషములు:-తేళ్ళు, మండ్రగబ్బలు, తుమ్మెదలు, మొదలగునవి. అని సుశ్రుతకల్పస్థానమునందు వివరింపబడియున్నవి.

మూ. స్థావరంతు జ్వరం హిక్కాం దన్తహర్షం గలగ్రహమ్.
ఫేనచ్ఛర్ద్యరుచిశ్వాసం మూర్ఛాంచ కురుతే విషమ్. ౫
నిద్రాం తన్ద్రాం క్లమం దాహం సకమ్పం రోమహర్షణమ్
శోఫం చైవాతిసారఞ్చకురుతే జఙ్గమం విషమ్. ౬

తా:—స్థావరవిషము శరీరమునవ్యాపించినపుడు జ్వరము, ఎక్కిళ్ళు, దంతహర్షము (పండ్లు పులుపెక్కుట), గొంతు పట్టినట్లుండుట, నురుగుకక్కుట, అరుచి, శ్వాసము, మూర్ఛ ఈ లక్షణములు కలుగును. జంగమవిషము శరీరమున వ్యాపించినపుడు నిద్ర, తంద్ర (పనికిపాటు), క్లమము, తాపము, వణకు గగుర్పాటు, వాపు, అతిసారము ఈ లక్షణములు కలుగును

అవనిపతే రన్యస్య వాఽన్నాదౌ నిభృతాః పరికర్మిణో విషమవచారయన్తి
తేషాం విషదాతౄణాం లక్షణాన్యాహ.

మూ. ఇఙ్గితజ్ఞో మనుష్యాణాం వాక్చేష్టాముఖవైకృతైః
జానీయా ద్విషదాతార మేతై ర్లిఙ్గైశ్చ బుద్ధిమాన్. ౭
నదదాత్యుత్తరం పృష్టో వివక్షు ర్మోహమేతిచ
అపార్థం బహు సఙ్కీర్ణం భాషతే మూఢవత్తదా. ౮
అఙ్గులీ స్స్ఫోటయే దుర్వీం విలిఖే త్ప్రహసేదపి
వేపథు శ్చాస్యభవతి త్రస్త శ్చాన్యోన్య మీక్షతే. ౯
వివర్ణవక్త్రో ధ్యామస్తు నఖైః కిఞ్చిచ్ఛినత్త్యపి
ఆలభేతాసకృద్దీనః కరేణచ శిరోరుహాన్. ౧౦
నిర్యయాసు రపద్వారై ర్వీక్షతేచ పునఃపునః
వర్తతే విపరీతఞ్చ విషదాతా విచేతనః. ౧౧

తా:—ప్రభువులు మొదలగువారికి నమ్మకముగనుండు పరిచారకులుకూడ ఆహారాదులయందు విషము నొసంగెదరు. అట్టి విషదాతల యొక్క లక్షణములను ఈ క్రిందివిధముగ తెలిసికొనవలయును. విషము నొసంగినవానియొక్క వాక్కు, చేష్టలు, ముఖవికృతి వీనిచే ఇంగితజ్ఞుడగు వైద్యుడు తెలిసికొనవచ్చును.

మువంకను చూచుచుండుట; ముఖము వెలవెలబోయి వివర్ణముగనుండుట; ధ్యానమగ్నుడుగనుండుట; గోళ్ళతో దేనినైనను త్రుంచుచుండుట; దీనుడై పలుమారు చేతితో తలవెంట్రుకలను తడవికొనుచుండుట; ఆ గృహమునుండి వెడలిపోవల పారిపోవునుద్దేశముతో బెదరిబెదరి చూచుచుండుట అనునిట్టి ప్రకృతికి విరుద్ధమైన లక్షణములు కలిగి జ్ఞానములేనివానివలెనుండువానిని విషదాతయని గుర్తించవలయును

స్థావరవిషస్యదశశ్రియాణాంలక్షణాని

మూ. ఉద్వేష్టనం మూలవిషైః ప్రలాపో మోహఏవచ
జృమ్భణం వేపనం శ్వాసో జ్ఞేయం పత్రవిషేణచ. ౧౨
ముష్క-శోథః ఫలవిషై ర్దాహోఽన్న ద్వేషఏవచ
భవేత్పుష్పవిషైశ్ఛర్ది రాధ్మానంశ్వాసఏవచ. ౧౩
త్వక్సారనిర్యాసవిషైరుపయుక్తైర్భవన్తిహి
ఆస్యదౌర్గన్ధ్యపారుష్యశిరోరుక్క-ఫసంస్రవాః. ౧౪
ఫేనాగమః క్షీరవిషై ర్విడ్భేదో గురుజిహ్వతా
హృత్పీడనం ధాతువిషై ర్మూర్ఛాదాహశ్చ తాలుని
ప్రాయేణ కాలఘాతీని విషాణ్యేతాని నిర్దిశేత్. ౧౫
కన్దజాన్యుగ్రవీర్యాణి యాన్యుక్తాని త్రయోదశ
సర్వాణ్యేతాని కుశలై ర్జ్ఞేయాని దశభి ర్గుణైః. ౧౬

తా:—మూలవిషములను తినినపుడు శరీరము మెలిబెట్టినట్లుండుట, మోహము, ప్రలాపము అను లక్షణములుకలుగును. పత్రివిషమునుతినినపుడు ఆవలింతలు, వణకు, ఆయాసము ఇవి కలుగును. ఫలవిషమును తినినపుడు వృషణములువాచుట, శరీరమునమంట, ఆహారమునందు ద్వేషము ఇవికలుగును. పుష్పవిషమును తినినపుడు వాంతి; పొట్టఉబ్బరము; శ్వాస ఇవి కలుగును. త్వక్ (పట్ట) సారము నిర్యాసము ఈవిషములను తినినపుడు నోరు దుర్గంధముగనుండుట, శరీరము రూక్షముగనుండుట; తలనొప్పి; నోట కఫము వెడలుచుండుట ఈలక్షణములు కలుగును. క్షీరవిషములను తినినపుడు నోటనురుగు వెడలుట, విరేచనములగుట; నాలుకబరువుగనుండుట ఈలక్షణములు కలుగును- ధాతువిషములను తినినపుడు హృదయమునందు బాధ; మూర్ఛ, దవుడలయందుమంట ఈలక్షణములు కలుగును. ఈమూలాదివిషములు తొమ్మిది ప్రాయికముగ కొంతకాలమునకు మరణమునుకలిగించును. కందవిషములు పదమూడును ఉగ్రవీర్యముగలవిగ నుండును. మరియు విషమునందుచెప్పబడిన పదిగుణములును వీనియందుండును.

ములు కలిగియుండినయెడల వెంటనేచంపును.

## విషేదశగుణానాహ

మూ. రూక్ష ముష్ణం తథాతీక్ష్ణం సూక్ష్మ మాశు వ్యవాయిచ
వికాశి విశదఞ్చాపి లఘ్వపాకిచ తే దశ. ౧౮

తద్రౌక్ష్యా త్కోపయే ద్వాయు మౌష్ణ్యా త్పిత్తం సశోణితమ్
తైక్ష్ణ్యాన్మతిం మోహయతి మర్మబన్ధాం శ్ఛినత్తిహి. ౧౯

శరీరావయవా న్సౌక్ష్మ్య త్ప్రవిశే ద్వికరోతిచ
ఆశుత్వాదాశు తద్ధన్తి వ్యవాయాత్ప్రకృతిం హరేత్. ౨౦

వికాశిత్వా త్క్షపయతి దోషా న్ధాతూ న్మలానపి
అతిరిచ్యేత వైశద్యా ద్దుశ్చికిత్స్యంచ లాఘవాత్
దుర్జరంచావిపాకిత్వా త్తస్మా త్క్లేశయతే చిరమ్. ౨౧

తా:—రూక్ష; ఉష్ణ; తీక్ష్ణ; సూక్ష్మ; ఆశు; వ్యవాయి; వికాశి; విశద; లఘు; అపాకి అను నీపదిగుణములును విషమునందుండును. విషమునందలి రౌక్ష్యగుణమువలన వాతము ప్రకోపించును. ఉష్ణమువలన రక్తము; పిత్తము ప్రకోపించును. తైక్ష్ణ్యమువలన మతిభ్రంశము; మర్మబంధములు సడలుట అను గుణములుకలుగును. సూక్ష్మగుణమువలన శరీరముయొక్క సూక్ష్మావయవములందన్నిటియందును వ్యాపించి వికృతిని కలిగించును. ఆశుగుణమువలన శీఘ్రముగ మరణమునుకలిగించును. వ్యవాయిగుణమువలన ప్రకృతినిహరించును- వికాశిగుణమువలన దోషధాతుమలములను క్షీణింపజేయును; విశదగుణమువలన పై గుణములనన్నిటిని అధికముజేయును- లఘుగుణమువలన దుశ్చికిత్స్యముగనుండును- అవిపాకిగుణమువలన జీర్ణించక చాలకాలమువరకు బాధించును-

## విషలిప్తశస్త్రహతస్యలక్షణమ్

మూ. సద్యఃపాకంయాతి యస్య క్షతం తత్ప్రవేదస్రక్తం పచ్యతేచాప్యభీక్ష్ణమ్
మాంసం మోహయే త్తైక్ష్ణ్యా దజ్జబన్ధాన్ ఛినత్త్యపి.
కృష్ణీభూతం క్లిన్న మత్యర్థపూతి క్షతాన్మాంసం శీర్యతే యస్యచాపి.
తృష్ణాతాపౌదాహమూర్ఛేచయస్య దిగ్ధావిద్ధంతంమనుష్యంవ్యవస్యేత్

రక్తము స్రవించుచుండును. గాయముతగిలినచోట నల్లగనై కుళ్లి దుర్వాసన కలిగి మాంసము ఊడిపోవును. మరియు దప్పి; శరీరమునందంతట మంట; శరీరములోపల తాపము; మూర్ఛ ఇవికలుగును. శత్రువులచే వస్త్రాదులమీద పూయబడిన విషాదులవలనను ఈలక్షణములే కలుగుచుండును.

## జఙ్గమవిషాశ్రయసర్పాదీనాం లక్షణమ్—తత్రజఙ్గమేషు తీక్ష్ణతరత్వేన సర్పానాహ

మూ. వాతపిత్తకఫాత్మనో భోగి మణ్డలి రాజిలాః
యథాక్రమం సమాఖ్యాతా ద్వ్యన్తరా ద్వన్ద్వరూపిణః. ౧౪

తా:—సర్పములు; భోగి; మండల; రాజిలములని మూడువిధములుగనుండును- అందు భోగి సర్పములు వాతస్వభావముకలిగినవిగను; మండలసర్పములు; పిత్తస్వభావముగలిగినవిగను; రాజిలములు కఫస్వభావముకలిగినవిగను ఉండును. భోగిసర్పము మండలసర్పము అను రెంటియొక్క సంయోగముచే గలిగిన సర్పములు వాతపిత్తగుణములు గలిగినవిగను, మండలసర్పము, రాజిలము అను రెంటియొక్క సంయోగముచేగలిగిన సర్పములు పిత్తశ్లేష్మగుణములు కలిగినవిగను, భోగిసర్పము, రాజిలసర్పము అను వీటిసంయోగముచేగలిగిన సర్పములు వాతకఫగుణములుగలవిగను నుండును.

## భోగిప్రభృతిభిఃకృతదంశేషు వాతాదీనాంలిఙ్గమ్

మూ. దంశో భోగికృతః కృష్ణ స్సర్వవాతవికారకృత్
పీతో మణ్డలిజ శ్శోథో మృదుః పిత్తవికారవాన్. ౧౫
రాజిలోత్థో భవేద్దంశ స్స్థిరశోథశ్చ పిచ్ఛిలః
పాణ్డు స్స్నిగ్ధోఽతిసాన్ద్రాస్రృక్సర్వశ్లేష్మవికారకృత్. ౧౬

తా:—భోగిసర్పము, (త్రాచు) కరచినచోట కాటునల్లగనుండును. సమస్తమైనవాతవికారములను కలిగించును- మండలి సర్పము కరచినచోట కాటు పచ్చగనుండి మృదువైనవాపుకలిగి పిత్తవికారములనుకలిగించును. రాజిలసర్పము (కట్లపాము) కరచినచోట కాటు గట్టిగను, జిగటగను; తెల్లగను, నునుపుగను ఉండు వాపుకలిగియుండి జిడ్డుగను చిక్కగను ఉండురక్తమును స్రవించును. సమస్తశ్లేష్మవికారములనుకలిగించును. ఈ విధముగనే ద్వంద్వజాతి సర్పములు కరచినపుడు మిశ్రలక్షణములు కలుగునని యూహించనలయును.

## దేశవిశేషే కాలవిశేషేచ దష్టస్యాసాధ్యత్వమ్

మూ. అశ్వత్థ దేవాయతన శ్మశాన వల్మీక సన్ధ్యాసు చతుష్పథేషు

తా:—రావిచెట్టు, దేవాలయములు; శ్మశానము: పుట్టలు వీనియందుండు సర్పములుకరచినను సంధ్యాకాలమునందుకరచినను; నాలుగువీధులు కలియుచోటకరచినను; భరణీనక్షత్రము; మఖానక్షత్రము వీనియందుకరచినను; మర్మలయందుకరచినను జీవించుట దుర్లభము—

## దర్వీకరలక్షణమ్

రథాఙ్గ లాఙ్గల చ్ఛత్రి స్వస్తికాఙ్కుశ ధారిణః
జ్ఞేయా దర్వీకరా స్సర్పాః ఫణినశ్శీఘ్రగామినః. ౨౮
దర్వీకరాణాం విషమాశుహన్తి సర్వాణిచోష్ణేద్విగుణీభవన్తి. ౨౯

తా:—చక్రము; నాగలి; గొడుగు; స్వస్తికయంత్రము; అంకుశము వీని ఆకారమువంటి కుర్తులు పడగయందుగలిగి మిక్కిలివేగముతో పోవుచుండెడి సర్పములు దర్వీకరములనబడును. దర్వీకరసర్పములుకరచిన వెంటనే మరణముకలుగును. సమస్తసర్పములును ఉష్ణకాకాలమునందు కరచినయెడల విషము ద్విగుణీకృతమగును.

## విష మాశు మారకంభవతీతి

మూ. అజీర్ణ పిత్తాతపపీడితేషు బాలేషు వృద్ధేషు బుభుక్షితేషు
క్షీణే క్షతే మోహిని కుష్ఠజుష్టే రూక్షేఽబలే గర్భవతీషుచాపి. ౩౦
శస్త్రక్షతే యస్య నరక్తమస్తి రాజ్యో లతాభిశ్చ నసమ్భవన్తి
శీతాభి రద్భిశ్చ న రోమహర్షో విషాభిభూతం పరివర్జయేత్తమ్. ౩౧
జిహ్మం ముఖం యస్యచ కేశశాతో నాసావసాదశ్చ నకణ్ఠభఙ్గః
కృష్ణశ్చ రక్తశ్శ్వయథుశ్చ దంశే హన్వోస్స్థిరత్వఞ్చ స వర్జనీయః. ౩౨
వాన్తిర్ఘనా యస్య నిరేతి వక్త్రాద్రక్తం స్రవేదూర్ధ్వ మధశ్చయస్య
దంష్ట్రానిపాతాం శ్చతురశ్చపశ్యే ద్యస్యాపి వైద్యఃపరివర్జయేత్తమ్.
ఉన్మత్త మత్యర్థ ముపద్రుతం వా హీనస్వరంవాఽప్యథవా వివర్ణమ్
సారిష్ట మత్యర్థ మవేగినఞ్చ త్యజేన్నరం తత్ర నకర్మ కుర్యాత్. ౩౪

తా:—అజీర్ణము, పైత్తికవ్యాధి, ఎండబెట్ట వీనిచే బాధింపబడినవారును, బాలురు, వృద్ధులు, ఆకలిగొనినవారు, క్షీణించినవారు, గాయముగలవారు, మేహరోగి, కుష్ఠరోగి, రూక్షశరీరముగలవారు, బలహీనులు, గర్భవతులు అను వీరికి పాములుకరచినయెడల అసాధ్యము. పాముకరచినచోట శస్త్రముచే

ఘ్రాణేంద్రియశక్తి నశించిపోవునో, గొంతు రాపుగలుగునో, కాటునందు వాపుగలిగి నల్లనిరక్తము వెడలునో, హనువులు పట్టుకొనిపోవునో, పాముకరచినపుడు యెవనినోటినుండి లాపుగనుండు వర్తివలె చొంగ వెడలునో, ఎవని ఊర్ధ్వాధోమార్గములనుండి రక్తమువెడలునో, నాలుగుకోరలు దిగబడినటుల కనబడునో వానిని చికిత్సించరాదు. సర్పదష్టమైనవెంటనే ఉన్మాదముకలిగినను, జ్వరాతీసారాద్యుపద్రవములు కలిగినను, హీనస్వరముకలిగినను, కృష్ణవర్ణముకలిగినను, అరిష్టలక్షణములు అధికముగకలిగినను, విషవేగముకలుగకుండినను అట్టివానిని చికిత్సించక విడువవలయును.

స్థావర జఙ్గమ విషమేవ జీర్ణత్వాదిభిః కారణై ర్దూషీవిషసంజ్ఞాంలభతేతదాహ.

మూ. జీర్ణం విషఘ్నౌషధిభి ర్హతంవా దావాగ్నివాతాతపశోషితంవా
స్వభావతోవా గుణవిప్రహీనం విషంహి దూషీవిషతా ముపైతి. ౩౫

తా:—స్థావరజంగమవిషములే జీర్ణించిపోయినపిమ్మట దూషీవిషములగుచున్నవి. స్థావరవిషముగాని జంగమవిషముగాని విషహరమైన ఓషధులచే ప్రతిహతమైన వీర్యముగలిగియున్నను; దావాగ్ని, గాలి, ఎండ వీనిచే శుష్కించినను, విషమునందుండదగిన వ్యవాయి మొదలగు పదిగుణములలో కొన్నిగుణములు స్వభావముగనే తక్కువయైయుండినను అట్టి విషము దూషీవిషమను పేర వ్యవహరింపబడును.

దూషీవిషస్యకార్యమాహ

మూ. వీర్యాల్పభావాన్ననిపాతయే త్తత్కఫాన్వితంవర్షగణానుబన్ధి
తేనార్దితో భిన్నపురీషవర్ణో విగన్ధవైరస్యయుతః పిపాసీ, ౩౬

మూర్ఛాభ్రమస్గద్గదవాగ్వమిశ్చవిచేష్టమానోరతిమాప్నుయాద్వా. ౩౭

తా:—పై చెప్పబడిన దూషీవిషము అల్పవీర్యముగలదగుటచే మనుష్యులను చంపక కఫలక్షణములతోకూడి అనేక సంవత్సములవరకు శరీరమునవ్యాపించియుండును. అట్టి దూషీవిషముచే బాధితుడగువానికి శరీరవర్ణముమారి కొంచెము కొంచెముగ మలము వెడలుచుండును. శరీరమునందు దుర్గంధము గలిగి నాలుక రుచితెలియక దప్పి, మూర్ఛ; భ్రమ, నత్తిగా మాట్లాడుట, వాంతి, విరుద్ధమైన చేష్టలు, దేనియందును ఇచ్ఛలేకుండుట మొదలగు లక్షణములును కలుగును.

స్థానవిశేషస్థితే దూషీవిషే లిఙ్గవిశేషమాహ

లక్షణములును, పక్వాశయమున జేరినపుడు వాతపిత్త వ్యాధులలక్షణములును విశేషముగ కలుగును. అట్టి విషపీడితుడు శిరస్సునందలి వెంట్రుకలును శరీరమునందలి రోమములును వీడి రెక్కలుపెసిన పక్షివలె వికృతాకారముగనుండును.

## దూషీవిషస్యరసాదిధాతుగతస్య లిఙ్గమ్

మూ. స్థితం రసాదిష్వథ తద్యథోక్తా న్కరోతి ధాతుప్రభవాన్వికారాన్
కోపఞ్చ శీతానిలదుర్దినేషు యాత్యాశు పూర్వంశృణుతస్యరూపమ్.

తా:—దూషీవిషము రసాదులనాశ్రయించినపుడు దుష్టమైన రసాదిధాతువులచే కలుగువ్యాధులుజనించును. శీతకాలమునందును, చలిగాలికొట్టునపుడును, మేఘములు క్రమ్మినపుడును దూషీవిషము తిక్కిలి ప్రకోపమునొందును.

## దూషీవిషపూర్వరూపమ్

యా. నిద్రాగురుత్వఞ్చ విజృమ్భణఞ్చ విశ్లేషహర్షావథవాఽఙ్గమర్దః
తతః కరోత్యన్నమదావిపాకా వరోచకం మణ్డల కోఠజన్మ
ధాతుక్షయం పాదకరాస్యశోథం మూర్ఛాం తథా ఛర్దిమథాతిసారమ్.
దూషీవిషం శ్వాస తృషా జ్వరాంశ్చకుర్యాత్ప్రవృద్ధింజఠరస్యచాపి.

తా:—దూషీవిషము ప్రకోపించుటకుముందు అతని శరీరము బరువుగనుండుట, ఆవలింతలు, అవయవములు వదలినటులుండుట, గగుర్పాటు; ఒడలునొప్పులు, ఈ లక్షణములుకలుగును. ఆహారము భుజించినపిమ్మట మత్తుకలుగుట; ఆహారము జీర్ణముకాకుండుట; అరుచి; మచ్చలు, దద్దులు కలుగుట, శరీరమున ధాతువులు క్షీణించుట, కాళ్ళు, చేతులు, ముఖము ఇవి ఉబ్బియుండుట, మూర్ఛ, వాంతి అతిసారము, శ్వాస, దప్పి, పొట్టపెద్దదియగుట ఈ లక్షణములుకలుగును.

## దూషీభేదేనాన్యాన్ వికారానాహ

మూ. ఉన్మాదమన్యజ్జనయే త్తథాఽన్యదానాహమన్యత్క్షపయేచ్చశుక్రమ్
గాద్గద్య మన్య జ్జనయేచ్చకుష్ఠంతాంస్తాన్వికారాంశ్చబహుప్రకారాన్.

తా:—ఒక్కొకదూషీవిషము ఉన్మాదమును. వేరొకటి కడుపుబ్బరమును; మరియొకటి శుక్ర

మూ. దూషితం దేశకాలాన్నదివాస్వప్నై రభీక్ష్ణశః
యస్మా త్సన్దూషయేద్ధాతూం స్తస్మాద్దూషీవిషం మతమ్. ౪౩

తా:—శరీరమునందువ్యాపించిన విషము దేశము, కాలము, ఆహారములు, పగటినిద్ర మొదలగుకారణములచేత దూషితమై రసాదిధాతువులను దుష్టములుగ జేయును కాబట్టి ఈ విషము దూషీవిషమని చెప్పబడుచున్నది.

దూషీవిషస్యసాధ్యత్వాదికమాహ

మూ. సాధ్య మాత్మవత స్సద్యో యాప్యం సంవత్సరోషితమ్
దూషీ విష మసాధ్యం స్యా త్క్షీణస్యాహితసేవినః. ౪౪

తా:—దూషీవిషము శరీరమునబ్రవేశించినవెంటనే కనుగొనినయెడల ఇంద్రియనిగ్రహము గలవానికి సాధ్యముగనుండును. దూషీవిషము శరీరమున ప్రవేశించి సంవత్సరము గడచినయెడల యాప్యముగనుండును. శరీరబలముక్షీణించి అపథ్యాహారములను సేవించుచుండినయెడల అసాధ్యముగనుండును.

కృత్రిమవిషంద్వివిధమ్

“ ఏకం సవిషం దూషివిషసంజ్ఞం అపర మవిషం తదేవగరసంజ్ఞమ్. ”

సంయోగజశ్చ ద్వివిధం ద్వితీయం విషముచ్యతే
దూషీవిషంతు సవిష మవిషం గర ఉచ్యతే. “ఇతికాశ్యపసంహితాయాం”

తా:—కృత్రిమవిషము రెండువిధములుగనుండును. విషసహితముగనుండునది దూషీవిషమనియు, విషరహితముగనుండునది గరమనియు కాశ్యపసంహితయందు చెప్పబడియున్నది.

దూషీవిషమభిధాయగరందర్శయితుమాహ

మూ. సౌభాగ్యార్థాః స్త్రియస్స్వేదరజోనానాఙ్గజాన్మలాన్
శత్రుప్రయుక్తాంశ్చగరాన్ప్రయచ్ఛ న్త్యన్నమిశ్రితాన్. ౪౫

ఏవంవిధస్య చాన్యస్య వ్యాధే ర్లిఙ్గాని జాయతే. ౪౯

తా:—స్త్రీలు పురుషులను వంచించి వశముచేసికొనుటకై స్వేదము, ఆర్తవము మొదలగు వివిధావయవములందలి మలములను. శత్రువులచేనొసంగబడిన మరికొన్ని పెట్టుమందులను అన్నాదులయందు కలిపి పురుషులకు పెట్టుదురు. అట్టివిషమునకు గరమనిపేరు. అట్టి విషము జీర్ణముగాక శరీరమునందుండుటచే పాండువు, కృశించుట, అగ్నిమాంద్యము, మర్మలయందుబాధ, కడుపుబ్బరము, చేతులయందువాపు, ఉదరవ్యాధి, గ్రహణీరోగము, రాజయక్ష్మ, గుల్మము, ధాతువులు క్షీణించుట, జ్వరము మొదలగు వ్యాధులు ఆయాదోష ప్రకోపము ననుసరించి కలుగుచుండును.

లూతానాంజన్మవిశేషాణాముత్పత్తినిరుక్తిసంఖ్యాదిచాహ

మూ. యస్మాల్లూనం తృణం ప్రాప్తా మునేః ప్రస్వేదబిన్దవః
తేభ్యో జాతాస్తతో లూతా ఇతి ఖ్యాతాస్తు షోడశ. ౫౦

తా:—వసిష్ఠమహర్షియొక్క చెమటబిందువులు కోసినగడ్డిమీదపడి కీటకరూపములుగ నేర్పడినందున లూతలని చెప్పబడుచున్నవి. లూతయనగా సాలెపురుగు.

మూ. విశ్వామిత్రో నృపవరః కదాచిదృషిసత్తమః
వసిష్ఠం కోపయామాస గత్వాఽఽశ్రమపదం కిల. ౫౧

కుపితస్య మునే స్తస్య లలాటా త్స్వేదబిన్దవః
అపతన్దర్శనా దేవ వ్యాధస్తా త్త్రివర్చసః. ౫౨

లూనే తృణే మహర్షేస్తు ధేన్వర్థే సంభృతేఽపిచ
తతో జాతా స్త్విమా ఘోరా నానారూపా మహావిషాః

తాసా మష్టౌ కష్టసాధ్యా వర్జ్యా స్త్వావత్య ఏవహి
తత్ర త్రిమణ్డలాప్రభృతయః కష్టసాధ్యాః, సౌవర్ణికా
ప్రభృతయోఽష్టావసాధ్యాః. ౫౩ "ఇతిసుశ్రుతః"

తా:—విశ్వామిత్రుడు వశిష్ఠునియొక్క ధేనువును బలాత్కారముగ గ్రహించుటకు ప్రియత్నించినపుడు వసిష్ఠుడు కోపపరవశుడగుటచే ముఖమున చెమటబట్టి ఆ స్వేదబిందువులు నందినీధేనువు కొరకు కోసి తెచ్చియుంచిన గడ్డిపైబడి మహావిషముగల అనేకరూపములైన లూతలుగ జనించెనని సుశ్రుతమునందు చెప్పబడియున్నది.

మూ. తాభి ర్దష్టేదంశకోథఃప్రవృత్తిఃక్షతజస్యచ
జ్వరోదాహోఽతిసారశ్చగదాఃస్యుశ్చత్రిదోషజాః. ౫౫
పిటికా వివిధాకారా మణ్డలాని మహాన్తిచ
శోథా మహాన్తో మృదవో రక్తాః శ్యావా శ్చలాస్తథా
సామాన్యం సర్వలూతానా మేత ద్దంశస్యలక్షణమ్. ౫౬

తా:—పై జెప్పబడిన లూతలు కరచినపుడు గాయము కుళ్ళుట, రక్తముకారుట, జ్వరము, మంట, అతిసారము, మరియు సాన్నిపాతికలక్షణములు, బొబ్బలు, పెద్దమచ్చలు, మెత్తగను ఎఱ్ఱగను నల్లగను ఒకచోటనుండి మరియొకచోటికి మారుచుండునట్టి వాపుజనించుట ఈ లక్షణములు సామాన్యముగ కలుగుచుండును.

త్రిమణ్డలాదయోఽష్టౌదూషీవిషాస్తాసాంలక్షణమాహ

మూ. దంశమధ్యేతు యత్కృష్ణం శ్యావం వా జాలకావృతమ్
దగ్ధాకృతి భృశం పాకక్లేద శోథజ్వరాన్వితమ్
దూషీవిషాభి ర్లూతాభి స్తద్దష్టమితి నిర్దిశేత్. ౫౭

తా;—త్రిమండల, శ్వేత, కపిల, పీత, లాలావిష, మూత్రవిష, రక్త, కఠిన అను యెనిమిది లూతలు దూషీవిషలక్షణములు గలవిగనుండును. ఇట్టిలూతలు కరచినపుడుకలుగు లక్షణములు ఈ క్రింద వివరింపబడుచున్నవి. ఈలూతలుకరచినపుడు గాయముయొక్క నడుమ నల్లగగాని బూడిదవర్ణముగగాని కాలినబొబ్బవలెలేచి పైకిఉబికి మధ్యమధ్యను సందులుగలిగి అధికముగపుండై కుళ్ళి వాపు, జ్వరము ఈలక్షణములు కలుగును. ఇట్టిలక్షణములు కలిగియుండునపుడు దూషీయుక్తమగు లూతలుకరచినటుల తెలిసికొనవలయును

సౌవర్ణికాదయోఽష్టావసాధ్యాఃప్రాణహరాస్తాసాంలక్షణమాహ

మూ. శోథా శ్వేతా స్సితా రక్తాః పీతావా పిటికా జ్వరః
ప్రాణా న్తికో భవేద్దాహశ్శ్వాసో హిక్కాశిరోగ్రహః.

తా:—సౌవర్ణికా, లాజవర్ణ, జాలినీ, ఏకపది, కృష్ణా, అగ్నిపక్త్రి, అగ్నికాండ, మాలాగుణి అను నీయెనిమిదిలూతలును ప్రాణహరమగుటచే అసాధ్యములుగనుండును. అట్టిలూతలు కరచినపుడు

మూ. ఆదంశాచ్ఛోణితం పాణ్డు మణ్డలాని జ్వరోఽరుచిః
రోమహర్షశ్చ దాహశ్చాప్యాఖుదూషీవిషార్దితే. ౫౯

తా:—ఎలుకకరచినవెంటనే గాయమునుండి రక్తమువచ్చుట, తెల్లనిమచ్చలుకలుగుట, జ్వరము, అరుచి, గగుర్పాటు, తాపము ఈలక్షణములు గలుగును.

ప్రాణహరమూషకవిషకార్యమ్

మూ. మూర్ఛాఙ్గశోథ వైవర్ణ్య క్లేద శబ్దాశ్రుతిజ్వరాః
శిరోగురుత్వం లాలాసృక్ఛర్దిశ్చాసాధ్యమూషకాత్. ౬౦

తా:—ఆఖువిషము శరీరమునందువ్యాపించినపుడు మూర్ఛ, వాపు, శరీరవర్ణముమారుట, చెమటబట్టుట, చెవులు వినరాకుండుట, జ్వరము, శిరస్సుబరువుగనుంకుట, జొల్లుగారుట, రక్తమువాంతి యగుట యీలక్షణములుకలుగును. ఈలక్షణములుకలిగినయెడల అసాధ్యముగ నుండును.

కృకలాసదష్టస్యలక్షణమ్

మూ. కార్ష్ణ్యం శ్యావత్వ మథవా నానావర్ణత్వమేవచ
మోహోఽథ వర్చసోభేదో దష్టస్య కృకలాసకైః. ౬౧

తా:—తొండ (ఊసరవెల్లి) కరచినపుడు శరీరము నల్లగాని శ్యావవర్ణముగగాని, అనేక వర్ణములుగానియుండుట, మోహము, కొంచెము కొంచెముగ మలము వెడలుట ఈ లక్షణములుకలుగును.

వృశ్చికవిషస్యలక్షణమ్

మూ. దహత్యగ్నిరివాఽఽదౌతు భినత్తీవోర్ధ్వమాశుచ
వృశ్చికస్య విషం యాతి పశ్చాద్దంశేఽవతిష్ఠతే. ౬౨

తా:—తేలుకుట్టినపుడు కుట్టినచోట నిప్పుతో కాల్చినటుల మంటకలుగుట, కుట్టినచోటినుండి విషము శీఘ్రముగ పగులవేసినటుల బాధతో పైకివ్యాపించుట, పిమ్మట కొంతసేపటికి కుట్టినచోటను విషవేగము చేరుట యీ లక్షణములుకలుగును.

అసాధ్యవృశ్చికదష్టస్యలక్షణమ్

కుట్టినచోట మాంసమువిడి మిక్కుటముగు బాధకలిగినను ఆట్టివాడు మృతినొందును.

### కణభదష్టస్యలక్షణమ్

మూ. విసర్పశ్శ్వయథుశ్శూలంజ్వరశ్ఛర్దిరథాపివా
లక్షణం కణభైర్దష్టే దంశశ్చైవావశీర్యతే. ౬౩

తా:—కణితిరిగలుకరచినపుడు విసర్పము, వాపు; నొప్పి; జ్వరము; వాంతి; కుట్టినచోట చీల్పినటులుండుట ఈ లక్షణములుకలుగును.

### ఉచ్చిటిజ్గదష్టస్యలక్షణమ్

మూ. హృష్టలోమోచ్చిటిజ్గేన స్తబ్ధలిజ్గో భృశార్తిమాన్
దష్టశ్శీతోదకేనైవ సిక్తాన్యంగాని మన్యతే. ౬౪

తా:—నిండ్రిగబ్బకుట్టినపుడు శరీరముగగుర్పొడుచుట, లింగము స్తంభించి శుక్రస్ఖలనమగుట, కుట్టినచోట మిక్కుటమైన వేదనకలుగుట. శరీరమంతయు చల్లనీటితోముంచినటుల చల్లగనుండుట ఈలక్షణములు కలుగును,

### సవిష మణ్డూక దష్టస్యలక్షణమ్

మూ. ఏకదంష్ట్రార్దిత శ్శూన స్సరుజః పీతక స్సతృట్
సనిద్రశ్ఛర్దిమా న్దష్టో మణ్డూకై స్సవిషై ర్భవేత్. ౬౫

తా:—విషయుక్తములగు కప్పలు కరచినపుడు నొప్పితోకూడినవాపు, శరీరముపచ్చనగుట; దప్పి, వాంతి, అతినిద్ర ఈలక్షణములుకలుగును. కప్పలు ఒకపక్కనుండు కోరతోడనే కరచును.

### మత్స్యజలూకయోర్విషస్యలక్షణాని

మూ. మత్స్యాస్తు సవిషాః కుర్యు ర్దాహం శోథం జ్వరం తథా
కణ్డూం శోథం జ్వరం కుర్యుస్సవిషాస్తు జలౌకసః. ౬౬

గృహగోధికా శతపద్యోర్విషలక్షణమ్

మూ. విదాహం శ్వయథుం తోదం స్వేదంచ గృహగోధికా
దంశే స్వేదం రుజాం దాహం కుర్యా చ్ఛతపదీవిషమ్. ౬౮

తా:—బల్లులుకరచినపుడు మంట; వాపు; నొప్పి; చెమట ఈలక్షణములుకలుగును. జెర్రి కరచినపుడు కుట్టినచోట చెమట, నొప్పి; మంట ఈలక్షణములు కలుగును.

మశకవిషలక్షణమాహ

మూ. కణ్డూమా న్మశకై రీషచ్ఛోథ స్స్యా న్మన్దవేదనః
అసాధ్య కీటసదృశ మసాధ్యమశకక్షతమ్. ౬౯

తా:...దోమలుకరచినయెడల దురద; కొంచెముగవాపు; మందవేదన ఈలక్షణములుకలుగును. అసాధ్యములగు లూతలతో సమానమైన విషలక్షణములుగల దోమలుకరచినపుడునవియు అసాధ్యములుగ నుండును.

మక్షికాదంశలక్షణమ్

మూ. సద్యః ప్రస్రావిణీ శ్యావా దాహ మూర్ఛా భ్రమాన్వితా
పిటికా మక్షికాదంశే తాసాంతు స్థగికాసుహృత్. ౭౦

తా:—తేనెటీగలు కుట్టినయెడల వెంటనే రక్తముకారుచు శ్యావవర్ణములుగల బొబ్బలుజనించి మంట; మూర్ఛ; జ్వరము ఈ లక్షణములుకలుగును. సుశ్రుతమునందు చెప్పబడిన కాంతారిక; కృష్ణపింగలికా; మధూలికా; కషాయీ; సాలికా లేకస్థగికా అను ఆరు తేనెటీగలలో స్థగిక అనునది ప్రాణములను హరించునదిగనుండును.

వ్యాఘ్రప్రముఖాణాంవిషకార్యమాహ

మూ. చతుష్పాద్భి ర్ద్విపాద్భిర్వా నఖదన్తక్షతఞ్చ యత్
శూయతే పచ్యతే వాఽపి స్రవతి జ్వరయత్యపి. ౭౧

తా:—చతుష్పాదజంతువులు ... నఖదంతక్షతములుచేసినను, ద్విపా

**మూ.** ప్రిభ్రాన్తి స్తాపయుక్తశ్శ్వసన కసనవా న్నేత్రదృ క్పీతమూత్రః
సోన్మాదో బుక్కమానో దశతిచమనుజం మోఽతికాలక్రమేణ
వర్షాకాలేవిషార్తః ప్రభవతివికలోఽసాధ్యతామాప్నుయాచ్చ
ప్రయోవాతప్రధానోఽఖిలమలకలితస్సారమేయేనదష్టః. ౨౨

**తా:**—కుక్క కరచినపుడు భ్రాంతి; తాపము; శ్వాస; కాస; నేత్రములు; మూత్రము పచ్చనగుట యీ లక్షణములుకలుగును. పిమ్మట కొంత కాలమునకు ఉన్మాదముకలిగి కుక్కవలె అరచుచు మనుష్యులను కరచుటకు ప్రారంభించును. వర్షాకాలమునందు శ్వానవిషముచే పీడింపబడినవానికి విషము ప్రకోపమునొంది వాతలక్షణములు అధికముగకలిగినను; త్రిదోషప్రకోపముకలిగినను అసాధ్యముగ నుండును.

## విషోజ్ఝితలక్షణమ్

**మూ.** ప్రసన్నదోషం ప్రకృతిస్థధాతు మన్నాభికామం సమమూత్రవిట్కమ్
ప్రసన్నవర్ణేన్ద్రియచిత్తచేష్టం వైద్యోఽధిగచ్ఛే దవిషం మనుష్యమ్. 23

**తా:**—విషముక్తునికి వాతాదిదోషములు; ప్రకృతి ధాతువులు యివి సామ్యమునకువచ్చి ప్రసన్నములుగనుంచుట; అగ్నిదీప్తికలిగి ఆహారమునందిచ్ఛకలుగుట; మలమూత్రములు క్రమప్రకారము వెడలుట; శరీరవర్ణము; ఇంద్రియములు; మనస్సు; చేష్టలు యివి ప్రసన్నముగనుండుట యీ లక్షణములు కలుగును.

## స్థావరవిషస్యచికిత్సా

**మూ.** స్థావరేణ విషేణార్తం నరం యత్నేన వామయేత్
వమనేన సమం నాస్తి యత స్తస్య చికిత్సితమ్. ౨౪

తిక్తకోశాతకీక్వాథం పిబేన్మధ్వాజ్యసంయుతమ్
కటుకాలాబుమూలంవా తత్పత్రంవా పిబేజ్జలైః
తత్క్షణాద్వమనాద్ధన్తి విషం యోగా ద్విముచ్యతే. ౨౫

**తా :**—స్థావరవిషపీడితునకు కనగొనినవెంటనే వమనముచేయించవలయును, వమనముతో సమానమగుచికిత్స విషమునందు మఱియొకటిలేదు. చేదుబీర స్వరసమునుగాని; కషాయమునుగాని తేనె; నెయ్యి నీటిలోనేని, సావకాశమున వేయించినను, చేదుసొర వేళ్లనుగాని ఆకులను గానినూరి నీటిలోకలిపి త్రాగి

మూ. విషమత్యర్థ ముష్ణఞ్చ కథితం మునిభి ర్యతః
అత స్సర్వవిషే ప్రోక్తః పరిషేకస్తు శీతలః
ఔష్ణ్యా త్తైక్ష్ణ్యా ద్విశేషేణ విషం పిత్తం ప్రకోపయేత్. ౮౬
వమితం సేచయే త్తస్మా చ్ఛీతలేన జలేనచ
పాయయేన్మధుసర్పిర్భ్యాం విషఘ్నం భేషజం ద్రుతమ్. ౮౭

తా:—విషము మిక్కిలి ఉష్ణవీర్యముకలదని మహర్షులు వచించియుండుటచే సమస్త విషములందును చల్లనీటిచే తడుపుట హితకరముగనుండును. విషము ఉష్ణముచేతను, తీక్ష్ణముచేతను విశేషము పిత్తమును ప్రకోపింపజేయును. కావుననే విషార్తుని వమనము చేయించినవెంటనే చల్లనీటిచే తడుపవలయును. పిదప విషఘ్నమైన ఔషధమును తేనె, నెయ్యి వీనితోకలిపి సేవించునట్లు చేయవలయును.

విషేఽమ్లరసప్రయోగః

మూ. భోక్తుమమ్లరసందద్యాచ్చర్వయేన్మరిచానిచ. ౮౮

తా:—విషార్తునికి ఆమ్లరసమును ఆహారముగనొసంగి మిరియములను నమలునటుల చేయవలయును.

మూ. యస్యయస్యచ దోషస్య పశ్యేల్లింగానిభూరిశః
తస్యతస్యౌషధైః కుర్యాద్విపరీత గుణైః క్రియామ్. ౮౯

తా:—విషార్తునియందు గన్పట్టు దోషలక్షణములనుబట్టి తత్తద్దోషహరములగునట్టియు విపరీతగుణములుగలిగినట్టియు చికిత్సలచే నుపచరించవలయును.

విషేలేపః

మూ. మూలత్వక్పత్రపుష్పాణి బీజంచేతి శిరీషతః
గవాంమూత్రేణ సంపిష్టం లేపాద్విషహరం పరమ్. ౯౦

తా:—దిరిశనపుచెట్టుయొక్క వేరు, పట్ట, ఆకులు, పుష్పములు, గింజలు వీనిని గోమూత్రముతోనూరి పైనపూసినయెడల విషదోషము నశించును.

జఙ్గమవిషచికిత్సా సర్పవిషే

మూ. [illegible]

ప్రథమము ఆచార్యమైనదగుటవలన సర్పదూరించిన
వెంట నే మణిమంత్రౌషధములచే చికిత్సించవలయును.

మూ. తణ్డులీయక మూలన్తు పీతం తణ్డులవారిణా
తక్షకేణాపి దష్టంహి నిర్విషం కురుతే నరమ్. ౮౨

తా:—చిట్టిచేరును బియ్యపుకడుగుతోనూరి త్రాగినయెడల తక్షకాదిసర్పముల విషమైనను నిర్విషమగును.

మూ. ఘృత మధు నవనీతం పిప్పలీ శృఙ్గబేరమ్
మరిచమపిచదద్యాత్సప్తమం సైన్ధవఞ్చ
యది భవతి సరోషం తక్షకేణాపి దష్టో-
ఽగద మిహ ఖలు పీత్వా నిర్విష స్తత్క్షణేన. ౮౩

తా:—నెయ్యి, తేనె, వెన్న, పిప్పళ్ళు, శుంఠి, మిరియాలు వీని చూర్ణమును, సైంధవలవణము నొకటిగకలిపి సేవించనయెడల రోషముతోడకఱచిన తక్షకాదులవిషమైనను క్షణకాలమున నిర్విషమగును.

ప్రత్యంఙ్గిరామూలయోగః సర్వవిషే

మూ. మూలం తణ్డులవారిణా పిబతి యః ప్రత్యఙ్గిరాసమ్భవమ్
నిష్పిష్టం శుచి భద్రయోగదివసే తస్యాహిభీతిః కుతః?
దర్పాదేవ ఫణీ యదా దశతి తం మోహాన్వితో మూలతః
పానే తత్ర తథైవ యాతి నియతం వక్త్రం యమస్యాచిరాత్. ౮౪

తా:—తీగదిరిశనపువేరును ఆషాఢమాసమున పుష్యమీనక్షత్రయోగమున గ్రహించి తండులోదకముచేనూరి పానముచేసినవారికి సర్పభయము ఎన్నటికిని కలుగదు. ఒకవేళ పాము దర్పముచేకరచినను పాము మూర్ఛనుపొంది చనిపోవును.

శిరీషభావితమరిచయోగః సర్వవిషే

మూ. శిరీషపుష్పస్వరసే సప్తాహం మరిచం సితమ్
భావితం సర్పదష్టానాం పానే నస్యాఞ్జనే హితమ్. ౮౫

**మూ.** దంశోపరి నిబధ్నీయా త్తత్క్షణా చ్చతురఙ్గులమ్
క్షౌమాదిభి ర్వేణికయా సిద్ధై ర్మన్త్రైశ్చ మన్త్రయేత్
అమ్బువ త్సేతుబన్ధేన స్తభ్యతే విషమంవిషమ్. ౮౬

**తా:**—పాముకరచినవెంటనే గాటుపైన రెండంగుళములు నలగగొట్టి కట్టవలయును. సిద్ధమంత్రిములచే మంత్రించవలయును. ఇట్లుచేయుటచే సేతువువలన జలము స్తంభించినటుల విషము స్తంభించిపోవును,

### నక్తమాలాద్యఞ్జనమ్ విషే

**మూ.** నక్తమాలఫల వ్యోష బిల్వమూల నిశాద్వయమ్
సౌరసం పుష్పమాజంవా మూత్రం బోధన మఞ్జనమ్. ౮౭

**తా:**—కానుగగింజలు, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు, మారేడువేరు, పసుపు, మానిపసుపు, తులసిచిన్నలు వీనిని మేకమూత్రముతో నూరి సర్పదష్టునికి అంజనము వేసినయెడల స్మృతికలుగును.

### వన్ధ్యాకర్కోటకీనస్యమ్ విషే

**మూ.** వన్ధ్యాకర్కోటకీమూలం ఛాగమూత్రేణ భావితమ్
నస్యం కాఞ్జికసమ్మిశ్రం విషోపహతచేతసః. ౮౮

**తా:**—సర్పదష్టునికి ఆగాకరవేరును మేకమూత్రముతో భావనచేసి కాంజికముతో నూరి ముక్కులో పిండినయెడల విషము నశించును.

**మూ.** శ్వేతామూలం శమీమూల మీశ్వరీమూలమేవచ
ఆటాలికా తథా పాఠా పృథక్కష్టకబాన్ధవాః. ౮౯

**తా:**...శ్వేతామూలము (తీగదిరిశనపువేరు), జమ్మివేరు, ఈశ్వరివేరు, దేవదాలి లేక బదనిక, విషబొద్ది ఇవి ఒక్కొకటియే సర్పదష్టమునందు హితమైనవిగనుండును.

నవాడైనను జీవించును.

లాఙ్గలీనస్యమ్ విషే

మూ. జలేనలాఙ్గలీకన్దం నస్యం సర్వవిషాపహమ్. ౯౧

తా:—నాగేటిపణతగడ్డను నీటితో నూరి ముక్కులో పిండినయెడల సర్వవిషమునశించును.

మూ, వారిణాటఙ్కణం పీతమథవాఽర్క స్యమూలకమ్. ౯౨

తా:—టంకణమును గాని, జిల్లేడువేరును గాని నీటితో నూరి త్రాగించినయెడల సర్వవిషము నశించును.

ధూపస్యవిషే

మూ. కపోతవిణ్మర్త్యశిరోరుహాణి సగోవిషాణం శిఖిపిచ్ఛకాగ్రిమ్
యవస్య ధాన్యస్య తుషాశ్చ బీజం కార్పాసజంవాప్యుషితాశ్చ
మాలాః. ౯౩
ఇత్యౌషధీభిః పరికల్పితోత్తమో ధూపోఽగదః స్యాద్భుజగై రముక్తే
గృహే విధేయః కుశలై రనేన నశ్యన్తి సర్పాశ్చ తథాఽఽఖవశ్చ. ౯౪

తా:—పావురపుమలము, మనుష్యుని తలవెంట్రుకలు, ఆవుకొమ్ము, నెమలియీకకన్ను, గోధుమపొట్టు, ధనియాలపొట్టు, పత్తిగింజలు, భగవదారాధనజేసిన పుష్పములు వీనిచే ధూపమువేసిన యెడల సర్వవిషము నశించును. ఈ ధూపము నింటియందు వేసినయెడల సర్పములు యెలుకలు ఇవి నశించును

సాతలాఫేనాఞ్జనమ్

మూ. “సాతలాఫలఫేనేనాఞ్జనం కృత్వా నర్వవిషం నశ్యతి.” ౯౫

తా:—పచ్చబొంత జెముడుగింజను నీటితో చాది ఆ నురుగును. కంటిలో అంజనమువైచిన యెడల సర్వవిషము నశించును.

సర్వవిషే గారుడమన్త్రమాహ

మంత్రః. ఓంనమః ప్రచణ్డగరుడాయ పక్షిరాజాయ విష్ణువాహనాయ విన

... కంప శీఘ్ర
కంప ఆవేశ ఆవేశ ధ్ఢర హే హే శ్రీగరుడాయనమః.

మన్త్రిణానేన మన్త్రిజ్ఞో జలం చులకమాత్రికమ్
సప్తవారాభిజప్తన్తు పాయయే ద్గ్రస్తచేతసమ్. ౯౭
సర్పాదివిషవేగేన సద్యో నిర్విషమాప్నుయాత్
త్రివారమేవం పానీయం పాతవ్యం నపిబేద్యది. ౯౮
ముఖమధ్యే తదా క్షేపః కర్తవ్య స్తజ్జలేనహి
అథవా మస్తకే తస్య తర్జన్యా తాడయే ద్బుధః. ౯౯
త్రివారం మన్త్రపూర్వంతు నిర్విషో భవతి క్షణాత్. ౧౦౦

తా:...పూర్వోక్తసర్పమంత్రముచే పుడిసెడుజలమును యేడుసార్లభిమంత్రించి విషవేగముచే పీడింపబడినవానికి ఆజలమును పానము చేయించవలయును. ఇట్లు మూడుమారులు చేసినచో సర్పవిషమునుండి విముక్తుడగును. విషగ్రస్తుడగురోగి అభిమంత్రితజలమును త్రాగలేనియెడల ఆనీటిని వానిముఖముపై ప్రోక్షించవలయును. లేక పైమంత్రము నుజపించుచు తర్జనివ్రేలుతో వానిశిరస్సుపైకొట్టవలయును ఇట్లు మూడుసారులు చేసినచో రోగివిషవిముక్తుడగును.

మూ. 'ఓంప్లః సర్పకులాయస్వాహా' అనేనమన్త్రేణసప్తవార
మభిమన్త్రితాంమృత్తికాంగృహమధ్యే క్షిపేత్సర్పాః పలాయన్తే, ౧౦౧

తా:—'ఓం ప్లః సర్పకులాయస్వాహా' అను మంత్రముచే మృత్తికను యేడుసార్లుఅభిమంత్రించి ఇంటిలోచల్లినయెడల సర్పములు పలాయనము అగును.

కాలవజ్రనిరసః

మూ. పారదం గన్ధకం తుత్థం టఙ్కణం రజనీసమమ్
దేవదాలీద్రవై ర్మర్ద్యం దినం శుష్కంతుభక్షయేత్. ౧౦౨
కాలవజ్రనిర్నామ రస స్సర్వవిషాపహః
నరమూత్రం పిబేచ్చాను కాలదష్టోఽపి జీవతి ౧౦౩

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, మైలతుత్తము, పొంగించిన వెలిగారము, పసుపు వీనిని

మూ. దూషీవిషార్తం సుస్నిగ్ధ మూర్ధ్వంచాధశ్చ శోధితం
పాయయేద్ అగదం ముఖ్యమిదం దూషీవిషాపహం. ౧౦౪
పిప్పలీ ధాన్యకం మాంసీ లోధ్రి మేలా సువర్చికా
మరిచం వాలకంచైలా తథా కనక గైరికమ్
క్షౌద్రయుక్తః కషాయోఽయం దూషీవిష మపోహతి. ౧౦౫

తా:—దూషీవిషార్తుని తైలాదులచే స్నిగ్ధునిగజేసి వమనవిరేచనములనుచేయించి పిమ్మట పిప్పళ్ళు, ధనియాలు, జటామాంసి, లొద్దుగపట్ట ఏలకులు, సౌవర్చలవణము, మిరియాలు, కురువేరు, పెద్ద ఏలకులు, స్వర్ణగైరికము వీనిని సమభాగములుగగ్రహించికషాయముపెట్టి కొంచెము తేనెకలిపి త్రాగించవలయును. దీనిచే దూషీవిషము నశించును.

కృత్రిమవిషచికిత్సా

మూ. కృత్రిమంతువిషం ఖ్యాతం పక్షా న్మాసా ద్విబాధతే
ఆలస్యం కురుతే జాడ్యం కాసశ్వాసౌ బలక్షయమ్
రక్తస్రావో జ్వరశ్శోఫః పీతచక్షుశ్చ లక్షయేత్. ౧౦౬

తా:—కృత్రిమవిషము శరీరమునప్రవేశించిన పదిహేనుదినములలోగాని నెలదినములలోగాని బాధలు విశేషమాగకలుగును. పనులయందలసత. మొద్దుతనము, కాస, శ్వాస, బలము క్షీణించుట ఊర్ధ్వాధోమార్గములనుండి రక్తముస్రవించుట, జ్వరము, వాపు, నేత్రములు పచ్చనగుట ఈ లక్షణములు కృత్రిమవిషపీడితునికిగలుగును.

శర్కరానువర్ణాదిలేహః

మూ. శర్కరా మధు సంయుక్తం చూర్ణం తాప్య సువర్ణయోః
లేహాద్విప్రశమయత్యుగ్రం నానా యోగకృతం విషమ్. ౧౦౭

తా:—స్వర్ణమాక్షికభస్మము, స్వర్ణభస్మము వీనిని సమభాగములుగగ్రహించి చక్కెర, తేనె వీనితోకలిపి సేవించినయెడల నానాయోగజనితమైనదియు, నుగ్రమైనదియునగు కృత్రిమవిషమునశించును

పుత్రజీవమజ్జయోగః

గ్రాగినయెడల ఎంతతీవ్రమైన కృత్రిమవిషమైనను నశించును.

## గృహధూమాదిఘృతమ్

మూ. గృహధూమం జలైః పిష్ట్వా తణ్డులీ మూలతుల్యకమ్
కల్కాచ్చతుర్గుణాజ్యం ఘృతాత్క్షీరం చతుర్గుణమ్
ఘృతశేషం పచేత్సర్వం పిబేత్సర్వగరాపహమ్. ౧౦౯

తా:—కరిదువ్వ చిర్రివేరు వీనిని సమభాగములుగ గ్రహించి నీటితోనూరి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఆవునెయ్యి, నేతికి నాలుగింతలు ఆవుపాలు గ్రహించి వీనినన్నిటి నొకటిగ చేర్చి ఘృతము మిగులునటుల కాచి వడియగట్టి సేవించినయెడల సమస్తకృత్రిమ విషములు నశించును.

## పారావతామిషాదిహిమమ్

మూ. పారావతామిష సటీ పుష్కరాహ్వాశ్శృతం హిమమ్
గరతృష్ణా రుజా కాస శ్వాస హిధ్మాజ్వరాపహమ్. ౧౧౦

తా;—పావురాయిమాంసము, కచోరాలు, పుష్కరమూలము వీనిని సమభాగములుగ జేర్చి నాలుగింతలు నీరుబోసి కషాయమునుకాచి చల్లార్చి త్రాగినయెడల కృత్రిమవిషములవలన కలిగిన దప్పి నొప్పులు, కాస, శ్వాస, ఎక్కిళ్ళు, జ్వరము ఇవి నశించును.

## గరనాశన రసః

మూ. శుద్ధసూతం మృతం స్వర్ణం సంశుద్ధం హేమమాక్షికమ్
త్రయాణాం గంధకం తుల్యం మర్ద్యాత్కన్యాద్రవైర్దినమ్. ౧౧౧

తచ్చూర్ణం ససితక్షౌద్రం మాషైకం లేహయేత్సదా
వహ్నిమూలం శృతం క్షీరై రను స్యాద్గరనాశనమ్. ౧౧౨

తా;—శుద్ధరసము, స్వర్ణభస్మము, స్వర్ణమాక్షికభస్మము ఇవి ఒక్కొక్కభాగము, శుద్ధగంధకము మూడుభాగములు

మూ. పిచుమన్ద శమీ వట కల్క యుతం క్వథితం జలమాశు విలోడనతః
నఖదన్తవిషాణి నిహన్తి నృణాం విషమాణ్యఖిలాన్యపి సత్యమిదమ్.

తా:—వేపపట్ట, జమ్మిపట్ట, మఱ్ఱిపట్ట వీనిని కల్కముజేసి పైనపూసినను, వీని కషాయముచే కడిగినను నఖదంతవిషములన్నియు నశించును.

## ఆఖువిషచికిత్సా

మూ. ఆగారధూమమఞ్జిష్ఠా రజనీ లవణోత్తమైః
లేపో జయత్యాఖువిషం కోశాతక్యథవా సితా. ౧౧౪

తా:—కరిదువ్వ, మంజిష్ఠ, పసుపు, సైంధవలవణము వీనిని గాని చేదుబీరఆకు, చక్కెర వీనిని గానినూరి యెలుకకరచినచోట లేపముచేసినయెడల ఆఖువిషము వెంటనేనశించును.

మూ. ఉరగేణ వినిర్ముక్తనిర్మోకధూమసేవనాత్
పథ్యాశీ త్రిదినం ధూమో భవే దాఖువిషాపహః. ౧౧౫

తా:—ఆఖువిషార్తుడు పథ్యాహారమును భుజించుచు పాము కుబుసమును మూడుదినములు పొగవేసికొనుచుండినయెడల ఆఖువిషము నశించును అని సారసంగ్రహమునందు చెప్పబడియున్నది.

మూ. కుష్ఠం వచా మదన కోశవతీఫలేన
సంయోజితం తదితి చూర్ణమిదం చతుర్ణామ్
గోమూత్రపీత మఖిలాఖువిషం నిహన్తి
కోశాతకీక్వథన మాపిబతోఽథవాపి. ౧౧౬

తా:—చెంగల్వకోష్టు, వస, మంగకాయ, చేదుబీర వీనిని సమానభాగములుగగ్రహించి చూర్ణముచేసి ఆ చూర్ణమును నాలుగింతల గోమూత్రముతో కలిపి త్రాగినయెడల సమస్తమైన యెలుకల యొక్క విషము నశించును. లేక చేదుబీర స్వరసమును గాని కషాయమును గాని త్రాగించినను ఆఖువిషము నశించును.

మూ. తులసీరసేన గోద న్తశిలాభ్యాం క్షురేణప్రచ్ఛిద్య లేపఃకార్యో విషంనశ్యతి.

మూ. అథవా చిత్రమూల-చూర్ణం తైలే విపాచ్య మస్తకే క్షురేణ
ప్రచ్ఛిద్య శిరసి (బ్రహ్మరన్ధ్రే) మర్దనం కృత్వాఽఽఖువిషంనశ్యతి. ౧౧౮

తా:—చిత్రమూలచూర్ణమును నువ్వులనూనెతో వైచి కాచి శిరస్సున బ్రహ్మరంధ్రమునందు కత్తితో కొంచెముగగీచి అచట మర్దనము చేసినయెడల ఆఖువిషము నశించును.

మూ. చిఞ్చాఫలసమాయుక్తం గృహధూమం పలార్ధకమ్
పురాణాజ్యేన సప్తాహం లిహేచ్చాఖువిషం హరేత్. ౧౧౯

తా:—చింతపండు పాతికపలము, కరిమువ్వ పాతికపలము ఈరెంటినిగ్రహించి మర్దించి పనునాలుగు మాత్రలను చేసి పురాణఘృతముతో కలిపి ప్రాతస్సాయంకాలములందు సేవించవలయును. ఇట్లు యేడుదినములు సేవించినయెడల ఆఖువిషము నశించును.

ఆఖువిషాన్తకరసః

మూ. రసం గన్ధం విషం చైవ తూర్యమణం టఙ్కరోహిణీ
పునర్నవార సైర్మర్ద్యం గోమూత్రేచ ద్విగుఞ్జకమ్. ౧౨౦

పిబేదాఖువిషార్తానాం సర్వం హరతి తద్విషమ్
విషదష్టోద్భవా నన్యాన్ న్యాదాఖువిషాన్తకః. ౧౨౧

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, శుద్ధిజేసినవాభి, శుంఠి, పిప్పళ్లు, మిరియాలు, పొంగించిన వెలిగారము, కటుకరోహిణి వీనిని సమభాగములుగగ్రహించి గలిజేరుస్వరసముచేమర్దించి రెండుగురిగింజల యెత్తు మాత్రలుచేసి గోమూత్రానుపానముతో సేవించినయెడల ఆఖువిషము నశించును. ఈయౌషధము ను మూడుదినములును త్రిమే గోమూత్రానుపానముతో నొసంగుము పథ్యమునందు పెసరపప్పు, ఉసిరిక వరుగుపచ్చడి, ఆవుపాలు వీనినిమాత్రము ఒసంగుట సంప్రదాయమై యున్నది. ఈయౌషధము ఆఖువిష మునేగాక జంగమవిషములనన్నిటిని నశింపజేయును.

ఆఖువిషే లేపః

మూ. రస గన్ధ నిశా బన్ధు గృహధూమ శిరీషజమ్
బీజం దినకరక్షీరై ర్మర్దయిత్వా విలేపయేత్
విశేషాన్మూషకవిషం హన్యాదన్యాన్విషోద్భవాన్. ౧౨౨

ఈ లేపము ఆఖువిషమునందు విశేషముగ పని చేయును.

## వృశ్చికవిషచికిత్సా జీరకాది లేపః

మూ. జీరకస్యకృతః కల్కః ఘృతసైన్ధవసంయుతః
సుఖోష్ణో మధునా లేపో వృశ్చికస్య విషం హరేత్. ౧౨౩

తా:—తేలుకరచినచోట జిలకర, సైంధవలవణము వీనిని నూరి కొంచెము నేతిని కలిపి ఉడికించి అందు తేనెను జేర్చి సుఖోష్ణముగ లేపముజేసినచో వృశ్చికవిషము నశించును.

మూ. గన్ధమాఘ్రాయ మృదితం సూర్యావర్తదలస్యతు
వృశ్చికేన నరో విద్ధః క్షణాద్భవతి నిర్విషః. ౧౨౪

తా:—పొద్దుహాదుపుచెట్టు ఆకును నలిపి వాసనచూచినయెడల వృశ్చికవిషార్తుడు వెంటనే నిర్విషుడగును. అని భావ ప్రకాశయందు చెప్పబడియున్నది.

మూ. యః కాసమర్దపత్రిం వదనే నిక్షిప్య కర్ణఫూత్కారమ్
మనుజో దదాతి శీఘ్రం జయతి విషమాశు వృశ్చికానాంసః. ౧౨౫

తా:—కసివెందఆకును నోటిలోవైచికొని నమలి తేలుకుట్టినవానియొక్క చెవిలోనూదినయెడల వృశ్చికవిషము శీఘ్రముగ నశించును. అని బృందమాధవమునందు చెప్పబడియున్నది.

మూ. అజాక్షీరేణ సంపిష్టా శిరీషఫలమిశ్రితా
ఉపకుల్యా విషం హన్తి వృశ్చికస్య ప్రలేపతః. ౧౨౬

తా:—దిరిశెనపుగింజలు, పిప్పళ్ళు వీనిని మేకపాలతోనూరి తేలుకుట్టినచోట పూసినయెడల వృశ్చికవిషము వెంటనే నశించును.

మూ. కార్పాసపత్రైః స్నుపిష్టైః రాజ్యలేపో విషాపహః
వృశ్చికస్యాథవా వత్సనాగలేపః ప్రశస్యతే. ౧౨౭

## మనశ్శిలాదిగుటికా

**మూ.** మనశ్శిలా కుష్ఠ కరఞ్జబీజ శిరీష కాశ్మీరభవై స్సమాంశైః
వినిర్మితాఽఽస్యే విధృతాచ లిప్తః సంహారిణీ వృశ్చికవైకృతస్య. ౧౨౮

తా:—మనశ్శిల, చెంగల్వకోష్టు, దిరిశెంపు గింజలు, కానుగగింజలు, కుంకుమపువ్వు, పెద్ద మ్మిడుకాయ వీనిని సమభాగములుగ గ్రహించి నీటితోనూరి మాత్రలు చేసి నోటిలోనుంచుకొని రసమును మ్రింగినను, మాత్రను నీటితోనూరి కుట్టినచోట పూసినను వృశ్చికవిషము నశించును.

## మాతులుఙ్గమూలప్రయోగః

**మూ.** మాతులుఙ్గస్య మూలంతు రవివారే సముద్ధరేత్
ఉత్తరాభిముఖేనైవ హ్రీమన్త్రోచ్చారణాత్స్పృశేత్. ౧౨౯

వామాఙ్గే దక్షిణే దష్టే వామదష్టేచ దక్షిణే
సప్తధా మార్జనేనైవ విషం వృశ్చికజం హరేత్. ౧౩౦

తా:—మాజీఫలము చెట్టుయొక్క వేరును, ఆదివారమునాడు ఉత్తరాభిముఖుడై 'ఓం హ్రీం' అను హ్రీం మంత్రోచ్చారణ చేయుచు గ్రహించి ఉంచుకొనవలయును. తేలు కుడిప్రక్కనకుట్టినయెడల వామభాగమునను, యెడమప్రక్కనకుట్టినయెడల దక్షిణభాగమునను పై వేరుతో యేడుసారులు మార్జనము చేసినయెడల వృశ్చికవిషము వెంటనే నశించును.

## శ్వేతపునర్నవాయోగః

**మూ.** శ్వేతం పునర్నవామూలం రవివారే సముద్ధరేత్
కార్పాసమూలం చర్విత్వా విషం వృశ్చికజం హరేత్. ౧౩౧

తా:—తెల్లగలిజేరువేరును ఆదివారమురోజున గ్రహించి పైవిధముగ చేసినను, వృశ్చికవిషము నశించును. ప్రత్తిచెట్టువేరును తేలుకుట్టినవాని చేత నమలించినను వృశ్చికవిషము నశించును.

## హంసపదీమూలయోగః

**మూ.** గ్రాహ్యం హంసపదీమూలం ప్రాతరాదిత్యవాసరే

వృశ్చికవిషే మన్త్రవిధిః-ఓంషః ఫట్ స్వాహా, అనేన మన్త్రేణాపో మార్జయేత్

అన్యో మన్త్రః:- "ఆదిత్యరథవేగేన విష్ణుబాణబలేనచ
గరుడపక్షనిపాతేన భూమ్యాం గచ్ఛ మహావిష" ఇతిమంత్రః.

ఈ మంత్రములను సిద్ధిపొందినవాడు జలమును మంత్రించి నేలుకుట్టినవానిపై మార్జనము చేసిన ను వృశ్చికవిషము నశించును.

జైపాలవ్రియోగః వృశ్చికవిషే

మూ. పానీయపిష్ట జేపాలకల్కలేపేన సర్వథా
విషం వృశ్చికవిద్ధస్య భస్మీభవతి తత్క్షణాత్. ౧౩౩

తా:—నేపాళపుగింజను నీటితో నూరి కుట్టినచోట పూసినయెడల వృశ్చిక విషము వెంటనే నశించును.

నవసాగరాది లేపః

మూ. నవసాగర హరితాలే పిష్టే తోయేన లేపనాద్దంశే
తత్క్షణమేవహి జయతే వృశ్చికవిద్ధస్య దుర్ధరక్ష్వేడమ్. ౧౩౪

తా:—నవాసారము, హరిదళము వీనిని నీటిలో నూరి కుట్టినచోట పూసినయెడల వెంటనే వృశ్చికవిషము యెంతక్రూరమైనదైనను నశించును.

ఉల్లీపాషాణలేపః

మూ. ఉల్లీపాషాణ మాదాయ నిమ్బునీరేణ సంయుతమ్
దంశస్థానే లేపనంస్యా ద్విషం వృశ్చికజం హరేత్. ౧౩౫

తా:—ఉల్లిపాషాణమును నిమ్మకాయరసముతో నూరి కుట్టినచోట పూసినయెడల వృశ్చికవిషము వెంటనే నశించును-

కీటజలౌకాదివిషచికిత్సా

మూ. కటభ్యర్జున శైరీష శేలు క్షీరిద్రుమత్వచామ్

... మఱ్ఱి, రావి, అత్తి, జువ్వి గంగరావి వీని పట్టలయొక్క కషాయముగాని, కల్కముగాని, చూర్ణముగాని కీటలూతాదుల విషములను హరించును అని బృందమాధవమున చెప్పబడియున్నది. అనగా కషాయముచేకడిగినను, కల్కమును పూసినను, చూర్ణమును సేవించినను కీటలూతాది విషప్రాణులు నశించును.

## దశాంగాగదమ్

**మూ.** వచా హిఙ్గు విడంగాని సైన్ధవం గజపిప్పలీ
పాఠా ప్రతివిషా వ్యోషం కశ్యపేన వినిర్మితమ్. ౧౩౭
దశాఙ్గ మగదం పీత్వా సర్వకీటవిషం జయేత్
కీటదష్టక్రియా స్సర్వా స్సమానా స్స్యు ర్జలౌకసామ్. ౧౩౮

**తా:**—వస, ఇంగువ, వాయువిడంగములు, సైంధవలవణము, గజపిప్పళ్ళు, విషబొద్ది, అతివస, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు ఈపదిద్రవ్యములను చూర్ణముగగాని, కల్కముగగాని, కషాయముగగాని సేవించినయెడల సమస్తకీటవిషములును నశించును. ఈయోగము కశ్యపునిచే నిర్మింపబడినది. జలగలు కరచినపుడును కీటలూతాదులకుచేయు చికిత్సలనే జేయవలయును.

## వరటీవిషచికిత్సా

**మూ.** మరీచం నాగరోపేతం సిన్ధుసౌవర్చలాన్వితమ్
ఫణివల్లీరసై ర్లేపా ధ్నన్తి తద్వరటీవిషమ్. ౧౩౯

**తా:**—మిరియాలు, శుంఠి, సైంధవలవణము, సౌవర్చలవణము వీనిని తమలపాకురసముచేనూరి పైనపూసినయెడల కందిరీగలు మొదలగువానివిషము నశించును–

## లూతాదివిషచికిత్సా

**మూ.** రజనీద్వయ మఞ్జిష్ఠా పతఙ్గ గజకేసరైః
శీతామ్బుపిష్టైః రాలేపస్సద్యో లూతావిషాపహః. ౧౪౦

**తా:**—పసుపు, మానిపసుపు, మంజిష్ట, హరిచందనము, నాగకేసరములు వీనిని చల్లనీటితో నూరి పైనపూసినయెడల వెంటనే లూతాదివిషములు నశించును–

## గిరికర్ణ్యాదిలేపః

గలిజేరు, వెలగవేరు, దిరిశినపువేరు వీనినన్నిటినిగాని యథాలాభముగ కొన్నిటినిగాని నీటితో నూరి పైనపూసినయెడల లూతాదివిషములు నశించును.

## మణ్డూకవిషచికిత్సా

మూ. శిరీషబీజైః కులిశద్రుమస్య క్షీరేణ పిష్టైః కృతలేపనానామ్
విషం వినాశం వ్రజతి క్షణేన మణ్డూకదంశప్రభవం నరాణామ్. ౧౪౨

తా:—దిరిశినపుగింజలను బొంతజెముడుపాలతో నూరి పైనపూసినయెడల కప్పకరచుటవలన గలిగినవిషము క్షణములో నశించును.

## భృఙ్గీమత్స్య విషచికిత్సా

మూ. కృష్ణవేత్రస్య నిష్క్వాథే కల్కే ఘృతనిమిశ్రితః
భృఙ్గీమత్స్యవిషం హన్తి ధూమో వా బర్హిపక్షజః. ౧౪౩

తా:—నల్లని పేముపట్ట కషాయమునందు ఆపట్టయొక్క కల్కమును ఘృతమును కలిపి త్రాగినను, నెమలియీకలను పొగవైచినను భృంగీమత్స్యమువలన గలిగిన విషము నశించును.

## శతపదీవిషచికిత్సా

మూ. లేపః ప్రదీపతైలస్య ఖర్జూరవిషనాశనః
హరిద్రాద్వయలేపో వా సగైరికమనశ్శిలః

తా:—మండుచుండెడి దీపములోని చమురును పూసినను, పసుపు, మ్రానిపసుపు, కావిరాయి, మణిశిల వీనినినూరి పూసినను జెఱ్ఱివిషము, తేలువిషము నివినశించును.

## భ్రమరవిషచికిత్సా

మూ. నాగరం గృహకపోతపురీషం బీజపూరకరసో హరితాలమ్
సైన్ధవఞ్చ వినిహన్తి విలేపాదాశు భృఙ్గజనితం విషమేతత్. ౧౪౫

పిపీలికాదివిషచికిత్సా

మూ. పిపీలికాభి ర్దష్టానాం మక్షికామశకై స్తథా
గోమూత్రేణ వరాలేపః కృష్ణవల్మీకమృత్కృతః

తా;—కరక, తాడి, ఉసిరికలను గోమూత్రముతోనూరి పైనపూసినను నల్లనిపుట్టమట్టిని పైనపట్టువేసినను చీమలు, ఈగలు, దోమలు మొదలగువాని విషము నశించును.

మక్షికాపిటకావిషచికిత్సా

మూ. సోమవల్కా-ఽశ్వకర్ణశ్చ గోజిహ్వా హంసపద్యపి
రజన్యౌ గైరికం లేపో మక్షికాపిటకాపహః ౧౪౭

తా:—తెల్లతుమ్మ, మద్ది, యెద్దునాలికాకు, హంసపాదిఆకు, పసుపు, మానిపసుపు, కావిరాయి వీనిని నీటితో నూరి లేపము చేసినయెడల తేనెటీగలు కరచుటవలనగలుగు దద్దులు నశించును.

శ్వానవిషచికిత్సా

మూ. కాకోదుమ్బరికా మూలం ధత్తూరఫలసంయుతమ్
పీతం తణ్డులతోయేన సారమేయవిషాపహమ్. ౧౪౮

తా:—బిప్పమేడివేళ్ళు, ఉమ్మెత్తకాయ వీనిని కడుగునీటితో నూరి వడబోసి త్రాగినయెడల పిచ్చికుక్క విషము నశించును.

మూ. కారస్కరఫలం సేవ్యం క్రమవృద్ధం దినేదినే
సారమేయవిషం హన్తి మాసేన నహి సంశయః. ౧౪౯

తా:—శుద్ధిజేసిన ముష్టివిత్తనముల చూర్ణమును క్రమముగా మోతాదు తగినటుల వృద్ధిజేయుచు మాసమురోజులు సేవించవయెడల పిచ్చికుక్క విషము నిస్సంశయముగ నశించును-

మూ. పిష్ట్వాఽపామార్గమూలన్తు కర్షైకం మధునా లిహేత్
శ్వదంష్ట్రాజం విషం హన్యా త్కుమారీదల సైన్ధవమ్
దంశస్థానే బన్ధయేత్తు త్రిదినాన్తే సుఖావహమ్. ౧౫౦

తా:—ఉత్తరేణువేరును చూర్ణించి కర్షప్రమాణము చూర్ణమును తేనెతో కలిపి ప్రాతస్సా

భుజించు మండవలయును-

మూ. కస్తూరీబబ్బూలపత్రరసోగోఘృతేనపానే దేయఃశునోవిషంనశ్యతి, ౧౪౧

తా:—కస్తూరి తుమ్మాకురసమునందు ఆవునేతినిజేర్చి పానముజేయించినయెడల శ్వానవిషము నశించును.

మూ. అథవాశతావరీమూలరసోగోదుగ్ధేనసహాపానే దేయఃశునోవిషంనశ్యతి.

తా:—పిల్లిగడ్డల స్వరసమునందు కొంచెము ఆవుపాలనుజేర్చి త్రాగించినయెడల శ్వానవిషము నశించును-

కుక్కుటవిష్ఠాదిలేపనిశ్వానవిషే

మూ. శ్వానదంష్ట్రావిషం హన్తి లేపః త్కుక్కుటవిష్ఠయా
గుడతైలార్కదుగ్ధంవా లేపాచ్ఛ్వానవిషం హరేత్. ౧౪౩

తా:—కుక్కకరచిన గాటుమీద కోడిమలమును రాచినను, బెల్లము, నూనె, జిల్లేడుపాలు ఈ మూటినికలిపి నూరి లేపముచేసినను శ్వానవిషము నశించును.

రోగోన్మాదశ్వానవిషచికిత్సా

మూ. తైలంతిలానాం పలలం గుడశ్చ క్షీరం తథార్కం సమమేవపీతమ్
ఆలర్కముగ్రం విషమాశు హన్తి సద్యోభవం వాయురివాభ్రవృన్దమ్-

తా:—నువ్వులనూనె, మాంసము, బెల్లము, జిల్లేడుపాలు వీనిని సమభాగములుగగ్రహించి సేవించినయెడల పిచ్చికుక్కవిషము నశించును.

స్థావరజఙ్గమవిషసామాన్యచికిత్సా

మూ. సైన్ధవం మరిచం తుల్యం నిమ్బబీజం సమీకృతమ్
మధు సర్పిర్యుతం హన్తి విషం స్థావరజఙ్గమమ్. ౧౪౫

తా:—సైంధవలవణము, మిరియాలు వీనిని సమభాగములుగగ్రహించి నూరి తేనె, నెయ్యి వీనితో కలిపి సేవించినయెడల స్థావర జంగమవిషములు నశించును.

తా:—కరిదువ్వ, గుగ్గిలము, పెన్నేరుగడ్డ, గ్రంధితగరము, చిరిసివేళ్ళు వీనిని సమభాగములు గ్రహించి ఆవు పంచితముతో నూరి మాత్రలుచేసి బలానుసారముగ సేవించినయెడల స్థావరజంగమ విషములన్నియు నశించును.

మూ. మయూరపిచ్ఛేనచ తణ్డులీయకం కాకాణ్డయుక్తం ప్రపిబేదనల్పమ్.
విషాణిచ స్థావరజఙ్గమాని సోపద్రవాణ్యప్యచిరేణ హన్తి. ౧౫౮

తా:—నెమలియీకలభస్మము, చిరిసివేళ్ళస్వరసము, కాకిగుడ్డులోని ద్రవము వీనిని ఒకటిగ కలిపి త్రాగినయెడల ఉపద్రవములతో కూడిన స్థావరజంగమ విషములన్నియు నశించును.

## ప్రాచేతసం చూర్ణమ్

మూ. సప్తపర్ణా త్వక్కుటజా త్వనిమ్బాద్భామయోశీరనతాని తార్క్ష్యమ్
రోధ్రం విదధ్యాన్నవమం నవాఙ్గం ప్రాచేతసంచూర్ణముదాహరన్తి.

లోహేఽథహైమేత్వథ రాజతేవా స్థితం సదా సద్మని భూపతీనామ్
క్షౌద్రేణ లీఢం సచరాచరాణి విషాణి హన్యాద్భువిమానవానామ్.

తా:—ఏడాకులపొన్నపట్ట, కొడిశపాలపట్ట, వేపపట్ట, తంగముస్తలు, చెంగల్వకోష్టు, వట్టివేరు, గ్రంథితగరము, స్వర్ణమాక్షికభస్మము, లొద్దుగపట్ట ఈ తొమ్మిదివస్తువులను సమభాగములుగ్రహించి స్వర్ణమాక్షికముతప్ప తక్కినవానిని సూక్ష్మచూర్ణముచేసి అందు స్వర్ణమాక్షికభస్మముకలిపి లోహపాత్రయందుగాని స్వర్ణపాత్రయందుగాని రజతపాత్రయందుగాని ప్రభువులవద్ద నుంచుకొనవలెను. దీనిని బలానుసారముగ తేనెతో కలిపి సేవించినయెడల స్థావరజంగము విషములన్నియు నశించును. దీనిని ప్రాచేతసచూర్ణమందురు. ఈ యౌషధమును ప్రభువు గృహములందుంచవలయునని చెప్పుటకు ప్రభువులకు "విశేషాద్విషతో భయం" అని వాగ్భటుడు చెప్పినట్లు ఈ గ్రంథకర్తయు వచించెను.

## శ్లేష్మాతకాద్యగదః

మూ. శ్లేష్మాతకత్వక్కపకం గుడూచీ నృపద్రుమత్వగ్బృహతీద్వయఞ్చ
ఏషోఽగద స్సర్వవిషాణి హన్యాదాస్తీకనామ్నా మునినా ప్రదిష్టః. ౧౬౧

తా:—ఇరికిచెట్టుపట్ట, తెల్లఉత్తరేణువేరు, తిప్పతీగ, రేలపట్ట, వాకుడు, ములక వీనిని సమభాగములుగ్రహించి

## కృకలాసపదబన్ధనమ్

మూ. కృకలాసపదం యస్తు సితవస్త్రేణ వేష్టయేత్
బాహౌ బధ్వా విషం హన్తి విషంభుక్త్వా నబాధతే. ౧౬౧

తా:—తొండకాలును తెగగొట్టి తెల్లనిగుడ్డపేలికతో చుట్టి రెట్టకుకట్టినయెడల విషదోషము నశించును. దీనిని రెట్టకుకట్టుకొనియుండినపుడు విషమును భుజించినను బాధించదు.

## వృశ్చికాద్యపసారణమ్

మూ. యఃపిబతి పుష్యదివసే జలపిష్టం సితపునర్నవామూలమ్
తత్సన్నిధౌ నవర్షం వృశ్చికభుజగాః ప్రసర్పన్తి. ౧౬౨

తా:—పుష్యమీనక్షత్రమునందు తెల్లగలిజేరువేరును నీటితో నూరి యెవడుత్రాగునో ఆదినము మొదలు ఒక సంవత్సరకాలము తేళ్ళుపాములు వాని సమీపమునకుకూడ రాజాలవు.

మూ. మసూరం నిమ్బపత్రాభ్యాం పిబేన్మేషగతే రవౌ
అబ్దమేకం నభీతిస్స్యా ద్విషార్తస్య నసంశయః. ౧౬౩

తా:—మేషసంక్రమణమునాడు ఒక మసూరము గింజను రెండువేపాకులతో నూరి మాత్రజేసి మ్రింగి కొంచెము నీరుత్రాగినయెడల ఒక సంవత్సరకాలము విషభయములేకుండును.

## గరుడాఞ్జనమ్

మూ. సూతంచూర్ణమగారధూమ మమలం ప్రత్యేకగద్యాణకమ్
ధత్తూరస్య రసేన మర్దితమలం పశ్చాచ్ఛుతం భాసురమ్. ౧౬౪

1 { నేపాలం మరిచం చతుశ్శతయుతం వాతారిబీజంచ షట్-
పంక్తిం తం శుభఖల్వగం దృఢతరై ర్జమ్బీర నీరైర్వరైః. ౧౬౫

కుర్యాన్మాషవదాకృతించవటికాం ఛాయాసు శుష్కీకృతామ్
రాత్రిన్ద్వం గ్రహసర్పసంధి సకలం శీతజ్వరం దుర్ధరమ్. ౧౬౬

సన్నేత్రాంజనమాత్రకంచ భువనేచాజీర్ణదోషాపహమ్
నశ్యన్తి ప్రబలం మహాగుణయుతం శ్రీపూజ్యపాదోదితమ్. ౧౬౭

తా:—ఇంగిలీకము, కరిదువ్వ, పచ్చకర్పూరము వీనిని ప్రత్యేకముగ గద్యాణమువంతున గ్రహించి ఉమ్మెత్తాపరసముతో మర్దించి కూడుకొని అందు చెంగల్వకోష్టు చూర్ణము నూరుగద్యాణములు, తామ్రభస్మము నూరు గద్యాణములు, మిరియములు నాలుగువందలు, ఆముదపుగింజలలోనిపప్పులు అరువది యు గ్రహించి అన్నిటికొకటిగ ఖల్వమునందుంచి నిమ్మపండ్లరసముచే మర్దించి మినపగింజలంతమాత్రలు జేసి నీడను ఆరనిచ్చి చూర్ణముచేసిగాని నీటితోచాదిగాని అంజనమువైచినమాత్రమున రేచీకటి, గ్రహబాధ, సర్పవిషము, సంధిగతవాతవ్యాధులు, తీవ్రమైన శీతజ్వరము, అజీర్ణదోషము ఇవి నశించును. ఈ యోగము పూజ్యపాదులచే చెప్పబడినది.

ఈ యోగమునందు ముఖ్యముగ "సూతం చూర్ణం" అనుచోట ఇంగిలీకమును గ్రహించవలెను 'చూర్ణపారద' శబ్దమునకు హింగుళమని అర్థము చూర్ణశబ్దమునకు సున్నమునిగ్రహించరాదు. పాఠాంతరమందుండినటుల జేపాలం, అని గ్రహించినచో దంతీబీజములని అర్థము. గరుడాంజనములలో దంతీబీజమును ఎచ్చటను చెప్పియుండలేదు. 'నేపాలం' అని గ్రహించినచో తామ్రభస్మము యుక్తముగనుండును.

## మృత్యుచ్ఛ్రిఘృతమ్

మూ. అభయాం రోచనాం కుష్ఠ మర్కపుష్పం తథోత్పలమ్
నల వేతస మూలాని సరలం సురసాం తథా. ౧౬౭

సకలింగాం సమఞ్జిష్ఠా మనన్తాఞ్చ శతావరీమ్
శృంగాటకం సమంగాఞ్చ పద్మకేసర మిత్యపి. ౧౬౮

కల్కీకృత్య పచేత్సర్పిః పయో దద్యాచ్చతుర్గుణమ్
సమ్యక్పక్వేఽవతీర్ణేచ శీతే తస్మిన్వినిక్షిపేత్. ౧౬౯

సర్పిస్తుల్యం భిషక్క్షౌద్రం కృతరక్షం నిధాపయేత్
విషాణి హన్తి దుర్గాణి గరదోషకృతానిచ. ౧౭౦

స్పర్శాద్ధన్తి విషం సర్వం గరైరుపహతత్వచమ్
సంయోగజం తథా కణ్డూం మాంససాదం విసంజ్ఞతామ్ ౧౭౧

నాశయే దఞ్జనాభ్యఙ్గ పాన వస్తిషు యోజితమ్
సర్పకీటాఖులూతాది దష్టానాం విషహృత్పరమ్. ౧౭౨

తా:—కరకపలుపు, వెదురుప్ప, చెంగల్వకోష్టు, జిల్లేడుపూలు, కలువపూలు, వట్టివేరు, ప్రబ్బలివేరు, దేవదారు, తులసి, కొడిశపాలగింజలు; మంజిష్ఠ, పెద్దసుగంధిపాల, పిలిగడలు, పరికెగడ్డ,
మంజిష్ఠ

గట్టి చల్లారినపిమ్మట సిద్ధమైన ఘృతమునకు సమముగ తేనెనుకలిపి భద్రపరచవలయును. దీనిని సేవించుటవలన దుస్తరమైనవిషములు పెట్టుమందులు మొదలగునవి నశించును. దీని శరీరముపై రాచినయెడల గరదోషమువలనగలిగిన చర్మవికారములు నశించును. దీనిని అంజన; అభ్యంగ, పాన, వస్తికర్మలయందుపయోగించినయెడల కృత్రిమవిషము, చీకట్లు క్రిమ్మిపట్లుండుట, దురద, మాంసక్షైణ్యము, స్మృతిలేకుండుట, సర్పకీటాఖు లూతాదివిషములు ఇవి నశించును.

## విషేపథ్యాపథ్యం

మూ. శాలయష్షష్టికాశ్చైవ కోరదూష్య ప్రియఙ్గవః
ముద్గా హారేణవ స్తైలం సర్పిశ్చాపి నవం క్వచిత్. ౧౭౪
వార్తాకం కులకం ధాత్రీ జీవన్తీ తణ్డులీయకమ్
భోజనార్థే విషార్తానాం హితం పటుషు సైన్ధవమ్. ౧౭౫
విరుద్ధాధ్యశనక్రోధ క్షుద్భయాయాస మైథునమ్
వర్జయే ద్విషముక్తోఽపి దివాస్వప్నం విశేషతః. ౧౭౬

## ఇతియోగరత్నాకరే మధ్యమఖణ్డః.

టీ:—శాలిధాన్యము, షష్టికధాన్యము, అరికలు, కొఱ్ఱలు, పెసలు, పెద్దశనగలు, అప్పుడుతీసిననూనె, సద్యోఘృతము, పురాణఘృతము, వంకాయలు, పొట్లకాయలు, ఉశిరికవరుగు, పాలకూర, చిర్రికూర, సైంధవలవణము వీనిని విషార్తులకు ఆహారమునందుపయోగించుట హితకరము. విరుద్ధపదార్థములు, అధ్యశనము, క్రోధము, క్షున్నిగ్రహము, భయము, ఆయాసము, మైథునము, పగటినిద్ర ఇవి విషార్తులకేగాక విషముక్తులకును అపథ్యములగునుండును.

ఇట్లు—శ్రీసింహపురీ మధ్యవిద్యోతమాన భైషజ్యాలయాధ్యక్ష, స్వీయాయుర్వేద వైద్యశాలా ప్రధాన చికిత్సక, ఆయుర్వేదభూషణ, భిషగ్వరేత్యాది బిరుదాంచిత శ్రీమాన్ పండిత యేటూరు శ్రీనివాసాచార్య విరచిత 'అమృతకర' మను యోగరత్నాకరాంధ్రవ్యాఖ్యయందు శూల, పక్తిశూల, ఉదావర్త, ఆనాహ, గుల్మ. హృద్రోగ, మూత్రకృచ్ఛ్ర, మూత్రాఘాత, అశ్మరీ, ప్రమేహ, మధుమేహ, ప్రమేహపిటిక, మేదోరోగ, ఉదర, శోథ; వృద్ధి, గలగండ; గండమాల, అపచీ, గ్రంథి, అర్బుద, శ్లీపద, విద్రధి, వ్రణశోథ, భగ్నవ్రణ, నాడీవ్రణ. స్నాయుకవ్రణ, భగందర, ఉపదంశ, శూకదోష, కుష్ఠ, శీతపిత్త, ఉదర్ద, ఉత్కోఠ, అమ్లపిత్త, విసర్ప, విస్ఫోట, మసూరికా, క్షుద్రరోగ, ఆస్యరోగ కర్ణరోగ, నాసారోగ, అక్షిరోగ, శిరోరోగ, స్త్రీరోగ, బాలరోగ, విషాధికారములను వ్యాధులయొక్క నిదాన లక్షణ చికిత్సాపథ్యా

## వాజీకరణద్రవ్యస్యలక్షణమ్

మూ. యద్ద్రవ్యం పురుషం కుర్యాద్వాజీవత్సురతక్షమమ్
తద్వాజీకరణ మాఖ్యాతం మునిభి ర్భిషజాం వరైః. ౧

తా:—వాజీకరణమనగా యే ద్రవ్యము తనయొక్క గుణములచే పురుషుని సురతమునందు అశ్వమువలె ప్రవర్తింపజేయునో నయ్యది వాజీకరణమని ఋషులువచించిరి.

## క్లైబ్యలక్షణమ్ అత్రప్రసంగాత్

మూ. క్లీబస్స్యాత్సురతాశక్త స్తద్భావః క్లైబ్యముచ్యతే
తచ్చ సప్తవిధం ప్రోక్తం నిదానం తస్య కథ్యతే. ౨
తైస్తై ర్భావై రహృద్యైస్తు రిరంసో ర్మనసి క్షతే
ధ్వజః పతత్యతో నౄణాం క్లైబ్యం సముపజాయతే ౩
ద్వేష్యస్త్రీసంప్రయోగాచ్చ క్లైబ్యం తన్మానసంస్మృతమ్
కటుకామ్లో ష్ణలవణై రతిమాత్రోపసేవితైః. ౪
పిత్తాచ్ఛుక్రక్షయో దృష్టః క్లైబ్యం తస్మాత్ప్రజాయతే
అతివ్యాయామశీలో యో నచ వాజీక్రియారతః. ౫
ధ్వజభఙ్గ మవాప్నోతి సశుక్రక్షయహేతుకః
మహతా మేఢ్రరోగేణ చతుర్థీ క్లీబతా భవేత్. ౬
వీర్యవాహిశిరాచ్ఛేదా న్మేహనానున్నతిర్భవేత్
బలినః క్షుబ్ధమనసో నిరోధా ద్బ్రహ్మచర్యతః. ౭
షష్ఠం క్లైబ్యం స్మృతం తత్తు శుక్రస్తమ్భనిమిత్తకమ్
జన్మప్రభృతియత్క్లైబ్యం సహజం తద్ధి సప్తమమ్. ౮

తా:—వాజీకరణము క్లైబ్యము, క్షీణ అల్ప దుష్ట శుక్రముఇవికలవారికి ముఖ్యముగ చెప్పబడి యున్నందున ముందుగ క్లైబ్యలక్షణములు వివరింపబడుచున్నవి. క్లైబ్యమనగా సురతమునందసమర్థుడగుచుండుట, సంభోగేచ్ఛగలపురుషునికి మనోభిఘాతమునుగలిగించునట్టి భావములు మొదలగుకారణముల చేతను మనస్సు క్షీణమై లింగముజారిపోవును ఇయ్యది యేడు విధములు (1) తనను ద్వేషించునట్టి స్త్రీతోడ సంయోగముచేయుటవలనకలుగునది మానసిక క్లైబ్యమనబడును. (2) కారము, పులుసు, ఉప్పు, వీనిని మిక్కుటముగ సేవించుటచే పిత్తము ప్రకోపించి శుక్రమును క్షీణింపజేయుటచే కలిగినది దోషజక్లైబ్యమనబడును- (3) వాజీకరణౌషధములను సేవించకనే అతిసంభోగముచేయుటవలన శుక్రము క్షీణించి ధ్వజభంగముకలిగినయెడల నయ్యది శుక్రక్షయ క్లీబదోషమనబడును- (4) కూరమైన లింగవ్యాధులచేత కలుగునది వ్యాధిజన్య క్లీబదోషమనబడును- (5) శుక్రమును వహించుసిరలు తెగుట వలన లింగము ఉన్నతమును పొందనిచో అభిఘాతజ క్లీబదోషమనబడును- (6) బలవంతుడగు వాడు శరీరమున బలముకలిగి మనస్సునకోరికలుండియు బలాత్కారముగ బ్రహ్మచర్యముకొరకు శుక్రవేగమును నిగ్రహించినయెడల కలుగునది- శుక్రనిగ్రహ క్లీబత్వమనబడును- (7) జన్మతోడనేకలుగునట్టి క్లైబ్యము సహజక్లైబ్యమనబడును-

## అసాధ్యక్లైబ్యమ్

మూ. అసాధ్యం సహజం క్లైబ్యం మర్మచ్ఛేదాచ్చ యద్భవేత్
సాధ్యానా మవశిష్టానాం కార్యో వాజీకరో విధిః. ౯

తా:—పై జెప్పిన సప్తవిధక్లైబ్యములలో సహజక్లీబదోషము, మర్మచ్ఛేదము మొదలగు అభిఘాతమువలనకలుగు క్లీబత్వము అను రెండును అసాధ్యములుగనుండును- మిగిలిన అయిదును సాధ్యములుగనుండును- అట్టి సాధ్యములగువానికి ఈ క్రిందచెప్పబోవు వాజీకరణౌషధములను యోగించవలెను.

## క్లైబ్యస్యచికిత్సా

మూ. క్లైబ్యానా మిహ సాధ్యానాం కార్యో హేతువిపర్యయః
ముఖ్యం చికిత్సితం యస్మా న్నిదానపరివర్జనమ్. ౧౦

తా:— సాధ్యములగు క్లైబ్యవ్యాధులను హేతువిపర్యయముచికిత్సను జేయవలయును- ముఖ్య

మూ. నరో వాజీకరా న్యోగా న్సమ్యక్ఛుద్ధో నిరామయః
సప్తత్యన్తం ప్రకుర్వీత వర్షాదూర్ధ్వన్తుషోడశాత్. ౧౨

నచైవ షోడశాదర్వా క్సప్తత్యాః పరతో నచ
ఆయుష్కామో నరః స్త్రీభి స్సంయోగం కర్తుమర్హతి. ౧౩

క్షయవృద్ధ్యుపదంశాద్యా రోగాశ్చాతీవదుర్జయాః
అకాలమరణశ్చస్యాద్భజతస్త్రియమన్యథా
'స్త్రీభజనవిధిర్విస్తరతో రాత్రిచర్యాయాం లిఖితోఽస్తి తత్రద్రష్టవ్యః.'

పా:—వాజీకరయోగముల సేవించదలచిన పురుషుడు శరీరశోధనము చేసికొని ఇతర వ్యాధులు లేనివాడై వాజీకరణచికిత్సకు కడంగవలయును. ఈ చికిత్సను పదునారుసంవత్సరములు దాటిన పిమ్మట డెబ్బది సంవత్సరములవరకును చేయుటకు తగియుందురు. స్వభావముగ పదునారుసంవత్సరములలోపల ధాతువులు పుష్టిజెందకుండుటవలనను, డెబ్బది సంవత్సరములకు పైన ధాతువులు క్షీణించుటవలనను స్త్రీసంభోగమునకనర్హులగుటచే పదునారుసంవత్సరములకు లోబడినవారికిని డెబ్బదిసంవత్సరములు దాటిన వారికిని యీ చికిత్సను చేయరాదు. ఆయుర్వృద్ధినికోరువారు శాస్త్రములయందు చెప్పబడిన నియమములనుపాటించుచు స్త్రీ సంభోగమును చేయుచుండినచో ఆయుర్వృద్ధి,బుద్ధిబలము మొదలగునవి కలుగును. అక్రమముగను అధికముగను స్త్రీ సంభోగము నాచరించినయెడల క్షయ, అండవృద్ధి, ఉపదంశము, మొదలగు క్రూరవ్యాధులు, అకాలమరణము కలుగును. స్త్రీ సేవనక్రమము స్వస్థవృత్తమున రాత్రిచర్యయందు విస్తారముగ చెప్పబడియున్నది.

వాజీకరోవిధిః కేభ్యః హితా

మూ. విలాసినా మర్థవతాం రూపయౌవనశాలినామ్
నరాణాం బహుభార్యాణాం విధి ర్వాజీకరో హితః. ౧౪
స్థవిరాణాం రిరంసూనాం స్త్రీణాం వాల్లభ్య మిచ్ఛతామ్
యోషిత్ప్రసంగా త్క్షీణానాం క్లీబానా మల్పరేతసామ్. ౧౫
హితా వాజీకరా యోగాః ప్రీత్యపత్యబలప్రదాః
ఏతేఽపి పుష్టదేహానాం సేవ్యాః కాలాద్యపేక్షయా. ౧౬

మాత్రమునసే శుక్రము స్రవించి శక్తిక్షీణించునట్టి వారలకును, నపుంసకులకును, స్వల్పరేతస్కులకును హితకరములగనుండును. మఱియు ప్రీతిని, సంతోషమును, బలమును కలిగించునవిగను ఉండును. ఈ వాజీకరౌషధములను పై చెప్పబడినవారు మాత్రమేగాక పుష్టిగలవారును ఉచితకాలములందు సేవించుచుండవలయును.

## వాజీకరద్రవ్యాణి

మూ. భోజనాని విచిత్రాణి పానాని వివిధానిచ
వాచ శ్శ్రోత్రాభిరామాశ్చ త్వచస్స్పర్శసుఖా స్తథా. ౧౭

యామినీ సేన్దుతిలకా కామినీ నవయౌవనా
గీతం శ్రోత్రమనోహారి తామ్బూలం మదిరా స్రజః. ౧౮

గన్ధా మనోజ్ఞా రూపాణి చిత్రాణ్యుపవనానిచ
మనసశ్చాప్రతీఘాతో వాజీకుర్వన్తి మానవమ్. ౧౯

తా:—విచిత్రములగు పౌష్టికభోజనపానములు, శ్రీణానందకరముగ మాటలాడునట్టియు, స్పర్శసుఖమునుకలిగించునట్టి సుమారశరీరముగలిగినట్టి నవయౌవనముగలకామినులు, వెన్నెల, శ్రుతిసుఖమును మనోహరమునునైన గానము, తాంబూలము. బలకరములగు మద్యములు, పుష్పహారములు, మనోజ్ఞములగు సుగంధములు, చిత్రరూపములుగల ఉపవనములు, మనస్సునకు యెప్పుడును అభిఘాతముకలిగించకొనకుండుట మొదలగునవన్నియు వాజీకరములుగానుండును.

## అష్టాఙ్గమైథునమ్

మూ. స్మరణం కీర్తనం కేలిః ప్రేక్షణమ్ గుహ్యభాషణమ్
సఙ్కల్పోఽధ్యవసాయశ్చ క్రియానిర్వృత్తి రేవచ. ౨౦

ఏతన్మైథున మష్టాఙ్గం ప్రవదన్తి మనీషిణః
విపరీతం బ్రహ్మచర్య మేతదేవాష్టలక్షణమ్. ౨౧

తా:—స్మరణము, కీర్తనము, క్రీడ, ప్రేక్షణము, గుహ్యభాషణము, సంకల్పము, అధ్యవసా

మూ. గవాం విరూఢవత్సానాం సిద్ధం పయసి పాయసమ్
తథా గోధూమచూర్ణఇ్చ సితామధుఘృతాన్వితమ్
భుక్త్వా హృష్యతి జీర్ణోఽపి దశదారాన్వ్రజత్యపి. ౧౨

తా:—మదురుదూడగలిగిన ఆవుపాలయందు గోధుమనూక, చక్కెర, నెయ్యి వీనినిచేర్చి పాయసమును సిద్ధముచేసి తేనెనుకలిపి భుజించినయెడల జీర్ణమైన శరీరముగలవాడైనను మిక్కిలిఉత్సాహముగలిగి పదుగురుభార్యలతోరమించు శక్తిగలవాడగును.

గోక్షురాదిప్రయోగః

మూ. సేవేత గోక్షురం చూర్ణం ఛాగక్షీరేణ సాధితమ్
శర్కరా మధుసంయుక్తం శీఘ్రం గచ్ఛతి షణ్ఢతా. ౧౩

తా:—పల్లేరుకాయలచూర్ణమును మేకపాలలోవైచి కాచివడియగట్టికొని అంను చక్కెరను తేనెనుచేర్చి త్రాగుచుండినయెడల నపుంసకదోషము నశించును.

అభిషోషాదిప్రయః

మూ. అభిషోషఇ్చ సిద్ధార్థాం శ్వేతుర్వల్లమితాన్పృథక్
అర్ధశిష్టఇ్చ తద్దుగ్ధం సాయంకాలే పిబేన్నరః
బిన్దుపాతం నకురుతే వాజీకరణ ముత్తమమ్. ౧౪

తా:—సముద్రపునురుగు, తెల్లావాలు వీని చూర్ణములను నాలుగేసివల్లములయెత్తుగ్రహించి ఆవుపాలలోవైచి సగముపాలు మిగులునటుల దిగకాచి సాయంకాలము త్రాగుచుండినయెడల ఇంద్రియస్ఖలనముకాక వీర్యస్తంభనముకలుగును. సంభోగశక్తివృద్ధియగును.

బస్తాణ్డాదిప్రయోగః

మూ. బస్తాణ్డసిద్ధే పయసి భావితానసకృత్తిలాన్
యఃఖాదేత్సముపాగచ్ఛేత్స్త్రీణాం శతమపూర్వవత్. ౧౫

మూ. దధ్నోఽర్ధాఢకమీషదమ్లమధురం ఖణ్డస్య చంద్రద్యుతేః
ప్రస్థం క్షౌద్రపలం పలంచ హవిష శ్శుణ్ఠ్యా శ్చతుర్మాషకాన్
తద్వన్మాషచతుష్టయం మరిచతఃకర్షం లవఙ్గం తథా
ధృత్వా శుక్లపటే శ నైః కరతలేనోన్మథ్య విస్రావయేత్. ౨౬

మృద్భాణ్డే మృగనాభి చన్దన రస ప్రలిప్తేఽగురూద్ధూపితే
కర్పూరేణ సుగన్ధితం తదఖిలం సంలోడ్య సంస్థాపయేత్
స్వస్థా (స్యా) ర్థే మధురేశ్వరేణ రచితా హ్యేషా రసాలా స్వయమ్
భోక్తుం మన్మథదీపనీ సుఖకరీ కాన్తేవ నిత్యం ప్రియా. ౨౭

తా:—కొంచెము పుల్లగ తియ్యగనుండు రెండుప్రస్థముల పెరుగు, చీనాకలకండపొడి పదు నారుపలములు, తేనె ఒక పలము, అప్పుడు వెన్నకాచిననెయ్యి ఒకపలము, శుంఠీచూర్ణము నాలుగు మాషములు, మిరియాలపొడి నాలుగుమాషములు. లవంగములచూర్ణము ఒకకర్షము వీనినన్నిటినొకటిగ చేర్చి తెల్లనిగుడ్డలోవైచి మెల్లగచేతితోపిసికి ద్రవము స్రవించునటుల పిండుకొని ఒక క్రొత్తదియగు మృద్భాండములోపల కస్తూరి, చందనము వీనినిపూసి అగురుధూపమునువైచి భాండమునందుపై ద్రవము నుపోసిఉంచి పానము చేయవలయును. దీనిని రసాల అనియెదరు. మధురేశ్వరుడు స్వస్థులు లేక తాను సేవించుటకై మొదట దీనిని నిర్మించెను. ఇయ్యది మన్మథదీపనమును సౌఖ్యమునుకలిగించునదిగను మనః కాంతయగు కాంతవలె నిత్యమును ప్రియమైనదిగను ఉండును.

సితా పలాణ్డురసః

మూ. సితా మధు ఘృతం క్షీరం పలాణ్డురససంయుతమ్
పిబే న్నరో భవేత్కామీ వృద్ధోఽపి తరుణాయతే. ౨౮

తా:—ఎఱ్ఱగడ్డలరసమునందు చక్కెర, నెయ్యి, తేనె, పాలు వీనినిచేర్చి త్రాగినయెడల వృద్ధుడైనను తరుణవయస్కుడగును.

పిప్పల్యాదియోగః

మూ. పిప్పలీలవణోపేత బస్తాణ్డే ఘృతసాధితే
కచ్ఛపస్యాథవా ఖాదే తత్తు వాజీకరం భృశమ్ ౨౯

అంగా పిప్పలిచూర్ణము,

## శతావర్యాదిచూర్ణమ్

మూ. శతావరీ నాగబలా విదారీ త్రికణ్టకై రామలకీఫలాన్వితైః
విచూర్ణితైః పఞ్చభి రేకశః పృథక్ప్రికల్పితై ర్వా ఘృతమాక్షికప్లుతైః
ఇతి ప్రయోగా షడిమే భిషగ్వరై రుదీరితా శ్శర్కరయా సమన్వితాః
నృణాం మదాన్ధప్రమదోపసర్పిణాం ప్రధానధాతో రతిరేకకారణమ్. ౩౨

తా:—పిల్లిగడ్డలు, నాగబల, పాలగుమ్ముడు, పల్లేరు, ఉసిరికవరుగు అనువీనిలో ఒక్కొకటి గాని, అన్నింటినిగాని చూర్ణించి చక్కెర, తేనె, నెయ్యి వీనితోకలిపి సేవించవలయును. పైచెప్పబడిన శతావరి మొదలగు ద్రవ్యములు ప్రత్యేకముగ అయిదుయోగములుగను; ఆయిదును చేరి ఒకయోగముగను ఇటుల నీయారుయోగములను సేవించినయెడల యౌవనమదాంధలగు ప్రమదలయొక్క గర్వమునణచునంతటి శుక్రవృద్ధినికలిగించునని భిషగ్వరులచే నిర్ణయింపబడినవి.

## ముసల్యాదిచూర్ణమ్

మూ. ముసలికోకిలగోక్షురచూర్ణకం శశివిలోచన రామమితంపచేత్
పయసి ప్రాతరిదం యది కోష్ణకే నినయటంకకషట్కయుతాంసితామ్.
త్రిగుణసప్తదినం పరిభక్షయన్నతవయా అపికాజ్ఞతికామినీమ్
కిమిహ చిత్రముదిత్వరయౌవన శ్శశిముఖీం శయనాన్నజిహాసతి. 33

తా:—నేలతాటిగడ్డలు ఒకభాగము, నీరుగొబ్బిగింజలు రెండుభాగములు, పల్లేరుకాయలు మూడుభాగములు ఇటులగ్రహించి వీనినన్నిటినొకటిగకలిపి చూర్ణించి చూర్ణమునకు సమముగ (ఆరుభాగములు) చక్కెరనుకలిపి ఆవుపాలయందుడికించి ఇరువదియొక్కదినము ప్రాతఃకాలముననే సేవించుచుండినయెడల నూరుసంవత్సరముల వృద్ధుడైనను యౌవనుడై కామినులనుకోరుచుండ యువకులు సేవించిన నిక చెప్పవలయునా?

## శతావర్యాదియోగః

మూ. శతావరీ గోక్షురకాశ్వగన్ధా పునర్నవా నాగబలా ముసల్యా
ఘృతేన ఖణ్డేనతు భక్షణీయాః క్షీణా నరా నాగబలాభవన్తి. ౩౪

...చము ఘృతమును చేర్చి సేవించుచుండినయెడల ధాతుక్షీణముగలవారు యెనుగవంటి బలముగల వారగుదురు.

## విదారీచూర్ణమ్

మూ. విదారీకన్దచూర్ణంతు ఘృతేన పయసా నరః
ఉదుమ్బరసమం ఖాద న్వృద్ధోఽపి తరుణాయతే. ౩౫

తా:—విదారీకందచూర్ణమును కర్షప్రమాణముగ గ్రహించి అందు పాలు, నెయ్యి వీనినికలిపి సేవించుచుండినయెడల వృద్ధుడైనను తరుణవయస్కుడగును.

## గోక్షురచూర్ణమ్

మూ. శమయతి గోక్షురచూర్ణం ఛాగక్షీరేణ సాధితం సమధు
భుక్తం క్షపయతి పాణ్డ్యం యజ్జనితం కుప్రయోగేణ. ౨౫

తా:—గోక్షురచూర్ణమును మేకపాలలో కలిపి ఉడికించి చల్లార్చి అందుకొంచెము తేనెను కలిపి సేవించినయెడల దురభ్యాసములవలనగలిగిన నపుంసకదోషము నశించును.

## శతావర్యాదిచూర్ణమ్

మూ. శతావర్యశ్వగన్ధాచ వానరీ ముశలీతథా
గోకణ్టో శర్కరా క్షీరం పిబే న్నష్టేన్ద్రియో నరః. ౩౨

తా.—పిల్లిగడ్డలు, పెన్నేరుగడ్డలు, పెద్దదురదగొండిగింజలు, నేలతాడిగడ్డలు, పల్లేరుకాయలు వీనిని సమభాగములుగ గ్రహించి కషాయము కాచి వడియబోసి అందుపాలను చక్కెరను జేర్చుకొని గాని, క్షీరపాకవిధిప్రకారము సిద్ధముజేసికొనిగాని త్రాగినయెడల ఇంద్రియనష్టము తొలగి ధాతుపుష్టి కలుగును.

## తిలగోక్షురచూర్ణమ్

మూ. తిలగోక్షురచూర్ణేన సాధితం ఛాగలం పయః
పీత్వా సశర్కరాక్షౌద్రం శీఘ్రం గచ్ఛతి షణ్డతా. ౩౮

మూ. బీజానికపికచ్ఛోః కుడవమితాని స్వేదయే చ్ఛనకైః
ప్రస్థే గోభవదుగ్ధే దుగ్ధం యావద్భవే ద్గాఢమ్. ౩౯

త్వగ్రహితానిచ కృత్వా సూక్ష్మం సంపేషయే త్తాని
పిష్టికాయా స్సువటికాః కృత్వా గవ్యే పచేదాజ్యే. ౪౦

ద్విగుణితశర్కరయా తావటికా స్సంపక్వయాలేహ్యాః
వటికామాక్షికమధ్యేమజ్జనయోగ్యేఽఖిలాస్థాస్యాః. ౪౧

పఞ్చటఙ్కమితా స్తాస్తు ప్రాతస్సాయఞ్చ భక్షయేత్
అనేన శీఘ్రద్రావీయోయశ్చ స్యాత్పతితధ్వజః. ౪౨

సోఽపిప్రాప్నోతిసురతే సామర్థ్య మతివాజివత్
నానేనసదృశంకిఞ్చిద్ద్రవ్యం వాజీకరంపరమ్. ౪౩

తా:—నాలుగుపలముల పెద్దదురదగొండిగింజలను ఒకప్రస్థము ఆవుపాల ఆవిరియందుడికించి పై చెక్కులనువలచి మెత్తగానూరి వడియములవలెజేసి గోఘృతమునందు పక్వముజేసి దానికి రెండింతలు చక్కెరను పాకమబట్టి అందు పై గుటికలను వేయవలయును. పిదప ఆగుటికలను మునుగునంతటి తేనె నుపైచి అయిదుటంకములయెత్తు గుటికలను ప్రాతస్సాయంకాలములందు సేవించవలయును. దీనివలన శీఘ్రస్ఖలనము, ధ్వజభంగము ఇవి నశించి సంభోగశక్తి అధికముగకలుగును. వీర్యవర్ధకౌషధములలో దీనితో సమానమైనది మరియొకటిలేదు.

## వీర్యస్తంభనవటి

మూ- జాతీఫలం లవఙ్గఞ్చ జాతిపత్రిం సకుఙ్కుమమ్
సూక్ష్మైలా చాహిఫేనఞ్చ త్వాకారకరభం తథా. ౪౪

ప్రత్యేకం కర్షమాత్రాణి కర్పూరం శాణమాత్రికమ్
నాగవల్లీదలర సైర్వటీ చణకసన్నిభా
వీర్యసంస్తమ్భనీహ్యేషా బలవర్ణాగ్నిదీపనీ. ౪౫

తా:—జాజికాయలు, లవంగాలు, జాపత్రి, కుంకుమపువ్వు, సన్నయాలకులు, నల్లమందు, అక్కలకర వీనిని ప్రత్యేక...

మూ. భల్లాతకానాం వపనోత్థితానాం తరుచ్యుతానాఞ్చ యదాఢకంస్యాత్
ఘృష్టేష్టికాచూర్ణకణై ర్జలైశ్చ ప్రక్షాల్య సంశోష్య చ మారుతేన. ౪౬
శుష్కాణి తాని ద్విదలీకృతాని విపాచయేదప్సు చతుర్గుణాసు
తత్పాదశేషం పునరేవ శీతం క్షీరేణ తుల్యేన విపాచయేత్తత్. ౪౭
తదర్ధయా శర్కరయా విమిశ్ర్య పశ్చాత్తజేనోన్మథనం విధాయ
సత్రూష్యణం త్రైఫలచన్ద్రిమాంసీ త్రివృచ్చ వాంశీ ఖదిరామృతఞ్చ
సచన్దనాకల్లకణా కబాబం సదేవపుష్పం ముసలీద్వయఞ్చ
కఙ్కోల మోచాహ్వయ దీప్యయుగ్మం సతంసమాతఙ్గకణా విదారీ. ౪౯
జాతీఫలం ముస్తక జాతిపత్రీ కుబేరజీరాగరుసాబ్ధిశోషమ్
మేదాద్వయం లోహరసేన్ద్రవఙ్గ మభ్రం తథా కుఙ్కుమకఞ్చ కర్షమ్.
తత్సప్తరాత్రాదతిజాతవీర్యం సుధారసాదప్యధికం వదన్తి
ప్రాతఃప్రబుద్ధః కృతదేవకార్యో మాత్రాంభజేత్సాత్మ్యశరీరయోగ్యాం
నచాన్నపానే పరిహార్య మస్తి న చాతపే నాధ్వని మైథునేచ
యథేష్టచేష్టోవిచరే త్ప్రయోగాన్నరో భవేత్కాఞ్చనరాశిగౌరః. ॥ ౫౦
అనేనమేధానరసింహవీర్యో దృఢేన్ద్రియో వ్యాధిగతస్సుబుద్ధిః
దన్తావిశీర్ణాశ్చ పునరేవనిత్యాః కేశాశ్చ శుభ్రాః పునరేవ కృష్ణాః. ౫౧
నీలాఞ్జనాలిప్రతిమాభవన్తి త్వచో విశీర్ణాః పునరేవభవ్యాః
విశీర్ణకర్ణాఙ్గులినాసికోపి కృమ్యర్దితో భిన్నగలోఽపికుష్ఠీ. ౫౨
శుష్కః పునస్స్యాద్గతమూలశాఖస్తరుర్యథా భావినవామ్బుసిక్తః
బృహస్పతేరప్యధికోహిబుద్ధ్యాగ్రంథం విశాలఞ్చనవంకరోతి. ౫౩
గృహ్ణాతిసద్యోనచవిస్మృతిఞ్చకరోతి కల్పాయురనల్పవీర్యమ్
కుర్వన్నిమంకల్పమనల్పబుద్ధిర్జీవన్నరో వర్షశతంసుఖీస్యాత్. ౫౪

తా:—జీడిగింజలు ఒక ఆఢకము గ్రహించి ఆగింజలను ఇటుకరాయిపొడితో గోతపుపట్టపై వేసి రుద్ది పిదప కడిగి గాలిలో ఆరనిచ్చి వానిని రెండుతునకలగునటుల కత్తిరించి భల్లాతములకు నాలు గింతలు, జలముపోసి నాలవపాలుమిగులునటులకాచి ఏడయుగట్టి చల్లారనిచ్చి ఆకషాయమునందు

రసునైచి కొయ్యగరి పెత ...

ములు, పచ్చకర్పూరము, జటామాంసి, తెగడ వేరు, వెమరుప్పు, చంద్రచేవ, తిప్పసత్తు, చందనము, అక్కలకర్ర, పిప్పళ్ళు, చలవమిరియాలు, లవంగములు. నేలతాడిగడ్డలు, నేలగుమ్మడు గడ్డలు, తక్కోలాలు, బూరుగబంక, ఓమము, కురాసానిఓమము, గ్రంథితగరము, గజపిప్పళ్ళు, పాలగుమ్మడు గడ్డలు, జాజికాయలు, తుంగముస్తలు. జాపత్రి, గచ్చపప్పు, జిలకర, అగరు, సముద్రపుఘరుగు. మేద, మహామేద; లోహభస్మము; రసభస్మము లేక రససిందూరము; వంగభస్మము; అభ్రకభస్మము; కుంకుమ పువ్వు వీనిని ప్రత్యేక మొక్కొక్క కర్షముచొప్పునగ్రహించి చూర్ణించి పై లేహ్యమునందుకలిపి ఘృత భావితభాండమునంచుంచి ఏడుదినములుగడచినపిమ్మట సంపూర్ణముగ వీర్యవంతమై అమృతమునకంటెను యెక్కువగుణముగలదియగును

ఈ ఔషధమును సేవించువారు శుభదినమున ప్రాతఃకాలముననే ధన్వంతరినిపూజించి ప్రకృతికి అనుగుణమైన మోతాదును సేవించవలయును. ఈ ఔషధమును సేవించువారికి ఆహారపానము లయందు వర్జించదగినదేదియు లేదు. ఎండలోనుండుట, త్రోవనడచుట, స్త్రీ సంభోగముజేయుట అను వీనినికూడ వర్జించనవసరములేదు. ఇటుల నీ యౌషధము స్వేచ్ఛాహారవిహారముగ సేవించినను స్వర్ణము తోసమానమైన శరీరకాంతిగలవాడగును. మఱియు నీయౌషధసేవనముచే ధారణాశక్తితోకూడిన బుద్ధి, నరసింహపరాక్రమము, ఇంద్రియదార్ఢ్యము ఇవి కలుగును. కదలినదంతములు గట్టిపడుట, వెంట్రుకలు నల్లనగుట, ముడుతలుపడినచర్మము క్రొత్తదియగుట ఈ లక్షణములునుకలుగును. విశీర్ణములైన కర్ణములు, వ్రేళ్ళు, ముక్కు, గొంతులో తెగదినుట యీవ్యాధులుకూడ నశించును. ఈయౌషధసేవనవలన ఎండిన చెట్టు చిగిర్చినచందమున మరల ధాతువులువృద్ధిపొంది యౌవనముకలుగును. బృహస్పతితో సమానమైన బుద్ధికలిగి మహాగ్రంథములను రచించుటకు సమర్థుడగును, గ్రహణశక్తియు ధారణాశక్తియు అధికమగు ను. మిక్కిలి శక్తిగలవాడై నూరుసంవత్సరములు జీవించును.

ఈయౌషధమును జీడె అలవాటుపడినవారికే ఒసంగవలయును. ఈయౌషధమును క్రొత్తగాసేవించినపుడు వారముదినము సేవించినపిమ్మట ఔషధముయొక్క వీర్యము శరీరమునవ్యాపించి, పెదవులు, శిశ్నాగ్రము, గుదము మొదలగు మృదుచర్మముగల ప్రదేశములయందు కందూతికలుగును. అప్పుడు వెంటనే ఔషధమును సేవించక నిలిపి ఒకవారము దినములు గడచినపిమ్మట మరల ఔషధము ను సేవించుటకారంభించవలయును ఇట్లు ఒకటిరెండు పర్యాయములు సేవించినయెడల పై గుణములన్ని యు అగుపడును.

## కేశరపాకము

మూ. వ్యోషం చతుర్జాత ఫలత్రికఞ్చ లవఙ్గ కృష్ణాగురు చన్దనఞ్చ
ఇక్షూరబీజం కరహాటకఞ్చ జాతీఫలం మర్కటికాఫలఞ్చ. ౪౨

...

[illegible] పంచభాగయుక్తమ్

కస్తూరికాషోడశభాగచూర్ణం ఖణ్డంచతుర్భాగయుతంవిపక్వమ్. ౫౯

వఙ్గంరసేంద్రంగగనం సులోహంకాన్తంహి తామ్రంరవిభాగయుక్తమ్
దలానిహేమ్నోద్విశతానిదత్వా తథైవదేయానిచ రాజతాని
ఏకత్రసర్వం వినిధాయ వైద్యో జయాష్టభాగం విదధీతలేహమ్. ౬౦

జాతీఫలప్రమాణేన భక్షయేత్ప్రాతరుత్థితః
వీర్యవృద్ధింకరోత్యేష సర్వవ్యాధివినాశనః. ౬౧

శతఞ్చరమతేస్త్రీణాం కామతుల్యోభవేన్నరః
సర్వాన్వాతామయాన్హన్తి ప్రవృద్ధం వాతశోణితమ్. ౬౨

అస్థిరోగం శిరోరోగం సన్ధిరోగఞ్చ నాశయేత్
అస్యసేవనమాత్రేణ వృద్ధోపి తరుణాయతే. ౬౩

ధన్యం యశస్కరం సమ్యగాయురారోగ్యవర్ధనమ్
కాశ్మీరకావలేహోఽయం బలకాన్తివివర్ధనః. ౬౪

తా:—త్రికటుకములు, చాతుర్జాతకములు, త్రిఫలములు, లవంగములు, పిప్పళ్ళు, అగరు, చందనము, నీరుగొబ్బిగింజలు, మంగకాయలోనిగింజలు, జాజికాయలు, పెద్దదురదగొండిగింజలు, బూరుగబంక, బలామూలము, పెన్నేరుగడ్డలు, పల్లేరుకాయలు, నేలతాడిగడ్డలు, వాయువిడంగములు, సముద్రపునురుగు, నాగకేసరములు లేక తామరకేసరములు, జాజిపూలు, మామిడిజీడి వీనిని ప్రత్యేకము ఒక్కొక్క భాగముగను, కుంకుమపువ్వు ఇరువది భాగములుగను గ్రహించి అన్నిటినొకటిగ చూర్ణించి చూర్ణమునకు నాలుగింతల కలకండపాగును చేర్చి వంగభస్మము, రససిందూరము, అభ్రకభస్మము; లోహభస్మము, కాంతభస్మము, తామ్రభస్మము ఇవి ఆరును చేరి పండ్రెండుభాగములు (ఒక్కొక్కటి రెండేసిభాగములు)ను, కస్తూరి పదహారుభాగములును, బంగారు తగడు రేకులు రెండువందలును, వెండితగడు రేకులు రెండువందలును, శుద్ధిచేసినగంజాయి ఆకు ఎనిమిదిభాగములునుచేర్చి మర్దించి లేహ్యముగచేసి జాజికాయప్రమాణము ఔషధమును ప్రాతఃకాలముననే సేవించవలయును. దీనిని సేవించుట వలన వీర్యవృద్ధి, సర్వవ్యాధి నాశకత్వము, నూర్గురు స్త్రీలతో రమించు సంభోగశక్తి, మన్మథతుల్యమగు రూపము ఇవి కలుగును. మఱియు నీయౌషధము సమస్తవాతవ్యాధులను, సంపూర్ణముగ వృద్ధినొందిన వాతరక్తమును, ఎముకలలోనివ్యాధులను, శిరోరోగములను, సంధిరోగములను పోగొట్టును. ఈ యౌ

గమునందు భాగములను ...

## రతీవృద్ధికరోమోదకః

మూ. గోక్షురేక్షురబీజాని వాజిగన్ధాశతావరీ
ముసలీ వానరీబీజం యష్టీనాగబలాబలా ౬౫

ఏషాంచూర్ణం దుగ్ధసిద్ధంగవ్యేనాజ్యేనభర్జితమ్
సితయామోదకం కృత్వా భక్ష్యం వాజీకరంపరమ్. ౬౬

చూర్ణాదష్టగుణం క్షీరం ఘృతంచూర్ణసమంస్మృతమ్
సర్వతోద్విగుణంఖణ్డం ఖాదేదగ్నిబలంయథా. ౬౭

వాజీకరాణిభూరీణి సంగృహ్యారచితో యతః
తస్మాద్బహుషుయోగేషు యోగోఽయంప్రవరోమతః. ౬౮

తా:—పల్లేరుకాయలు, నీరుగొబ్బిగింజలు, పెన్నేరుగడ్డలు, పిల్లిగడ్డలు, నేలతాడిగడ్డలు, దురదగొండిగింజలు, అతిమధురము, నాగబలామూలము, బలామూలము వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణించి ఎనిమిదిరెట్లు ఆవుపాలయందువైచి చిక్కనగువరకు పక్వముచేసి అందు పైచూర్ణమునకు సమముగ గోఘృతమునుచేర్చి భర్జనముచేసి పై చూర్ణమునకు రెండింతలు కలకండనుపాకముబట్టి దానియందు పై యౌషధమునువైచి మోదకములు (లడ్డువలె) చేసి అగ్నిబలానుగుణముగ సేవించుచుండవలయును ఈ యోగమునందు ఉత్తమమైన వాజీకరద్రవ్యములన్నియుచేరియున్నందున ఈ యోగము అన్నియోగములలో ఉత్తమోత్తమమైనది.

## రతివల్లభాఖ్యపూగపాకః

మూ. పూగందక్షిణదేశజం దశపలోన్మానం భృశంకర్తయేత్
తత్స్విన్నంజలయోగతో మృదుతరంసంకుట్యచూర్ణీకృతమ్.
తచ్చూర్ణంపటశోధితం వసుగుణే గోశుద్ధదుగ్ధేపచేత్
గవ్యాజ్యాఞ్జలిసంయుతేఽతినిబిడే దద్యాత్తులార్ధాం సితామ్ ౬౯

పక్వంతజ్జ్వలనాత్త్రితింప్రతినయే త్తస్మిన్సునఃప్రక్షిపేత్
దద్యాత్తదుదాహరామి బహులాదృష్ట్వాదరాత్సంహితాః
...

విశ్వావీరణవారివారిదవరా వాంశీ వరీ వానరీ
చాత్రిత్రానేకురగోక్షురాఽథ మహాతీఖర్జూరికాక్షీరికా
ధాన్యాకం సకసేరుకం సమధుకం శృంగాటకంజీరకమ్
పృథ్వీకాఽథయవానికా వరటికామాంసీ మిసీ మేథికా. ౨౧

కన్దేష్వత్ర విదారికాఽథ ముసలీగన్ధర్వగన్ధాతథా
కర్పూరం కరికేసరం సమరిచం చారస్యబీజంనవమ్
బీజంశాల్మలిసమ్భవం కరికణా బీజఞ్చరాజీవజమ్
శ్వేతంచన్దనమత్రి రక్తమపిచక్త్రిసంజ్ఞ పుష్పైస్సమమ్. ౨౨

సర్వంచేతిపృథక్పృథక్పలమితం సంచూర్ణ్యతత్రక్షిపేత్
నూతంవజ్రభుజఙ్గ లోహగగనం సన్మారితంస్వేచ్ఛయా
కస్తూరీఘనసారచూర్ణమపిచ ప్రాప్తంయథాప్రక్షిపేత్
పశ్చాదస్యతుమోదకాన్విరచయే ద్బిల్వప్రమాణానథ. ౨౩

తాన్భుక్త్వాపిసదాయథాఽనలబలం భుఞ్జీతనామ్లంరసమ్
పూర్వస్మిన్నశితే గతే పరిణతిం ప్రాగ్భోజనాద్భక్షయేత్
నిత్యంస్త్రీరతివల్లభాఖ్యక మిమంయఃపూగపాకంభజేత్
సస్యాద్వీర్యవివృద్ధి వృద్ధమదనోవాజీవశక్తో రతౌ. ౨౪

దీప్తాగ్నిర్బలవాన్బలీ విహరతేహృష్టస్సుపుష్టస్సదా
వృద్ధోఽయోఽపి యువేవసోఽపి రుచిరః పూర్ణేన్దువత్సున్దరః. ౨౫

తా:—దక్షిణదేశమునందు పుట్టినవక్కలు పదిపలములుగ గ్రహించి చిన్నముక్కలుగకత్తిరించి నీటియావిరినఉడికించి యెండబెట్టి బాగుగచూర్ణించి వస్త్రగాళితముజేసి ఆ చూర్ణమునకు యెనిమిది రెట్లు ఆవుపాలనుపోసి కలియపెట్టుచు ఉడికించి గట్టిపడినపిమ్మట నాలుగుపలముల ఆవునేతిని, ఏబది పలముల చక్కెరను అందువైచి పాకమువచ్చునటుల ఉడికించి పొయ్యిమీదనుండి క్రిందికిదించిచేయుంచు కొని ఏలకులు, నాగబలామూలము, బలామూలము, పిప్పళ్లు, జాజికాయలు, లింగకొండవేరు, జాపత్రి ఆకుపత్రి, తాలిసపత్రి, లవంగపట్ట, శుంఠి. వట్టివేరు, కురువేరు, తుంగముస్తలు, త్రిఫలములు, వెదురుప్ప, పిల్లిగడ్డలు, పెద్దగురదగొండిగింజలు, ద్రాక్ష, నీరుగొబ్బిగింజలు, పల్లేరుకాయలు, పెద్దములకవేరు,

గడ్డలు, వెన్నెదుగడ్డలు, కచ్చూరాలు, [illegible] గింజలలోనిపప్పు, గజపిప్పళ్ళు, తామరగింజలలోనిపప్పు, శ్వేతచందనము, రక్తచందనము, లవంగాలు వీనిని ఒక్కొక్కపలమువంతున గ్రహించి చూర్ణించి రససిందూరము. వంగభస్మము, నాగభస్మము, లోహభస్మము, కస్తూరి; పచ్చకర్పూరము వీనిని తగినంతులగ్రహించి చూర్ణించి పైచూర్ణములందు కలియనూరి పైపాకమునందు బాగుగకలిపి మోదకములను చేసి పుల్లప్రమాణము గాని అగ్నిబలానుసారముగ గాని ప్రతిదినమును సేవించుచుండవలయును. దీనిని సేవించువారు పులుసువర్జించవలయును. ముందుదినమునభుజించిన ఆహారము బాగుగ జీర్ణమైనపిమ్మటనే ఔషధమును సేవించి పిమ్మట భోజనము చేయుచుండవలయును. దీనిని శ్రీరతివల్లభాఖ్యపూగపాకమనియెదరు. దీనిని ప్రతిదినమును సేవించుటవలన వీర్యవృద్ధికలిగి సంభోగేచ్ఛఅధికమై సురతమునందు వాజివలెసమర్థుడగును. అగ్నిదీప్తి; బలము; శరీరపుష్టి; మనస్సంతోషము ఇవికలవాడగును. ముసలితనము రానేరదు. ఏవృద్ధుడీయౌషధమును సేవించునో అతడు సుందరమైన రూపయౌవనములుగలవాడై పూర్ణచంద్రునివలెనగును. ఈయోగమునందు ద్రవ్యములు అనేకసంహితలను పరిశీలించి చెప్పబడినవిగనుక ఈయోగము ఉత్తమోత్తమమైనదని తంత్రకారుని అభిప్రాయము.

## కామేశ్వరోమోదకః

మూ. ఏతస్మిన్ రతివల్లభేయది పునస్సమ్యక్షురాసానికా
ధత్తూరస్యచబీజ మర్కటకరభః పాథోధిశోషస్తథా. ౨౭

సన్మాజూఫలకంతథా ఖసఫలంత్వక్చాపి నిక్షిప్యతే
చూర్ణార్ధా విజయా తథాసహి భవేత్కామేశ్వరోమోదకః. ౨౮

తా:— పైచెప్పబడిన రతివల్లభపూగపాకమునందు కురాసాని ఓమము, శుద్ధిచేసిన ఉమ్మెత్తగింజలలోనిపప్పు; అక్కలకర్ర, సముద్రపుటుంగు; మాజీఫలము గింజలలోనిపప్పు; పోస్తుకాయ; లవంగపుపట్ట వీనిని ఒక్కొక్కపలమువంతునగ్రహించి చూర్ణించి ఈ చూర్ణమునకు అర్ధభాగము శుద్ధిచేసిన గంజాయిఆకునుకలిపి బాగుగకలియునటులనూరి మోదకములను చేసినయెడల కామేశ్వరమోదకమనబడును.

## ఆమ్రపాకః

మూ. పక్వామ్రస్యరసద్రోణే సితా మాఢకసమ్మితామ్
ఘృతంప్రస్థమితం దద్యాన్నాగరస్య పలాష్టకమ్. ౨౯

[illegible]

చూర్ణాన్యేషాంత్రి పేత్తత్రి ఘనీభూతేఽవతారితే. ౮౦

ధాన్యాకం జీరకం చిత్రం పత్రకంముస్తకంత్వచమ్
బృహజ్జీరకమప్యత్ర గ్రన్థికంనాగకేసరమ్. ౮౧

ఏలాంపత్రింలవఙ్గఞ్చ పృథగ్జాతీఫలం పలమ్
సిద్ధశీతే ప్రదద్యాచ్చమధునః కుడవద్వయమ్. ౮౨

భక్షయేద్భోజనాదర్వాక్పలమాత్రమిదం నరః
అథవానియతానాత్రి మాత్రాంఖాదే ద్యథాఽలమ్. ౮౩

మానవస్సేవనాదస్య వాజివత్సురతేభవేత్
సమర్థోబలవాన్పుష్టో హృష్టోనిత్యంనిరామయః. ౮౪

గ్రహణీంనాశయేదేష క్షయంశ్వాసమరోచకమ్
అమ్లపిత్తఞ్చపిత్తన్తు కుష్ఠంవై పాణ్డుతామపి. ౮౫

తా:—మామిడిపండ్లరసము ఒకద్రోణము, చక్కెర అరువదినాలుగుపలములు; నేయి పదహారుపలములు; శుంఠిచూర్ణము యెనిమిదిపలములు; మిరియాలచూర్ణము నాలుగుపలములు; పిప్పళ్ళచూర్ణము రెండుపలములు; శుద్ధజలము నాలుగుప్రస్థములు వీనినన్నింటినొక మృత్పాత్రమునందుపైచి కొయ్యగరిటెతో కలియబెట్టుచు మృద్వగ్నిచే పక్వముచేయవలయును. గట్టిపడినపిమ్మట పొయిమీదినుండి క్రిందికిదించి ధనియాలు; జిలకర; చిత్రమూలము; ఆకుపత్రి; తుంగముస్తలు; లవంగపట్ట, పెద్దజిలకర; మోడి; నాగకేసరాలు; ఏలకులు; జాపత్రి; లవంగాలు; జాజికాయలు వీనిని ప్రత్యేకమొక్కొకపలము చొప్పున గ్రహించి చూర్ణించి పైపాకమునందుకలుపవలయును. చల్లారినపిమ్మట యెనిమిదిపలముల తేనెనుకలిపి భోజనమునకుపూర్వమే ఒక్కపలముగాని అగ్నిబలానుసారముగగాని ఈయౌషధమును సేవించవలయును. ఈయౌషధసేవనముచే సురతమునందుసామర్థ్యము; బలము; శరీరపుష్టి; మనస్సంతోషము; వ్యాధిలేకుండుట ఇవికలుగును. మరియు నీయామ్రపాకము గ్రహణీరోగము; క్షయ; శ్వాసము, అరోచకము; అమ్లపిత్తము; పిత్తప్రకోపము; కుష్ఠము; పాండురోగము ఈవ్యాధులను పోగొట్టును.

## కామాగ్నిసన్దీపనో మోదకః

2 సువృద్ధదారంకటుకత్రియఞ్చ తథాచతుష్కర్షమిదంనిభోధ. ౮౭

ధాన్యాకయష్టీమధుకం కసేరుఫలం 3 పృథక్ప్రఞ్చవరీవిదారీ
4 బలేభకర్ణేభబలాత్మగుప్తాబీజం తథాగోక్షురకస్యబీజమ్. ౮౮

5 సబీజపత్రేన్ద్రిరజస్సమానం సమాసితా 6 క్షౌద్రిఘృతఞ్చతుల్యమ్
కర్షైకమిన్ద్రోరథమోదకఞ్చ కామాగ్నిసందీపన మేనమాహుః. ౮౯

వృష్యంతథావృష్యతమంప్రదిష్టమేతన్ని షేవ్యమనుజఃప్రమదాసహస్రం
గచ్ఛేన్నలిజ్గశిథిలత్వముపైతి నిత్యంనాగాధిపం విజయతేబలతఃప్రమత్తః

**మూ.** వాతానశీతిమథ పిత్తభవాంశ్చ రోగాన్
శ్లేష్మోత్థవింశతిరుజః పరమాగ్నిమాన్ద్యమ్
దుర్వారకామలభగన్దరపాణ్డురోగాన్
మేహాతిసారకృమి హృద్గ్రిహాణీవికారాన్. ౯౦

కాసజ్వరశ్వసనయక్ష్మకఫప్రతిశ్యాశూలామవాతసహితాశ్చరుజస్సమస్తాః
హత్వాగదాన్బహువిధాంస్తదపత్యకారీసర్వత్రపథ్యమథసర్వసుఖ-
ప్రదాయీ
బల్యంవలీపలితహారిరసాయనంస్యాన్మూలం తదేవకథితంపరమంపవిత్రమ్.

తా:—శుద్ధరసము ఒకకర్షము, శుద్ధగంధకము ఒక కర్షము గ్రహించి కజ్జలిజేసి అందు ఒకకర్షము అభ్రకభస్మముకలిపి నూరుకొనిసర్జక్షారము, యవక్షారము, చిత్రిమూలము; పంచలవణములు కచ్చోరాలు; ఓమము; కురాసానిఓమము; వాయువిడంగములు; తాలిసపత్రి వీనిని ప్రత్యేకమొకకర్షమువంతునను, జీలకర; లవంగపట్ట; ఏలకులు; ఆకుపత్రి; నాగకేసరాలు; లవంగాలు; జాజికాయలువీనిని ప్రత్యేకము రెండేసికర్షములవంతునను; వృద్ధదారు, త్రికటుకములు వీనిని మూడేసికర్షములవంతునను ధనియాలు; అతిమధురము; గిట్టిగడ్డలు; త్రిఫలములువీనిని ప్రత్యేకము నాలుగుకర్షములవంతునను; పిల్లిగడ్డలు; నేలగుమ్మడుగడ్డలు; బలామూలము; బలరక్కసిగడ్డ; నాగబలామూలము, పెద్దఉరదగొండిగింజలు; పల్లేరుకాయలు వీనిని ప్రత్యేకము ఆరేసికర్షములవంతుననుగ్రహించి చూర్ణించి పైయౌషధమునకు సమ

పా॥ 1. తాలీసపత్రాణి పరంవిషఞ్చ- 2. సువృద్ధపర్ణం- 3. పృథక్ప్రఞ్చవలంవిదారీ-

ముగ శుద్ధిజేసిన గంజాయిపత్రములకలిపి అన్నిటిని కలిపి మర్దించి మొత్తమునకు సమముగ చక్కెరనుకలిపి వల యునంత ఆవునేతిని, తేనెను సమముగను, ఒకకర్షముపచ్చకర్పూరమును చేర్చి మోదకములను చేసి అగ్ని బలానుసారముగ సేవించవలయును.

దీనిని కామాగ్ని సందీపనమోదకమని పేరు. ఈ ఔషధమును సేవించుటవలన మిక్కిలి వీర్యవృద్ధికలిగి పరిమదాసహస్రమును సంభోగించు శక్తికలవాడగును. లింగశైథిల్యముకలుగకుండును. ఏనుగతో సమాన మైన బలముకలుగును. అశీతివాతములు, పైత్తికవ్యాధులు; ఇరువది శ్లేష్మరోగములు; అగ్నిమాంద్యము: కామల; భగందరము; పాండు, మేహవ్యాధులు; అతిసారము; కృమివ్యాధులు; హృద్రోగములు; గ్రహ ణిరోగము; కాస; జ్వరము; శ్వాస; క్షయ; కఫము దుష్టమగుటచేకలుగు ప్రతిశ్యాయము, శూలా ఆమవాతమునందుకలుగు నొప్పులు మొదలగువ్యాధులను వశింపజేసి సంతానప్రాప్తిని కలిగించును. ఇయ్య ది అన్ని ఋతువులయందును సేవించదగినదిగను, సమస్తసౌఖ్యముల నొసంగునదిగనుఉండును. మఱియు నీ యౌషధము బలవర్ధకముగను, వలీపలితములను హరింపునదిగను, రసాయనగుణముకలదిగను, పవిత్ర మైనదిగనుఉండును.

## కపికచ్ఛూపాకః

మూ. నిస్తుషంవానరీబీజంకృత్వా వింశత్పలానిచ
త్రింశత్పలాం సితాందత్త్వాఘృతం దత్త్వాపలాష్టకమ్. ౯౩

దుగ్ధాఢకసమాయుక్తం మృదునావహ్నినాపచేత్
యావద్దర్వీప్రలేపస్స్యాత్తన్మధ్యేచూర్ణితంక్షిపేత్. ౯౪

జాతీఫలంత్రికటుకం త్రిగన్ధందేవపుష్పకమ్
అకల్లకరజాతిపత్రీ కోకిలాబీజకేసరమ్. ౯౫

పునర్నవాపలేద్వేచ ముసలీసాహిఫేనకమ్
పారదం లోహచూర్ణఞ్చ త్వభ్రకఞ్చపలార్ధకమ్. ౯౬

చన్దనాగరుకస్తూరీకర్పూరం శాణమాత్రికమ్
పలార్ధంభక్షయేత్తత్తు క్రమాద్వీర్యబలప్రదమ్. ౯౭

తా:—పై పొట్టుతీసిన పెద్దదురదగొండిగింజలను ఇరువది పలములుగ్రహించి చూర్ణముచేసి అందు ముప్పదిపలములు చక్కెర, యెనిమిదిపలములు నెయ్యి, నాలుగుప్రస్థములు ఆవుపాలు వీనినన్నిం టినొకటిగకలిపి మందాగ్నిచేపక్వముచేసి గరిటెకు అంటుకొను పాకమువచ్చినపుడు జాజికాయలు, శుం ఠి, పిప్పళ్లు, మిరియాలు, లవంగపట్ట, యాలకులు, ఆకుపత్రి, లవంగాలు, అక్కలకర, జాపత్రి, నీరు

రససిందూరము, లోహభస్మము, అభ్రకభస్మము ...
అగరు, పచ్చకర్పూరము వీనిని ప్రత్యేకము శాణ సమానముగను గ్రహించి చూర్ణించి పైపాకమునందు కలిపి అర్ధపలము లేక బలానగుణముగ సేవించుచుండినయెడల వీర్యము, బలము వీనిని వృద్ధిచేయును.

## శతావరీఘృతమ్

**మూ.** ఘృతంశతావరీగర్భక్షీరే దశగుణే పచేత్
శర్కరాపిప్పలీక్షౌద్రయుతం తద్వృష్యముచ్యతే. ౯౮

**తా:**—గోఘృతము ఒకప్రస్థము, శతావరీకల్కము నాలుగుపలములు, గోక్షీరము పదిప్రస్థములు వీనినన్నిటినొకటిగకలిపి ఘృతపక్వముగకాచి అందు శర్కర, పిప్పలీచూర్ణము, తేనె వీనిని చేర్చి సేవించినయెడల మిక్కిలి వీర్యవృద్ధికలుగును.

## లఘువాజిగన్ధాసర్పిః

**మూ.** కల్కేనవాజిగన్ధాయా విపచేద్ఘృతముత్తమమ్
చతుర్గుణమజాక్షీరందత్త్వోద్ధృత్యాథ శీతలే
సితాంసమాం ప్రదాయాద్యా ద్బలపుష్టివివృద్ధయే. ౯౯

**తా:**—పెన్నేరుగడ్డలకల్కము ఒకభాగము, ఘృతము నాలుగుభాగములు, మేకపాలు పదహారుభాగములు వీనినన్నింటినొకటిగచేర్చి ఘృతపక్వముగకాచి వడియబోసి చల్లారినపిమ్మట ఘృతమునకు సమముగచక్కెరనుకలిపి సేవించినయెడల బలము, పుష్టి ఇవి వృద్ధియగును—

## దూర్వాదిఘృతమ్

**మూ.** దూర్వాసోత్పలకిఞ్జల్క మఞ్జిష్ఠాచెలవాలుకమ్
సితాసితముశీరఞ్చముస్తం చన్దనపద్మకమ్ ౧౦౦

తత్సమఞ్చభవేత్క్షీరం ఘృతప్రస్థంవిపాచయేత్
జీవకర్షభకౌమేదా మహామేదా తథైవచ. ౧౦౧

కాకోలీక్షీరకాకోలీ మృద్వీకామధుకంతథా
ముద్గపర్ణీమాషపర్ణీ విదారీ రక్తచందనమ్. ౧౦౨

శర్కరామధుసంయుక్తం పిదం విషానమేద ...

అఙ్గదాహం శిరోదాహంజ్వరం పిత్తసముద్భవమ్. ౧౦౪

తా:—గరికవేళ్ళు, కలువపూలలోని కేసరములు, మంజిష్ఠ, శిలారసము, నాగుదోస, చక్కెర శ్వేతచందనము, వట్టివేళ్ళు, తుంగముస్తలు, రక్తచందనము, పద్మకాష్ఠము వీనిని సమభాగములుగ నన్నియు చేరి నాలుగుపలములుండునటుల గ్రహించి కల్కముచేసి అందు ఒకప్రస్థము ఆవునేతిని ఒకప్రస్థము ఆవుపాలనుకలిపి ఘృతపక్వముగకాచి ఉంచగొని జీవకము, ఋషభకము, మేద, మహామేద, కాకోలీ, క్షీరకాకోలి, ద్రాక్ష, అతిమధురము, అడవిపెసర, అడవిమినుము, నేలతాడిగడ్డలు, రక్తచందనము వీనిని సమభాగములుగగ్రహించి చేసినచూర్ణము, చక్కెర, తేనె వీనిని పైఘృతమునందు పరిభాషాను సారముగకలిపి బలానుసారముగ సేవించినయెడల రక్తపిత్తము; వాతరక్తము, క్షీణశుక్రము ఇవివశించును. సంభోగశక్తి నధికముచేయును. అంగదాహము, శిరోదాహము, పిత్తజ్వరము వీనిని పోగొట్టును. ఈయోగమునందు ఘృతమునకు నాలుగింతలు క్షీరమును చేర్చుట ప్రశాయముగనున్నది.

## మహాచన్దనాది తైలమ్

మూ. ద్రివ్యాణిచన్దనా దేస్తు చన్దనం రక్తచన్దనమ్
పతఙ్గమదకాలీయాగరు కృష్ణాగరూణిచ. ౧౦౫

దేవదుృమ స్పసరలః పద్మకం క్రిముకోపిచ
కర్పూరోమృగనాభిశ్చ లతాకస్తూరికాపిచ. ౧౦౬

సిహ్లకఃకుఙ్కుమం గవ్యం జాతీఫలకమేవచ
జాతీపత్రీలవఙ్గశ్చ సూక్ష్మైలామహతీతథా. ౧౦౭

కఙ్కోలకఫలంత్వక్చపద్మకం నాగకేసరమ్
వాలకఞ్చతథోశీరంమాంసీదారు సితాపిచ. ౧౦౮

మురాకర్పూరకశ్చాపి శైలేయం భద్రముస్తకమ్
రేణుకాశ్చపిప్రియఙ్గుశ్చశ్రీవాసో గుగ్గులుస్తథా. ౧౦౯

లాక్షానఖశ్చరాలశ్చ ధాతకీకుసుమంతథా
గ్రన్థిపర్ణఞ్చమఞ్జిష్ఠాతగరం సిక్థకంతథా. ౧౧౦

ఏతాని శాణమానాని కల్కీకృత్యశనైఃపచేత్

సుఖీభవతిశుక్రాభివృద్ధిః స్త్రీణామత్యన్తవల్లభః. ౧౧౨

వన్ధ్యాపిలభతేగర్భం షణ్డోఽపి తరుణాయతే
అపుత్రఃపుత్రమాప్నోతిజీవేచ్చ శరదాంశతమ్. ౧౧౩

చన్దనాదిమహాతైలం రక్తపిత్తం క్షయం జ్వరమ్
దాహంప్రస్వేదదౌర్గన్ధ్యం కుష్ఠం కణ్డూం వినాశయేత్. ౧౧౪

తా:—చందనము; రక్తచందనము; పీతచందనము; కృష్ణాగరు; అగరు; దేవదారు; సరళదేవదారు, పద్మకాష్ఠము; పోకలు; కర్పూరము: కస్తూరి; తక్కోలాలు, శిలారసము; కుంకుమపువ్వు; గోరోచనము; జాజికాయలు; జాపత్రి; లవంగాలు: చిన్నయేలకులు; పెద్దయేలకులు; తక్కోలాలు; పెద్దలవంగపట్ట; తామరపూలు; నాగకేసరములు; కురువేరు; వట్టివేరు; జటామాంసి; మానిపసుపు, లవంగపట్ట, మరువము; కచోరాలు; రాతిపువ్వు; భద్రముస్తలు; రేణుకలు; ప్రేంకణపుపువ్వు; శ్రీవాసమనుసుగంధద్రవ్యము; గుగ్గులు; లక్క, నఖముచిప్పలు; బాలింతబోలు; ధాతకీకుసుమము; గ్రంథితగరము; మంజిష్ఠ; పిండీతగరము; మైనము వీనిని ప్రతేకమొక్కొక శాణముచొప్పున గ్రహించి కల్కముజేసి ఒక ప్రస్థము తిలతైలమునందుకలిపి నాలుగుప్రస్థముల పాలనుపోసి మందాగ్నిచే తైలపక్వముగకాచి అభ్యంగమునందుపయోగించినచో ఎనుబదిసంవత్సరములకుపైబడిన వృద్ధుడైనను యౌవనవంతుడగును. మరియు సుఖము, శుక్రవృద్ధి; స్త్రీ వల్లభత్వము ఇవికలుగును. గొడ్రాలుసేవించిన గర్భముధరించును. నపుంసకుడు సేవించిన తరుణవయస్కుడగును. పుత్రసంతతిలేనివాడు ఉపయోగించినయెడల పుత్రసంతానముకలవాడై నూరుసంవత్సరములు సుఖముగజీవించును. దీనిని మహాచందనాదితైలమందురు, రక్తపిత్తము; క్షయ; జ్వరము; తాపము; చెమటవలనగలుగు దుర్గంధము; కుష్ఠము; దురద వీనిని పోగొట్టును. ఈ యోగమునందు; ద్రవద్రవ్యము చెప్పనందున కొందరు జలమును కొందరు క్షీరమును చేర్చుచున్నారు,

## మహాసుగన్ధితైలమ్

మూ. కర్పూరాగురుచోచపత్రనలికాలాక్షాశటీధాతకీ
పుష్పైస్సప్తదళైలవాలుసరళైశ్శైలేయమాంసీప్లవైః
ఏలాకుఙ్కుమరోచనా దమనకైశ్శ్రీవాసజాతీఫలైః
కఙ్కోలకక్రముకోచ్చటామదమురా కాన్తా లవఙ్గామయైః. ౧౧౫

వాలోశీరహరేణుకామలయజస్థౌణేయచణ్డానఖైః
జాతీకోశకులీరపద్మకనతైః స్పృక్కాస్వితైఃపాలికైః

శుక్రాణ్ణిర్ధోద్యుతిమాననల్పతనయప్లష్టోఽపిరత్యుత్సుకో
వన్ధ్యాగర్భవతీభవేదపి తథావృద్ధాఽపి సూతే సుతమ్
కణ్డూస్వేదవిచర్చికామలహరం దౌర్గన్ధ్యకుష్ఠాపహమ్
అశ్విభ్యాంపరికీర్తితం బహుగుణం తైలం సుగన్ధంమహత్. ౧౧౭

తా:—పచ్చకర్పూరము, అగరు, తక్కోలాలు, అకపత్రి, పలికా, (పచ్చరివట్టివేరు) లక్క కచోరాలు, ధాతకీపుష్పము, ఏడాకులపొన్న, ఏలావాలుకము, సరళదేవదారు, రాతిపువ్వు, జటామాంసి, తుంగముస్తలు, యాలకులు, కుంకుమపువ్వు, గోరోచనము, దమనము, శ్రీవాసమను సుగంధద్రవ్యము జాజికాయలు; తక్కోలాలు, వక్కలు, గురిగింజలు లేక నాగరముస్తలు, కస్తూరి, మురామాంసి, పెద్ద యాలకులు, లవంగాలు, చెంగల్వకోష్టు; కురువేరు; వట్టివేరు; రేణుకలు; చందనము; జాజిపత్రి; చోరాయను సుగంధద్రవ్యము; నఖముచిప్పలు; జాపత్రి; కర్కాటకశృంగి; పద్మకాష్ఠము; గ్రంథితగరము; స్పృక్కయను సుగంధద్రవ్యము వీనిని ఒక్కొకపలమువంతునగ్రహించి కల్కము చేసి అందు ఒక ఆఢకము తైలమునుపోసి అందు లక్క; మంజిష్ఠ; లొద్దుగపట్ట వీనికషాయములను ప్రత్యేకముగ తైలమునకు నాలుగింతలుపోసి తైలపక్వముగకాచి అభ్యంగమునందుపయోగించినయెడల జీర్ణమైనధాతువులు కలవాడైనను కాంతి; శుక్రవృద్ధి ఇవికలిగి స్త్రీలకుమిక్కిలివల్లభుడగును. బహుసంతానముకలవాడగును. నపుంసకుడైనను సంభోగమునందుత్సాహముకలవాడగును. గొడ్రాలైన స్త్రీ యైనను గర్భవతియగును, వృద్ధ స్త్రీ సేవించినను పుత్రునిగనును; దురద; స్వేదము; పాదములుపగులుట; మాలిన్యము; దౌర్గంధ్యము; కుష్ఠము వీనిని పోగొట్టును. ఈ మహాసుగంధతైలయోగము అశ్వినీదేవతలచే నిర్మింపబడినది.

## ధ్వజవృద్ధికరణమ్

మూ. క్షౌద్రింతుదార్విత గర మరిచైర్గపిప్పలీసైన్ధవాభ్యామ్
ప్రత్యక్పుష్పీ యవ తిల గుడ శ్వేతసిద్ధార్థమాషైః
శ్లేష్మభూతైర్భవతిమిలితం వాజిగన్ధాసనాథైః
శ్రోణీశ్రోత్రభుజకుచశిరశ్శేఫసాం వృద్ధికారీ. ౧౧౮

"రాజమార్తాణ్డే"

తా:—వాకుడువేరు; గ్రంథితగరము; మిరియాలు; పిప్పళ్ళు; సైంధవలవణము; ఉత్తరేణువేరు. యవలు, నువ్వులు; తెల్లావాలు; పెన్నేరుగడ్డ వీనిని సమభాగములుగగ్రహించి నూరి అందు కొంచెము బెల్లమును తేనెనుకలిపి కలియనూరి లేపము చేసినయెడల పిరుదులు; చెవితమ్మెలు; భుజములు; కుచములు, శిరస్సు; శిశ్నము ఈ అవయవములు వలయునంత వృద్ధియగును అని రాజమార్తాండమునందు చెప్పబడియున్నది.

మూ. సకుష్ఠమాతఙ్గబలాబలానాం వచాశ్వగన్ధా గజపిప్పలీనామ్

తా:—చెంగల్వకోష్టు; నాగబలామూలము, బలామూలము, వస, పస్సాగడ్డలు. గజపిప్పళ్ళు వీనిని సమభాగములుగగ్రహించిచూర్ణించి బత్తైనెన్నకలిపి లింగమునకుపూసినయెడల ముసలమువలె దార్ఢ్యముకలదియగును అని అనంగరంగమునందు చెప్పబడియున్నది.

## రసభస్మయోగః

మూ. శుద్ధం సూతం ద్విధాగన్ధంలోహపాత్రేఽగ్నిసంస్థితే
ఆర్ద్రిన్యగ్రోధదణ్డేనచాలయే ద్భస్మతాంనయేత్
రక్తికాద్వితయం భుక్తం రేతఃపుష్టికరం పరమ్. ౧౨౦

తా:—శుద్ధరసము ఒకభాగము. శుద్ధగంధకము రెండుభాగములు వీనిని లోహపాత్రయందువైచి నిప్పుమీదపెట్టి పచ్చిమఱ్ఱికఱ్ఱతో రుద్దుచుండినయెడల రసము భస్మమగును. అట్టిభస్మము రెండుగురిగింజల యెత్తు సేవించినయెడల ధాతుపుష్టి మిక్కుటముగ కలుగును.

## పఞ్చబాణరసః

మూ. సూతాభ్రలోహోరగ వఙ్గ శఙ్ఖ కపర్దికాశ్చైవ సమం విధాయ
సూతార్ధభాగం కనకస్య దద్యా ద్వారత్రయం క్షీరవిభావితం తత్.

పోస్తే స్తథా భావితమేకవింశద్వారం తథా యష్టిసువర్ణకానామ్
లవఙ్గకాకల్కర విశ్వ జాతీఫలత్రికంకోలక చన్దనానామ్. ౧౨౧

ఏషాం ద్విర్వైర్భావయ సప్తవారం పృథక్ క్వాథకం మృగనాభికాయాః
రసోఽయ ముక్తః పరమేశ్వరేణ శ్రీపఞ్చబాణో రతిశక్తిదో నృణామ్.

ఏతస్మాదధికంచనాస్తి భువనే వీర్యాధికం దీపనం
ఆయుష్కాన్తికరం హితం వసుమతాం నృణా ముదారాత్మనామ్
ఆజ్ఞాసిద్ధ మిదం రసాయనవరం బల్యం వయస్థాపనమ్
మేహప్లీహజలోదరాశ్మరిరుజాపస్మారవిధ్వంసనమ్ ౧౨౪

తా:—రససిందూరము, అభ్రకసిందూరము, లోహభస్మము, సీసభస్మము, వంగభస్మము, శంఖభస్మము, వరాటికాభస్మము వీనిని...

నము వీనికపాయములచే ప్రత్యేకము ఏడేసి భావనలునుచేసి పిదప కస్తూరిచే ఒక్కభావనచేసి బలాను గుణముగ సేవించవలయును. ఈపంచబాణరసమను ఔషధము ఈశ్వరునిచే అనుగ్రహింపబడినది. ఇ య్యది సంభోగశక్తి నధికముగ కలిగించును. వీర్యవృద్ధిని జేయు ఔషధములలో దీనికిసాటె మతియొకటి లేదు. బుద్ధి, ఆయువు, కాంతి వీనిని కలిగించును: ఈరసాయనము శాసనమువలె పనిచేయును. బల ము నొసంగును. వయస్సును స్థాపించును. మేహము, ప్లీహము, జలోదరము, అశ్మరి, అపస్మారము వీనిని పోగొట్టును.

## చన్ద్రోదయరసః

మూ. పలం మృదు స్వర్ణదలం రసేన్ద్రం పలాష్టకం షోడశ గన్ధకస్య
శోణైస్సు కార్పాసభవైః ప్రసూనై స్సర్వంవిమర్ద్యాథకుమారికాద్భిః

తత్కాచకుమ్భే నిహితం సుగాఢే మృత్కర్పటై స్తద్దివసత్రయఞ్చ
పచేత్క్రమాగ్నౌ సికతాఖ్యయన్త్రే తతో రసః పల్లవరాగరమ్యః. ౧౨౭

సౌవర్ణమేతత్సకలామయఘ్నం సర్వేషు యోగేషుచ యోజనీయమ్
నిగృహ్యచైతస్య పలం పలాని చత్వారి కర్పూరరజస్తథైవ ౧౨౮

జాతీఫలంచోషణ మిన్ద్రపుష్పం కస్తూరికాయాశ్చహ శాణపకః
చన్ద్రోదయోఽయంకథితోఽస్యమాషో భుక్తోఽహివల్లీదలమధ్యవర్తీ. ౧౨౯

మదోద్ధతానాం ప్రమదాశతానాం గర్వాధికత్వం శ్లథయత్యవశ్యమ్
శృతం ఘనీభూత మతీవదుగ్ధం మృదూని మాంసాని సమణ్డకాని
మాషాన్నమిష్టాని రసేఽత్రపథ్యాన్యానన్దదాయీన్యపరాణిచాత్ర. ౧౩౦

వలీపలితనాశన స్తనుభృతాం వయ స్తమ్భనః
సమ స్తగదఖణ్డనః ప్రచురరోగ పఞ్చాననః
గృహేచ రసరాడయం భవతియస్యచన్ద్రోదయః
సపఞ్చశరదర్పితో మృగదృశాం భవేద్వల్లభః. ౧౩౧

తా:—అసరంజిరేకులు ఒకపలము, అష్టసంస్కారములను పొందిన పాదరసము యెనిమిదిపల ములు, అష్టశుద్ధులుచేసిన గంధకము పదహారుపలములు గ్రహించి మొదట పాదరసమునందు అపరంజి రేకులనువైచి బాగుగకలియునటుల (వెన్నవలెనగువరకు) మర్దించి పిమ్మట గంధకమునుచేర్చి బాగుగ

ఎండించి బాగుగా సీలుచేసిన [illegible]

గ్నిచే పక్వముచేసి చల్లారినపిమ్మట కుప్పెనుపగులగొట్టి చిగురుటాకువలె నెఱ్ఱగనుండు ఔషధము అడుగుననుండు స్వర్ణపిష్టమును గ్రహించి మొత్తము ఔషధమును ఖల్వమునందువైచి నూరి యుంచుకొని స్వర్ణపిష్టముతోఁగూడిన యీ స్వర్ణమకరధ్వజమునందు పచ్చకర్పూరము, జాజికాయలు, పిప్పళ్ళు, లవంగాలు వీనిని ప్రత్యేకము నాలుగుపలములచొప్పున గ్రహించి చూర్ణించి అందు ఒకశాణము కస్తూరినిగూడకలుపవలయును. దీనిని పూర్ణచంద్రోదయ రసమనియెదరు. మాషపరిమాణముగాని బలానుసారముగ గాని ఔషధమును తములపాకులో బెట్టి నమిలి భుజించవలయును. దీనిని సేవించుటవలన మదించిన నూర్గురు స్త్రీలతో సంభోగముచేసి వారిని గర్వభంగముచేయు శక్తి కలుగును. ఈయౌషధమును సేవించుచున్నపుడు చిక్కగాకాచినపాలు, మృదువైనమాంసములు, మద్యములు, నెయ్యములతోచేసిన పిండివంటకములు, మధురపదార్థములు; మనస్సంతోషకరములగు ఆహారవిహారములు వీనిని సేవించుట హితకరము. ఈఔషధమును సేవించువారికి వలీపలితములు నశించి వయస్తంభనము కలుగును. సమస్తవ్యాధులు నశించును. ఈయౌషధమును యేగృహస్థుడు తనయింటనుంచుకొని సేవించుచుండునో అతడు మన్మథునివంటి రూపము దర్పముగలవాడై స్త్రీలకువల్లభుడగును.

ఈయోగమునందు సిద్ధౌషధమును ఒకపలమునుమాత్రమే గ్రహించవలెనని కొందఱనియెదరు కాని అట్లుచేసినచో అనుపానద్రవ్యములు పదహారురెట్లగును. మొత్తము ఔషధమునంతయు గ్రహించినచో అనుపానవస్తువులు ద్విగుణముగ నుండును. అందుచె గుణాధిక్యము. ఇద్యాదియే సంప్రదాయముగనున్నది.

## వృద్ధపుష్పధన్వారసము

**మూ.** కనక హారజ కాన్తం తాప్యకం వృద్ధిభావమ్
ద్విజ కువలయ యష్టి శాల్మలీ నాగవల్ల్యోః
1 ఘృత మధు సిత దుగ్ధం పుష్పధన్వా ద్వివల్లో
రమయతి బహుకాన్తా దీర్ఘమాయు ర్బలీ స్యాత్. ౧౩౧

**తా:**—స్వర్ణభస్మము ఒకభాగము, రససిందూరము రెండుభాగములు, కాంతభస్మము మూడుభాగములు, స్వర్ణమాక్షికభస్మము నాలుగుభాగములు ఇటుల వీనిని గ్రహించి గంజాయిఆకు రసము, కలువపూలరసము, అతిమధురికషాయము. బూరుగవేళ్ళ రసము, తమలపాకులరసము వీనితో భావనలుచేసి రెండువల్లముల పరిమాణము ఔషధమును నెయ్యి, తేనె వీని అనుపానములతో సేవించి కలకండపొడిని చేర్చి కాచిన ఆవుపాలను అనుపానముగ త్రాగినయెడల అనేకమంది స్త్రీలతో రమించుశక్తి, ఆయుర్వృద్ధి, బలము ఇవి గలవాడగును దీనిని వృద్ధపుష్పధన్వారసమనియెదరు.

లఘుపుష్పధన్వారసః

మూ. హారజ భుజగ లోహాన్యభ్రికఞ్చ త్రిభాగమ్
కనక విజయ యష్టీ శాల్మలీనాగవల్ల్యః
సితమధుఘృతదుగ్ధైస్సేవితో వీర్యవృద్ధిమ్
రమయతి బహుకాన్తా పుష్పధన్వా రసస్స్యాత్. ౧౩౨

తా;—రససిందూరము, సీసభస్మము, లోహభస్మము, ఇవి ఒక్కొక్క భాగము, అభ్రకభస్మము మూడుభాగములు ఇటుల గ్రహించి అన్నిటిని ఖల్వమునందు వైచి నల్లఉమ్మెత్తాకు రసము, గంజాయిఆకురసము, అతిమధురకషాయము, బూరుగవేళ్ళరసము, తమలపాకురసము వీనితో భావనలుచేసి మర్దించి తేనె, నెయ్యి వీని అనుపానముతో సేవించి చక్కెరకలిపిన పాలను అనుపానముగ త్రాగవలయును. దీనివలన వీర్యవృద్ధికలిగి బహుకాంతలతో రమించుశక్తి కలుగును,

మదనకామదేవోరసః

మూ. తారం వజ్రం సువర్ణఞ్చ తామ్రసూతకగన్ధకమ్
లోహం క్రమవివృద్ధాని కుర్యాదేతాని మాత్రయా. ౧౩౩

విమర్ద్య కన్యకాద్రావై ర్న్యసేత్కాచమయే ఘటే
విముద్ర్య పిఠరీమధ్యే ధారయే త్తైన్ధనై ర్భృతే. ౧౩౪

వహ్నిం శనై శ్శనైః కుర్యా ద్దినై కంతుతదుద్ధరేత్
స్వాఙ్గశీతఞ్చ సఞ్చూర్ణ్య భావయే దర్కదుగ్ధకైః. ౧౩౫

అశ్వగన్ధాచ కాకోలీ వానరీ ముసలీక్షురైః
త్రివారఞ్చ రసై ర్భావ్యం శతావర్యాశ్చ భావయేత్. ౧౩౬

కస్తూరీ వ్యోష కర్పూరం కఙ్కోలైలాలవఙ్గకమ్
పూర్వ-చూర్ణాదష్టమాంశ మేతచ్చూర్ణం విమిశ్రయేత్. ౧౩౭

అస్యప్రభావాత్సౌన్దర్యం బలం తేజోవివర్ధతే
తరుణీ రమయే ద్వృద్ధో నచహానిః ప్రజాయతే. ౧౩౯

తా:—రజతభస్మము ఒకభాగము, వజ్రభస్మము రెండుభాగములు, స్వర్ణభస్మము మూడు భాగములు, తామ్రభస్మము నాలుగుభాగములు, శుద్ధరసము అయిదుభాగములు, శుద్ధగంధకము ఆరుభాగములు, లోహభస్మము యేడుభాగములు ఇటులగ్రహించి ముందురసగంధకములను కజ్జలిచేసి అన్నిటిని ఖల్వమునందువైచి కలబందరసముచేమర్దించి యెండించి గాజుకుప్పెలోబోసి లవణయంత్రమునందమర్చి చుట్టును ఉప్పుబోసి మృద్వగ్నిచే ఒక దినమువండి చల్లారినపిదప కుప్పెలోనుండి ఔషధముసంగ్రహించి ఖల్వమునందు వైచి జిల్లేడుపాలతో భావనచేసి పెన్నేరుగడ్డలు, క్షీరకాకోలి, దురదగొండివిత్తనములు, నేలతాడిగడ్డలు; నీరుగొబ్బిగింజలు వీని కషాయములచేతను, పిల్లిగడ్డలస్వరసముచేతను ప్రత్యేకము మూడేసి భావనలుచేసి పిమ్మట కస్తూరి; త్రికటుకములు, పచ్చకర్పూరము, తక్కోలాలు, ఏలక్కాయలలోని గింజలు, లవంగాలు వీనిని సమభాగములుగగ్రహించి పైయౌషధమునకు యెనిమినిదవవంతుండునటులకలిపి వీనికన్నిటికి సమముగ చక్కెరనుచేర్చి ఒక శాణము ఔషధమును రెండుపలముల ఆవుపాల అనుపానముతో సేవించుచు మధురాహారమునే పథ్యముగాభుజించుచుండినయెడల ఈ యౌషధప్రభావముచే సౌందర్యము, బలము తేజస్సు ఇవి కలుగును. ఈ యౌషధసేవనచే వృద్ధుడైనను అనేకమంది స్త్రీలతోసంభోగముచేయుశక్తిగలవాడగును. దీనిని మదనకామదేవరసమనియెదరు.

## మహారాజవటీరసః

మూ. బీజంబ్రహ్మతరోర్విధాయ బహుధాఖణ్డంత్రియామోషితమ్
ఛాగేదుగ్ధవరేఽథశుష్కమథతద్గన్ధేన తిథ్యంశినా
యుక్తంకాచఘటీయుతం హుతభుజో యోగేనచత్వాన్తతః
సత్వంతస్యనిగృహ్యకాచఘటితే భాణ్డే సుఖంస్థాపయేత్. ౧౪౦

తత్తైలంవల్లమాత్రన్తు తామ్బూలీపత్రగంచరేత్
క్షిప్త్వాతత్రరసం వల్లమబుల్యగ్రేణ మర్దయేత్. ౧౪౧

యుక్త్వాతాంకజ్జలీం భుక్త్వాతామ్బూలంశిలయేదను
శాకామ్లం మాషషట్కాదివర్జితం పథ్యమాచరేత్. ౧౪౨

అనేనయోగరాజేనవర్ణోఽపి మృదుతాయతే

వలిపలితవిధ్వంసీ యోగోఽయంక్షయకుష్ఠజిత్
వాతపిత్తకఫాతఙ్కహా స్త్రీవఙ్చాననఃపరమ్
నా స్త్యనేనసమంలోకే కిఞ్చిదన్యద్రసాయనమ్. ౧౭౪

"సారసంగ్రహాత్"

తా:—మోదుగగింజలను చిన్నతునకలుగనలగగొట్టి మూడుయామములు మేకపాలయందుంచి అనగా భావనజేసి పిదపయెండించి ఆ గింజలకు పదునైదవభాగము శుద్ధగంధకమునుకలిపినూరి గాజుకుప్పెలోపోసి పాతాళయంత్రమున సత్వమును గ్రహించవలయును. అట్టిసత్వము (తైలము) ను ఒకవల్లప్రమాణము తమలపాకుపై రాచి నమలి తినవలెను. మఱియు పై తైలము వల్లప్రమాణమును, పారదభస్మమువల్లప్రమాణమునుగ్రహించి ఈ రెండును తమలపాకుపై వైచి వేళ్ళతో కజ్జలింపలె కలియబెట్టులజేసి తమలపాకుతోడ నమలి భుజించవలయును. పిమ్మట తాంబూలచర్వణము జేయవలయును. ఈ యౌషధమును సేవించునపుడు శాకములు, పులుసు, మాషషట్కమును వర్జించి పథ్యాహారములను భుజించుచుండవలయును. ఈ యౌషధసేవనచే నపుంసకుడైనను పుంస్త్వయుక్తుడగును.

మాషషట్కమనగా:—మినుములు, నల్లఅలచందలు; తెల్లఅలచందలు, యెఱ్ఱఅలచందలు, మసూరములు, ఉలవలు: మరికొందరి మతమున "మాషంమసూరకంతైలం కలాయఞ్చ సురాసవాః" మినుములు, చిరుశనగలు, నువ్వులనూనె, బటాణాలు; సారాయి, కల్లు నీయారునుజేరి మాషషట్కమని యెదరు. వీనిని రససేవనమునందుపయోగించరాదు. మఱియు నీ యౌషధము వాజీకరమును కలిగించునదేగాక క్షయి, కష్ఠము వీనినికూడ పోగొట్టును. దీనితో సమానమైన రసాయనము మరియొండులేదు. వాతపిత్తకఫములచేగలుగువ్యాధులను గజమునకు సింహమువంటిది. ఈ యౌషధమును మహారాజవటీరసమనియెదరు అని సారసంగ్రహమునందు చెప్పబడియున్నది.

## పూర్ణేన్దునామారసః

మూ. శాల్మల్యుత్థద్రవైః స్సూర్దయ్యం పక్షైకం శుద్ధసూతకమ్
యామద్వయం పచేచ్చాపి వస్త్రే బద్ధ్వాఽథమర్దయేత్. ౧౭౫

దినైకం శాల్మలీద్రావైః స్మర్దయిత్వా వటీకృతమ్
వేష్టయే న్నాగవల్ల్యాఽథ నిక్షిపేత్కాచభాజనే. ౧౭౬

భాజనం శాల్మలీద్రావైః పూర్ణంయామద్వయం పచేత్
వాలుకాయ న్త్రిమధ్యేతు ద్రవే జీర్ణే సముద్ధరేత్. ౧౭౭

రసః పూర్ణేన్దునామాయం సమ్యగ్భ్వ్యోకరో భవతి
కామినీనాం సహస్రైకం నరః కామయతే ధ్రువమ్. ౧౪౯

తా:—శుద్ధరసమును బూరుగవేళ్ళస్వరసముచే పదునైదుదినములు మర్దించి గోళకము చేసి వస్త్రమునచుట్టి, ఒక శరావమునందుంచి బూరుగవేళ్ళస్వరసము గోసి రెండుయామములు పక్వము చేసి మరల బూరుగవేళ్ళస్వరసముచే ఒకదినముమర్దించి గుటికను చేసి తమలపాకుతోచుట్టి దానిని గాజుకుప్పెలో పెట్టి కుప్పెయొక్క కంఠమువరకు బూరుగవేళ్ళస్వరసముపోసి రెండుయామములు పక్వముచేసి రసమంతయు యిగిరిపోవునట్లు కుప్పెలోనుండు ఔషధమును గ్రహించి రెండురురిగింజలు యెత్తు ఔషధమును తమలపాకులోబెట్టి ప్రాతఃకాలముననే నములి మ్రింగి నేలతాటిగడ్డలచూర్ణమును చక్కెరనుకలిపిన ఒకపలము ఆవుపాలను అనుపానముగ త్రాగుచుండినయెడల మిక్కిలి వీర్యవృద్ధికలిగి వేయిమంది స్త్రీలతో సంభోగించుశక్తికలవాడగును. దీనిని పూర్ణేందురసమని యెదరు.

రసభస్మయోగః

మూ. ఖర్పరేధారయేద్గన్ధం తైలవద్వహ్నినాశనమ్
తతిస్తస్మిన్ క్షిపేత్సూతం తత్సమానం తతఃపరమ్. ౧౫౦

ఘర్షయేల్లోహదర్వ్యాఽథ యావజ్జ్వలతి వహ్నినా
ఖర్పరస్యాన్తరంవహ్నిర్యదా జ్వలతికేవలమ్. ౧౫౧

అధోవహ్నింతదామన్దం విధాయఘుటయేత్పునః
లోహదర్వ్యాభవేద్యావద్భస్మ తత్స్ఫటికోపమమ్. ౧౫౨

తదాదాయప్రయోక్తవ్యం రోగేషు సకలేష్వపి
అగ్నిమాన్ద్యక్షయహిణ్యాశ్చ కాసశ్వాసభగన్దరాః. ౧౫౩

వలినాశ్చవివిధాస్సర్వేవలయః పలితానిచ
నశ్యన్త్యనేనయోగేనసత్యం శివవచోదితమ్. ౧౫౪

తా:—ఒక ఖర్పరమునందు శుద్ధగంధకమును తైలమువలె నగునట్లుకరగించి అందుగంధకమునకు సమముగ శుద్ధరసమును వైచి మందునంతవరకు ఇనుపగరిటెతో రుద్దుము ఖర్పరమునందు జ్వాలగలిగినపుడు అగ్నినితీసి మంట నిలిచిపోయినపిమ్మట మందాగ్నియందు తెల్లగాస్ఫటికమువలె భస్మమగువరకు రుద్దుచుండవలెను. అట్టి తెల్లనిభస్మమును సమస్తరోగములయందును ఉపయోగించవచ్చును. ఈ రసభస్మ

## కామేశ్వరరసః

మూ. జాతీఫలఞ్చ సౌరాష్ట్రీ కృష్ణధత్తూరబీజకమ్
జాతీపుష్పమ ఫేనఞ్చ నాగం హిఙ్గులమేవచ. ౧౫౫

ఏతానిసమభాగాని ఖనక్వాథేనమర్దయేత్
గుఞ్జామాత్రాఞ్చవటికాం సితయాసహభక్షయేత్
నామ్నాకామేశ్వరఃప్రోక్తో రమతేకామినీశతమ్. ౧౫౬

తా:—జాజికాయలు, పటిక, నల్లఉమ్మెత్తగింజలు, జాపత్రి, నల్లమందు, నాగభస్మము, శుద్ధహింగుళము వీనిని సమభాగములుగగ్రహించి గసగసాలకషాయముతో మర్దించి గురిగింజప్రమాణము మాత్రలుజేసి శర్కరతో కలిపి సేవించినయెడల నూర్గురు స్త్రీలతో రమించుశక్తిగలుగును. దీనిని కామేశ్వరరసమనియెదరు.

## వఙ్గేశ్వరరసః

మూ. రసంవఙ్గంసమంకృత్వా చతుర్భాగఞ్చగన్ధకమ్
కుమారీరససంయుక్తం దినమేకంతుమర్దయేత్. ౧౫౭

మన్ద మధ్యమ తీవ్రాగ్ని వాలుకాయ న్త్రిగం పచేత్
అశ్వగన్ధామృతాసార మోచారస శతావరీః. ౧౫౮

గోక్షూర ధాత్రీ కూష్మాణ్డీ వారాహీ పత్రమాగధీ
త్రిఫలా కర్కటీ ముస్తా యష్టీమధు సమన్వితమ్. ౧౫౯

సర్వంసామ్యం సితాయుక్తం చూర్ణం కర్షార్ధసంయుతమ్
గుఞ్జాచతుష్టయాం మాత్రాం గోక్షీరమనుపానతః. ౧౬౦

ప్రాతరుత్థాయ సేవేత లవణామ్లఞ్చ వర్జయేత్
బహుమూత్రం మూత్రకృచ్ఛ్రం రక్తమూలం ప్రమేహకమ్. ౧౬౧

మధుమేహం నష్టశుక్రం నష్టలిఙ్గఞ్చ నాశయేత్
సర్వమేహప్రశమనో వఙ్గేశ్వరఇతిస్మృతః ౧౬౨

ము వీనినన్నిటిని సంప్రదాయానుసారముగ కలియనూరి కలబందరసముతో ఒకదినముమర్దించి యెండించి
జుకప్పెలోపోసి వాలుకాయంత్రమున ఒకదినమంతయూ మంద,మధ్యమ, గాఢాగ్నులచే పక్వముజేసి
ందలి ఔషధమును గ్రహించి పెన్నేరుగడ్డలు, తిప్పసత్తు, బూరుగబంక, పిల్లిగడ్డలు, పల్లేరుకాయలు,
శిరికవరుగు, నేలగుమ్ముడుగడ్డలు, నేలతాడిగడ్డలు, ఆసపత్రి పిప్పళ్ళు, త్రిఫలములు, కర్కాటక
ంగి, తుంగముస్తలు, అతిమధురము వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి పై చూర్ణమునకు
మానముగ చక్కెరనుకలిపి ఉంచుకొని ప్రాతఃకాలముననే పైచెప్పబడిన వంగేశ్వరరసమును నాలుగు
గింజలయెత్తును, పైచూర్ణము అర్ధకర్ష ప్రమాణమును గ్రహించి రెండునుకలిపి సేవించి ఆవుపాలను
నుపానముగ త్రాగవలయును. ఈ యౌషధమును సేవించునపుడు లవణామ్లములను వర్జించవలయును.
మూత్రము, మూత్రకృచ్ఛ్రము, మూత్రమునందు రక్తము వెడలుట ప్రమేహము, మధుమేహము,
క్రష్టము, లింగముక్షీణించిపోవుట వీనిని పోగొట్టును. మఱియు సమస్తమేహములనుహరించును. దీని
ంగేశ్వర రసమనియెదరు.

## సిన్దూరాదియోగః

**మూ.** సిన్దూరం కనకం బీజం విజయాక్షురబీజకైః
జాతీఫలం జాతిపత్రీం కటుశిగ్రు మఫేనకమ్. ౧౬౩

సముద్రశోషసంయుక్తం లవఙ్గఞ్చ తథైవచ
విజయారసనైర్మర్ద్యం యామమేకంప్రశస్యతే
బదరీబీజమాత్రన్తు స్త్రీశతం రమతే ముదా. ౧౬౪

తా:—రససిందూరము, నల్లఉమ్మెత్తగింజలలోని పప్పు, గంజాయిఆకు, నీరుగొబ్బిగింజలు
జాజికాయలు, జాపత్రి, కారుమునగగింజలు, నల్లమందు, సముద్రపుపాలు లవంగాలు వీనిని సమభాగ
ములుగ గ్రహించి గంజాయిఆకు స్వరసముచే గాని కషాయముచే గాని ఒకయామము మర్దించి రేగుగింజ
లంత మాత్రలనుజేసి సేవించుచుండినయెడల నూర్గురుస్త్రీలను రమించుశక్తిగలవాడగును.

